ఈనాడు

హైదరాబాద్ 30-8-2026 ఆదివారం సిటీ సంపుటి 53. సంచిక 21

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 8-00 పేజీలు 18+28 www.eenadu.net

Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Delhi, Mumbai

KHAZANA JEWELLERY

ఖజానా జ్యువలరీ

కొత్త ఆరంభాలు ఎప్పుడూ ప్రత్యేకమే. ఈ శ్రావణ మాసంలో ఖజానా జ్యువలరీ అందిస్తున్న బంగారం, వజ్రాలు మరియు వెండి ఆభరణాలపై ప్రత్యేక ఆఫర్లతో మీ వేడుకలను మరింత అందంగా చేసుకోండి. నేడే విచ్చేసి శ్రావణ మహాలక్ష్మి అమ్మవారి ఆశీర్వాదాన్ని ఇంటికి తీసుకెళ్లండి.

ప్రత్యేక శ్రావణ మాసం ఆఫర్

₹650* వరకు తగ్గింపు ప్రతి గ్రాము బంగారు నగలపై

20%* వరకు తగ్గింపు వజ్రాలు మరియు తయారీ ఛార్జీలపై (VA)

25%* తగ్గింపు వెండి వస్తువుల మజూరీపై (VA)
వెండి పట్టీలపై మజూరీ (VA) లేదు

KHAZANA JEWELLERY

www.khazanajewellery.com

సోమాజిగూడ ✆ 66639900 | KPHB కాలని, కూకట్‌పల్లి ✆ 40204900 | చైతన్యపురి X రోడ్, దిల్‌సుఖ్‌నగర్ ✆ 66461900 | గంగారాం X రోడ్ (మై హోం జ్యువెల్స్ పక్కన), చందానగర్ ✆ 23038900.

(అన్ని రోజులు షాపు తెరచి ఉండును. కార్ పార్కింగ్ కలదు.)

SCAN THE QR CODE TO SHOP ONLINE

*షరతులు వర్తిస్తాయి.

(c) eenadu

ఛాంపియన్

సూర్యకుమార్

అలా ఎలా తప్పిస్తారు

ముంబయి: తనను భారత టీ20 జట్టు నుంచి కెప్టెన్‌గా, ఆటగాడిగా తప్పించడాన్ని ఏమాత్రం ఊహించలేదని సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. ఈ ఏడాది టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌ను విజేతగా నిలిపాక.. వచ్చే రెండేళ్లలో జట్టును ఎలా నడపాలనే విషయంలో ప్రణాళికలతో ఉండగా, తనపై వేటు వేయడం ఆశ్చర్యం కలిగించినట్లు సూర్య చెప్పాడు. "జట్టును ప్రకటించడానికి రెండు మూడు రోజుల ముందు నాకు ఫోన్ చేశారు. మార్పు చేయడానికి ఇదే సమయం అన్నారు. నేనేమీ స్పందించలేదు. ఎందుకంటే ఇందులో నా తప్పేమీ లేదు. కానీ ఇలా జరుగుతుందన్న ఊహ కూడా నాకు లేదు. టీ20 ప్రపంచకప్ గెలిచాక ఇంకో రెండేళ్లు ఈ జట్టును ఎలా నడిపించాలా అని ఆలోచించా. ఒలింపిక్స్ వస్తాయి, ఇంకో టీ20 ప్రపంచకప్ ఆడాలి. ఈ సవాళ్లకు సిద్ధంగా ఉండాలనుకున్నా. కానీ అవతలి వ్యక్తులు భిన్నంగా ఆలోచించారు. నేను వారి ఆలోచనలను గౌరవిస్తా. జట్టు ప్రయోజనాల కోసం వాళ్లు ఆ నిర్ణయం తీసుకుని ఉండొచ్చు. కాబట్టి నేను స్పందించలేదు. కానీ ఇలా ఎలా చేస్తారనిపించింది. నెలన్నర పాటు ఇంట్లో ఒంటరిగా ఉండిపోయాను. స్నేహితులు, కుటుంబ సభ్యులు వచ్చి ఓదార్చేవాళ్లు. కానీ వాళ్లు వెళ్లిపోయాక ఒంటరిగా అనిపించేది" అని సూర్య చెప్పాడు. తన తర్వాత శ్రేయస్‌ను కెప్టెన్‌గా చేయడంపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదని సూర్య అన్నాడు. "శ్రేయస్‌తో కలిసి నేను చాలా క్రికెట్ ఆడా. అతను మెరుగైన ఆటగాడు, కెప్టెన్. మంచి మనిషి కూడా. అతణ్నెందుకు కెప్టెన్‌ను చేశారు అని నేననుకోలేదు. కానీ నా వరకు నిరాశ చెందా. ఎందుకంటే రెండేళ్ల కాలంలో ఒక్క సిరీస్ కూడా ఓడిపోలేదు. ఆసియా కప్, ప్రపంచకప్ గెలిచా. అంతా బాగున్నపుడు మార్పు ఎందుకో అర్థం కాలేదు" అని చెప్పాడు. కెప్టెన్సీకి దూరమైనప్పటికీ ఆటగాడిగా తాను జట్టుకు అందుబాటులోనే ఉంటానని.. ఎప్పుడు పిలిచినా ఆడేందుకు సిద్ధమని సూర్య పేర్కొనడం విశేషం. 2024లో టీమ్‌ఇండియా టీ20 ప్రపంచ కప్ గెలిచాక కెప్టెన్ రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పడంతో సూర్య పగ్గాలందుకున్నాడు. అతను కెప్టెన్ అయ్యాక టీమ్‌ఇండియా ఏ సిరీస్‌లోనూ ఓడిపోలేదు. ఈ ఏడాది టీ20 ప్రపంచకప్‌తో పాటు గత ఏడాది ఆసియా కప్‌లోనూ నెగ్గింది. కానీ సారథిగా విజయవంతం అయినప్పటికీ ఈ కాలంలో బ్యాటర్‌గా సూర్య విఫలమయ్యాడు. 45 మ్యాచ్‌ల్లో 25.88 సగటుతో 932 పరుగులే చేశాడు.

తిలక్ వర్మ

తిలక్ సారథ్యంలో సౌత్

- నార్త్‌తో దులీప్ ట్రోఫీ సెమీస్ నేటి నుంచి

మరో మ్యాచ్‌లో సెంట్రల్‌తో ఈస్ట్ ఢీ

బెంగళూరు: దేశవాళీ ఫస్ట్‌క్లాస్ క్రికెట్ టోర్నీ దులీప్ ట్రోఫీ ఆఖరి దశకు చేరుకుంది. ఆదివారం ప్రారంభంకానున్న సెమీఫైనల్లో తిలక్ వర్మ సారథ్యంలోని సౌత్ జోన్.. నార్త్‌తో పోటీపడుతోంది. గత సీజన్‌లో రన్నరప్‌తో సరిపెట్టుకున్న సౌత్ ఈసారి విజేతగా నిలవాలని పట్టుదలగా ఉంది. ఇటీవల జరిగిన టీజీ20లో సత్తాచాటి, సౌత్‌కు ఎంపికైన కొడిమెల హిమతేజకు తుది జట్టులో అవకాశం వస్తుందేమో చూడాలి. రికీ భుయ్ (వైస్ కెప్టెన్), షేక్ రషీద్, కావూరి సాయితేజ, త్రిపురణ విజయ్, తనయ్ త్యాగరాజన్ వంటి తెలుగు ఆటగాళ్లు బరిలో ఉన్నారు. నారాయణ్ జగదీశన్, కరుణ్ నాయర్, శ్రేయస్ గోపాల్ వంటి సీనియర్లతో జట్టు సమతూకంగా కనిపిస్తోంది. మరోవైపు క్వార్టర్స్‌లో సమష్టిగా రాణించిన నార్త్ ఆత్మవిశ్వాసంతో ఉంది. ఆ జట్టు సారథి కన్హయ్య వధవాన్ టీమ్‌ను ముందుండి నడిపిస్తున్నాడు. పేస్ విభాగంలో అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కంబోజ్ నార్త్‌కు బలం. మరో సెమీస్‌లో రజత్ పాటీదార్ నేతృత్వంలోని సెంట్రల్ జోన్, ఇషాన్ కిషన్ సారథ్యంలోని ఈస్ట్ జోన్ ఢీకొంటున్నాయి. గత టోర్నీ గెలిచిన సెంట్రల్.. ట్రోఫీ నిలబెట్టుకోవాలని ఉత్సాహంగా ఉంది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఈస్ట్ తరపున బరిలో దిగనున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్లో చాలా దూకుడుగా ఆడే అతడు.. సుదీర్ఘ ఫార్మాట్‌కు ఆటను అన్వయించుకునేందుకిది చక్కని అవకాశం. డిఫెండింగ్ ఛాంపియన్స్ హోదాలో సెంట్రల్ జోన్, రన్నరప్‌గా సౌత్ నేరుగా సెమీస్‌కు అర్హత సాధించాయి.

మహిళల టీ20 ఆసియాకప్

భారత్ జోరందుకునేనా?

రాత్రి 8 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో

- థాయ్‌లాండ్‌తో పోరు నేడు

హర్మన్‌ప్రీత్ కౌర్

దుబాయ్: ఈ ఏడాది టీ20 క్రికెట్లో మెరుగైన ప్రదర్శన చేయలేకపోయిన భారత మహిళల జట్టు.. జోరందుకోవాలనే లక్ష్యంతో మహిళల టీ20 ఆసియాకప్‌కు సిద్ధమైంది. గ్రూప్-ఎలో ఆదివారం థాయ్‌లాండ్‌తో పోరుతో టైటిల్ వేటను ఆరంభిస్తుంది. మహిళల ఆసియాకప్‌లో భారత్‌కు మంచి రికార్డు ఉంది. టీ20 ఫార్మాట్లో జరిగిన అయిదు టోర్నీల్లో జట్టు మూడుసార్లు టైటిల్ గెలిచింది. కానీ ప్రస్తుత ఫామ్ మాత్రం గొప్పగా లేదు. హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం ఈ ఏడాది ఆడిన 16 టీ20 మ్యాచ్‌ల్లో 9 ఓడింది. టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. వచ్చే నెలలో ఆసియా క్రీడలు కూడా ఉండడంతో ఫామ్‌ను అందుకోవడం, నిలకడ సాధించడం భారత్‌కు చాలా అవసరం. హర్మన్‌ప్రీత్ కౌర్ ఫామ్‌పైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆమె సత్తా చాటాల్సివుంది. స్మృతి మంధాన, షెఫాలి వర్మతో భారత ఓపెనింగ్ బలంగానే ఉంది. ఆ తర్వాత వచ్చే బ్యాటర్లు జోరు కొనసాగిస్తారా అన్నదే ప్రశ్న. భారత జట్టు ఫీల్డింగ్ కూడా బాగా మెరుగుపడాల్సివుంది. తెలుగమ్మాయి శ్రీచరణి, దీప్తి శర్మలతో భారత స్పిన్ విభాగం బలంగా కనిపిస్తోంది. వాళ్లకు తోడుగా రాధ యాదవ్ కూడా ఉంది. రేణుక సింగ్, అరుంధతి, క్రాంతి గౌడ్, నందని శర్మలతో భారత పేస్ బౌలింగ్ కూడా పదునుగానే ఉంది. వీళ్లలో ఎవరు తుది జట్టులో ఉంటారో చూడాలి. పసికూన థాయ్‌లాండ్ నుంచి భారత్‌కు పెద్దగా ప్రతిఘటన ఎదురుకాకపోవచ్చు. గ్రూప్-ఎలో భారత్, థాయ్‌లాండ్‌తో పాటు హాంకాంగ్, పాకిస్థాన్ ఉన్నాయి. పాకిస్థాన్ మాత్రమే కాస్త గట్టి ప్రత్యర్థి.

ఆసియా క్రీడల నుంచి

నీరజ్ ఔట్

నీరజ్ చోప్రా

దిల్లీ: ఆసియా గేమ్స్‌లో భారత అథ్లెటిక్స్ పోరు కళ తప్పనుంది. స్టార్ జావెలిన్ త్రోయర్, టోక్యో ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రా.. గాయం కారణంగా ఈ క్రీడల నుంచి వైదొలిగాడు. 2026లో మిగతా సీజన్ మొత్తానికి తాను దూరమవుతున్నట్లు అతడు శనివారం సోషల్ మీడియాలో ప్రకటించాడు. లుసానె డైమండ్ లీగ్ తర్వాత తాను గాయపడ్డట్లు నీరజ్ తెలిపాడు. "చాలా రోజులు శ్రమించాక.. లుసానెలో లయను అందుకున్నట్లు నాకు అనిపించింది. కానీ దురదృష్టవశాత్తు ఆ లీగ్ తర్వాత నాకు చీలమండ గాయమైంది. నా వైద్యులు, జట్టుతో చర్చించాక మిగిలిన సీజన్ మొత్తానికి దూరం కావాలని నిర్ణయించుకున్నా" అని నీరజ్ చెప్పాడు. ఈ నిర్ణయం తనకు నిరాశ కలిగించిందని అన్నాడు. "ఇప్పుడు నా దృష్టి కోలుకోవడంపైనే. తిరిగి బలంగా వస్తా" అని నీరజ్ చెప్పాడు. సెప్టెంబరు 5న జరిగే డైమండ్ లీగ్ ఫైనల్‌కు అతడు దూరమయ్యాడు. వచ్చే నెల 19న ఆసియా క్రీడలు ఆరంభం కానున్నాయి.

నేటి నుంచి యుఎస్ ఓపెన్

అల్కరాస్‌కు ఎదురుందా..!

బరిలో జకోవిచ్, సబలెంకా

రాత్రి 8.30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో

న్యూయార్క్

సబలెంకా


అల్కరాస్

జకోవిచ్

యుఎస్ ఓపెన్‌కు వేళైంది. ఆదివారం మొదలయ్యే ఈ సీజన్ చివరి గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ కార్లోస్ అల్కరాస్ ఫేవరెట్‌గా బరిలో దిగుతున్నాడు. మణికట్టు గాయం నుంచి కోలుకుని నాలుగు నెలల విరామం తర్వాత సర్క్యూట్‌లోకి వచ్చిన ఈ స్పెయిన్ స్టార్.. యుఎస్ ఓపెన్లో ఎలా ఆడతాడో చూడాలి. అతడి ప్రధాన ప్రత్యర్థి యానిక్ సినర్ (ఇటలీ) గాయంతో టోర్నీకి దూరం కావడంతో టైటిల్‌ను నిలబెట్టుకోవడానికి అల్కరాస్‌కు ఇదో మంచి అవకాశం. రెండో సీడ్‌గా బరిలో ఉన్న అల్కరాస్.. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో రోమన్ సఫిలిన్ (రష్యా)తో తలపడనున్నాడు. అల్కరాస్ ఉన్న పార్శ్వంలోనే మాజీ ఛాంపియన్ నొవాక్ జకోవిచ్ (సెర్బియా) కూడా ఆడుతున్నాడు. మరోసారి 25వ గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ వేటకు దిగతున్న నాలుగో సీడ్ నొవాక్.. తొలి రౌండ్లో నవోన్ (అర్జెంటీనా)తో పోటీపడనున్నాడు. అల్కరాస్‌కు జకోవిచ్ సెమీఫైనల్లో ఎదురయ్యే అవకాశాలున్నాయి. ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్ అలెగ్జాండర్ జ్వెరెవ్ టాప్ సీడ్‌గా బరిలో ఉన్నాడు. తొలి రౌండ్లో సొనెగో (ఇటలీ)తో ఈ జర్మనీ స్టార్ పోటీపడనున్నాడు.

హ్యాట్రిక్‌పై సబలెంకా గురి: మహిళల సింగిల్స్‌లో అర్యానా సబలెంకా (బెలారస్) హ్యాట్రిక్ యుఎస్ ఓపెన్ టైటిల్‌పై గురి పెట్టింది. ఈ టాప్ సీడ్ ప్లేయర్ తొలి రౌండ్లో ఒసారియో (రొమేనియా)తో తలపడనుంది. ఇగా స్వైటెక్ (పోలెండ్), పెగులా (అమెరికా), కొకో గాఫ్ (అమెరికా), ఆండ్రీవా (రష్యా) నుంచి సబలెంకాకు పోటీ ఎదురు కానుంది. ఎనిమిదో సీడ్ స్వైటెక్.. తొలి రౌండ్లో వాంగ్ (చైనా)తో ఆడనుంది. సన్‌మేజ్ (తుర్కియే)తో నాలుగో సీడ్ గాఫ్.. రూస్ (కొలంబియా)తో మూడో సీడ్ పెగులా తలపడనున్నారు. వింబుల్డన్ ఛాంపియన్ నోస్కోవా (చెకియా)ను కూడా తక్కువ అంచనా వేయలేం. ఆరో సీడ్ నోస్కోవా.. వాల్‌నెట్స్ (అమెరికా)తో పోటీని షురూ చేయనుంది.

సెరెనా–వీనస్ మళ్లీ..: అమెరికా దిగ్గజ జంట సెరెనా విలియమ్స్-వీనస్ విలియమ్స్ యుఎస్ ఓపెన్లో ఆడబోతోంది. మహిళల డబుల్స్‌లో బరిలోకి దిగనున్న 46 ఏళ్ల వీనస్-44 ఏళ్ల సెరెనాలకు వైల్డ్ కార్డు ఎంట్రీ లభించింది. వీనస్ సింగిల్స్‌లోనూ ఆడుతోంది. తొలి రౌండ్లో సోఫియా కెనిన్ (అమెరికా)తో ఆమె తలపడనుంది. చాన్నాళ్ల తర్వాత ఈ ఏడాది వింబుల్డన్ ద్వారా సెరెనా గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో పునరాగమనం చేసింది. సింగిల్స్ తొలి రౌండ్లో ఓడింది. డబుల్స్‌లో వీనస్‌తో ఆడాల్సి ఉన్నా.. గాయంతో సెరెనా వైదొలిగింది. యుఎస్ ఓపెన్లో ఆమె సింగిల్స్‌లో పోటీ పడట్లేదు.

భారత్.. డబుల్స్‌లోనే

యుఎస్ ఓపెన్లో భారత్ నుంచి సింగిల్స్‌లో ఒక్కరు కూడా మెయిన్‌డ్రాకు అర్హత సాధించలేకపోయారు. క్వాలిఫికేషన్ టోర్నీ ఆడిన సుమిత్ నగాల్ తొలి రౌండ్లోనే ఓడిపోయాడు. డబుల్స్‌లో యుకి బాంబ్రి, శ్రీరామ్ బాలాజీ బరిలోకి దిగుతున్నారు. మైకేల్ వీనస్ (న్యూజిలాండ్)తో యుకి.. ఇవాన్ కింగ్ (అమెరికా)తో బాలాజీ బరిలోకి దిగనున్నారు.

వయసు 51.. వికెట్లు 5

జోయాన్ హిక్స్

బుకరెస్ట్: వయసులో అర్ధ సెంచరీ దాటాక క్రీడల్లో కొనసాగడం పురుషులకైనా, మహిళలకైనా చాలా కష్టమే. కానీ ఐల్ ఆఫ్ మాన్‌కు చెందిన మహిళా క్రికెటర్ జోయాన్ హిక్స్ 51 ఏళ్ల వయసులో 5 వికెట్ల ప్రదర్శనతో క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఆమె ఆడింది అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం. ఆఫ్ స్పిన్నర్ జోయాన్.. గ్రీస్‌తో టీ20 పోరులో 10 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టింది. అంతర్జాతీయ క్రికెట్లో ఓ మ్యాచ్‌లో అయిదు వికెట్లు తీసిన పెద్ద వయస్కురాలిగా హిక్స్ ఘనత సాధించింది. 96 ఏళ్లుగా ఆస్ట్రేలియా క్రికెటర్ బెర్ట్ ఐరన్‌మాంగర్ పేరిట ఉన్న రికార్డును ఆమె తుడిచిపెట్టింది. బెర్ట్ 1932లో (టెస్టు మ్యాచ్‌లో) దక్షిణాఫ్రికాపై 49 ఏళ్ల వయసులో అయిదు వికెట్ల ప్రదర్శన చేసింది. హిక్స్ ధాటికి తడబడిన గ్రీస్ 15 ఓవర్లలో 52 పరుగులకే కుప్పకూలింది. అనంతరం ఐల్ ఆఫ్ మాన్ ఒకే వికెట్ కోల్పోయి లక్ష్యాన్నందుకుంది.

యూఏఈపై శ్రీలంక విజయం

మిథాలి

దుబాయ్: మహిళల టీ20 ఆసియాకప్‌లో శ్రీలంక శుభారంభం చేసింది. శనివారం ఏకపక్షంగా సాగిన గ్రూప్-బి మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో యూఏఈని చిత్తు చేసింది. మిథాలి (3/14), చేతన (3/16), సుగందిక (2/18) ధాటికి మొదట యూఏఈ 19.5 ఓవర్లలో 79 పరుగులకే కుప్పకూలింది. ఈషా ఓజా (18) టాప్ స్కోరర్. లక్ష్యాన్ని శ్రీలంక 7.5 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి అలవోకగా ఛేదించింది. చమరి ఆటపట్టు (48 నాటౌట్), ఇమేషా దులాని (25) రాణించారు.

లంక పర్యటన ముగిసిన 48 గంటలకే..

భారత క్రికెటర్లకు ఫిట్‌నెస్ పరీక్షలు

బెంగళూరు: టీమ్‌ఇండియా ప్రధాన ఆటగాళ్లు.. శ్రీలంక పర్యటనను ముగించుకుని స్వదేశానికి రాగానే వారికి బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఈఓ)లో ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సహా బీసీసీఐతో సెంట్రల్ కాంట్రాక్టులున్న ఆటగాళ్లందరూ ఈ పరీక్షల్లో పాల్గొన్నారు. లంకతో రెండో టెస్టు గురువారం ముగియగా.. శనివారం ఆటగాళ్లు సీఈవోలో పరీక్షలకు హాజరయ్యారు. వీరితో పాటు లంక పర్యటనకు వెళ్లని కాంట్రాక్టు ఆటగాళ్లూ పరీక్షల్లో పాల్గొన్నారు. భారత జట్టు స్వదేశీ సీజన్ త్వరలో మొదలు కానుంది. శుభ్‌మన్ సేన న్యూజిలాండ్‌తో రెండు టెస్టులు, ఆపై ఆస్ట్రేలియాతో అయిదు టెస్టులు ఆడాల్సి ఉంది. ఇవి కాక పరిమిత ఓవర్ల సిరీస్‌లు ఉన్నాయి. ఆపై ఐపీఎల్ ఆడాల్సి ఉంటుంది. ఇలా ఎనిమిది నెలల పాటు భారత క్రికెటర్లు తీరిక లేకుండా గడపబోతున్నారు.

మహిళల హాకీ ప్రపంచకప్ విజేత అర్జెంటీనా

ఆమ్‌స్టెల్వీన్: మహిళల హాకీ ప్రపంచకప్‌లో అర్జెంటీనా విజేతగా నిలిచింది. శనివారం జరిగిన తుది పోరులో ఆ జట్టు షూటౌట్లో 3-1తో ఆతిథ్య నెదర్లాండ్స్‌ను ఓడించింది. నిర్ణీత సమయానికి రెండు జట్లూ 1-1తో సమంగా నిలిచాయి. యిబీ జాన్సన్ (30వ నిమిషం) గోల్ కొట్టి నెదర్లాండ్స్‌కు ఆధిక్యాన్ని అందించింది. మరో ఆరు నిమిషాల్లో ఆట ముగుస్తుందనగా పెనాల్టీ కార్నర్‌ను మారియో గ్రానాటో (54వ నిమిషం) గోల్‌గా మలిచి స్కోరు సమం చేసింది. షూటౌట్లో నెదర్లాండ్స్ జట్టులో మారీన్ గోల్ కొట్టగా.. సాండర్స్, ఫెలిస్ విఫలమయ్యారు. అర్జెంటీనా జట్టులో విక్టోరియా గ్రానాటో, బ్రిసా, సోఫియా కైరో గోల్స్ కొట్టి జట్టును విజయపథంలో నడిపించారు. అర్జెంటీనా మహిళల జట్టుకు ఇది మూడో ప్రపంచ కప్. గతంలోనూ నెదర్లాండ్స్‌పైనే (2002, 2010) నెగ్గి ఆ జట్టు ట్రోఫీ కైవసం చేసుకోవడం విశేషం. 2022 ప్రపంచకప్‌లోనూ నెదర్లాండ్స్‌తో అర్జెంటీనా ఫైనల్ ఆడినా.. డచ్ జట్టుదే పైచేయిగా నిలిచింది. ప్రస్తుత టోర్నీలో మూడో స్థానం కోసం జరిగిన పోరులో బెల్జియం 1-0తో ఆస్ట్రేలియాను ఓడించింది.

డిఫెన్స్ ఇంకా మెరుగుపడాలి

హర్మన్‌ప్రీత్

వావ్రే (బెల్జియం): డిఫెన్స్‌లో భారత్ బాగా మెరుగుపడాలని భారత హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ చెప్పాడు. ప్రపంచకప్‌లో భారత్ ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకున్న నేపథ్యంలో అతడిలా వ్యాఖ్యానించాడు. "భారత్, బెల్జియం ఏడో స్థానం కోసం ఆడాలని అనుకోలేదు. రెండు జట్లూ మానసికంగా సమాన స్థితిలో ఉన్నాయి. ప్రపంచంలో అత్యుత్తమ జట్లలో ఒకటైన బెల్జియంను వారి సొంత అభిమానుల మధ్య ఎదుర్కొని మెరుగైన ప్రదర్శన చేయడం సానుకూలాంశమే. 60 నిమిషాలు రాణించాలనుకున్నాం. ఆఖరిదాకా పోరాడాం. మా ఆట పట్ల ఆనందంగానే ఉన్నా.. ఎనిమిదో స్థానం సాధించడం మాత్రం నిరాశగానే అనిపిస్తోంది. ప్రపంచకప్‌లో డిఫెన్స్ పరంగా ఎన్నో పాఠాలు నేర్చుకున్నాం. ఈ విభాగంలో భారత్ బాగా మెరుగవ్వాలి. తర్వాతి లక్ష్యం ఆసియా క్రీడలు. అక్కడ పసిడి గెలిచి లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంపై గురి పెట్టాం" అని హర్మన్‌ప్రీత్ అన్నాడు.

'చెస్‌లో ఎవరితోనూ వైరం లేదు'

ప్రజ్ఞానంద

దిల్లీ: క్యాండిడేట్స్ చెస్ టోర్నీ కోసం గత రెండేళ్లు ఎంతో శ్రమించానని, ప్రస్తుతం ఆటను ఆస్వాదిస్తున్నానని ప్రజ్ఞానంద పేర్కొన్నాడు. చెస్ ప్లేయర్లలో ఎవరితోనూ తనకు వైరం లేదని ఈ భారత గ్రాండ్ మాస్టర్ తెలిపాడు. గ్రాండ్ చెస్ టూర్ టైటిల్ విజయానంతరం అతడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడాడు. "క్యాండిడేట్స్ టోర్నీలో విజయం సాధించడం కోసం చాలా కష్టపడ్డాను. అనుకున్నది సాధించలేకపోయినా.. కానీ దాని ఫలితాలు ఇప్పుడు వస్తున్నాయి. ప్రస్తుతం నాకు ఎలాంటి లక్ష్యం లేదు. చెస్‌ను ఆస్వాదిస్తున్నా. క్యాండిడేట్స్‌లో ఓడాక.. నార్వే చెస్, గ్రాండ్ చెస్ టూర్ టైటిళ్లు చేజిక్కించుకోవడం గొప్ప అనుభూతినిస్తోంది. పరాజయాల్లో ఉన్నప్పుడు ఆత్మవిశ్వాసం లోపిస్తుంది. ఆ సమయంలో ఫలితాల కంటే ఎలా ఆడతాం, ఎలా ఆలోచిస్తామన్నదే ముఖ్యం. ఎంత గొప్ప ఫామ్‌లో ఉన్నా, సామర్థ్యంపై ఎంత నమ్మకమున్నా.. ఉత్తమ క్రీడాకారులను ఓడించాలంటే ఉత్తమ ఆటతీరు కనబరచాల్సిందే" అని అన్నాడు. టాప్ ప్లేయర్లందరికీ అహం ఉంటుందన్న హికారు నకమురా వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "ఒక ఆటగాడిపై ఓడిపోయినప్పుడు తిరిగి గెలవాలని అనుకుంటాం. ఆ విధమైన అహం ఉంటుందంతే. చెస్‌లో ఎవరితోనూ నాకు వైరం లేదు. రాబోయే ఒలింపియాడ్‌లో నా పాత్రపై స్పష్టత లేదు. ఏ బోర్డులో ఆడేందుకైనా, రిజర్వ్ ప్లేయర్‌గా ఉండేందుకైనా సిద్ధమే" అని ప్రజ్ఞ అన్నాడు.

ఇంగ్లాండ్ × పాకిస్థాన్ టెస్టుకు వర్షం దెబ్బ

లార్డ్స్: పాకిస్థాన్‌తో రెండో టెస్టుపై ఇంగ్లాండ్ పట్టు మరింత బిగిసింది. పాక్ ఓటమిని తప్పించుకుంటే అద్భుతమే. అయితే మూడో రోజు మ్యాచ్‌ను వర్షం దెబ్బతీసింది. 25 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఓవర్‌నైట్ స్కోరు 81/3తో మూడో రోజు, శనివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లాండ్.. వాన వల్ల ఆట నిలిచిపోయే సమయానికి 7 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. లారెన్స్ (50), రాబిన్సన్ (2) క్రీజులో ఉన్నారు. అబ్బాస్ మూడు వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్ మొత్తం 357 పరుగుల ఆధిక్యంలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 290 పరుగులు చేయగా.. పాక్ 110కే కుప్పకూలింది.

కొంచెం అసూయగా ఉంది

ఛెత్రి

కోల్‌కతా: ప్రస్తుత తరం భారత ఫుట్‌బాల్ ప్లేయర్లకు దిగ్గజ జట్లు బ్రెజిల్, ఉరుగ్వేలతో ఆడే అవకాశం దక్కడం చూస్తే కొంచెం అసూయగా ఉందని మాజీ స్టార్ సునీల్ ఛెత్రి అన్నాడు. అక్టోబరులో సొంతగడ్డపై బ్రెజిల్, ఉరుగ్వేతో భారత్ స్నేహపూర్వక మ్యాచ్‌లు ఆడనున్న నేపథ్యంలో అతడిలా వ్యాఖ్యానించాడు. "చాలా అసూయగా అనిపిస్తోంది. నా రెండు దశాబ్దాల కెరీర్‌లో ఒక్కసారి కూడా బ్రెజిల్, ఉరుగ్వే లాంటి జట్లతో ఆడే అవకాశం రాలేదు" అని ఛెత్రి చెప్పాడు. ఇటీవలే మళ్లీ శిక్షణ మొదలుపెట్టిన ఛెత్రి.. తాను మళ్లీ పునరాగమనం చేసే అవకాశం లేదని సరదాగా అన్నాడు. "నా వయసు ఇప్పుడు 42 ఏళ్లు. 20 నిమిషాలు ట్రైనింగ్ చేశా. సరిగా పరుగెత్తడానికి కూడా ఇబ్బందిపడ్డా" అని ఛెత్రి అన్నాడు. 2025లో ఛెత్రి అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు చెప్పాడు.

(c) eenadu

EENADU ఈప్రతిభ
టీజీపీఎస్సీ
పరీక్షల ప్రత్యేకం
కల.. సాధన రెండూ మీవే!
• ఈబుక్స్ • ప్రాక్టీస్ టెస్ట్స్ • కరెంట్ అఫైర్స్
SCAN HERE
www.epratibha.net 800 800 1640

ఈనాడు

హైదరాబాద్ 30-8-2026 ఆదివారం సిటీ సంపుటి 53. సంచిక 21
THE LARGEST CIRCULATED TELUGU DAILY
రూ. 8-00 పేజీలు 18+28 www.eenadu.net
Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Delhi, Mumbai

ఏఐ మన ప్రత్యర్థి కాదు.. సహాయకుడు

ఉద్యోగాలు పోవు.. చేసే తీరే మారుతుంది

- ఇంజినీరింగ్ విద్యార్థులు ఏఐ డొమైన్‌లలో నైపుణ్యం సాధించాలి
- అప్పుడే ఉద్యోగావకాశాలు పెరుగుతాయి
- వాయిస్ ఏఐతో గ్రామీణులకు ప్రభుత్వ సేవలందించొచ్చు

ప్రత్యేక ఇంటర్వ్యూలో జ్ఞాని ఏఐ సీఈఓ గణేశ్ గోపాలన్

ఈనాడు వాణిజ్య విభాగం

కృత్రిమ మేధ(ఏఐ) తమ స్థానాన్ని భర్తీ చేస్తుందేమోనని చాలా మంది ఉద్యోగులు భయపడుతున్నారు. ముఖ్యంగా ప్రారంభ స్థాయి ఐటీ, కస్టమర్ సర్వీస్ రంగంలోని వారిని ఈ ఆందోళన వెంటాడుతోంది. అయితే ఉద్యోగాలు మాయమైపోవని, వాటి తీరు మారుతుందని జ్ఞాని ఏఐ సీఈఓ గణేశ్ గోపాలన్ అంటున్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు ఏఐ గురించి థియరీ చదివితే సరిపోదని, వాస్తవ ప్రపంచంలో ప్రాక్టికల్స్ నేర్చుకోవాలన్నారు. ఇంజినీరింగేతర విద్యార్థులు తమ రంగంలో ఏఐ టూల్స్ ఎలా వాడాలో తెలుసుకుంటేనే ఉద్యోగావకాశాలు అధికంగా లభిస్తాయని 'ఈనాడు'కిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన సూచించారు.

? ఏఐ ఏజెంట్లు, వాయిస్ ఏఐ వల్ల భారత్‌లో ప్రారంభ స్థాయి ఐటీ, కస్టమర్ సర్వీస్ ఉద్యోగాలు తగ్గుతాయా? లేక కొత్త అవకాశాలు వస్తాయా.

ఏఐని ఉద్యోగాల స్థానంలో వచ్చే ఒక సాంకేతికతగా కాకుండా, ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచే సాధనంగా చూడాలి. సంస్థల్లో ప్రస్తుతం ...మిగతా 16లో

ఓటర్లు అభ్యంతరాలు, ఫిర్యాదులు సమర్పించేందుకు...

సర్ గడువును 4 వారాలు పొడిగించండి

రాష్ట్రంలో ఇప్పట్లో ఎన్నికలు లేవు.. విచారణకు తగిన సమయం అవసరం

- మండల స్థాయి అధికారులు ఇచ్చే పత్రాలను గుర్తింపు కోసం అంగీకరించాలి
- సుమారు 92.86 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయాల్సిన పరిస్థితి
- ఇది దాదాపుగా మూడో వంతు మంది ఓటర్లను ప్రభావితం చేసే అంశం
- కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి లేఖ

ఈనాడు, హైదరాబాద్: సర్‌లో భాగంగా ఓటర్లు అభ్యంతరాలు, ఫిర్యాదులు సమర్పించడానికి గడువును పొడిగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఇప్పట్లో తెలంగాణలో ఎలాంటి ఎన్నికలు లేవని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించేందుకు తగిన సమయం ఇవ్వాలని సూచించారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు శనివారం ముఖ్యమంత్రి ఈ మేరకు లేఖ రాశారు. "అభ్యంతరాలు, ఫిర్యాదులు సమర్పించేందుకు ప్రస్తుతం సెప్టెంబరు 16 వరకు ఉన్న గడువును మరో నాలుగు వారాలు పొడిగించాలి. తుది జాబితా ఓటర్ల ప్రచురణ తేదీ ప్రస్తుతం అక్టోబరు 19గా ఉండగా దానినీ మార్చాలి. సర్‌కు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోంది. రాష్ట్రంలో అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరు తొలగిపోకూడదు. అలాగే అనర్హులైన వారు ఒక్కరూ జాబితాలో ఉండకూడదు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఇందులో భాగంగా అభ్యంతరాలు, ఫిర్యాదులు సమర్పించడానికి ఓటర్లకు తగిన సమయం ఉండాలి. ఇందుకోసం విధానపరమైన చర్యలు తీసుకోవాలి. 2026 జూన్ 10 నాటికి రాష్ట్రంలో 3.38 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 73.39 లక్షల మంది(21.7%)ని ఏఎస్‌డీడీ(గైర్హాజరు, నివాసం మారిన, మృతి చెందిన, డూప్లికేట్) ఓటర్లుగా గుర్తించారు. ఈ జాబితాలో 45.19 లక్షల మంది(సుమారు 62%)ని శాశ్వతంగా నివాసం మారిన వారిగా గుర్తించడం ఆందోళనకరం. మరోవైపు డిజిటలైజ్ చేసిన 2.65 కోట్ల ఎన్యూమరేషన్ పత్రాల్లోని 60.50 లక్షల్లో అనామలీస్(లోపాలు) ఉన్నాయి. 32.36 లక్షల ఫారాలను గత సర్ ఓటర్ల జాబితాతో అనుసంధానం చేయలేదు. ...మిగతా 3లో

ఉద్యమకారుల రుణం తీర్చుకుంటాం

- కమిటీతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 6లో

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate	Ex Farm Live Bird	117 kg	Dressed with Skin	223 kg
₹ 74	Retail Live Bird	144 kg	Skin Less	252 kg

Conditions Apply
Issued in the interest of consumers

నేడు 'నీట్' పీజీ

- రాష్ట్రవ్యాప్తంగా 56 కేంద్రాల్లో పరీక్ష రాయనున్న 17,627 మంది 3లో

బిహార్‌లో 'ఫెయిల్' ఉండదిక!

- 'నైపుణ్య శిక్షణకు అర్హులు'తో భర్తీ 14లో

ధాన్యం బకాయిల డబ్బు ఎక్కడ?

వేలం ధాన్యం రూ.3,983 కోట్లకు.. వసూలైంది రూ.వెయ్యి కోట్లే

- లావాదేవీలపై తాజాగా ఈడీ నజర్
- నిజామాబాద్, వనపర్తి జిల్లాల్లో మిల్లర్లకు నోటీసులు!

ఈ చిత్రంలోని రేకుల షెడ్డు.. అధికారులకు మాత్రం వందల లారీల ధాన్యం పట్టే పెద్ద రైస్ మిల్లుగా కనిపించింది. దీనిపేరు పవనసుత రైస్ మిల్లు. ఈ రేకుల షెడ్డు మిల్లుకు అధికారులు ఏకంగా 5,798 టన్నుల ధాన్యం కేటాయించారు.

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో రైస్ మిల్లర్ల నుంచి వేల కోట్ల రూపాయల విలువైన ధాన్యం, సీఎంఆర్ బకాయిల వసూళ్ల వ్యవహారం కీలక మలుపులు తిరుగుతోంది. ఐదు వారాల నుంచి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సోదాలు నిర్వహిస్తూ దర్యాప్తు ముమ్మరం చేస్తోంది. పౌరసరఫరాలశాఖ ఫిర్యాదులతో ఎగవేతకు పాల్పడిన మిల్లర్లపై పోలీసులు కేసులు నమోదు చేసి.. అరెస్టు చేసి జైళ్లకు పంపుతున్నారు. తనిఖీలు పెరుగుతున్న కొద్దీ కొత్త అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. నిజామాబాద్ జిల్లాలో మిల్లులకు సంబంధించి విచారణ ప్రారంభించగా తాజాగా వనపర్తి జిల్లాకు చెందిన మూడు రైస్‌మిల్లుల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

ధాన్యం లేదు.. డబ్బులు ఇస్తాం..సమయం కావాలి

చాలామంది మిల్లర్ల దగ్గర ప్రభుత్వం నుంచి తీసుకున్న ధాన్యం లేదు.. సీఎంఆర్‌గా ఇవాల్సిన బియ్యం ఇవ్వలేదు... తనిఖీలకు వెళుతున్న అధికారులకు డబ్బులు చెల్లిస్తామని.. అది కూడా వెంటనే కాకుండా సమయం కావాలని పలువురు మిల్లర్లు కోరుతున్నారు. 2022-23 రబీ సీజన్‌కు సంబంధించి వేలం ధాన్యం డబ్బులు మిల్లర్లు రూ.రూ.3,983 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు ...మిగతా 2లో

నేపాల్‌లోని దేవీఘాట్ గ్రామంలో ఇళ్లపైనా దట్టంగా పేరుకుపోయిన బురద

ఇదే గ్రామంలో ధ్వంసమైన తమ ఇంటిని పరిశీలిస్తున్న ఓ కుటుంబం

బతికున్నారేమోనని!

- నేపాల్ విలయంలో గల్లంతైన వారి కోసం వెతుకులాట
- 2,400కు చేరిన ఆచూకీ దొరకని వారి సంఖ్య
- అందులో 287 మంది భారతీయులు
- 682కు పెరిగిన మృతుల సంఖ్య
- 4,400 మంది సురక్షితం

కాఠ్‌మాండూ: ఆసుపత్రుల దగ్గర పడిగాపులు.. గోడలపై వేసిన పోస్టర్లలో తమవారి కోసం వెతుకులాట.. కుప్పకూలిన భవనాల పక్కన దీనంగా జనం.. బురద, మట్టిలో తమ వస్తువుల కోసం అన్వేషణ.. శిథిలాల మధ్య చనిపోయి పడి ఉన్న జంతువులు.. గల్లంతైన తమవారు తిరిగి రావాలని ప్రార్థనలు. ఇదీ నేపాల్‌లోని ప్రస్తుత స్థితి. బుధవారం వరద ముంచెత్తినప్పటి నుంచి సహాయక చర్యలు కొనసాగుతున్నా.. ...మిగతా 2లో

కళ్లులేవు..

ఇంజినీరింగ్ ఎందుకన్నారు!

కళ్లులేకున్నా... కటిక పేదరికం అడ్డుకున్నా... ఇంజినీరింగ్ చేయాలనుకున్నారతను. కానీ 'చూపులేనివాడివి ఇంజినీరింగ్ చేయలేవు' అంటూ నిబంధనలు చూపించారు అధికారులు. అయినా హైకోర్టు మెట్లెక్కి మరీ సీటు సాధించి... దేశంలోనే ఇంజినీరింగ్ చేసిన తొలి అంధుడిగా నిలిచారు. తిరుగులేని ఐటీ నిపుణుడిగా ఎదిగారు. కాసింత కుదురుకున్నాడని అనుకునేలోగానే క్యాన్సర్ మహమ్మారి దాడి చేసింది. దాన్నీ అధిగమించి నేడు జేపీ మోర్గాన్ అంతర్జాతీయ సంస్థకు చెందిన టెక్నికల్ విభాగంలో వైస్ ప్రెసిడెంట్‌గా సేవలందిస్తున్నారు జన్ను నాగబాబు. ఆయన స్ఫూర్తిదాయక ప్రయాణం ఆదివారం అనుబంధంలో...

JUBILEE HILLS CO-OPERATIVE HOUSE BUILDING SOCIETY'S
ELECTION
30.08.2026 TIME: 8 am to 3 pm
Bharatiya Vidya Bhavan's Public School, Road No 71, Jubilee Hills.
JHDS
VOTE FOR
BOLLINENI RAVINDRANATH
PANEL

CONTESTANTS Names & Symbols

SC / ST CATEGORY
2 Bat బ్యాటు — Sujatha Seelam

WOMEN CATEGORY
1 Battery Torch బ్యాటరీ లైటు — Dr. K. Anuradha Devi
2 BRUSH బ్రష్ — B. Ameeta Reddy

OPEN CATEGORY
3 DIESEL PUMP డీజిల్ పంప్ — M. Anand Kumar
9 KITE గాలి పటం — A. Janardhan Reddy
15 SLATE పలక — V. Prabhakar
4 FROCK గౌను — Anjaneya Babu.G.S.N.V
11 PRESSURE COOKER ప్రెషర్ కుక్కర్ — Devireddy Suneela Reddy
19 AIR CONDITIONER ఎయిర్ కండిషనర్ — Bollineni Ravindranath
6 GAS CYLINDER గ్యాస్ సిలిండర్ — Garakipati Sreenivasu
13 SAW రంపం — M. Namrata
20 BALLON గాలి బుడగ — Madhava Reddy. R
7 GAS STOVE గ్యాస్ పొయ్యి — Gogineni Ramesh Babu
14 SCISSORS కత్తెర — P. Nagaraju
24 BOTTEL సీసా — Satish Chandra

8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక 'టెట్'

16లో

ఇదీ సంగతి!

సొంత బడుల్లో మూల్యాంకనం బంద్

ఇతర పాఠశాలల టీచర్లతో జవాబుపత్రాల విశ్లేషణ

- మండల కేంద్రాల్లో వాల్యుయేషన్ క్యాంపులు
- 1-9 తరగతులకు ఎస్‌ఏ-1, ఎస్‌ఏ-2 పరీక్షలకు అమలు
- పదో తరగతిలో ఎస్‌ఏ-1కూ వర్తింపు
- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనానికి సంబంధించి పాఠశాల విద్యాశాఖ కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు విద్యార్థులు చదువుతున్న పాఠశాలల్లోని టీచర్లే జవాబుపత్రాలను దిద్ది మార్కులు కేటాయిస్తుండగా...ఇక నుంచి పదో తరగతి తరహాలోనే మూల్యాంకనం కొనసాగనుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

మూల్యాంకనంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ఎక్స్‌టర్నల్ వాల్యుయేషన్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. '1-9 తరగతులకు ఎస్‌ఏ-1(అర్ధ వార్షిక), ఎస్‌ఏ-2(వార్షిక) పరీక్షలకు, పదో తరగతికి ఎస్‌ఏ-1కు ఇది వర్తిస్తుంది. ఆ ప్రకారం మండల విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో మండల కేంద్రాల్లో వాల్యుయేషన్ కేంద్రాలు ఏర్పాటుచేసి. . ఇతర పాఠశాలల ఉపాధ్యాయులతో మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది' అని ఉత్తర్వులలో స్పష్టంచేశారు.

ఉత్తర్వులలో ముఖ్యాంశాలివీ...

■ పరీక్షలను నిర్ణీత టైం టేబుల్ ప్రకారం నిర్వహించాలి. పూర్తయిన వెంటనే జవాబుపత్రాలను కవర్లలో సీల్ చేసి, అదే రోజు మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో అందజేయాలి. ...మిగతా 2లో

(c) eenadu

వ్యాయామ విద్యకు మహర్దశ!

● రాష్ట్రంలోని ఏకైక కళాశాల పునరుద్ధరణకు సీఎస్ఆర్ నిధులు ● ముందుకొచ్చిన రెడ్డీస్ ల్యాబ్, గ్రీన్ పార్క్

ఈనాడు, హైదరాబాద్: అది రాష్ట్రంలోని ఏకైక ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల. విద్యార్థుల్లో దేహదారుఢ్యాన్ని పెంపొందించి... భవిష్యత్ వ్యాయామ ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చే సంస్థ. హైదరాబాద్ దోమలగూడలో 1958 సంవత్సరంలో ప్రారంభమైన కళాశాలలోని అధిక భవనాలు నిజాం కాలం నాటివి కావడంతో శిథిలావస్థకు చేరాయి. కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద కొత్త భవనాలు నిర్మించడంతోపాటు ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు రెండు కంపెనీలు ముందుకు రావడంతో మరో ఏడాదిన్న కాలంలో కళాశాలకు మహర్దశ పట్టనుంది.

అధ్యాపక పోస్టులన్నీ ఖాళీ

మొత్తం 11 ఎకరాల విస్తీర్ణంలోని ఈ కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(బీపీఎడ్), డిప్లొమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్(డీపీఎడ్), మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(ఎంపీఎడ్) కోర్సులు నడిచేవి. భవనాలు శిథిలావస్థకు చేరి కనీస వసతులు లేకపోవడం, శాశ్వత అధ్యాపకుల కొరత కారణంగా 2011 నుంచి పీజీ కోర్సును రద్దు చేశారు. ప్రస్తుతం ఏటా డీపీఎడ్‌లో 200, బీపీఎడ్‌లో 60 మంది ప్రవేశాలు పొందుతున్నారు. అయినా... కనీస వసతులు లేక హాస్టల్ సౌకర్యాన్ని తొలగించారు. ప్రస్తుతం పరిపాలనా భవనం రేకుల షెడ్‌లో కొనసాగుతోంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో 2023 సెప్టెంబరులో అప్పటి ప్రభుత్వం రూ.20 కోట్లు కేటాయించి కొత్త భవనాలకు శంకుస్థాపన చేసింది. నిధులు మంజూరు చేయకపోవడంతో దుస్థితి కొనసాగుతోంది. కళాశాలకు 20 మందికిపైగా అధ్యాపకులు అవసరం. పదవీ విరమణ పొందుతున్న అధ్యాపకుల స్థానంలో కొత్త వారిని నియమించకపోవడంతో ప్రస్తుతం రెగ్యులర్ అధ్యాపకులే లేరు. రెగ్యులర్ ఉద్యోగిగా ఉన్న ప్రిన్సిపల్ సైతం ఏడాది క్రితం పదవీ విరమణ పొందడంతో... పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్‌ను ఇన్‌ఛార్జిగా నియమించారు.

ఆధునిక ప్రాంగణానికి రెండు సంస్థలు సిద్ధం...

జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి(ఎన్‌సీటీఈ) నిబంధనల మేరకు కొత్తగా పరిపాలనా భవనం, తరగతి గదులు, హాస్టళ్లు, సింథటిక్ ట్రాక్, జిమ్, యోగా సెంటర్ నిర్మించాలి. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో... హాస్టల్ భవనాల నిర్మాణానికి గ్రీన్ పార్క్ హోటల్, మిగిలిన భవనాల నిర్మాణం, ఇతర వసతుల కల్పనకు రెడ్డీస్ ల్యాబ్ సూత్రప్రాయంగా అంగీకరించాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. 'శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చినప్పుడు. తరగతుల నిర్వహణకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక షెడ్లు నిర్మిస్తున్నాం. తగిన విద్యార్హతలు ఉన్న ప్రభుత్వ టీచర్లకు పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించి త్వరలో 22 మందిని అధ్యాపకులుగా నియమిస్తాం. కొత్త ప్రాంగణం నిర్మాణానికి దాదాపు రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు అవసరమవుతాయి. ప్రస్తుతం అంచనాలు రూపొందిస్తున్నాం" అని ఆయన వివరించారు.

శిథిలావస్థకు చేరిన హాస్టల్ భవనం

ప్రస్తుతం రేకుల షెడ్డులో కొనసాగుతున్న హైదరాబాద్ దోమలగూడలోని ప్రభుత్వ వ్యాయామ కళాశాల పరిపాలనా భవనం

డీఎంఈ తరహాలో డీఎన్ఈ..!

ఇక నర్సులంతా ఒకే గొడుగు కిందకు

ఈనాడు, హైదరాబాద్: ప్రస్తుతం డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) కింద వైద్య కళాశాలల పరిపాలన, వైద్య విద్య, బోధనాసుపత్రుల నిర్వహణ తదితర విభాగాల పర్యవేక్షణ జరుగుతోంది. ఇదే తరహాలో డైరెక్టరేట్ ఆఫ్ నర్సింగ్ ఎడ్యుకేషన్(డీఎన్ఈ)ను త్వరలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో 'నర్సింగ్ డైరెక్టరేట్' విభాగాలు సమర్థంగా పనిచేస్తున్నాయి. వీటిల్లో మిజోరం, పశ్చిమ్ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లోని డీఎన్ఈలను అధ్యయనం చేసేందుకు మూడే వేర్వేరు బృందాలు ఆయా రాష్ట్రాలకు వెళ్లనున్నాయి. అనంతరం ఉత్తమ విధానాలపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేస్తాయి.

ప్రయోజనాలు అనేకం: రాష్ట్రంలో డీఎంఈ, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్, ప్రజారోగ్య విభాగం(డీహెచ్) మూడు విభాగాల పరిధిలో సుమారు 16 వేల మంది వరకు నర్సులు విధులు నిర్వర్తిస్తున్నారు. డీఎన్ఈ ఏర్పాటైతే ఏఎన్ఎంల నుంచి నర్సింగ్ కళాశాలల్లో బోధించే నర్సుల వరకు... నర్సింగ్ విద్య నుంచి రోగులకు అందే సేవల వరకు అంతా ఒకే గొడుగు కిందకు వస్తారు. ఫలితంగా పరిపాలన సులువు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో గత కొన్నేళ్లలో కొత్త ఆసుపత్రులు, అదనపు పడకలు ఏర్పాటైనందున అందుకు తగ్గట్లు నర్సుల పోస్టులు కూడా పెరగాల్సి ఉంది.

బతికున్నారేమోనని!

(మొదటి పేజీ తరువాయి)

గల్లంతైనవారి ఆచూకీ పూర్తిగా లభించడంలేదు. మృతులతో పాటు ఆచూకీ దొరకని వారి సంఖ్య కూడా పెరుగుతోంది. ఇప్పటికీ 2,400 మంది ఎక్కడ ఉన్నారో. . ఏమయ్యారో తెలియడం లేదు. వారిలో 320 మంది విదేశీయులుకాగా... భారతీయులు 287 మంది ఉన్నారు. విపత్తు సంభవించి నాలుగు రోజులు కావడంతో ఆశలు సన్నగిల్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో చిక్కుకున్న దాదాపు 4,400 మందిని సహాయక బృందాలు సురక్షిత ప్రాంతానికి తరలించగలిగాయి. అందులో 167 మంది భారతీయులు. మిగిలినవారు చైనా, ఉక్రెయిన్, జర్మనీ, మాల్టా, అమెరికా, తుర్కియే, పోర్చుగల్, రష్యా, స్పెయిన్, స్విట్జర్లాండ్, ఇటలీ, ఒమన్, బెల్జియం, బల్గేరియా దేశాలకు చెందినవారున్నారు. రహదారులు ధ్వంసం కావడంతో చాలా మందిని హెలికాప్టర్ల ద్వారానే తరలిస్తున్నారు.

- మరోవైపు టిబెట్‌లో 550 మంది ఆచూకీ తెలియడం లేదు. నేపాల్‌లో మృతుల సంఖ్య 675గా తేలగా.. టిబెట్‌లో ఏడుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. దీంతో మొత్తం మృతుల సంఖ్య 682కు చేరుకుంది.
- వరద దెబ్బతిన్న ప్రాంతాల్లో వర్షాలు పడేఅవకాశముందని నేపాల్ వాతావరణశాఖ శనివారం హెచ్చరించింది.

వెతుకులాటలో వేల మంది..

11,000 మంది భద్రతా సిబ్బంది, 5,000 మంది నేపాల్ సైనిక సిబ్బంది సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నారు. భారత్ నుంచి 11 మంది వైద్య సిబ్బంది, టన్నెల్ నిపుణులు నేపాల్‌లో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. వారు శనివారం త్రిశూలివద్ద జల విద్యుత్తు ప్రాజెక్టు టన్నెల్‌లో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.

- త్రిశూలి, రసువాల్లోని టన్నెళ్ల నుంచి ఇప్పటిదాకా 191 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.
- 1,706 మందికి వైద్య సాయం అందిస్తున్నారు.
- విపత్తు సమయంలో భారత్ అందిస్తున్న సాయాన్ని నేపాల్ ప్రశంసించింది. ప్రధాని మోదీ ఎంతో ఉదారంగా వ్యవహరిస్తున్నారని కొనియాడింది.
- రసువా జల విద్యుత్తు ప్రాజెక్టు నుంచి నలుగురు భారతీయులను శనివారం బయటకు తీసుకొచ్చారు.

మరో మార్గం ద్వారా..

టిబెట్‌లో చిక్కుకున్న 120 మంది భారతీయులను మరో మార్గంద్వారా శనివారం నేపాల్‌కు తరలించారు. మానసరోవర్ యాత్రికులకు గైరాంగ్-నేపాల్ సరిహద్దు ప్రధాన మార్గంగా ఉండేది. వరదలకు అది ధ్వంసం కావడంతో ప్రస్తుతం జాంగ్ము మార్గం ద్వారా తరలించారు.

- డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్ సతీశ్‌రెడ్డి శనివారం జాంగ్ము మార్గం ద్వారానే నేపాల్ చేరుకున్నారు. జాంగ్మువద్ద వందల బస్సులు, వాహనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఆగస్టు 23న ఆయన 31 మందితో టిబెట్‌కు వెళ్లారు.
- గైరాంగ్ నుంచి 1,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని, వారిలో 555 మంది పర్యాటకులని చైనా అధికార మీడియా వెల్లడించింది.

భారీ సాయం

వరద సహాయక చర్యల కోసం.. నేపాల్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు, వ్యక్తుల నుంచి భారీగా విరాళాలొస్తున్నాయి.

- 87ఏళ్ల రాజీ రాణా అనే దాత 10.98 మిలియన్ నేపాలీ రూపాయలను విరాళంగా అందజేశారు.
- ఓ ప్రైవేటు సంస్థ 150 మిలియన్లను, మరో సంస్థ 50 మిలియన్లను అందజేసింది.
- ఇప్పటిదాకా ప్రధాని సహాయ నిధికి 2.295 బిలియన్ నేపాలీ రూపాయలు విరాళాలుగా వచ్చాయి.

97 ఏళ్ల బామ్మ సురక్షితం

కేర్ సెంటర్ నుంచి 97 ఏళ్ల గుణ మాయ బొహరాను నాలుగు గంటలు కష్టపడి సహాయక సిబ్బంది రక్షించారు. ఆసుపత్రిలో ఆమె కోలుకుంటున్నారు. కేర్ సెంటర్‌లో పేరుకుపోయిన బురద నుంచి ఆమెను బయటకు తీసుకొచ్చి ఎక్స్‌కావేటర్ టబ్‌లో తరలిస్తున్న దృశ్యాలు వైరలయ్యాయి. తరలించే సమయంలో ఆమె ఒంటినిండా బురదే ఉంది. ఆమె యోధురాలిలా బయటకు వచ్చారని ఆమె మనవడు దీపక్ బొహరా తెలిపారు. ఆమె కోసం అతడు కాఠ్‌మాండూ నుంచి ఘటనా స్థలికి వెళ్లారు. అయితే మిగిలినవారు చనిపోవడం తనను కలచివేసిందని దీపక్ తెలిపారు.

నేపాల్‌లో వరద ప్రభావిత ప్రాంతం దేవీఘాట్ గ్రామంలో తమ ఇళ్ల నుంచి వస్తువులను తీసుకెళ్తున్న స్థానికులు

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయం, వరంగల్

ఇ. ప్రొక్యూర్‌మెంట్ సవరణ టెండరు ప్రకటన

టెండరు నోటీసు నెం.Roc No.D/1249/2021/Phase-II, తేది: 28.08.2026

దిగువ తెలిపిన పని కొరకు టెండర్లు కోరబడుచున్నవి: పని పేరు: రూ.19.00 కోట్ల అంచనా వ్యయంతో హన్మకొండ, భద్రకాళి దేవాలయం చుట్టూ (నైరుతి వైపు) మాడవీధుల నిర్మాణం Phase-II బిడ్ దాఖలు ముగింపు తేది, సమయం: 03.09.2026 మ.3.00 గం.కు, టెక్నికల్ బిడ్ తెరుచు తేది, సమయం: 03.09.2026 మ.3.15 గం.కు. ఫైనాన్షియల్ బిడ్ తెరుచు తేది, సమయం: 04.09.2026 మ.3.15 గం.కు. పూర్తి వివరాలను **www.tender.eprocurement.gov.in** నందు చూడవచ్చును.

సం/- వైస్ చైర్మన్ KUDA, వరంగల్

DIPR R.O. No. 8849-PP/CL/ADVT/2026-27, తేది: 29.08.2026.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల మండలి
O/o చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), ఖైరతాబాద్ జోన్ -VIII, ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్- 038, టీజి.

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

'ఇ'-టెండరు ప్రకటన నెం.& తేది	పని పేరు	సుమారు అంచనా కాంట్రాక్టు విలువ:
EP-67/CGM(E)/ ఖైరతాబాద్ జోన్-VIII // రెవెన్యూ బిల్లింగ్ అండ్ కలెక్షన్ /202627, తేది: 2026-27 28.08.2026.	హైదరాబాద్ రీజియన్ (O అండ్ M డివిజన్ నెం. XVI), ఖైరతాబాద్ జోన్, అమీర్‌పేట్ సర్కిల్, అమీర్‌పేట్ వార్డు పరిధిలో ఒక సంవత్సర వ్యవధికి రెవెన్యూ బిల్లింగ్ మరియు కలెక్షన్ (సర్వీసులు మరియు మెటీరియల్స్) యొక్క మ్యానింగ్ మరియు ఆపరేషన్.	రూ.201.06 లక్షలు

1) ఆన్‌లైన్‌లో బిడ్ డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 29.08.2026 నుండి. 2) సంబంధిత చీఫ్ జనరల్ మేనేజర్ (Engg) పేరు మరియు చిరునామా: చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), ఖైరతాబాద్ జోన్ -VIII, HMWSSB, ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్- 500038. 3) సమాచారాన్ని ప్రధానంగా 'ZIP' ఫార్మెట్‌లో అప్‌లోడ్ చేయవల్సిందిగా కాంట్రాక్టర్లు/సంస్థలకు విజ్ఞప్తి. 4) తదుపరి వివరాలను http://www.tender.telangana.gov.in నందు చూడవచ్చును.

సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), ఖైరతాబాద్ జోన్ -VIII, ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్- 038, టీజి.

తెలంగాణ ప్రభుత్వము
కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ, వరంగల్

ఆర్‌సి. నెం.ఇ1/917/2026 తేది: 29-8-2026

ప్రి- బిడ్ సమావేశం

కమర్షియల్ ప్లాట్ల అమ్మకం మరియు బిల్డింగ్ లీజు

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ, వరంగల్ వారు **హనుమకొండ వద్ద KUDA కార్యాలయంలో 10-9-2026న** ఓపెన్ బహిరంగ వేలం ద్వారా ప్రి- బిడ్ సమావేశానికి ఆహ్వానిస్తున్నారు.

లొకేషన్	సైటు వివరాలు
18.002183 79.563010	హనుమకొండ, న్యూ బస్‌స్టేషన్ సమీపాన, బాలసముద్రంపక్క ప్రధాన ప్రదేశంలో కమర్షియల్ ప్లాట్లను కొనుగోలు చేయదలచిన మరియు కమర్షియల్ కాంప్లెక్సులు, మాల్స్, సూపర్ మార్కెట్లు, ఆసుపత్రులు, ఐటి హబ్, ఇన్‌స్టిట్యూషన్లు వగైరాలను నిర్మించదలచిన ఔత్సాహిక బిడ్డర్లు అనగా డెవలపర్లు/ఇన్‌స్టిట్యూషన్లు/కార్పొరేట్ కార్యాలయాలు/వ్యక్తులు. సమయం: మ.3.30 గం.లు.
18.006703 79.565250	హనుమకొండ వద్ద ప్రస్తుతమున్న KUDA భవనంలోని ప్రధాన స్థలాల (spaces) యొక్క లీజు. ఐటి కార్యాలయాలు/బ్యాంకులు/క్లినిక్‌లు/ఇన్‌స్టిట్యూషన్లు వగైరాలకు అనుకూలం. "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే స్థితిలో". గ్రౌండ్ ఫ్లోర్: 20,636 చ.అ.లు. ఫర్నిష్ స్థలం 1వ అంతస్తులో: 11,633 చ.అ.లు మరియు 2వ అంతస్తులో: 7,658 చ.అ.లు. సమయం: సా.4.30 గం.లు.

మా కాంటాక్ట్ నెంబర్లు: 9866514550/7702552226/7337222469

సం/- శ్రీమతి చాహత్ బాజ్‌పాయి, ఐఎఎస్, వైస్-చైర్మన్, KUDA

DIPR R.O.No. 8910-PP/CL/ADVT/2026-27, తేది: 29-8-2026

కొత్తగూడెం నగరపాలక సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

టెండరు ప్రకటన

టెండరు ప్రకటన నెం.:ఇ1/42/వర్క్స్/2026-27, తేది: 29-8-2026.

పని వివరం: యుఐడిఎఫ్ మరియు నగరాభివృద్ధి నిధులతో కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలో కొన్ని అభివృద్ధి పనులు(1వ/3వ పిలుపు). **అంచనా వ్యయం: 2554.00 లక్షలు.** టెండరు ప్రక్రియ షెడ్యూలు: బిడ్ దాఖలుకు ప్రారంభ తేది: 1-9-2026 ఉ.10.30 గం.లకు. బిడ్ దాఖలుకు ముగింపు తేది, సమయం : 8-9-2026 సా.4.30 గం.లు. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 8-9-2026 సా.4.45 గం.లకు. ప్రైస్ బిడ్ తెరచు తేది: 8-9-2026 సా.5.00 గం.లకు.

ఆసక్తి వ్యక్తీకరణ

ఇ1/36/ఇఒఐ/2026-27 తేది: 29-8-2026

కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలో ట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్‌మెంట్-2026 క్రింద "రోడ్డు నెట్‌వర్కులు, కమర్షియల్ కాంప్లెక్సులు, చెరువుల అభివృద్ధి, నీటి సరఫరా అభివృద్ధి వగైరా సహా కార్పొరేషన్ అంతటా మొబిలిటీ కారిడార్ అభివృద్ధి" కొరకు డిపిఆర్ తయారీకై ఇదే తరహా పనులలో అనుభవంగల కన్సల్టెంట్ల నుండి ఆసక్తి వ్యక్తీకరణ కోరబడుతున్నది.

బిడ్ దాఖలుకు ప్రారంభ తేది: 31-8-2026 సా.4.30 గం.లకు. బిడ్ దాఖలుకు ముగింపు తేది, సమయం : 7-9-2026 సా.4.30 గం.లు. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 7-9-2026 సా.4.45 గం.లకు. ప్రైస్ బిడ్ తెరచు తేది: 7-9-2026 సా.5.00 గం.లకు. తదుపరి వివరాలను ఆన్‌లైన్ ఇ-ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫామ్ https://tender.telangana.gov.inనందు చూడవచ్చును.

సం/- కమిషనర్, కొత్తగూడెం నగరపాలక సంస్థ

DIPR R.O.No. 8846-PP/CL/ADVT/2026-27, తేది: 29-8-2026

ధాన్యం బకాయిల డబ్బు ఎక్కడ?

(మొదటి పేజీ తరువాయి)

వసూలైంది దాదాపు రూ.వెయ్యి కోట్లే. మిగతా రూ.2,983 కోట్లు ఎటు వెళ్లింది అన్నది కీలకంగా మారింది. డబ్బు పెట్టుబడుల రూపంలోకి మారిందా.. ఎవరి పేరుతో పెట్టుబడులున్నాయి... అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 2018-19 నుంచి 2025-26 వరకు పలు సీజన్ల వడ్లను మిల్లర్లు దారి మళ్లించారు. ఇందులో 2022-23 రబీ వేలం ధాన్యం భారీగా దారి మళ్లింది. 2018 నుంచి అన్ని సీజన్లకు సంబంధించి..అత్యధిక బకాయిలు ఉన్న టాప్-20 మిల్లర్ల జాబితాను పౌరసరఫరాలు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలు రూపొందించాయి. ఇవే వివరాలు ఈడీకి చేరినట్లు తెలుస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్‌లో మాజీ ప్రజాప్రతినిధికి సంబంధించినవిగా భావిస్తున్న మిల్లుల్లో జరిగిన కోట్ల రూపాయాల అక్రమాలపై ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఆ జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి నుంచి కూడా వివరాలు తీసుకున్నట్లు తెలిసింది. వనపర్తి, సూర్యాపేట జిల్లాల్లో ఎక్కువ బకాయిలు ఉన్న మిల్లర్ల వ్యవహారంపైనా ఈడీ దృష్టి పెట్టి వివరాలు సేకరించినట్లు సమాచారం.

ఆ జిల్లాల్లోనే అత్యధికంగా..

అత్యధిక బకాయిలున్న టాప్-20 మిల్లర్లలో అత్యధికంగా సూర్యాపేట జిల్లాలో ఆరుగురు ఉన్నారు. నల్గొండలో నలుగురు, వనపర్తి జిల్లాలో ముగ్గురు..ఇతర జిల్లాల్లో మిగతావాళ్లు ఉన్నారు. ఈ 20 మంది మిల్లర్ల నుంచే రూ.752.12 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. మిల్లర్ల అక్రమ దందాపై రాష్ట్ర ప్రభుత్వం జులై 10 నుంచి దృష్టి సారించింది. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు సీఎస్ ఆదేశించారు. తాజాగా ఈడీ రంగ ప్రవేశం సంచలనంగా మారుతోంది.

ఒకపక్క ఆర్ఆర్ నోటీసులు.. మరోపక్క ఈడీ

మిల్లర్ల అక్రమాల తీవ్రతను పౌరసరఫరాలశాఖ వివరిస్తూ పోలీసుశాఖ ద్వారా పీడీ యాక్టుతో జైలుకు పంపిస్తోంది. కొందరు మిల్లర్లు రూ.కోట్ల బకాయిలు చెల్లించకుండా జైలుకు వెళ్లడానికి సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి పౌరసరఫరాలశాఖ ఆర్ఆర్ యాక్టును ప్రయోగిస్తోంది. ఒక్క మహబూబాబాద్ జిల్లాలోనే ఐదుగురు మిల్లర్లకు ఆర్ఆర్ యాక్టు కింద నోటీసులు జారీ చేసింది. వారి నుంచి రావాల్సిన బకాయిలు రూ.55.25 కోట్లుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో రెండు మిల్లులు కేసముద్రం..మిగతావి కురవి, ఎల్లంపేట, అప్పరాజుపల్లె కేంద్రంగా వ్యాపారం చేస్తున్నాయి. ఇలా వివిధ జిల్లాల్లో నోటీసులు, కేసుల ప్రక్రియ సాగుతోంది. మరో పక్క ఈడీ రంగంలోకి దిగింది.

చిన్న మిల్లులో పెద్ద దందా!

● 10 లారీల సరకు కూడా పట్టని రేకుల షెడ్డుకు రూ.కోట్ల ధాన్యం కేటాయింపు

● అధికారుల మిలాఖత్‌పై అనుమానాలు

ఈనాడు డిజిటల్, కరీంనగర్: న్యూస్‌టుడే-మంథని: పెద్దపల్లి జిల్లా మంథనిలోని పవనసుత రైస్ మిల్లుకు కేటాయించిన ధాన్యాన్ని మర ఆడించి బియ్యం ఇవ్వలేదని పౌర సరఫరాల సంస్థ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు రెండ్రోజుల కిందట కేసు నమోదు చేయగా ఇందులో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. 2021-22 ఖరీఫ్, రబీ సీజన్లలో మొత్తం 5,798.080 టన్నుల ధాన్యాన్ని ఈ రైస్ మిల్లుకు అప్పగించారు. మొత్తం 3,891.295 టన్నుల సీఎంఆర్‌ను ప్రభుత్వానికి అందించాల్సి ఉంది. ఇప్పటికి 1,069.380 టన్నులే అందించారు. బకాయి ధాన్యం, జరిమానా కలిపి మొత్తం రూ.12,28,14,365 కట్టాల్సి ఉంటుందని అధికారులు ఫిర్యాదులో పేర్కొన్నారు. 10 లారీల ధాన్యం కూడా నిల్వ ఉంచే సామర్థ్యం లేని ఈ చిన్న మిల్లుకు.. అధికారులు వందల లారీల ధాన్యాన్ని ఏ ప్రాతిపదికన కేటాయించారనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. అధికారుల మిలాఖత్‌పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఇదీ వాస్తవ చిత్రం...

మంథని మండలంలోని ఓ రైస్ మిల్లు యజమాని రూ.10 కోట్ల విలువైన ధాన్యం బకాయిలు చెల్లించకపోవడంతో ప్రభుత్వం ఆ మిల్లును డిఫాల్ట్‌గా ప్రకటించింది. దీంతో ఆయన పవనసుత మిల్లును లీజుకు తీసుకుని, ఆ మిల్లు పేరిట ధాన్యం పొందారు. ఆ ధాన్యాన్ని తన పాత మిల్లుకే తరలించి బియ్యంగా మార్చారు. కానీ ప్రభుత్వానికి తిరిగి అప్పగించలేదు. ఈ వ్యవహారం వెనుక అధికారుల హస్తలాఘవం సైతం స్పష్టంగా కనిపిస్తోంది.

అసలు సూత్రధారిని కాదని..

అధికారులు డిఫాల్ట్ మిల్లు యజమానిని పక్కన పెట్టి సహ భాగస్వామిపై పోలీసులకు ఫిర్యాదు చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. కాగితాలపై సంతకాల ఆధారంగా ఫిర్యాదు, కేసు నమోదైనట్లు కనిపిస్తున్నా.. వాస్తవంగా బడా మిల్లర్‌పై నేరుగా చర్యలు తీసుకోకుండా పెద్దఎత్తున ఒత్తిళ్లు ఉన్నట్లు సమాచారం.

సొంత బడుల్లో మూల్యాంకనం బంద్

(మొదటి పేజీ తరువాయి)

- మండల కేంద్రంలో సీసీ కెమెరాలు, కంప్యూటర్లు, ఇంటర్నెట్ సహా అన్ని సౌకర్యాలు ఉన్న చోట మూల్యాంకన క్యాంపు ఏర్పాటుచేయాలి.
- ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ఒకరు, ఉన్నత పాఠశాలలకు ఒకరు చొప్పున...క్యాంపునకు ఎవాల్యేయేషన్ ఇన్‌ఛార్జులను నియమించాలి.
- ఏ ఉపాధ్యాయుడికీ సొంత పాఠశాల విద్యార్థుల జవాబు పత్రాలను కేటాయించరాదు. సబ్జెక్టు అర్హత, బోధనా అనుభవం ఆధారంగా తగినంత మందిని మూల్యాంకన విధుల్లో నియమించాలి.
- మూడు నుంచి ఐదు రోజుల్లో జవాబుపత్రాలను దిద్దడం పూర్తి చేయాలి. అదే రోజు ఆన్‌లైన్‌లో మార్కులను నమోదు చేయాలి.
- డీఈఓలు స్పాట్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ...నిర్దేశిత గడువులోపు ఆన్‌లైన్ ఎంట్రీ పూర్తి చేయించాలి.

ఏటా రూ.10 కోట్ల వరకు వ్యయం

ప్రభుత్వ, మండల, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 16.40 లక్షల మంది విద్యార్థులున్నారు. 1-5 తరగతుల జవాబు పత్రాలు దిద్దేందుకు ఒక్కో దానికి రూ.2 చొప్పున, 6-10 తరగతులకు రూ.3 చొప్పున టీచర్లకు చెల్లిస్తామని డైరెక్టర్ స్పష్టంచేశారు. ఆ ప్రకారం రూ.5.57 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. దానికితోడు ఒక్కో ఎంఆర్‌సీ కేంద్రానికి రూ.10 వేల చొప్పున ఇస్తామని పేర్కొన్నారు. ఆ ప్రకారం 629 మండలాలకు దాదాపు రూ.63 లక్షల వ్యయం అవుతుంది. ఇక జవాబుపత్రాల ప్యాకింగ్, రవాణా, ఇతర వ్యయాలు కలిపి మొత్తం కనీసం రూ.10 కోట్లు అవుతుందని భావిస్తున్నారు.

NICMAR University of Construction Studies — HYDERABAD —

RECRUITMENT FOR THE POSITION OF VICE-CHANCELLOR

THE SEARCH-CUM-SELECTION COMMITTEE INVITES APPLICATIONS FOR THE POST OF VICE-CHANCELLOR AT NICMAR UNIVERSITY OF CONSTRUCTION STUDIES, HYDERABAD

The National Institute of Construction Management and Research (NICMAR) is a pioneering organisation for the promotion of education, training, research, professionalism, and skill formation at all levels of the construction and other allied industries. NICMAR is an independent, autonomous, non-government, non-profit entity incorporated in India in September 1983 as a Society and a Public Trust. NICMAR established a self-financed private university, "NICMAR University of Construction Studies" at Hyderabad under Telangana State Private Universities (Establishment and Regulation) Act, 2018 (and subsequent amendments/notifications, including Act No. 11 of 2024)

NICMAR is in the process of appointing a **Vice-Chancellor for NICMAR University of Construction Studies, Hyderabad** to lead the university. The Hon'ble Chancellor of the University has constituted a Search-cum-Selection Committee to identify and recommend eminent academicians for this prestigious position. Through this public notification, nominations, and a talent search process, the Committee invites applications and nominations from distinguished academicians who meet the qualifications, experience, and eligibility criteria prescribed under the UGC Regulations for the appointment of Vice-Chancellor.

- A person possessing the highest level of competence, integrity, morals, and institutional commitment is to be appointed as Vice-Chancellor. The person shall be a distinguished academician with a minimum of 10 years of experience as Professor in a university or in a reputed research and/or academic administrative organisation, with proof of having demonstrated academic leadership and experience in educational planning and administration at national and international level.
- The minimum qualifications and eligibility shall be as per UGC regulations, details of which are available on the University website. The Committee, however, reserves the right to shortlist candidates in line with institutional priorities and alignment. Applications are invited from eminent academicians with a distinguished background in Engineering, Technology, or Management, whose vision and expertise resonate with the University's academic focus.
- The age limit shall be governed in accordance with the provisions of the UGC Regulations and the State Private Universities Act, Telangana (Act No. 11 of 2018)
- Applications and nominations from eligible candidates must be submitted through the online form along with a cover letter, latest résumé, and required supporting documents on or before ~~23rd August 2026, 5:00 PM~~ **13th September 2026, 5:00 PM (extended date of receiving the application).**

Please follow this link to access the online form: https://nconnect.nicmar.ac.in/hyderabad/careers/vice-chancellor

Search-Cum-Selection Committee
NICMAR University of Construction Studies

తీపి పదార్థాలు ఇంకా తినాలనిపిస్తుంది

తీపి పదార్థాలు తిన్నప్పుడు మెదడులో ఆనంద హార్మోన్ డోపమైన్ విడుదలై వాటిని మళ్లీమళ్లీ తినాలనిపిస్తుంది. ఎంత తీపి తిన్నా అది సాధారణంగానే ఉంటుంది. దీంతో తీపి పదార్థాలు తినాలనే కోరిక నుంచి బయటపడటం కష్టమనిపిస్తుంది. ఆ బలహీనతకు లోనుకాకుండా బయటపడితే ఆరోగ్యానికి అది తొలి మెట్టు అవుతుంది.

– బ్రియాన్ నియాన్‌డొరొ, కంటెంట్ రైటర్

గ్రహం అనుగ్రహం 30-8-2026 ఆదివారం

శ్రీ పరాభవ నామ సంవత్సరం; దక్షిణాయనం;
వర్షరుతువు, శ్రావణ మాసం, బహుళ పక్షం

విదియ: ఉ. 9-16 తదుపరి తదియ; **ఉత్తరాభాద్ర:** తె. 4-30 తదుపరి రేవతి; **వర్జ్యం:** మ. 2-04 నుంచి 3-40 వరకు; **అమృత ఘడియలు:** రా. 11-41 నుంచి 1-18 వరకు; **దుర్ముహూర్తం:** సా. 4-34 నుంచి 5-24 వరకు; **రాహుకాలం:** సా. 4-30 నుంచి 6-00 వరకు

సూర్యోదయం: ఉ.5.48; **సూర్యాస్తమయం:** సా.6.14

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
రాజమహేంద్రవరం	40.0	26.5
తిరుపతి	38.6	27.5
ఒంగోలు	38.3	30.5
నెల్లూరు	38.2	28.8
విశాఖపట్నం	36.2	28.6
అనంతపురం	35.7	25.0
గుంటూరు	35.0	26.0
విజయవాడ	34.6	28.3
ఖమ్మం	34.2	23.0
భద్రాచలం	33.2	25.5
మెదక్	32.4	23.8
హనుమకొండ	32.0	24.0
నల్గొండ	32.0	23.6
రామగుండం	31.4	26.3
నిజామాబాద్	30.2	24.5
హైదరాబాద్	30.2	23.9
మహబూబ్‌నగర్	30.0	23.5
ఆదిలాబాద్	29.8	24.2

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
మహిళా, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, రంగారెడ్డి జిల్లా

నెం.359/ICDS/2026 తేది: 29.08.2026

రంగారెడ్డి జిల్లాలోని (7) ఐ.సి.డి.యస్ ప్రాజెక్టుల పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ల పోస్టులు భర్తీచేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి. వివిధ ఖాళీలు మరియు వాటి అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలకోసం https://www.wdcw.tg.nic.in వెబ్ సైట్ ను సందర్శించగలరు. దరఖాస్తులు తేది: 31/08/2026 నుండి 10/09/2026 సా. 5.00 గంటల లోపు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడును.

క్ర.సం.	ప్రాజెక్ట్ పేరు	అంగన్వాడీ టీచర్ పోస్టుల ఖాళీలు
1	ఆమనగల్	31
2	చేవెళ్ల	29
3	హయత్ నగర్	3
4	ఇబ్రహీంపట్నం	21
5	మహేశ్వరం	10
6	శేరిలింగంపల్లి	5
7	షాద్ నగర్	26
	Total	125

ఈ నోటిఫికేషన్ పూర్తిగా రద్దు చేయడానికి గానీ, మార్పులు చేయడానికి గాని జిల్లా కలెక్టర్, చైర్మన్, రంగారెడ్డి జిల్లా గారికి పూర్తి అధికారము కలదు. సం/- జిల్లా కలెక్టర్, చైర్మన్ రంగారెడ్డి జిల్లా

DIPR R.O.No.8928-PP/CL/ADVT/2026-27 Date: 29-08-2026

(c) eenadu

పవర్ బ్యాంక్‌తో ఆటలొద్దు!



● సూరత్‌కు చెందిన ఓ మహిళ పవర్ బ్యాంక్‌కు ఛార్జింగ్ పెట్టి బయటకు వెళ్లి వచ్చేలోపు అది పేలి గది మొత్తం కాలిపోయింది. అదృష్టవశాత్తు లోపల ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

● సంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ బాలుడు ఇటీవల వాడిపడేసిన పవర్ బ్యాంక్‌తో ఆడుకుందామని జేబులో పెట్టుకుని వెళ్తుండగా అది పేలడంతో తీవ్ర గాయాలయ్యాయి.

మొబైల్ ఫోన్‌కు అత్యవసర సమయంలో ఛార్జింగ్ అందించే పవర్ బ్యాంక్ ఇప్పుడు చాలామంది దగ్గర తప్పనిసరి పరికరంగా మారింది. అయితే ఇందులో ఉపయోగించే లిథియం-అయాన్ బ్యాటరీల్లో లోపాలు, నాసిరకం ఉత్పత్తులు, తప్పు ఛార్జింగ్ పద్ధతులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. పవర్ బ్యాంక్‌ను ఎలా ఉపయోగించాలి? ఎలాంటి సంకేతాలు కనిపిస్తే పక్కన పెట్టాలి?

పేలుడుకు ప్రధాన కారణాలివే..

- నాణ్యత లేని సెల్స్ లేదా తక్కువ నాణ్యత కలిగిన పవర్ బ్యాంకులలో అంతర్గత లోపాలు ఏర్పడే అవకాశం ఎక్కువ. సెల్‌లో షార్ట్‌సర్క్యూట్ జరిగితే వేడి వేగంగా పెరిగి ప్రమాదానికి దారితీయొచ్చు.
- పవర్ బ్యాంక్‌ను ఎండలో, కారులో, దిండు లేదా దుప్పటి కింద పెట్టి ఛార్జ్ చేయడంతో వేడి బయటకు వెళ్లే అవకాశం తగ్గుతుంది. ఉష్ణోగ్రత అధికమైతే బ్యాటరీ దెబ్బ తినే ప్రమాదం ఉంటుంది.
- కిందపడటం, బలంగా ఢీకొనడం వల్ల లోపలున్న బ్యాటరీ సెల్ దెబ్బ తినొచ్చు. బయటకు పెద్దగా అది కనిపించకపోయినా లోపల నష్టం ఉండవచ్చు.
- తగిన ప్రమాణాలు లేని ఛార్జర్, కేబుల్ వాడటం వల్ల అవసరానికి మించిన కరెంట్ లేదా వేడి ఏర్పడే అవకాశం ఉంటుంది. బ్యాటరీ ఉబ్బడం, పవర్ బ్యాంక్ ఆకారం మారడం ప్రమాదానికి ముందస్తు సంకేతం. ఇలాంటి పరికరాన్ని మళ్లీ ఛార్జ్ చేయకూడదు. పవర్ బ్యాంక్‌ను నెలల తరబడి పూర్తిగా ఖాళీ స్థితిలో ఉంచడం వల్ల బ్యాటరీ సామర్థ్యం దెబ్బతినొచ్చు.

ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆపేయండి!

- పవర్ బ్యాంక్ అసాధారణంగా వేడెక్కడం
- బ్యాటరీ ఉబ్బడం లేదా ఆకారం మారడం
- కాలిన వాసన రావడం, పొగ రావడం
- ఛార్జింగ్ సమయంలో అసాధారణ శబ్దాలు రావడం
- పగుళ్లు, లీకేజీ లేదా ఇతర భౌతిక నష్టం కనిపించడం
- ఛార్జింగ్ పదేపదే ఆగిపోవడం, సరిగా పనిచేయకపోవడం.

ఇలా సురక్షితం...

- నాణ్యమైన ఉత్పత్తినే ఎంచుకోండి.. ముఖ్యంగా ఎంఏహెచ్ పవర్ బ్యాంకులను ఉపయోగించడం శ్రేయస్కరం.
- తెలియని బ్రాండ్, అనుమానాస్పదంగా తక్కువ ధర ఉన్న పవర్ బ్యాంక్‌లకు దూరంగా ఉండాలి.
- భద్రతా ప్రమాణాలు, తయారీదారు వివరాలు ఉన్నాయో లేదో చూడాలి.
- తయారీదారు సూచించిన ఛార్జింగ్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఛార్జర్, కేబుల్ ఉపయోగించాలి.
- ఛార్జింగ్ పెట్టే సమయంలో దుప్పటి, దిండు, సోఫా వంటి వేడిని గ్రహించే వస్తువులపై పెట్టి ఛార్జ్ చేయకూడదు.
- కారు డ్యాష్‌బోర్డ్, మూసి వేసిన వాహనం వంటి అధిక ఉష్ణోగ్రత ఉండే ప్రదేశాల్లో పవర్ బ్యాంక్‌ను ఉంచకూడదు.
- పవర్ బ్యాంక్‌ను పిల్లలు ఆడుకునే వస్తువుగా ఉపయోగించకుండా చూడాలి. ముఖ్యంగా కేబుళ్లు, కనెక్టర్లు నోట్లో పెట్టుకోకూడదు.
- ఎత్తు నుంచి పడిపోయినా లేదా బలంగా దేన్నైనా తాకినా పవర్ బ్యాంక్‌ను వెంటనే మళ్లీ ఛార్జ్ చేయకుండా నిపుణులతో తనిఖీ చేయించడం మంచిది.
- నీరు తగలకుండా చూసుకోవాలి. నీరు తగిలితే బ్యాటరీలోకి చేరి మంటలు వచ్చే అవకాశం ఉంటుంది.

లోపాలను తేలిగ్గా తీసుకోకూడదు..

పవర్ బ్యాంక్ చిన్న పరికరమే అయినా.. ఇందులో అధిక శక్తిని నిల్వచేసే లిథియం-అయాన్ బ్యాటరీ ఉంటుంది. అందువల్ల వేడి, నాసిరకం ఛార్జింగ్ పరికరాలు, బ్యాటరీలో లోపాలను తేలిగ్గా తీసుకోకూడదు. అనుమానం కలిగించే పవర్ బ్యాంక్‌ను ఉపయోగించకుండా పక్కన పెట్టడమే సురక్షితమైన మార్గం.

–సతీష్, సాంకేతిక నిపుణులు

ఫోన్ ఛార్జ్ కాకపోతే..

- ఛార్జింగ్ ఎక్కకపోతే.. ముందుగా పవర్ బ్యాంక్‌లో ఛార్జ్ ఉందా అనేది చూడాలి. తర్వాత కేబుల్‌ను మార్చి ప్రయత్నించాలి. మరో అవుట్‌పుట్ పోర్టు ఉంటే దానితో పరీక్షించవచ్చు. అయినా పనిచేయకపోతే పవర్ బ్యాంక్‌ను తెరిచి పరిశీలించకుండా సర్వీస్ సెంటర్‌ను సంప్రదించాలి.
- పవర్ బ్యాంక్ బ్యాకప్ క్రమంగా తగ్గడం బ్యాటరీ సామర్థ్యం తగ్గిన సంకేతం కావచ్చు. పాత బ్యాటరీని స్వయంగా తెరిచి మార్చడం ప్రమాదకరం. బ్యాటరీ లేదా సర్క్యూట్‌లో లోపం ఉన్నట్లు అనిపిస్తే అర్హత కలిగిన టెక్నీషియన్‌ను సంప్రదించాలి.

- ఈనాడు డిజిటల్, హైదరాబాద్

నేడు 'నీట్' పీజీ

రాష్ట్రవ్యాప్తంగా 56 కేంద్రాల్లో పరీక్ష రాయనున్న 17,627 మంది

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఆదివారం 'నీట్ పీజీ 2026' జరగనుంది. ప్రవేశ పరీక్షను 'నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్' (ఎన్‌బీఈఎంఎస్) నిర్వహిస్తోంది. రాష్ట్రంలో 17,627 మంది పరీక్ష రాయనున్నారు. హైదరాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్ నగరాల్లోని.. 56 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తిచేసింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో పరీక్ష జరగనుంది. 'ఉదయం 7 గంటల నుంచే అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తాం. కచ్చితంగా అరగంట ముందే కేంద్రంలో రిపోర్ట్ చేయాలి. తర్వాత నిమిషం ఆలస్యమైనా అనుమతించబోం' అని ఎన్‌బీఈఎంఎస్ శనివారం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. సెప్టెంబరు 30న నీట్ పీజీ ఫలితాలు విడుదల కానున్నాయి.

ఇవీ నిబంధనలు

- అభ్యర్థులు అడ్మిట్ కార్డుతోపాటు ప్రభుత్వ గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి వెంట తీసుకెళ్లాలి.
- ఫార్మల్ దుస్తులు ధరించాలి.
- ముఖం, చెవులు, మెడ స్పష్టంగా కనిపించాలి.
- పెన్ను, పేపర్, ఎరేజర్, పెన్ డ్రైవ్, మొబైల్ ఫోన్, ట్యాబ్, కాలిక్యులేటర్, చేతి గడియారం, బ్లూటూత్ వంటి పరికరాలేవీ అనుమతించరు. ఆభరణాలు, వాలెట్లు, బెల్టు వంటివీ నిషేధం.

సమావేశంలో మాట్లాడుతున్న రామచందర్‌రావు. చిత్రంలో ఈటల, ఏలేటి, చంద్రశేఖర్ తివారి, కిషన్‌రెడ్డి, పాల్వాయి హరీశ్‌బాబు

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- వచ్చేనెల 5, 6 తేదీల్లో నిరాహార దీక్షలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సర్కారుపై.. భాజపా అలుపెరగని పోరాటం చేస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న నిషేధిత భూముల (22ఏ) సమస్య పరిష్కారం కోసం సెప్టెంబరు 5, 6 తేదీల్లో ఇందిరా పార్కు వద్ద పార్టీ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టనున్నట్టు తెలిపారు. శనివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ.. "22ఏ సమస్యపై హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సెప్టెంబరు 5, 6 తేదీల్లో భారీ నిరాహార దీక్ష చేపట్టనున్నాం. సెప్టెంబరు 7న బీజేవైఎం ఆధ్వర్యంలో 'మహాధర్నా' నిర్వహిస్తాం. రైతు భరోసా నిధుల విడుదల, పంటల బీమా అమలు తదితర సమస్యలపై పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 7 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రైతు యాత్ర చేపట్టాలని నిర్ణయించాం" అని తెలిపారు. సమావేశం వివరాలను పార్టీ ప్రధాన కార్యదర్శి గౌతంరావు వెల్లడించారు.

దార్శనిక నాయకత్వానికి విలువలే కీలకం

మేనేజ్‌మెంట్ విద్యా సంస్థలకు మార్గదర్శి ఎండీ శైలజాకిరణ్ పిలుపు

మార్గదర్శి ఎండీ శైలజాకిరణ్‌కు ఆచార్య జే ఫిలిప్ ఉమెన్ లీడర్‌షిప్ అవార్డును అందజేస్తున్న న్యాక్ ఛైర్మన్ ఆచార్య నాగేశ్వరరావు. చిత్రంలో ఏఐఎంఎస్ అధ్యక్షుడు పరాగ్ కాల్కర్, జిమ్ అధ్యక్షుడు ఆచార్య అనిల్ జె.ఫిలిప్, ఏఐఎంఎస్ మాజీ అధ్యక్షుడు రామస్వామి నందగోపాల్, జీఆర్‌జీ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ నందిని రంగస్వామి

ఈనాడు, బెంగళూరు: మేనేజ్‌మెంట్ విద్యాసంస్థలు కేవలం సంప్రదాయ తరగతులు, పాఠ్యపుస్తకాలకు పరిమితం కాకుండా.. కృత్రిమ మేధ, ఆటోమేషన్, డిజిటల్ సాంకేతికతతో వేగంగా మారుతున్న ప్రపంచానికి నాయకులను తీర్చిదిద్దే కేంద్రాలుగా మారాలని మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) శైలజాకిరణ్ పిలుపునిచ్చారు. శనివారం ఆమె బెంగళూరులోని జేవియర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (జిమ్)లో భారతీయ మేనేజ్‌మెంట్ విద్యాలయాల సంఘం (అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మేనేజ్‌మెంట్ స్కూల్స్-ఏఐఎంఎస్) 37వ వ్యవస్థాపక దినోత్సవంలో 'భవిష్యత్తు మేనేజ్‌మెంట్ విద్య కోసం దార్శనిక నాయకత్వం పాత్ర' అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. విద్యా సంస్థలు వాటి నేపథ్యాలు, పూర్వ సాధనలపై ఆధారపడకుండా.. పెట్టుబడులు, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా డిజిటల్ సాంకేతికతలతో సేవలందించే ప్రయత్నం చేయాలన్నారు. వినూత్న ఆలోచనలు, సమస్యల పరిష్కారాలు, విలువలతో కూడిన నిర్ణయాలు తీసుకునే పారిశ్రామికవేత్తలుగా, జాతి నిర్మాతలుగా విద్యార్థులను మేనేజ్‌మెంట్ విద్యా సంస్థలు తీర్చిదిద్దాలన్నారు. దార్శనిక నాయకత్వం వేల మంది ఉద్యోగులతో సేవలు చేయించుకునే హోదా కాదన్నారు. చక్కని నాయకులను తయారు చేస్తూ, సవాళ్లకు పరిష్కారాలు చూపడమే దేశానికి ఉపయోగపడే నాయకత్వమని అభిప్రాయపడ్డారు.

చిన్నపాటి సమస్యల పరిష్కారానికి వినూత్న వ్యాపార నమూనాలు

దేశంలోని అంకుర (స్టార్టప్) విప్లవం యువత లక్ష్యసాధనకు వేదికగా మారిందని శైలజాకిరణ్ అన్నారు. చిన్నపాటి సమస్యలకు పరిష్కారాలు చూపుతూ వినూత్న వ్యాపార నమూనాలు సృష్టిస్తున్నారని ప్రశంసించారు. బొగ్గులతో ఇస్త్రీ చేయడం ఆరోగ్యానికి హానికరమని ఆలోచించిన వినీషా ఉమాశంకర్ డిజైన్ చేసిన సౌరశక్తి ఆధారిత సంచార ఇస్త్రీ బండిని ఇందుకు ఉదాహరణగా ప్రస్తావించారు. చిన్న వయసులోనే అంకురాలు స్థాపించిన అద్వైత్ ఠాకుర్, అంతరిక్ష ప్రయోగాలు చేసిన ఓంకార్ సింగ్ బాత్రా, శ్యామ్ సంగ్రెల నవ్యాలోచనలు ఔత్సాహికులకు స్ఫూర్తిగా నిలిచాయని విశ్లేషించారు. విలువలు లేని నాయకత్వం, వ్యాపారం స్వల్ప కాలంలోనే కనుమరుగవుతాయని హెచ్చరించారు. నిజాయతీతో విశ్వాసం, విశ్వాసంతో సంబంధాలు.. తద్వారా మెరుగైన జాతి నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. తాజాగా నేపాల్‌లో సంభవించిన వరదల గురించి ప్రస్తావిస్తూ భూమి, పర్యావరణంపై విస్తృత పరిశోధనలతో ఇలాంటి విపత్తులను అరికట్టే వీలుందన్నారు. కేవలం అంతరిక్ష ప్రాజెక్టులకు మిలియన్ డాలర్లను వ్యయం చేయకుండా పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాలని సూచించారు.

సమష్టి సాధన..

మహిళల్లో ఆర్థిక స్వావలంబనకు మార్గంగా రూపుదిద్దుకున్న మార్గదర్శి చిట్ ఫండ్‌ను విజయవంతమైన వ్యాపార సంస్థగా మలచినందుకుగానూ 2026 ఏడాదికి ఆచార్య జే ఫిలిప్ ఉమెన్ లీడర్‌షిప్ అవార్డును శైలజాకిరణ్ ఈ సందర్భంగా అందుకున్నారు. ఏఐఎంఎస్ అధ్యక్షుడు డాక్టర్ పరాగ్ కాల్కర్, జిమ్ అధ్యక్షుడు ఆచార్య అనిల్ జె.ఫిలిప్, న్యాక్ కమిటీ ఛైర్మన్ ఆచార్య నాగేశ్వరరావు ఈ పురస్కారాన్ని శైలజా కిరణ్‌కు అందించారు. సంస్థ సహోద్యోగులు, కుటుంబ సభ్యులకు ఈ పురస్కారాన్ని అంకితం ఇస్తున్నట్లు ప్రకటించిన శైలజాకిరణ్.. ఈ గుర్తింపు సమష్టి కృషికి ఫలితమన్నారు. 'నేను 30 ఏళ్ల వయసులో కేవలం 12 శాఖలు, రూ.వంద కోట్ల వ్యాపారం నమోదైన రోజున ఈ సంస్థకు ఎండీగా బాధ్యతలు స్వీకరించాను. ఆ సమయంలోనే రూ.వేల కోట్ల వ్యాపారాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని నేడు ఆ మైలురాయిని సాధించగలిగాం' అని ఆమె వివరించారు. జీఆర్‌జీ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ డాక్టర్ నందిని రంగస్వామి కూడా ఉమెన్ లీడర్‌షిప్ పురస్కారం అందుకోగా, దయానంద్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిషా గోయల్‌కు ఎయిమ్స్ బెస్ట్ మేనేజ్‌మెంట్ స్కాలర్ పురస్కారం అందజేశారు.

ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న సుదర్శన్‌రెడ్డి

ఓటర్లను నేరుగా కలిసి నోటీసులు ఇవ్వాలి

బీఎల్‌వోలకు సీఈవో సుదర్శన్‌రెడ్డి ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)లో భాగంగా ఓటర్లను పోలింగ్ బూత్ స్థాయి అధికారులు(బీఎల్‌వో)లు నేరుగా కలిసి నోటీసులు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి(సీఈవో) సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటరు నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులు(డీఈవో), ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో శనివారం సీఈవో సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. "నోటీసులు అందుకునే ఓటర్లకు విచారణ తేదీ, సమయం, ప్రదేశం గురించి బీఎల్‌వోలు కనీసం రెండు రోజుల ముందుగానే గుర్తు చేయాలి. నోటీసులకు ఓటర్లు సమర్పించే గుర్తింపు కార్డుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. విచారణకు వచ్చే ఓటర్ల సంఖ్యను బట్టి ఏఈఆర్వోలు, అదనపు ఏఈఆర్వోలను సిద్ధం చేయాలి. అనామలీస్, అన్-మ్యాపింగ్ ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచాలి. అభ్యంతరాలు, ఫిర్యాదులపైన ప్రతి వారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలి. ఎన్నికల సంఘం ప్రకటించిన విధివిధానాలను కచ్చితంగా పాటించాలి. ప్రతి అంశాన్ని రికార్డు చేయాలి" అని సీఈవో సుదర్శన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ సీఈవోలు జీ.ఎస్.చారి, ప్రసూనాంబ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు తహసీల్దారుకు ఛార్జ్‌మెమో

ఈనాడు, హైదరాబాద్: సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు తహసీల్దారు ఎ.శేషగిరిరావుకు ఆ జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసు, ఛార్జ్‌మెమో జారీ చేశారు. శనివారం సూర్యాపేటలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూ సంబంధిత అంశాలపై సమీక్ష చేసిన సందర్భంగా తహసీల్దారు నిర్లక్ష్యం వెలుగుచూసింది. శుక్రవారమే 45 దరఖాస్తులను ఆర్డీవో లాగిన్‌కు బదిలీ చేసినట్లు తేలింది. చాలాకాలం నుంచి పెండింగ్‌లో పెట్టుకుని సరైన పరిశీలన లేకుండా ఒక్కసారిగా బదిలీ చేయడాన్ని గుర్తించి చర్యలు చేపట్టారు.

ఆ తిండితో పశ్చాత్తాపమే..

అనారోగ్యకర ఆహారం తీసుకోవడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. తిన్న తర్వాత పశ్చాత్తాపం తప్ప అది మంచిదన్న భావన మీకూ కలగదు. ఈ విషయాన్ని మీరు మనసులో నిలుపుకొంటే అనారోగ్యకరమైన ఆహారాన్ని తినాలనే కోరికలను జయించొచ్చు.

– బ్రియాన్ జాన్సన్, ఇన్‌ఫ్లుయెన్సర్

సర్ గడువును 4 వారాలు పొడిగించండి

(మొదటి పేజీ తరువాయి)

దాంతో సుమారు 92.86 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది రాష్ట్రంలో దాదాపు మూడో వంతు ఓటర్లను ప్రభావితం చేసే అంశం" అని గణాంకాలతో సహా సీఈసీకి సీఎం లేఖ రాశారు.

కీలక లోపాలు ఉన్నాయ్...

"ప్రస్తుతం చేపట్టిన సర్‌లో కొన్ని కీలక లోపాలు ఉన్నాయి. సర్వే సమయంలో తాత్కాలికంగా ఇళ్లలో లేని వారిని, శాశ్వతంగా నివాసం మారిన వారిని సిబ్బంది ఒకే గాటనకట్టారు. నిజంగా నివాసం మారిన వారికి కొత్త ప్రాంతంలో ఓటరుగా నమోదు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలి. ఎలాంటి సమాచారం అందించకుండానే పాత నివాసంలో ఉన్న ఓటును తొలగిస్తున్నారు. అంతేకాకుండా నివాసం మారిన ఓటర్ల పేర్లను తొలగించే ముందు అధికారిక నోటీసు ప్రక్రియను పాటించడం లేదు. దానివల్ల పోలింగ్ రోజున కేంద్రానికి వెళ్లే వరకు ఓటు పోయిన విషయాన్ని ఓటరు తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం" అని సీఎం రేవంత్‌రెడ్డి లేఖలో వివరించారు.

మూడు జిల్లాల్లోనే ఎక్కువ...

"రాష్ట్రంలోని మొత్తం ఏఎస్‌డీడీ జాబితాలో ఉన్న ఓటర్లలో హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లోనే 58.6% మంది ఉన్నారు. అలాగే నోటీసులు అందుకునే వారిలో 41.9% మంది ఉన్నారు. ఉద్యోగాలు, వివాహాలు, తాత్కాలిక నివాస మార్పుల కారణంగా పట్టణ ప్రాంతాల్లో అనేక మంది ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నందున సర్ ప్రక్రియను మరింత సులభతరం చేయాల్సిన అవసరముంది. గ్రామాలు, పురపాలిక వార్డుల్లో ముందుగానే విస్తృత ప్రచారం నిర్వహించాలి. కనీసం రెండుసార్లు గ్రామ/వార్డు సమావేశాలు ఏర్పాటు చేసి ముసాయిదా జాబితాను చదివి వినిపించాలి. నోటీసులు అందుకున్న రోజువారీ కూలీలు, వలస కార్మికులు, వృద్ధులు తమ పత్రాలను సమర్పించేందుకు వారం రోజుల సమయం సరిపోదు. కనీసం మూడు నుంచి నాలుగు వారాల సమయం ఇవ్వాలి. ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల స్థాయిలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఓటర్లకు అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించాలి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో సగటున 78 వేలకు పైగా నోటీసులు అందుకునే కేసులు ఉన్నందున విచారణకు ప్రస్తుతం ఉన్న అధికారులు సరిపోరు. అదనంగా ఏఈఆర్వోలను నియమించాలి. ఓటర్లకు నోటీసులు అందించే పత్రాల్లో సంబంధిత తేదీలు, సమయాలను చేర్చాలి" అని సీఎం రేవంత్.. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు సూచించారు.

ఎఫ్‌ఆర్‌సీ అంగీకరించకపోవడంతో ఇబ్బందులు

"ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 172 ప్రకారం జారీ చేసిన ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్(ఎఫ్‌ఆర్‌సీ)ను సర్‌లో అంగీకరించకపోవడంతో పట్టణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎఫ్‌ఆర్‌సీని పరిగణనలోకి తీసుకుంటే వారికి ఎంతో మేలు జరుగుతుంది. మండల స్థాయి అధికారులు అందించే ఏ గుర్తింపు కార్డునైనా ఈ సర్వేలో అంగీకరించాలి. సర్‌ను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సహాయ కేంద్రాల ఏర్పాటు, గ్రామసభల నిర్వహణతో పాటు ఇతర అవసరమైన సహకారాన్ని పూర్తి స్థాయిలో అందించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు.

సీఈసీ తక్షణమే స్పందిస్తుందని ఆశిస్తున్నాం: జైరాం రమేశ్

"తెలంగాణలో సర్ ద్వారా ఓట్ల తొలగింపు జరగడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని.. ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని సీఈసీకి సీఎం లేఖ రాశారు. సీఎం లేవనెత్తిన వాస్తవ అంశాలపై సీఈసీ తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాం" అని ఏఐసీసీ నేత జైరాం రమేశ్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

రెండు ప్రాణాలు బలిగొన్న వేపచెట్టు వివాదం

- గొడ్డలితో పొరుగింటి వ్యక్తి హత్య
- అడ్డుకోబోయిన తండ్రిపైనా దాడి.. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి
- సూర్యాపేట జిల్లా ఎర్రగట్టు తండాలో దారుణం

వెంకటేశ్వర్లు ఇంటి ఆవరణలో పడిపోయిన వేపచెట్టు

వెంకటేశ్వర్లు

సైదా

మేళ్లచెరువు, న్యూస్‌టుడే: వేపచెట్టు వివాదం ఇద్దరు వ్యక్తుల ప్రాణాలను బలిగొంది. నిప్పు పెట్టడంతో పడిపోయిన చెట్టు కొమ్మలు తొలగిస్తుండగా ఆగ్రహించిన పక్కింటి వారు గొడ్డలితో దాడి చేశారు. ఈ ఘటనలో పొరుగింటి వ్యక్తి మృతిచెందగా అడ్డుకోబోయిన తండ్రిపైనా కుమారులు దాడి చేసి చంపేశారు. ఈ దారుణ ఘటన సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం ఎర్రగట్టు తండాలో శనివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎర్రగట్టు తండాలో అమరబోయిన వెంకటేశ్వర్లు(70), భూక్యా సైదా(68) ఇళ్లు పక్కపక్కనే ఉన్నాయి. ఈ రెండిళ్ల మధ్య ఒక వేప చెట్టు ఉంది. ఈ చెట్టునే హద్దుగా చేస్తూ ప్రహరీ నిర్మించారు. కొన్నేళ్ల నుంచి వేపచెట్టును తొలగించే విషయంలో రెండు కుటుంబాల మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలోనే సైదా పెద్ద కుమారుడు పెదబాబు చెట్టు అడుగు భాగంలో నిప్పు పెట్టి రోజూ కాల్చుతున్నాడు. శుక్రవారం చెట్టు వెంకటేశ్వర్లు ఇంటి ఆవరణలో పడిపోయింది. బయటకు వెళ్లేందుకు వీలుకాకపోవడంతో... శనివారం ఉదయం ఇంటి ఆవరణలో పడిపోయిన చెట్టు కొమ్మలను కొట్టేస్తున్నారు. అదే సమయంలో సైదా కుమారులు పెదబాబు, రాము, సైదా భార్య ఆగ్రహంతో వెంకటేశ్వర్లు ఇంట్లోకి ప్రవేశించి తలపై గొడ్డలితో దాడి చేశారు. ఈ ఘటనలో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారించిన వీరి తండ్రి సైదాపై కూడా కుమారులు దాడి చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని అపస్మారక స్థితిలో పడిపోయిన సైదాను హుజూర్‌నగర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు, తండావాసులు ఆగ్రహంతో రగిలిపోయారు. సైదా ఇంటిపై రాళ్లు విసిరారు. వారిని అడ్డుకోబోయిన మేళ్లచెరువు ఎస్సై నవీన్‌కుమార్ తలకు గాయమైంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సూర్యాపేట, మిర్యాలగూడ నుంచి పోలీసు బలగాలు తండాకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చాయి. కోదాడ రూరల్ సీఐ కేసు దర్యాప్తు చేపట్టారు. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

సమగ్ర విత్తన చట్టం తెస్తాం

వచ్చే శాసనసభ సమావేశాల్లోనే బిల్లు: తుమ్మల

ఈనాడు, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం నూతన విత్తన చట్టం తేవడంలో జాప్యం చేస్తున్నందున దానికంటే ముందే తెలంగాణలో సమగ్ర విత్తన చట్టం తెచ్చేందుకు సన్నాహాలు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రం సిద్ధం చేసిన ముసాయిదాను వెంటనే కేంద్రానికి పంపి ఆమోదం పొందాలన్నారు. అనుమతి లభించని పక్షంలో బిల్లును వచ్చే శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెట్టి, అమల్లోకి తీసుకొస్తామన్నారు. శనివారం రాష్ట్ర విత్తన చట్టం-2025పై ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "రాష్ట్రంలో ప్రత్యేక విత్తన చట్టం ముసాయిదా కోసం కమిటీని ఏర్పాటు చేయగా అది నివేదిక సమర్పించింది. దానికి అనుగుణంగా చట్టాన్ని తీసుకురావడానికి సిద్ధమవుతున్న సమయంలోనే కేంద్రం విత్తన చట్టం-2025 పేరుతో ముసాయిదా బిల్లును రూపొందించింది. దానిపై తెలంగాణ కూడా తన అభిప్రాయాలు తెలియజేసినా కేంద్రం నుంచి స్పందన లేదు. వచ్చే పంటకాలానికైనా విత్తన చట్టం అందుబాటులోకి తీసుకువచ్చి రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో మేం ముందుకు వెళ్తున్నాం" అని తెలిపారు.

BHARAT INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY
(An Autonomous Institution)
NAAC Accredited with 'A' Grade | NBA Accredited for UG Programmes: CSE, ECE
Mangalpally, Ibrahimpatnam, R.R. Dist. Ph: 6309448893, 9963479773
MBA - SPOT ADMISSIONS 2026-27

Course	MBA

Eligible candidates for MBA can attend for spot admissions with Original Certificates along with photocopies in the college premises from 29-08-2026 onwards. Admissions will be made as per guidelines given by the Convener.

CR RAO ADVANCED INSTITUTE OF MATHEMATICS, STATISTICS AND COMPUTER SCIENCE (AIMSCS)
University of Hyderabad Campus, Hyderabad - 500046.
In collaboration with
JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY, HYDERABAD (JNTUH)
SPOT ADMISSIONS NOTIFICATION
SPOT ADMISSIONS for INTERMEDIATE qualified candidates from all over India, for leftover seats in the following AICTE Approved B.Tech Courses, as per the MoU with JNTUH - Ph : 7331155319.

1. Computer Science and Engineering (Data Science)
2. Computer Science and Engineering
3. Computer Science and Engineering (AI & ML)
4. Computer Science and Applied Mathematics
5. Computer Science and Engineering (Networks)

Admissions based on Intermediate or equivalent qualification with 50% and above in MPC Group subjects
For further details visit: https://crraoaimscs.res.in/btech/spot-admissions-2026.php
Sd/- DIRECTOR CR Rao AIMSCS

గురి పెడితే.. గెలుపు ఖాయం!
ఈనాడు ప్రతిభ
Latest Job Notifications
APPLY NOW
ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలు 19,597
▸ ఎస్‌బీఐ ▸ ఐఓబీ
▸ ఆర్‌ఆర్‌బీ ▸ ఐఓసీఎల్ ▸ ఏఏఐ
▸ సీఏపీఎఫ్ ▸ యూపీఎస్సీ ▸ మరెన్నో
https://pratibha.eenadu.net https://eenadupratibha.net

ఈనాడు

కలతలు రేపే కలయికలు...!

కరిగిపోతుంది, మరిగిపోతుంది, విరిగిపోతుంది, పొంగిపోతుంది, కుంగిపోతుంది- చిత్రమైన ఆ మనసు ఎక్కడుంటుందో, ఎలా ఉంటుందో మాత్రం మనిషికి తెలియదు. 'ఉంది' అంటుంది ఐతరేయ బ్రాహ్మణం! శరీరం కన్నా భిన్నమది. అపూర్వమైనది. ప్రజాపతి దాన్ని మనిషిలోనే నిక్షిప్తం చేశాడంది. అందులోంచే పుట్టుకొచ్చే మాయదారి ప్రేమది మరోరకం దాపరికం. ఎప్పుడు ఎవరిపై ఎందుకు పుడుతుందో తెలియదు. ఉన్నట్టుండి మనసులోకి చొరబడుతుంది. వయసును చెరబడుతుంది. కాలాన్ని మర్చిపోయేలా చేస్తుంది. దేహభాషలో మార్పులు తెస్తుంది. 'నీయందు నా చిత్తము అనవరతము నచ్చి యున్నది నీ ఆన! నాన (సంకోచము)లేదు' అంటూ రుక్మిణి వంటి అమ్మాయి కృష్ణుడికి కబురెట్టిందంటే- ప్రేమ ప్రభావ తీవ్రతను ఊహించుకోవచ్చు. 'ఇటువంటి నీ మాట, నీదు పాట, నీ వలపు, చూపు- దొరకునే బహుతపంబులు గావించి బడయకున్న' అని రావణుడంతటి తపశ్శాలి- రంభను చూడగానే తెగ ఇదయ్యాడు. పురాణకాలం నాటి ముచ్చటలవి. 'వెలిగించవే చిన్ని వలపు దీపం... ఎందుకే నామీద అంత కోపం?' వంటి భావకవిత్వాలు వింటూ గర్వంతోను, లజ్జగాను చిరునవ్వును అదిమిపెట్టడం ఇప్పటి గడుసుదనం!

'ప్రేమను కోరింది నా దేహం కాదు- నా ఆత్మ! వేడి కాదది- జీవితాన్ని వెలిగించే విద్యుచ్ఛక్తి' అంటుంది చలం నాయిక శశిరేఖ. అలాంటి ప్రేమ అమృతత్వానికి దారితీస్తుంది. మౌనానికి నాదాన్నిస్తుంది. భావానికి దృశ్యాన్నిస్తుంది. చూపులకు మాటలు నేర్పిస్తుంది. 'సఖుని ఒడిలో సురిగి కోటి సుఖముల శిఖరమునైతి' వంటి సమాధి స్థితినిస్తుంది. కవయిత్రి రేవతీదేవి మాటల్లో 'తనువంతటా మనసైన, మనసంతటా తనువైన, నేనైన తనలో- పరిపూర్ణమై మేము!' తరహా అద్వైతస్థితికి చేరుస్తుంది. ఇదంతా వలపు- కామంతో కలిసి కలుషితం కానంతవరకే! దేహానికి దాహం పెరిగేకొద్దీ మనసును మోహం కమ్మేస్తుంది. కాంక్షలు జ్వలిస్తాయి. ప్రేమ ఓడిపోతుంది. వెన్నెల్లోని వికాసాన్ని కన్నుల్లో వెలిగించగల తన సహజసిద్ధమైన మంత్రశక్తిని కోల్పోతుంది. కొండేపూడి నిర్మల ఊహించినట్లే 'వలను ప్రేమించిన పిట్టల జాబితా' పెరిగిపోతుంది. 'మోహపరవశంతోనే ఉన్మాదమవుతోంది లోకం' అన్న ఆరోపణ నిజం అవుతుంది. 'ఊపిరి నిలిచేదాకా... ఈ జనమ కడదాకా...' వంటి బాసలు తేలిపోతాయి. వాటికి తోడు ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలు, అపార్థాలు సైతం దూరాన్ని పెంచుతాయి. ప్రేమికులు విడిపోతారు. ప్రేమ బాధతో నిట్టూరుస్తుంది!

అంతమాత్రాన మరణించిందనుకుంటే పొరబాటు- ప్రేమ చిరంజీవి! నివురుకప్పిన నిప్పులాంటిదది. పాత లేఖలు బయటపడినప్పుడో, ఎవరిలోనో పోలిక తోచినప్పుడో, చిరపరిచిత ప్రదేశాలకు మరోసారి పోయినప్పుడో- ఆ జ్ఞాపకాలు పెనుగాలులై మంటను రాజేస్తాయి. ఒకప్పుడు చేతిస్పర్శ సోకగానే సెలయేరైన జోరును, మూతివిరుపుతో ఎద నీరైన తీరును గుర్తుచేసుకుని గాఢంగా మూల్గుతుంది. 'కళ్లు శ్రావణమేఘాలవుతున్నా- ఫిర్ భీ మేరా మన్ ప్యాసా... దప్పిక మాత్రం తీరక... మధురమైన బాధరా, సలుపుతోందిరా' అనుకుని ఎద నలిగిపోతుంది. అలాంటి భగ్నప్రేమికులకోసం వియత్నాం ప్రభుత్వం ఏటా ఓ సంప్రదాయ వేడుక జరుపుతోంది. భంగపడిన భగ్న ప్రేమికులంతా ఆ 'ప్రేమసంత'లో వేలాదిగా పాల్గొని, తీపిగాయాలకు లేపనాలు పూసుకునే విలక్షణ ఆచారం చిరకాలంగా కొనసాగుతోందట. చేరువ కాలేమని తెలిసీ చింతించి, వలచీ విలపించడంలోని తీయదనాన్ని తీరిగ్గా ఆస్వాదించి, సాయంత్రానికి- కవి రవూఫ్ చెప్పినట్లు 'పోగొట్టుకున్నదే జీవితం! పొందినదల్లా పోయినదాని ఆనవాళ్లు, కొన్ని గాయాలు, మరికొన్ని జ్ఞాపకాలు' అనుకుంటూ భారంగా వీడ్కోలు చెప్పుకొని, ఎవరి జీవితగమ్యాల దిశగా వారు సా...గిపోతారట- అవును, కన్నీళ్లతోనే...!

జ్ఞానం దాచుకునేది కాదు, ఎవరితోనైనా పంచుకోవాల్సింది. సంపద పంచితే ఆకలి తీరుతుంది, జ్ఞానాన్ని పంచితే ఆశలు తీరతాయి.

– అమృతా ప్రీతమ్, రచయిత్రి

ఆశాభావం

ఆశావహ దృక్పథం జీవితానికి ఇంధనం. ఈరోజు కన్నా రేపు మరింత సానుకూలంగా ఉంటుందనే చిన్న ఆశ మనలో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపుతుంది. అందుకే ఆశ అంటే- భావి జీవితానికి శ్వాస... సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించగలమనే నమ్మకాన్ని కలిగి ఉండటం, పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా, మార్పు సాధ్యమేనని ప్రగాఢంగా విశ్వసించడం. మనిషిలో నిరంతర చైతన్యాన్ని రగిలించే అంతర్గత శక్తి- ఆశ.

ఆధ్యాత్మిక దృష్టిలో ఆశకు మరింత గొప్ప స్థానం ఉంది. ఏ పరిస్థితీ శాశ్వతం కాదు. సుఖం శాశ్వతం కాదు. అలాగే దుఃఖం కూడా. భగవద్గీతలో శ్రీకృష్ణుడు కర్మపై దృష్టి సారించమని బోధించాడు. ఫలితం గురించి ఆందోళన చెందకుండా ధర్మబద్ధంగా కర్తవ్యాన్ని నిర్వర్తించమనే గీతా సందేశంలో కూడా ఆశాభావం ఉంది. మనిషి తన పనిని తాను సక్రమంగా చేస్తే, జీవితాన్ని ధైర్యంగా ఎదుర్కోగలడు. ఆశ అంటే భవిష్యత్తు ఎలా ఉండబోతుందో ముందే తెలుసుకోవడం కాదు. భవిష్యత్తు ఎలా ఉన్నా దాన్ని ఎదుర్కొనే శక్తి మనలో ఉందని నమ్మడం. శ్రీరాముడు రాజ్యాన్ని కోల్పోయి అడవికి



వెళ్లాల్సి వచ్చింది. అయినా ఆయన నిరాశకు లోనుకాలేదు. అరణ్యవాసం, సీతాపహరణం, రావణుడితో యుద్ధం ఇలా ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నాడు. అయినా, శ్రీరాముడు ధర్మాన్ని ఎప్పుడూ విడిచిపెట్టలేదు. పరిస్థితులు మారినా విలువలు మారకూడదు. కష్టాలు వచ్చినా ఆశను కోల్పోకూడదు.

కొన్ని సందర్భాల్లో మనలోని శక్తి గురించి మనకు తెలియకపోవచ్చు. ఆ సమయంలో ఒక మంచి మాట, ఒక ఆధ్యాత్మిక గ్రంథం, ఒక గురువు బోధ మనలోని ఆశను మళ్లీ మేల్కొలుపుతాయి. సత్యవంతుడి ప్రాణాలను తిరిగి పొందడానికి సావిత్రి చూపిన ధైర్యం, విశ్వాసం, పట్టుదల గొప్ప సందేశాన్నిస్తాయి. అసాధ్యంగా కనిపించిన పరిస్థితికి తలొంచి ఆమె వెనక్కి తగ్గలేదు. ఆశాభావం ఉన్న వ్యక్తులు విపత్కర పరిస్థితులతో రాజీపడరు. ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నించి, సఫలమవుతారు. శిశిరంలో ఆకులు రాల్చిన చెట్టు, వసంతంలో మళ్లీ చిగురిస్తానని నమ్మకంతో ఉంటుంది. సమస్యలలో కూడా అవకాశాలను సృష్టించుకునే ప్రయత్నం చేసేవారే ఆశావాదులు. ఆశావాదులు ఎల్లప్పుడూ అన్నింటా సానుకూలతనే చూస్తారు.

ఆశ అంటే ఊరికే కూర్చుని ఫలితం కోసం ఎదురుచూడటం కాదు. ఆశ, ఆలోచన, శ్రమ, విశ్వాసం ఇవన్నీ సమ్మిళితమైతేనే విజయం సాకారమవుతుంది. విత్తనం వేసి నీరు పోయకుండా పంట కోసం ఎదురు చూడలేం. అలాగే ఆశ పెట్టుకుని ప్రయత్నం చేయకుండా విజయాన్ని ఆశించడం సాధ్యం కాదు. సానుకూల ఆలోచనతో రోజును ప్రారంభించాలి. మంచి పుస్తకాలు చదవాలి. మంచి వ్యక్తులతో సత్సంగం చేయాలి. ప్రార్థన, ధ్యానం వంటి ఆధ్యాత్మిక సాధనలకు సమయం కేటాయించాలి. గత వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకోవాలి. మనిషి శరీరానికి శ్వాస ఎంత అవసరమో, జీవిత ప్రయాణానికి ఆశ అంత అవసరం. ఆశ అనేది భవిష్యత్తుకు హామీ కాదు. రాబోయే కాలం ఎలా ఉన్నా దాన్ని మంచిగా మార్చుకోగలమనే మన అంతరంగ విశ్వాసం.

– డాక్టర్ కావూరి రాజేశ్ పటేల్

అంతర్యామి

ముప్పు నేపాల్‌కు మాత్రమే కాదు..!

నేపాల్ తాజా వరద విధ్వంసం వాతావరణ మార్పుల దుష్ప్రభావమే. హిమాలయాల్లో హిమానీనదాలు, పురాతన మంచు పొరలు (పెర్మాఫ్రాస్ట్), కొండచరియలు విరిగిపడటం, నదులు ఉప్పొంగడం వంటివి నానాటికీ పెరుగుతున్నాయి. పర్వత ప్రాంతాల సహజ ఆవరణ వ్యవస్థ దెబ్బతింటే హిమానీనదాలు కరిగి నీరు త్వరగా దేశ సరిహద్దులు దాటి వరదగా మారుతుంది. హెచ్చరిక వ్యవస్థలకు, మౌలిక సదుపాయాలకు, దౌత్యానికి అది సవాలు విసురుతుంది.

భోటే కోషి నది 720 కిలోమీటర్ల పొడవుండి టిబెట్ పీఠభూమి నుంచి నేపాల్ మీదుగా బిహార్‌లోకి ప్రవేశించి గంగానదిలో కలుస్తుంది. దీని పరీవాహక ప్రాంతంలో సుమారు 45శాతం నేపాల్‌లో, 33శాతం చైనాలో, 22శాతం భారత్‌లో ఉంది. ఆ నది 35-40 కోట్ల మందికి జీవనాధారం. కోషి హిమాలయాల నుంచి గంగా మైదానంలోకి ప్రవేశించే ముందు ఎగువన సున్ కోషి, అరుణ్, తామోర్ నదులు దానిలో కలుస్తాయి. కోషి పరీవాహక ప్రాంతంలోని హిమాలయాల్లో పగులు రేఖలు ఉండటంతో ఈ బేసిన్‌లో 5,653 కొండచరియలు విరిగిపడిన చరిత్ర ఉంది. అవి నదులకు అడ్డుకట్టగా నిలిచి, ఆ కట్టల వెనక ఆగిన నీరు ఒక్కపెట్టున కిందకు వరదలా వచ్చిపడే ప్రమాదం ఉంది. కోషి నది ఏటా దాదాపు 10 కోట్ల టన్నుల రాళ్లు, మట్టితో కూడిన అవక్షేపాన్ని దిగువకు రవాణా చేస్తుంది. కొన్నిసార్లు అది 13.5 కోట్ల టన్నులకు చేరుకుంటుంది. అవక్షేపం చేరిక వల్ల నదీగర్భం వరద నీటిని ఇముడ్చుకోలేకపోతుంది. ఇప్పటికే కోషి నది 100 కిలోమీటర్లకు పైగా తన ప్రవాహ మార్గాన్ని మార్చుకుంది. దీనికి వాతావరణ మార్పులు తోడై వరదలు సంభవిస్తున్నాయి.

వేలాదిగా హిమానీనదాలు

హిందూకుష్ హిమాలయ ప్రాంతంలోని అయిదు నదీ పరీవాహక ప్రాంతాల్లో 25 వేల నుంచి 31 వేలదాకా హిమానీనదాలు ఉన్నట్లు అంచనా. భూమి వేడెక్కడం వల్ల హిమానీనదాలు, పురాతన మంచు పొరలు (పెర్మాఫ్రాస్ట్) అస్థిరమై సరస్సులు ఏర్పడి, విస్తరిస్తున్నాయి. కొన్నిసార్లు ఆ సరస్సుల కట్టలు, కొండవాలులు బలహీనపడి ఆకస్మిక వరదలు విరుచుకుపడుతున్నాయి. 2020లో కోషి బేసిన్‌లో అలాంటి 3,624 సరస్సులను గుర్తించారు. వాటిలో 47 ప్రమాదకరంగా ఉన్నట్లు తేల్చారు. ఆ సరస్సుల్లో చైనాలో పాతిక, నేపాల్‌లో 21 ఉన్నాయి. ఒకటి ఇండియాలో ఉంది. హిమానీనద సరస్సులు బద్దలై సంభవించే వరదలను 'గ్లాఫ్' అంటారు. 1977 నుంచి నేపాల్‌లో 26 గ్లాఫ్ ఘటనలు నమోదయ్యాయి. ఎవరెస్ట్-దుధ్ కోషి ప్రాంతం యాభైఏళ్లలో అయిదు ప్రధాన గ్లాఫ్‌లను చవిచూసింది. తూర్పు హిమాలయాల్లో గ్లాఫ్ ముప్పు 2100 నాటికి దాదాపు మూడు రెట్లు పెరగవచ్చని అంచనా! ఇలాంటి ప్రమాదాలను ముందే గుర్తించి, పరస్పరం హెచ్చరించుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చు. అంటే- వాతావరణ, భౌగోళిక సమస్యను దౌత్యం ద్వారా పరిష్కరించుకోవాలన్నమాట. కోషి నది విషయంలో ఇలాంటి దౌత్య సహకార చరిత్ర ఉంది. 1954లో కుదిరి 1966లో సవరించిన భారత్-నేపాల్ కోషి ఒప్పంద పరిధిలోకి బ్యారేజీలు, కరకట్టలు, సర్వేలు, వరద నియంత్రణ వస్తాయి. కోషి, గండక్, వరద నిర్వహణ కమిటీలతో సహా అనేక ద్వైపాక్షిక యంత్రాంగాల ద్వారా రెండు దేశాల సహకారం కొనసాగుతోంది.

రుతుపవనాల సమయంలో నేపాల్ వాతావరణ-నదీ ప్రవాహ సమాచారం గంటకోసారి అప్‌డేట్ అవుతుంది. భారతదేశ అంచనాలకు అది ఉపయోగపడుతుంది. బిహార్ కోషి వ్యవస్థ 72 గంటల ముందుగానే 17 ప్రదేశాలలో ప్రయోగాత్మక అంచనాలను అందిస్తుంది. 2014 నుంచి రెండు దేశాల్లో కోషి వ్యవస్థ సెన్సర్లు, రాడార్, వర్షపాత అంచనాలను మిళితం చేసి మూడు రోజుల వరద సూచనలను అందిస్తోంది. హిందూకుష్-హిమాలయ ప్రాంతంలో వాతావరణ మార్పులు, హిమానీనదాల కరుగుదలతో ప్రమాదాలను ముందే గుర్తించి హెచ్చరించడానికి అంతర్జాతీయ సమీకృత పర్వత అభివృద్ధి కేంద్రం, ప్రపంచ వాతావరణ పరిశోధన కేంద్రం కలిసి పనిచేస్తున్నాయి. అవి 2010లో ప్రారంభించిన ప్రాజెక్ట్ కింద బంగ్లాదేశ్, భూటాన్, చైనా, భారత్, నేపాల్, పాకిస్థాన్‌లలో 38 నిజసమయ హైడ్రోమెటియొరొలాజికల్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. రాజకీయ కారణాలవల్ల ఈ ఏర్పాట్లు చట్టబద్ధమైన, నిరంతర వ్యవస్థగా మారలేదు. నిరుడు జులైలో రసువా వరద సమయంలో చైనా ఎలాంటి హెచ్చరిక జారీ చేయలేదని నేపాల్ అధికారులు తెలిపారు. తాజాగా వరద నీరు సరిహద్దు దాటిన తరవాతే కీలక సమాచారం నేపాల్‌కు చేరింది. వరదలు, హిమానీనద ప్రమాద సమాచారాన్ని రాజకీయం చేయకూడదు. తటస్థ మానవతా సహాయంగా పరిగణించాలి. హిమాలయ దేశాల సహకారం స్వచ్ఛంద సమాచార మార్పిడి నుంచి స్వయంచాలక హెచ్చరికల వ్యవస్థకు మారాలి. నీటిమట్టాలు, భూకంప ప్రమాదాలు, హిమానీనదాలు, సరస్సులు, కొండవాలు స్థానభ్రంశం, కొండచరియల స్థితిగతుల గురించి సమాచారాన్ని చైనా, నేపాల్, భారత్‌లు ఇచ్చిపుచ్చుకోవాలి. రాజకీయాలతో సంబంధం లేకుండా సర్వకాల సర్వావస్థల్లో హెచ్చరికలను పంపాలి. ఉపగ్రహ కమ్యూనికేషన్లను విరివిగా ఉపయోగించాలి.

సమాచారాన్ని పంచుకుంటేనే...

ఇంజినీరింగ్ ప్రాజెక్టులు గ్లాఫ్ ప్రమాదాన్ని తగ్గించగలవు కానీ హిమాలయ ప్రాంతమంతటా భద్రతకు హామీ ఇవ్వలేవు. హిందూకుష్-హిమాలయ ప్రాంతంలోనే 200 ప్రమాదకర హిమానీనద సరస్సులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో హిమాలయ ప్రాంతంలో వంతెనలు, ఆనకట్టలు, రోడ్లను భూకంపాలు, హిమానీనదాల ముప్పును తట్టుకునేలా డిజైన్ చేయాలి. నేపాల్‌లో హెచ్చరిక వ్యవస్థలు బలహీనంగా ఉన్నందువల్ల ఉపగ్రహ, కృత్రిమ మేధా పర్యవేక్షణ, సైరన్లు, మొబైల్ అలర్ట్‌లతో కూడిన బలమైన ముందస్తు హెచ్చరిక ప్రణాళికను చేపట్టాలి. అంతర్జాతీయ సంస్థలు వివిధ దేశాలకు హెచ్చరికలు పంపాలి. ముంచుకొస్తున్న ముప్పునకు సంబంధించిన డేటాను పరస్పరం పంచుకోవాలి. మొత్తంగా హిందూకుష్ హిమాలయాల్లో హిమానీనదాలు వేగంగా కరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అధునాతన శాస్త్ర సాంకేతికతలతో నిర్మించిన మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ సహకారం, సకాలంలో హెచ్చరికల ద్వారానే భావి విపత్తులను విజయవంతంగా ఎదుర్కోవడం సాధ్యమవుతుంది.

హరికృష్ణ నిబానుపూడి

సీనియర్ యూఎన్ క్లైమేట్ ఎమర్జెన్సీ అడ్వైజర్

ముగ్గురు పర్వతారోహకులు ఎవరెస్ట్ శిఖరాగ్రానికి దగ్గరలో ఉన్నారు. 'అర్ధరాత్రి పన్నెండుకల్లా బయల్దేరితే మధ్యాహ్నానికి శిఖరాన్ని చేరుకోగలం. ఒంటిగంట తర్వాత వాతావరణం అత్యంత ప్రమాదకరంగా మారుతుంది కాబట్టి శిఖరాన్నీ చేరుకోలేం, అలాగని వెనక్కీ మళ్లలేం' అని చెబుతాడు కోచ్. సరేనని ఈ ముగ్గురూ మిగిలినవారితో కలిసి బయల్దేరారు. వాళ్లలో కొందరు నెమ్మదిగా ఎక్కుతుండటంతో వెనకాల ఉన్న వీళ్లు స్లో కాక తప్పలేదు. అలా పదకొండున్నరకు ముందున్న దారి చూసుకుంటే ఒంటిగంట లోపల శిఖరాన్ని చేరుకోవడం అసాధ్యమని తేలిపోయింది. చేసేది లేక ముగ్గురు స్నేహితుల్లో ఇద్దరు వెంటనే నిర్ణయం తీసుకుని వెనక్కి తిరిగి వచ్చేశారు. హాయిగా జీవితాలు గడిపారు. ఒక్కరు మాత్రం- కష్టపడి

వదిలేయడం తప్పుకాదు!



ఇక్కడి దాకా వచ్చాను, ఇంకాస్త ఓపిక పడితే కల నెరవేరుతుంది కదా అనుకుని ముందుకెళ్లాడు. శిఖరం దాకా వెళ్లి ప్రతికూల వాతావరణాన్ని తట్టుకోలేక కన్నుమూశాడు. 'క్విటర్స్ నెవర్ విన్ అండ్ విన్నర్స్ నెవర్ క్విట్' అన్నమాట వింటుంటాం. అతడు కూడా అలాగే అనుకున్నాడు. కానీ అటు ఎవరెస్ట్‌ను అధిరోహించిన ఆనందాన్నీ ఆస్వాదించలేకపోయాడు, ఇటు జీవితమూ మిగల్లేదు.

దేన్నయినా మధ్యలో వదిలేస్తే గొప్పవాళ్లం కాలేమన్నది చాలామంది నమ్మకం. ఎందుకంటే వాళ్లు- చేస్తున్న పనితో తమ ఐడెంటిటీని ముడిపెట్టుకుంటారు. అది లేకపోతే తాము లేమనుకుంటారు. అందుకే చదువు, ఉద్యోగం, వ్యాపారం, రిలేషన్‌షిప్... ఏదైనా సరే ఒకసారి ఎంటర్ అయ్యాక అందులో విజయం సాధించే అవకాశం లేదని తెలిసినా దాంట్లోంచి బయటపడటాన్ని చిన్నతనంగా భావిస్తారు. ఇతరుల దృష్టిలో పరాజితులుగా ముద్రపడతామని భయపడతారు. దాంతో వాయిదా వేస్తూ వేస్తూ చివరికి తప్పనిసరి పరిస్థితుల్లో చేతులెత్తేస్తారు. అప్పటికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. జీవితాన్ని అలా బయటికి రాలేని పద్మవ్యూహంలా చేసుకోవద్దంటారు 'క్విట్: ద పవర్ ఆఫ్ నోయింగ్ వెన్ టు వాక్ ఎవే' అనే పుస్తకం రాసిన యానీ డ్యూక్. విఫలమయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నప్పుడు దేన్నయినా వదిలేయడంలో తప్పు లేదనీ, నిజానికి సరైన సమయంలో బయటపడగలగటమే గొప్ప నైపుణ్యమనీ అంటారామె.

పట్టుదలతో కొనసాగడం, వదిలివేయడం రెండూ ఒకే నిర్ణయానికి రెండు పార్శ్వాలు. సందర్భాన్ని బట్టి దేనికి కట్టుబడి ఉండాలో నిర్ణయించుకోవాలి. ఏ ఒక్కదానికీ అతిగా విలువివ్వకూడదు. కొంతమందికి ఉన్నచోటు నుంచి మారడం ఇష్టం ఉండదు. కంఫర్ట్ జోన్‌గా భావిస్తున్న దాంట్లో నెమ్మదిగా అసౌకర్యం చోటుచేసుకోవడాన్ని వాళ్లు గుర్తించలేక నిండా మునుగుతారు. పొరపాటు చేశాను, ఈ నిర్ణయమేదో ముందే తీసుకోవాల్సింది... అనే మాట తరచూ వింటూంటాం. ఎప్పుడు క్విట్ అవ్వాలో తెలియకపోవడమే దానికి కారణం. 'రోలింగ్ స్టోన్ గేదర్స్ నో మాస్' అన్న సామెతకు కాలం చెల్లింది. ఇప్పుడు చాలా సందర్భాల్లో వ్యక్తులకే కాదు, సంస్థలకూ క్విట్ అవడం అవసరం కూడా. అందుకే వ్యాపార సంస్థలు అకస్మాత్తుగా తమ దిశను మార్చుకుని మరో రంగంలోకి ప్రవేశించడం చూస్తుంటాం. ఎప్పుడు అంటిపెట్టుకుని ఉండాలీ ఎప్పుడు వదిలేయాలీ అన్నది తెలిస్తే ఎంతో సమయాన్నీ శక్తినీ డబ్బునీ ఆదా చేసుకోవచ్చని యానీ డ్యూక్ ఉదాహరణలతో వివరించారు. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడానికి భయపడేవారూ, ఎస్ ఆర్ నో మధ్య ఊగిసలాడుతూ పుణ్యకాలం కాస్తా గడిపేసేవారూ తప్పక చదవాల్సిన పుస్తకమిది.

– మిహిర

ప్రజారోగ్యాన్ని పట్టించుకునేదెవరు?

మన దేశంలో దేనికి కొరత ఉన్నా నాయకులకు మాత్రం కొరతేమీ లేదు. నింగిలో చుక్కల మాదిరిగా తెల్లచొక్కాల వాళ్లు అంతమంది ఉన్నారు కదా, జనానికి ఏమైనా ఉపయోగపడతారనుకుంటే పొరపాటే! ఆత్మస్తుతి, పరనిందలకు తప్ప ప్రజలకు పనికొచ్చేది ఏదైనా చేయడానికి వాళ్లకు తీరికే ఉండదు. నేతలు సరే వాతలు పెడుతున్నారు, అధికారులైనా ఆదుకుంటారనుకుంటే అది అంతకంటే అమాయకత్వమవుతుంది. సర్కారీ యంత్రాంగంలో చాలామందికి నాయకులూ బడాబాబుల సేవకే సమయం సరిపోవట్లేదు. ఇక వాళ్లు సామాన్యులను పట్టించుకోవాలంటే ఇటు పొద్దు అటు పొడవాలి. జీర్ణశక్తి ఎక్కువ, జ్ఞాపకశక్తి తక్కువ ఉండే నేతలూ సర్కారీ సిబ్బందికి అసలు మామూలు జనం బాధలేవీ గుర్తుండవు. ఆఖరికి న్యాయపాలిక నిర్దేశాలు కూడా వాళ్ల మహాద్భుత మెదళ్లకు ఎక్కవు. సరైన అర్హతల్లేని అనధికార వైద్యులు ప్రజలను దోపిడీ చేయడానికి అనుమతించరాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టీకరించి పదహారేళ్లు గడచిపోయింది. 'స్వాతంత్ర్యం సాధించి ఏడు దశాబ్దాలు దాటిపోయింది. అర్హతలు లేనివారు వైద్యులు కావడం మాత్రం ఆగట్లేదు. కోట్లాది మంది బతుకులతో వారు చెలగాటమాడుతూ యావత్ సమాజానికీ పెనుముప్పుగా తయారవుతున్నారు' అంటూ మరోకేసులో సుప్రీంకోర్టు హెచ్చరించి ఎనిమిదేళ్లవుతోంది. అయినా ఎవరికి పట్టింది? తాము పుట్టిందే ప్రజాసేవకోసమంటూ బహిరంగ వేదికలపై గొంతు చించుకునే నాయకుల్లో ఎవరికైనా చీమైనా కుట్టినట్టుందా? ప్రజలకు మేలుచేసేస్తామంటూ ఉద్యోగాల్లోకి వచ్చి, ప్రజాధనంతో జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వాధికారుల్లోనైనా ఏమైనా చలనం వచ్చిందా? వచ్చి ఉంటే, అడపాదడపా దాడులతో సరిపెట్టకుండా వైద్యుల ముసుగులోని కేటుగాళ్లందరినీ కటకటాల్లోకి ఎందుకు నెట్టడం లేదు?

పుణ్యభూమి

ఎనిమిదో తరగతి చదువుతోందా చిన్నారి... బోనాల పండుగకు హాస్టల్ నుంచి ఇంటికొచ్చింది. సంతోషంగా సంబురాలు చేసుకుంది. ఇంతలో కాస్త జలుబు, దగ్గు రావడంతో ఊళ్లోని ఆర్ఎంపీ దగ్గరికి తీసుకెళ్లారు అమ్మానాన్నలు. అక్కడ అతను సూదిమందు ఇవ్వగానే నురగ కక్కుకుని స్పృహ తప్పిపోయింది. ఆ తర్వాత చనిపోయింది. ఇటీవల ఖమ్మం జిల్లాలో జరిగిన దారుణమిది! శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో పది రోజుల కిందట ఓ యువకుడు గ్యాస్ట్రబుల్‌తో ఇబ్బంది పడుతూ స్థానిక ఆర్ఎంపీని కలిశాడు. ఆ ప్రబుద్ధుడు సెలైన్ పెట్టి డోసు ఎక్కువ ఇంజెక్షన్ చేశాడు. అంతే, కడుపునొప్పితో అల్లాడిపోయి ఆ కుర్రాడు చనిపోయాడు. వారం క్రితం హైదరాబాద్‌లో జ్వరమని వచ్చిన ఓ మహిళకు ఇలాగే ఇంజెక్షన్ చేసి ఆమె ప్రాణాలుతీశాడు మరో ఆర్ఎంపీ. ఇలాంటి ఘోరాలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దేశవ్యాప్తంగానూ తరచూ వెలుగుచూస్తున్నాయి. అయినా పల్లెల్లో, పట్టణాల్లోని పేదల బస్తీల్లో అర్హతల్లేని వారు నిర్వహిస్తున్న క్లినిక్‌లు అలాగే నిక్షేపంగా వర్ధిల్లుతున్నాయి. 'ఆరోగ్యంపై భారతదేశం తగినంత శ్రద్ధపెట్టలేదు. గ్రామీణ ప్రాంతాల్లో తగినంత మంది వైద్యుల్లేరు. దాంతో వైద్యులుగా చెప్పుకొనేవారిపై జనం ఆధారపడాల్సి వస్తోంది. వాస్తవానికి వీళ్లకు ఎలాంటి అర్హతలూ ఉండవు.

కానీ, గ్రామీణ భారతంలో ఏదైనా చికిత్సకోసం మొదటిసారి వైద్యుణ్ని సందర్శించేవారిలో 80శాతం మంది వీళ్ల దగ్గరికే వెళ్తారు' అని ప్రముఖ ఆర్థికవేత్త అభిజిత్ బెనర్జీ గతంలో ఆవేదన వ్యక్తంజేశారు. నకిలీ వైద్యులు చెదపురుగుల మాదిరిగా వ్యాపించడానికి మూలకారణమేంటో అంత స్పష్టంగా తెలుస్తున్నప్పుడు ప్రభుత్వాలెందుకు గుడ్లప్పగించి చూస్తున్నాయి? కలలో కూడా ప్రజాసంక్షేమాన్ని మర్చిపోమంటూ మైకులు బద్దలుకొట్టే నాయకులు పల్లెల్లో వైద్యవసతులను ఎందుకు బాగుపరచరు? నగరాల్లోని మురికివాడల్లో జీవనపోరాటాలు చేసే బీదాబిక్కీ జనానికి అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందేలా చేస్తే నేతల సొంత సొమ్ము ఏమైనా తరిగిపోతుందా?

నన్ను ఎరిగినవాడు లేకపోతే నా బడాయి చూడమన్నాడట వెనకటికొకడు. ఇంటర్మీడియట్‌తో చదువు ఆపేసిన ఓ మాయగాడు అలాగే చర్మవ్యాధుల నిపుణుణ్ని అని చెప్పుకొంటూ హైదరాబాద్‌లో ఆసుపత్రిని నడిపిస్తూ మూడు రోజుల క్రితం పట్టుబడ్డాడు. అతితెలివితేటల్లో ఆరితేరిపోయిన అతగాడు సోరియాసిస్ చికిత్సకంటూ సొంతంగా జెల్ ఒకటి తయారుచేసి రోగులకు అంటగడుతున్నాడట. ఇలా అర్హతలేమీ లేకుండానే ఎప్పటినుంచో హాస్పిటళ్లను నిర్వహిస్తున్న మొత్తం పన్నెండు మంది నకిలీ వైద్యులను హైదరాబాద్ పోలీసులు అరెస్టుచేశారు. వైద్యంలో ఓనమాలు తెలియకపోయినా తెల్లకోటు వేసుకుంటున్న మాయగాళ్లు రోగులకు విచ్చలవిడిగా యాంటీబయాటిక్‌లు ఇచ్చేస్తున్నారు. దానివల్ల భవిష్యత్తులో ఆ మందులేవీ పనిచేయని 'ఏఎంఆర్' సమస్య పెరిగిపోతోంది. డబ్బులు దండుకోవడమే ఏకైక లక్ష్యంగా స్టెరాయిడ్లను కూడా రాసేస్తున్న దొంగ డాక్టర్ల కారణంగా ప్రజారోగ్యం ఇంకా దెబ్బతినిపోతోంది. కాసుల కక్కుర్తితో కాలంచెల్లిపోయిన మందులు, ఇంజెక్షన్లను రోగులకు అంటగట్టే నేరగాళ్లు కూడా వైద్యులుగా చలామణీ అవుతున్నారంటే మన వ్యవస్థ ప్రయోజకత్వాన్ని ఎలా అర్థంచేసుకోవాలి? 'నకిలీ వైద్యానికి నయవంచన జతకలిస్తే భయంకర పరిణామాలకు దారితీయవచ్చు. వైద్యం పేరిట జరుగుతున్న దోపిడీపర్వాలకు అడ్డుకట్ట వేయాలి' అని ప్రసిద్ధ ఆర్థికనిపుణులు అమర్త్యసేన్ ప్రభుత్వాలకు పిలుపిచ్చి దశాబ్ద కాలమవుతోంది. కానీ, ఆలకించిన మహానుభావులు ఎవరున్నారు?

ఉత్తర్ ప్రదేశ్‌లో ఇటీవల ఓ దొంగ డాక్టర్ మూత్రపిండాల్లో రాళ్లు తీస్తానంటూ ఓ మహిళకు శస్త్రచికిత్స చేశాడు. పీకల్దాకా మందుకొట్టి యూట్యూబ్‌లో చూస్తూ ఆపరేషన్ మొదలుపెట్టిన ఆ దుర్మార్గుడు- పొట్టలోని నరాలను, చిన్నపేగును, అన్నవాహికను ఎడాపెడా కోసిపారేసి ఆమె ప్రాణాలు తీశాడు. ఇలా దేశవ్యాప్తంగా ఎంతోమంది మోసగాళ్లు మెడలో స్టెతస్కోపు తగిలించుకుని శస్త్రచికిత్సల పేరిట ఎందరో రోగులను బలిగొంటున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సరైన వైద్యం దొరక్క, ప్రైవేట్ హాస్పటళ్లలో ఖర్చులను భరించలేక సతమతమయ్యే పేద, దిగువ మధ్యతరగతి వర్గాల వారు కాస్త తక్కువకు చికిత్స చేస్తామనే ఇలాంటి నకిలీ డాక్టర్ల మాయలో పడుతున్నారు. చివరికి అయినవారిని అర్ధాంతరంగా పోగొట్టుకుని అంతులేని దుఃఖంలో మునిగిపోతున్నారు. ప్రజారోగ్య రంగంలో సదుపాయాలను మెరుగుపరుస్తామంటూ ప్రభుత్వాలు దశాబ్దాలుగా ఊదరగొడుతున్నాయి కానీ, వాటి మాటలను నమ్మడమంటే మట్టెద్దుతో అరక దున్నించాలనుకోవడమే అవుతుంది. నకిలీ వైద్యులను పట్టుకుని కేసులు పెడుతున్నామని అధికార గణాలు సెలవిస్తుంటాయి కానీ, ఎంతమందికి ఎన్నేళ్ల శిక్షలు పడుతున్నాయంటే మాత్రం అవి నీళ్లు నములుతాయి. ప్రజలకోసమే తాము ఉన్నామన్న కనీసపాటి ఆలోచన నాయకుల్లోనూ యంత్రాంగంలోనూ రానంతకాలం జనభారతానికి పట్టిన ఈ ప్రారబ్ధం తప్పిపోదు. పేరుగొప్ప ప్రజాసేవకుల్లో ఆ స్పృహ ఎప్పటికైనా వస్తుందా అంటే, ఏలినవారు ఏమంటారో మరి!

– శైలేష్ నిమ్మగడ్డ

మన సూపర్ సూట్!

ఫ్రెండ్స్... మీరెప్పుడైనా మీ చర్మాన్ని గమనించారా? కొన్నిచోట్ల పలుచగా, కొన్నిచోట్ల మందంగా ఉంటుంది. పట్టుకుని లాగితే పలుచని పొరలా సాగుతుంది. నొప్పి కూడా అనిపిస్తుంది. ఇన్ని రకాల విశేషాలతో కూడిన మన శరీరంలో కీలక అవయవమైన చర్మం గురించి కొన్ని విషయాలు తెలుసుకుందామా?

మానవ శరీరంలో అతిపెద్ద అవయవం చర్మమే. మన బరువులో సుమారు 15శాతందాకా ఉంటుంది. పొరలతో కూడిన చర్మం మురికి, బ్యాక్టీరియా, సూర్య కిరణాల నుంచి మనల్ని కాపాడుతూ రక్షణ కవచంలా పని చేస్తోంది.

అలాగే ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. స్పర్శ, నొప్పి వంటి వాటిని అనుభూతి చెందిస్తుంది. చర్మం వేడి, చలి, నొప్పిని అనుభూతి చెందడానికి సూక్ష్మనాడులను ఉపయోగిస్తుంది. మనకు వేడిగా ఉన్నప్పుడు శరీరాన్ని చల్లబరచడానికి చెమట పట్టేలా చేస్తుంది. మనం ప్రతి నిమిషం వేలాది మృతచర్మ కణాలను కోల్పోతామన్న విషయం తెలుసా. కనురెప్పలపై చర్మం కాగితంలా పలుచగా ఉంటే, పాదాలపై మాత్రం మందంగా ఉంటుంది. చలిగా ఉన్నప్పుడు, వెచ్చని గాలిని బంధించడానికి చిన్న కండరాలు మీ వెంట్రుకలను నిటారుగా పైకి లాగుతాయి. గూస్‌బంప్స్ అంటే అదే!

హాయ్! బుజ్జీ!!

మూడు పొరలతో కూడిన చర్మం శరీరానికి ఒక 'సూపర్ సూట్'లా పనిచేస్తుంది. మనం బయటికి చూడగలిగే పై పొర బాహ్యచర్మమే ఎపిడెర్మిస్. దీనిలోనే మనకు రంగునిచ్చే మెలనిన్ ఉంటుంది. ఇది సూక్ష్మక్రిములను దూరంగా ఉంచుతుంది. దాదాపు నెలకోసారి కొత్త పొర వస్తుంటుంది. మధ్యలో ఉండే పొర డెర్మిస్. ఇందులో స్పర్శను గ్రహించే నాడుల చివర్లు, శరీరాన్ని చల్లబరిచే చెమట గ్రంథులు, చర్మాన్ని మృదువుగా ఉంచే నూనె గ్రంథులు ఉంటాయి. రక్తనాళాలు, నాడులు, వెంట్రుకల మొదళ్లు, స్వేద గ్రంథులనూ ఇది కలిగి ఉంటుంది. ఇక మూడోది హైపోడెర్మిస్. ఇది మన ఎముకలకు, కండరాలకు రక్షణ కవచంలా పనిచేస్తూ, మనల్ని వెచ్చగా ఉంచే అడుగున ఉండే లోతైన కొవ్వు పొర అన్నమాట.

మీరేం చేస్తారంటే: చర్మానికి సంబంధించిన మరిన్ని విశేషాలను సేకరించండి. వాటిని మీ ఫ్రెండ్స్‌కు ఫన్‌ఫ్యాక్ట్స్‌లా చెప్పండి. – శ్రీజన్

(c) eenadu

విజయ్ సేల్స్
నమ్మకం ముఖ్యం
www.vijaysales.com
పెద్ద బ్రాండ్లు.
పెద్ద ఆఫర్లు.
పెద్ద చిరునవ్వులు.
RANGE AVAILABLE FROM 32 (80 cm) TO 100 (254 cm)
TELEVISIONS
OLED
QNED
Google TV
Mini LED TV
RGB
NanoCell
QLED
UPTO 26% CASHBACK*
UPTO ₹26,000
4K ULTRA HD | Haier | LG | LLOYD | mi | Panasonic | SONY | SANSUI | TCL | VISE
DISHWASHERS
STARTING FROM ₹25,490
Godrej
TOP LOAD WASHING MACHINE 8 KG
UPTO ₹14,500* OFF
+
15% UPTO ₹3,000* CASHBACK
U/E*
TOSHIBA
FRONT LOAD WASHING MACHINE 9 KG
UPTO ₹30,500* OFF
+
10% UPTO ₹2,500* CASHBACK
U/E*
SAMSUNG
FROST FREE REFRIGERATOR 330 Ltr.
UPTO ₹15,000* OFF
+
12.5% UPTO ₹5,000* CASHBACK
U/E*
DEAL OF DAY
LG
SIDE BY SIDE REFRIGERATOR 650 Ltr.
UPTO ₹40,000* OFF
+
20% UPTO ₹20,000* CASHBACK
U/E*
EXPERIENCE THE BEST OF APPLE
Special Discounts on Mac Applicable for Students & Teachers
Product	Starting at*	EMI Starting at*
iPhone 17 Pro	₹1,18,708	₹10,791
iPad (11th gen)	₹40,400	₹1,933
MacBook Neo	₹67,300	₹3,096
AirPods 4	₹10,990	₹500
Watch SE 3	₹21,800	₹2,644
Up to ₹15,000* instant cashback on credit cards of AXIS BANK | ICICI Bank | SBI card
+ Exchange Bonus up to ₹10,000* Powered By CASHIFY
No cost EMI upto 24 Months Applicable on HDB FINANCIAL SERVICES | IDFC FIRST Bank
*T & C apply.
Best Deals on Laptops
Lenovo
LENOVO GAMING, LOQ SLIM 5 & FLEX 5, YOGA SERIES
• Cashback upto ₹15,000/-*
• Exchange Bonus upto ₹20,000/-*
• 3 Years Warranty + 3 Years Premium Care + 3 Year ADP ₹4,499/-*
ASUS
ROG, STRIX, ZENBOOK, TUF GAMING, ZEPHYRUS DUO
• Asus Silent Wireless Silent Mouse @ ₹99/-*
• Laptop Warranty Starting @ ₹99/-*
• Upto 24 Months Paper Finance Offer*
oppo
K14x 5G | More Power. Less Lag.
Starting from ₹17,999*
PRICES AFTER CASHBACK*
NOTHING (R)
Phone (4a) Built different
Starting From ₹46,999*
PRICE AFTER CASHBACK*
OnePlus N6x
Massive 7000mAh Battery
Starting From ₹20,999*
mi
REDMI Note 17 5G
mAhster Edition
Starting from ₹24,999*
8000 mAh
AMOLED
Upto ₹3,000* Instant Discount ICICI Bank | AXIS BANK | kotak
*T & C apply.
AIR CONDITIONERS
RANGE AVAILABLE FROM 0.8 T TO 4 T
UPTO ₹3,000 CASHBACK*
DEAL OF DAY
MICROWAVE OVENS
SOLO
STARTING FROM ₹6,490
CONVECTION
STARTING FROM ₹9,990
PARTY SPEAKERS & SOUNDBARS
UPTO ₹8,000 CASHBACK*
UPGRADE YOUR KITCHEN
UPTO 60% OFF
LED TVs | Large Appliances | Air Conditioners
BLUE STAR | BOSCH | Carrier | DAIKIN | Electrolux | Godrej | Haier | HITACHI | IFB | LG | LIEBHERR | LLOYD | MITSUBISHI | mi | Midea | GENERAL | PHILIPS | Panasonic | VOLTAS | SANSUI | SAMSUNG | SIEMENS | SONY | TCL | TOSHIBA | VISE | VOLTAS beko | Whirlpool
Mobiles | Laptops | Desktops | Printers | Accessories
Apple | acer | ASUS | ambrane | boAt | BOSE | Canon | DELL | EVM | Google | hp | JBL | Lenovo | mi | Marshall | noise | NOTHING | Nikon | oppo | ONEPLUS | PORTRONICS | realme | SONY | SAMSUNG | TECNO | vivo
Kitchen Appliances
A.O.Smith | BOSCH | BAJAJ | dyson | FORBES | elica | FABER | Godrej | HAFELE | HAVELLS | KAFF | KENT | MorphyRichards | NEW | orient | PHILIPS | Prestige | pureit | Preethi | Racold | VEGA | WONDERCHEF | Whirlpool
For special discounts on corporate and builder enquiries, please email us at b2b@vijaysales.com
BAJAJ FINSERV SCAN THE QR TO KNOW YOUR PRE-APPROVED LIMIT & EXCITING OFFERS
HDFC BANK INSTANT DISCOUNT UP TO ₹15,000* WITH EASY EMI ON HDFC BANK DEBIT / CREDIT CARDS
AMERICAN EXPRESS INSTANT DISCOUNT UP TO ₹20,000* ON CREDIT CARDS EMI TRANSACTIONS
ICICI Bank INSTANT DISCOUNT UP TO ₹7,500* ON CREDIT CARD EMI TRANSACTIONS
UP TO ₹20,000/- INSTANT DISCOUNT ON CREDIT CARD / DEBIT CARD & UP TO ₹30,000/- CASHBACK ON PAPER FINANCE
HSBC | BOBCARD | onecard | YES BANK | IndusInd Bank | DBS | IDFC FIRST Bank | BAJAJ FINSERV | HDB FINANCIAL SERVICES | TVS CREDIT
విజయ్ సేల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ | వరంగల్ | విజయవాడ | విశాఖపట్నం | రాజమండ్రి | తిరుపతి | కాకినాడ | ముంబై | ఢిల్లీ | థానే | నవీ ముంబై | పూనే | సూరత్ | వడోదర | అహ్మదాబాద్ | గురుగ్రామ్ | ఫరీదాబాద్ | నోయిడా | ఇందిరాపురం | బెంగళూరు
ఎఎస్ రావు నగర్ | అత్తాపూర్ | బిహెచ్ఇఎల్ | చాంద్రాయణ్‌గుట్ట (హఫీజ్ బాబా నగర్ మెయిన్ రోడ్డు) | హస్తినాపురం | హయాత్‌నగర్ | జూబ్లీ హిల్స్ | కర్మాన్‌ఘాట్ | కొంపల్లి | కొత్తపేట | కొండాపూర్ | కూకట్‌పల్లి (మెట్రో పిల్లర్ నంబర్ 771 మరియు 823 ఎదురుగా) |
మలక్‌పేట్ | మదీనాగూడ | మెహదీపట్నం | మైలార్‌దేవ్‌పల్లి | నాగారం | నాగోల్ | నల్లకుంట | నాచారం | ప్యారడైజ్ | పంజాగుట్ట | పీర్జాదిగూడ (బోడుప్పల్) | ఆర్ సి పురం | షా అలి బండ | సన్‌సిటీ | టోలిచౌకి | వనస్థలిపురం | వరంగల్ | హనమకొండ
జూబ్లీ హిల్స్: మెట్రో పిల్లర్ 1684 ఎదురుగా, రోడ్ నం. 36 | పారడైస్: ఆస్రానీ హోటల్ పక్కన | పంజాగుట్ట: దిగువ గ్రౌండ్ ఫ్లోర్, జిఎస్ సెంటర్ పాయింట్ (హైదరాబాద్ సెంట్రల్) | కొంపల్లి: రాయల్ ఓక్ ఎదురుగా
SCAN FOR STORES
Scan to Shop Online www.vijaysales.com
*Conditions apply. This offer includes all other discounts also. No other offer can be clubbed with this offer. Images shown are for illustrative purpose only. Offer till stocks last. Finance offer applicable at the sole discretion of Financier. #Processing Fees and other charges is applicable as per Financier. Offer is based on minimum transactions slabs defined by Financer. Convenience fees may be charged by the respective financer. Kindly speak to our store sales staff for the "Terms and Conditions" of all the bank offers, and for the respective Instant Discount/Cashback amounts applicable on each Bank. *Cashback Applicable on Select Banks & Cards. Up to off on select brands and models only. A processing fee of Rs.99 will be deducted from the cashback (which is inclusive of any QR-based instant cashback) and the net amount will be credited to the customer's IDFC FIRST Bank Wallet within 45 days of successful, on-time repayment of the first EMI.

రూ. వంద కోట్లతో వ్యవసాయ యాంత్రీకరణ

● 40 నుంచి 50 శాతం సబ్సిడీ ● ఎల్‌నినో నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం

ఈనాడు, హైదరాబాద్: ఎల్‌నినో నేపథ్యంలో వ్యవసాయ యాంత్రీకరణను పెద్దఎత్తున చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు రూ.100 కోట్ల విలువైన యంత్రపరికరాలను సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. నెలాఖరు లోపు కంపెనీల ఎంపిక పూర్తిచేసి వచ్చేనెల పంపిణీ చేయనుంది. వర్షాభావ పరిస్థితుల వల్ల రాష్ట్రంలో సాగు తగ్గింది. పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు ఈసారి కొత్త యంత్ర పరికరాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించింది. డ్రోన్లు, ట్రాక్టర్ మౌంటెడ్ బూమ్ స్ప్రేయర్లు, మల్టీ క్రాప్ త్రెషర్ సహా 37 అధునాతన పరికరాలను ఎంపిక చేసింది. వాటిని సరఫరా చేసేందుకు 81 కంపెనీలు ముందుకొచ్చాయి. గతంలో యాంత్రీకరణ పథకం కింద కంపెనీలు సరఫరా చేసిన పరికరాలకు మార్కెట్ కంటే ఎక్కువ ధర ఉండడం విమర్శలకు దారితీసింది. ఈ నేపథ్యంలో మార్కెట్ ధరల కంటే తక్కువకు, నాణ్యత ప్రమాణాల మేరకే యంత్రపరికరాలను పంపిణీ చేసేందుకు వీలుగా బిడ్లు సమర్పించాలని కంపెనీలకు ప్రభుత్వం సూచించింది. దీనికి అనుగుణంగా వచ్చిన కంపెనీల జాబితాను పరిశీలించి, నెలాఖరు వరకు వాటిని ఎంపిక చేస్తారు. జాబితాకు అనుగుణంగా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారిని ఎంపిక చేస్తారు. ఎక్కువ మంది ఉంటే లాటరీ తీస్తారు. ఆయా రైతులకు అధునాతన పరికరాలను 40% నుంచి 50% సబ్సిడీతో ఇస్తారు.

ఉద్యమకారుల రుణం తీర్చుకుంటాం

● వారి సేవలకు తగిన గౌరవం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత
● గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలి ● కమిటీతో భేటీలో సీఎం
● 250 గజాల నివాస స్థలం, ఇతర డిమాండ్లపై సానుకూలత

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం ప్రభుత్వ బాధ్యతని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వారి గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లయిన 250 గజాల నివాస స్థలం, చేయూత పింఛను, ఆరోగ్య కార్డులు, ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యం, ఉద్యమంలో పాలుపంచుకున్న ఉద్యోగులకు గౌరవ గుర్తింపు తదితర అంశాలపై సీఎం సానుకూలత వ్యక్తంచేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఛైర్మన్ కేశవరావు, సభ్యులు రాములునాయక్, శోభన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాంలు శనివారం సీఎంతో భేటీ అయ్యారు. సమావేశంలో ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని అమరవీరుల స్మారక చిహ్నం వేదికగా 13 వేల మందికిపైగా తెలంగాణ ఉద్యమకారులతోపాటు వివిధ జేఏసీలు, ప్రజాసంఘాలు, కవులు, కళాకారులు, మహిళా ఉద్యమకారుల నుంచి సేకరించిన అభిప్రాయాలను క్రోడీకరించి... ఉద్యమకారుల వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా నివేదికను కమిటీ సీఎంకు సమర్పించింది. ఉద్యమకారుల డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లింది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఛైర్మన్ కేశవరావు, ప్రొ.కోదండరాం, శోభన్‌రెడ్డి, రాములు నాయక్

త్వరితగతిన కసరత్తు: ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఉద్యమకారుల త్యాగాలను గుర్తిస్తూ వారి సేవలకు తగిన గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ కోసం అధికారిక వెబ్‌సైట్/పోర్టల్ ఏర్పాటు, డిజిటల్ దరఖాస్తుల స్వీకరణ, జిల్లాల వారీగా సమన్వయం, అవసరమైన పరిపాలన వనరుల కల్పన వంటి అంశాలలో కమిటీకి సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశం అనంతరం కమిటీ ఛైర్మన్, సభ్యులు మాట్లాడుతూ, "కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు జీవో నెం.679 ద్వారా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు, ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లపై సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.

చర్చా సంప్రదాయాన్ని దెబ్బతీస్తే రాజ్యాంగానికి ముప్పు

ఎంపీ మేనకా గురుస్వామి

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: పార్లమెంటరీ చర్చా సంప్రదాయాన్ని అనుమతించకపోయినా.., పాటించకపోయినా, న్యాయ వ్యవస్థ వంటి సంస్థలు రాజకీయాకరణకు గురైనా భారత రాజ్యాంగానికి ముప్పు ఏర్పడుతుందని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన డా.మేనకా గురుస్వామి అన్నారు. హైదరాబాద్‌లో కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి స్మారకార్థం 'ఎస్.జైపాల్‌రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్', 'మంథన్' ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'భారత రాజ్యాంగం- పరిరక్షణ' సభలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, జెన్‌జీ నిరసనలు, కేంద్ర ప్రభుత్వం స్పందించిన పరిస్థితులపై ఆమె మాట్లాడారు. వ్యవస్థలు యువ గళాలకు ప్రాధాన్యమివ్వాలని, సమస్యలు పరిష్కారం కానప్పుడే యువత రహదారులపైకి వచ్చి నిరసనలకు దిగుతోందన్నారు. 'ఇది ముగింపు కాదు.. ఆరంభం మాత్రమే..అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించేలా వారు ఈ దేశ యువతను మేల్కొల్పారు' అని అన్నారు. దివంగత కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి విలక్షణ రాజకీయ నాయకుడని కొనియాడారు. నల్సార్ వీసీ శ్రీకృష్ణదేవరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి, మాజీ స్పీకర్ సురేశ్ రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి కుటుంబసభ్యులు, మాజీ ఎంపీ ఆర్.సురేందర్‌రెడ్డి, పద్మారెడ్డి, పలువురుఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

రామోజీ యానిమేషన్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రదానం

ముంబయి: మీడియా మేరునగం రామోజీరావు స్ఫూర్తితో యానిమేషన్ రంగంలో ప్రతిభకు, సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించేందుకు స్థాపించిన రామోజీ యానిమేషన్ ఎక్సలెన్స్ అవార్డులను ఈటీవీ డైరెక్టర్ సుజయ్ చెరుకూరి ముంబయిలో జరిగిన ఒక కార్యక్రమంలో విజేతలకు అందజేశారు. ముంబయిలోని నెస్కో ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన ఎనిమిదో యానిమేషన్ అండ్ మోర్ (ఏఎం) శిఖరాగ్ర సదస్సు, ఏఎన్ఎన్ అవార్డుల కార్యక్రమంలో వీటిని ప్రదానం చేశారు. తొలిసారిగా రామోజీ యానిమేషన్ ఎక్సలెన్స్ అవార్డులను రెండు కేటగిరీల్లో ఇచ్చారు. 'యంగ్ యానిమేటర్ ఆఫ్ ద ఇయర్ 2026' అవార్డును ఉన్నికృష్ణన్.వి గెలుచుకోగా 'ఎంట్యాంగిల్డ్ స్టూడియో' ఈ ఏడాదికి చెందిన ఉత్తమ ఇండీ స్టూడియో అవార్డు చేజిక్కించుకుంది. స్టూడియో సీఈవో శుభ్రాంశు సింగ్ ఈ అవార్డును స్వీకరించారు. అవార్డు విజేతలకు రూ. 1 లక్ష నగదు బహుమతితో పాటు, రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ట్రోఫీ, రామోజీ ఫిలిం సిటీ సందర్శనకై ఉచిత టికెట్లు అందించారు. దేశంలోని అత్యున్నత స్థాయి సృజనశీలురు, స్టూడియోల ప్రతినిధులు, యానిమేషన్ విద్యార్థులు, పరిశ్రమకు చెందిన ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అవార్డులు అత్యంత ప్రతిష్ఠాత్మకమైనవని యానిమేషన్ ఎక్స్‌ప్రెస్ సంస్థ అభివర్ణించింది. రామోజీ యానిమేషన్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రవేశపెట్టడం యానిమేషన్ రంగంలో ఒక మైలురాయి అని పేర్కొంది. రామోజీరావు దార్శనికత కథాకథన రంగాన్ని సమూలంగా మార్చివేయడంతోపాటు అత్యంత గౌరవప్రదమైన మీడియా, వినోదరంగ సంస్థల స్థాపనకు దారితీసిందని కొనియాడింది.

ముంబయిలో జరిగిన కార్యక్రమంలో ఈటీవీ డైరెక్టర్ సుజయ్ చెరుకూరి నుంచి యంగ్ యానిమేటర్ ఆఫ్ ద ఇయర్ 2026 పురస్కారాన్ని వి.ఉన్నికృష్ణన్ తరఫున స్వీకరిస్తున్న విశాఖ్ వీఎం

తెలంగాణలో గోల్ఫ్ అభివృద్ధికి కృషి

● మంత్రి జూపల్లి కృష్ణారావు

గోల్కొండ, న్యూస్‌టుడే: తెలంగాణలో గోల్ఫ్‌క్రీడను అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. హైదరాబాద్ గోల్ఫ్‌క్లబ్‌లో 1 నుంచి డీపీ వరల్డ్ ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న 12వ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం గోల్ఫ్‌క్లబ్‌లో శనివారం జరిగింది. కార్యక్రమం తర్వాత మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'శామీర్‌పేట, జవహర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్‌క్లబ్‌ను ఏర్పాటు చేస్తున్నాం. కృష్ణానది తీరంలోని సోమశిలలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో గోల్ఫ్‌కోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఇలాంటి టోర్నీలకు ఎల్లప్పుడూ సహకరిస్తామ'ని వివరించారు.

ట్రోఫీని ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, కపిల్‌దేవ్ తదితరులు

యుక్త వయసులో గోల్ఫ్ ఆడలేదని చింతిస్తున్నా: కపిల్‌దేవ్

గోల్ఫ్‌కు డెస్టినేషన్‌గా భారత్‌ను ఎందుకు తీర్చిదిద్దకూడదని ప్రముఖ క్రికెటర్, డీపీ వరల్డ్ ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ) అధ్యక్షులు కపిల్‌దేవ్ అన్నారు.. 'దేశంలో క్రికెట్‌తో పాటు గోల్ఫ్‌కు కూడా ప్రాధాన్యమివ్వాలి. నా యుక్త వయసులో గోల్ఫ్ ఎందుకు ఆడలేదో అని ఇప్పుడు చింతిస్తున్నా' అని అన్నారు. గోల్కొండ మాస్టర్స్ ఛాంపియన్‌షిప్ పోటీలో గెలుపొందిన వారికి రూ. కోటి ప్రైజ్‌మనీ అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నాలుగురోజుల పాటు జరిగే టోర్నీలో 132 మంది పాల్గొంటున్నారన్నారు. టోర్నీకి అధికారిక ప్రపంచ గోల్ఫ్ ర్యాంకింగ్ (ఓడబ్ల్యూజీఆర్) పాయింట్లు లభించనున్నట్లు తెలిపారు.

డిసెంబరుకల్లా వరంగల్ 'సూపర్ స్పెషాలిటీ' ఆసుపత్రి ప్రారంభించాలి: మంత్రి దామోదర్



ఈనాడు, హైదరాబాద్: వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని.. ఈ ఏడాది డిసెంబరుకల్లా ప్రారంభించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం సచివాలయంలో టిమ్స్ అల్వాల్, టిమ్స్ ఎల్బీనగర్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాల పురోగతిపై స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని, అక్టోబరు నాటికి పూర్తిచేస్తామని నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ఆర్‌అండ్‌బీ అధికారులు మంత్రికి వివరించారు. అక్టోబరు చివరికల్లా పెండింగ్ పనులన్నీ పూర్తిచేసి నవంబరు నుంచి ట్రయల్ రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. ఇకపై ఎక్స్‌పర్ట్ (డాక్టర్ల) కమిటీ 15 రోజులకొకసారి వరంగల్ ఆసుపత్రిని సందర్శించి అవసరమైన సూచనలు చేయాలన్నారు. ఈ ఏడాది చివరినాటికి అల్వాల్ టిమ్స్, 2027 మార్చి నాటికి ఎల్బీనగర్ టిమ్స్ పనులన్నీ పూర్తవుతాయని ఆర్‌అండ్‌బీ అధికారులు మంత్రికి తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వము

రెవెన్యూ (LA) శాఖ

ఫారం-సి

ప్రకటన

(10 ఎకు మినహాయింపుగల సదరు చట్టంలోని సెక్షన్ 11 క్రింద ఇవ్వబడినది)
(రూల్ 6/12ను చూడండి)

కలెక్టర్ ఆఫీస్ ఫైల్ నెం. జి2/477/2026 తేది: 25-08-2026
ఆర్‌డిఓ ఆఫీస్ ఫైల్ నెం. I/LA/1264/2026 తేది: 22-08-2026
గజిట్ నెం.138 తేది: 25-08-2026

రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, కొత్వాల్‌గూడ గ్రామంలోని సర్వే నెం.40, 41, 42, 47, 48, 52 మరియు 53లలో మొత్తం ఎక.8-3360 గుంటల విస్తీర్ణం గల భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా బుద్వేల్ ఇంటర్‌ఛేంజ్‌తోపాటు ఔటర్ రింగ్ రోడ్ (కి.మీ 143.00 వద్ద)తో న్యూ ఇంటర్‌ఛేంజ్ కనెక్షన్ రేడియల్ రోడ్ నిర్మాణం మరియు రాజేంద్రనగర్ మండల రోడ్ యొక్క ప్రవేశ/ నిష్క్రమణల అభివృద్ధి కొరకు భూమి సేకరణకు కావల్సియున్నదని తెలంగాణ ప్రభుత్వం/ కలెక్టరు, రంగారెడ్డి జిల్లా వారు ఇందుమూలముగా భావిస్తున్నారు. GO.MS. నెం.212 మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (PLG.I) శాఖ, తేది. 29.07.2026 ద్వారా 21/2017 చట్టంలోని సెక్షన్ 10ఎ ప్రకారం ఛాప్టర్ II & IIIకి అనుగుణంగా సామాజిక ప్రభావ మదింపు నుండి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది.

చట్టంలోని నిబంధనల ప్రకారం R&R విషయాలకు సంబంధించి వేర్వేరు కార్యకలాపాలు చేపట్టుటకు రెవెన్యూ డివిజనల్ ఆధికారి, రాజేంద్రనగర్ డివిజన్ వారు ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించబడినారు.

కావున రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, కొత్వాల్‌గూడ గ్రామంలో పైనతెలిపిన ప్రాజెక్టు కొరకు సుమారు ఎక.8-3360 గుంటలు అనగా 3.37 హెక్టార్ల ప్రామాణిక విస్తీర్ణంగల భూమి సేకరించవల్సి ఉన్నదని ప్రకటించబడినది, సేకరించుటకు ప్రతిపాదించబడిన సదరు భూమి దిగువ వివరించబడినది.

షెడ్యూలు

జిల్లా: రంగారెడ్డి మండలం: శంషాబాద్ గ్రామం పేరు: కొత్వాల్‌గూడ

క్ర.సం.	సర్వే నెం.	పట్టా రకం	భూమి రకం	సేకరించవలసిన విస్తీర్ణం (ఎకరాలు - గుంటలు)	ప్రయోజనం గల వ్యక్తుల పేరు & చిరునామా	ఉత్తరం	సరిహద్దులు దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు రకం	నెం.లు	కట్టడాలు రకం	ప్లింత్ విస్తీర్ణము
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	40ఈ/1	పట్టా	మెట్ట		గ్రామం	సర్వే నెం. 41, 42	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
2	40ఈ/3	పట్టా	మెట్ట		మణెమ్మ గుర్రంపల్లి	సర్వే నెం. 41, 42	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
3	40/ఉ2/2/1	పట్టా	మెట్ట	0.04	మణెమ్మ గుర్రంపల్లి	సర్వే నెం. 41, 43	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
4	40ఉ/2/2/1	పట్టా	మెట్ట		మణెమ్మ గుర్రంపల్లి	సర్వే నెం. 41, 44	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
5	40అ/ఇ5	పట్టా	మెట్ట		గుర్రంపల్లి ప్రభాకర్	సర్వే నెం. 41, 45	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
6	40/ఆ	పట్టా	మెట్ట		గుర్రంపల్లి ప్రభాకర్	సర్వే నెం. 41, 46	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
7	40ఆ/1అ	పట్టా	మెట్ట		పెండ్యాల శ్రీనివాస్	సర్వే నెం. 41, 47	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
8	40/ఎ2	పట్టా	మెట్ట		పెండ్యాల శ్రీనివాస్	సర్వే నెం. 41, 48	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
9	40/ఆ1	పట్టా	మెట్ట		గౌరగారి చంద్రమ్మ	సర్వే నెం. 41, 49	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
10	40ఆ/1	పట్టా	మెట్ట		గౌరగారి చంద్రమ్మ	సర్వే నెం. 41, 50	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
11	40ఆ/2	పట్టా	మెట్ట		గౌరగారి చంద్రమ్మ	సర్వే నెం. 41, 51	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
12	40ఇ/2/1	పట్టా	మెట్ట		గుర్రంపల్లి కొమ్రయ్య	సర్వే నెం. 41, 52	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
13	40ఇ/1/1	పట్టా	మెట్ట		గుర్రంపల్లి చెన్నమ్మ	సర్వే నెం. 41, 53	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
14	40/ఉ2/1	పట్టా	మెట్ట		గుర్రంపల్లి చెన్నమ్మ	సర్వే నెం. 41, 54	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
15	40అ/1ఇ1	పట్టా	మెట్ట		గుర్రంపల్లి అంజయ్య	సర్వే నెం. 41, 55	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
16	40/ఉ1/1	పట్టా	మెట్ట		గుర్రంపల్లి అంజయ్య	సర్వే నెం. 41, 56	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
17	40ఇ/6/1	పట్టా	మెట్ట		గుర్రంపల్లి రాజు	సర్వే నెం. 41, 57	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
18	40ఇ/5/1	పట్టా	మెట్ట		గుర్రంపల్లి కుమార్	సర్వే నెం. 41, 58	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
19	40ఇ/3/1	పట్టా	మెట్ట		గుర్రంపల్లి గోపాల్	సర్వే నెం. 41, 59	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
20	40ఇ/4/1	పట్టా	మెట్ట		గుర్రంపల్లి సత్తయ్య	సర్వే నెం. 41, 60	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
21	40అ/1అ	పట్టా	మెట్ట		కుమ్మరుళ్ళ ఉదయ్‌రెడ్డి	సర్వే నెం. 41, 61	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
22	40ఇ/7	పట్టా	మెట్ట		కుమ్మరుళ్ళ ఉదయ్‌రెడ్డి	సర్వే నెం. 41, 62	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
23	40అ/1ఇ2/అ	పట్టా	మెట్ట		జన్నారెడ్డి పృథ్వీరెడ్డి	సర్వే నెం. 41, 63	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
24	40అ/1ఇ2/అ	పట్టా	మెట్ట		గుర్రంపల్లి శ్రీశైలం	సర్వే నెం. 41, 64	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
25	40అ/1ఇ4/2	పట్టా	మెట్ట		గుర్రంపల్లి శ్రీశైలం	సర్వే నెం. 41, 65	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
26	40అ/1ఇ4/1/1	పట్టా	మెట్ట		గుర్రంపల్లి కృష్ణ	సర్వే నెం. 41, 66	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
27	40/ఉ1/2/1/1	పట్టా	మెట్ట		తీగపురం రాజు	సర్వే నెం. 41, 67	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
28	40అ/1ఇ3	పట్టా	మెట్ట		గుర్రంపల్లి శంకరయ్య	సర్వే నెం. 41, 68	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
29	40ఈ/4	పట్టా	మెట్ట		ఎస్ఎస్ ప్రమోటర్స్ అండ్ బిల్డర్స్	సర్వే నెం. 41, 69	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
30	40/ఉ2/2/2	పట్టా	మెట్ట		ఎస్ఎస్ ప్రమోటర్స్ అండ్ బిల్డర్స్	సర్వే నెం. 41, 70	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
31	40ఉ/2/2/2	పట్టా	మెట్ట		ఎస్ఎస్ ప్రమోటర్స్ అండ్ బిల్డర్స్	సర్వే నెం. 41, 71	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
32	40అ/1ఇ4/1/2	పట్టా	మెట్ట		రాంపురం రమేశ్	సర్వే నెం. 41, 72	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
33	40ఈ/2	పట్టా	మెట్ట		గొలుసుల యాదయ్య	సర్వే నెం. 41, 73	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
34	40/ఉ1/2/1/2	పట్టా	మెట్ట		మొహమ్మద్ అన్వర్	సర్వే నెం. 41, 74	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
35	40/ఉ1/2/2	పట్టా	మెట్ట		మొహమ్మద్ బిన్ సయ్యద్	సర్వే నెం. 41, 75	సర్వే నెం. 33	సర్వే నెం. 39	సర్వే నెం. 42	-	-	-	-
36	41/ఇ	ఎనిమి	మెట్ట		1. గుండు సత్తయ్య 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 49	సర్వే నెం. 40	సర్వే నెం. 65	సర్వే నెం. 42	-	-	-	-
37	41/ఆ	ఎనిమి	మెట్ట	0.22	1. మొహమ్మద్ అన్వర్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 49	సర్వే నెం. 40	సర్వే నెం. 65	సర్వే నెం. 42	-	-	-	-
38	41/అ	ఎనిమి	మెట్ట		A.సంజీవరెడ్డి	సర్వే నెం. 49	సర్వే నెం. 40	సర్వే నెం. 65	సర్వే నెం. 42	-	-	-	-
39	42అ/4/1అ	ఎనిమి	మెట్ట		1. మణెమ్మ గుర్రంపల్లి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 48	సర్వే నెం. 40, 32, 33	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
40	42అ/1ఉ	ఎనిమి	మెట్ట		1. గుర్రంపల్లి ప్రభాకర్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 49	సర్వే నెం. 40, 32, 34	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
41	42/అ/1ఈ	ఎనిమి	మెట్ట		1. పెండ్యాల శ్రీనివాస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 50	సర్వే నెం. 40, 32, 35	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
42	42/ఆ3	ఎనిమి	మెట్ట		1. పెండ్యాల శ్రీనివాస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 51	సర్వే నెం. 40, 32, 36	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
43	42/ఆ4/1	ఎనిమి	మెట్ట		1. పెండ్యాల శ్రీనివాస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 52	సర్వే నెం. 40, 32, 37	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
44	42ఇ/1	ఎనిమి	మెట్ట	2.296	1. పెండ్యాల శ్రీనివాస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 40, 32, 38	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
45	42ఇ/2	ఎనిమి	మెట్ట		1. పెండ్యాల శ్రీనివాస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 40, 32, 39	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
46	42ఇ/3	ఎనిమి	మెట్ట		1. పెండ్యాల శ్రీనివాస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 55	సర్వే నెం. 40, 32, 40	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
47	42ఎ/1అ	ఎనిమి	మెట్ట		1. గుర్రంపల్లి అంజయ్య 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 56	సర్వే నెం. 40, 32, 41	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
48	42ఆ3/ఉ	ఎనిమి	మెట్ట		1. గుర్రపల్లి రాజు 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 57	సర్వే నెం. 40, 32, 42	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
49	42ఆ3/ఇ/1	ఎనిమి	మెట్ట		1. గుర్రంపల్లి కుమార్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 58	సర్వే నెం. 40, 32, 43	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
50	42ఆ3/ఇ1	ఎనిమి	మెట్ట		1. గుర్రపల్లి గోపాల్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 59	సర్వే నెం. 40, 32, 44	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
51	42ఆ3/ఈ1	ఎనిమి	మెట్ట		1. గుర్రంపల్లి సత్తయ్య 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 60	సర్వే నెం. 40, 32, 45	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
52	42అ/1ఆ	ఎనిమి	మెట్ట		1. గుర్రంపల్లి శ్రీశైలం 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 61	సర్వే నెం. 40, 32, 46	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
53	42ఆ/1ఈ	ఎనిమి	మెట్ట		1. గుర్రంపల్లి కృష్ణ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 62	సర్వే నెం. 40, 32, 47	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
54	42ఆ/1ఇ	ఎనిమి	మెట్ట		1. గుర్రంపల్లి శంకరయ్య 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 63	సర్వే నెం. 40, 32, 48	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
55	42ఆ3/ఆ1	ఎనిమి	మెట్ట		1. గుర్రంపల్లి కొమ్రయ్య 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 64	సర్వే నెం. 40, 32, 49	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
56	42ఆ2/1/2	ఎనిమి	మెట్ట		1. మహమ్మద్ బిన్ సయ్యద్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 65	సర్వే నెం. 40, 32, 50	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
57	42అ/4/2	ఎనిమి	మెట్ట		1. మహమ్మద్ బిన్ సయ్యద్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 66	సర్వే నెం. 40, 32, 51	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
58	42అ/5/2	ఎనిమి	మెట్ట		1. మహమ్మద్ బిన్ సయ్యద్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 67	సర్వే నెం. 40, 32, 52	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
59	42అ/4/1	ఎనిమి	మెట్ట		1. మహమ్మద్ బిన్ సయ్యద్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 68	సర్వే నెం. 40, 32, 53	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
60	42ఉ/4/2	ఎనిమి	మెట్ట		1. మహమ్మద్ బిన్ సయ్యద్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 69	సర్వే నెం. 40, 32, 54	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
61	42ఆ2/1/1	ఎనిమి	మెట్ట		1. పెండ్యాల శ్రీనివాస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 70	సర్వే నెం. 40, 32, 55	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
62	42ఆ3/ఆ2	ఎనిమి	మెట్ట		1. పెండ్యాల శ్రీనివాస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 71	సర్వే నెం. 40, 32, 56	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
63	42ఆ3/ఆ/2	ఎనిమి	మెట్ట		1. పెండ్యాల శ్రీనివాస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 72	సర్వే నెం. 40, 32, 57	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
64	42ఆ3/ఇ2	ఎనిమి	మెట్ట		1. పెండ్యాల శ్రీనివాస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 73	సర్వే నెం. 40, 32, 58	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
65	42ఆ3/ఈ2	ఎనిమి	మెట్ట		1. పెండ్యాల శ్రీనివాస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 74	సర్వే నెం. 40, 32, 59	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
66	42అ/4/1ఆ	ఎనిమి	మెట్ట		1. పెండ్యాల శ్రీనివాస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 75	సర్వే నెం. 40, 32, 60	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
67	42ఉ/5/1	ఎనిమి	మెట్ట		1. పెండ్యాల శ్రీనివాస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 76	సర్వే నెం. 40, 32, 61	సర్వే నెం. 41	సర్వే నెం. 43	-	-	-	-
68	47అ/3	ఎనిమి	మెట్ట		1. పరహత్ ముస్తాక్ హుస్సేన్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 51, 52	సర్వే నెం. 48	సర్వే నెం. 50	సర్వే నెం. 46	-	-	-	-
69	47ఆ/6ఆ	ఎనిమి	మెట్ట		1. మజ్హర్ బేగమ్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 51, 53	సర్వే నెం. 48	సర్వే నెం. 50	సర్వే నెం. 46	-	-	-	-
70	47ఆ/1	ఎనిమి	మెట్ట	0.372	1. మహమ్మద్ అజీజ్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 51, 54	సర్వే నెం. 48	సర్వే నెం. 50	సర్వే నెం. 46	-	-	-	-
71	47అ/3	ఎనిమి	మెట్ట		1. మహమ్మద్ ఇజహర్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 51, 55	సర్వే నెం. 48	సర్వే నెం. 50	సర్వే నెం. 46	-	-	-	-
72	47ఆ/4ఆ	ఎనిమి	మెట్ట		1. మహమ్మద్ గౌస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 51, 56	సర్వే నెం. 48	సర్వే నెం. 50	సర్వే నెం. 46	-	-	-	-
73	47ఆ/4ఆ	ఎనిమి	మెట్ట		1. D.సాంబశివరావు 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 51, 57	సర్వే నెం. 48	సర్వే నెం. 50	సర్వే నెం. 46	-	-	-	-
74	48ఇ/1/1	ఎనిమి	మెట్ట		1. సిద్ధాంతి అంజయ్య 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 47	సర్వే నెం. 42	సర్వే నెం. 49	సర్వే నెం. 44	-	-	-	-
75	48ఇ/1	ఎనిమి	మెట్ట		1. అబ్దుల్ అవద్ జబ్రీత్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 47	సర్వే నెం. 42	సర్వే నెం. 49	సర్వే నెం. 44	-	-	-	-
76	48ఇ/2	ఎనిమి	మెట్ట		1. అబ్దుల్ అవద్ జబ్రీత్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 47	సర్వే నెం. 42	సర్వే నెం. 49	సర్వే నెం. 44	-	-	-	-
77	48ఇ/3	ఎనిమి	మెట్ట		1. అబ్దుల్ అవద్ జబ్రీత్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 47	సర్వే నెం. 42	సర్వే నెం. 49	సర్వే నెం. 44	-	-	-	-
78	48అ/4	ఎనిమి	మెట్ట	1.092	1. మజ్హర్ బేగమ్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 47	సర్వే నెం. 42	సర్వే నెం. 49	సర్వే నెం. 44	-	-	-	-
79	48ఆ/అ	ఎనిమి	మెట్ట		1. మహమ్మద్ అజీజ్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 47	సర్వే నెం. 42	సర్వే నెం. 49	సర్వే నెం. 44	-	-	-	-
80	48ఆ/ఇ	ఎనిమి	మెట్ట		1. మహమ్మద్ అన్వర్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 47	సర్వే నెం. 42	సర్వే నెం. 49	సర్వే నెం. 44	-	-	-	-
81	48ఇ/ఇ	ఎనిమి	మెట్ట		1. మహమ్మద్ అజహర్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 47	సర్వే నెం. 42	సర్వే నెం. 49	సర్వే నెం. 44	-	-	-	-
82	48ఆ/ఈ1	ఎనిమి	మెట్ట		1. మహమ్మద్ గౌస్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 47	సర్వే నెం. 42	సర్వే నెం. 49	సర్వే నెం. 44	-	-	-	-
83	48ఆ/ఈ2	ఎనిమి	మెట్ట		1. D.సాంబశివరావు 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 47	సర్వే నెం. 42	సర్వే నెం. 49	సర్వే నెం. 44	-	-	-	-
84	52/అ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. ఫౌజియా 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
85	52/ఆ1	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. షాబుద్దీన్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
86	52/ఆ2/ఆ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. ఆసీఫ్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
87	52ఆ2/అ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. A.సంజీవరెడ్డి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
88	52ఆ/ఆ1	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. సయ్యద్ ఉస్మాన్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
89	52ఆ1/1	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. హసీనా బేగం 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
90	52ఆ1/2	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. సయ్యద్ ఆబీద్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
91	52ఆ1/3ఆ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. సయ్యద్ ఖలీద్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
92	52ఆ1/4	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. సయ్యద్ సాదిక్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
93	52ఆ1/5	సీలింగ్/ ఎనిమి	మెట్ట	1.028	1. సయ్యద్ సాబిర్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
94	52ఆ1/6	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. సయ్యద్ ఆబ్రీద్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
95	52ఆ1/3ఆ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. అల్లి పద్మ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
96	52ఆ1/7	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. కుతూరు ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న K.లక్ష్మారెడ్డి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
97	52ఆ/ఆ2	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. కుతూరు ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న K.లక్ష్మారెడ్డి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
98	52/ఆ2/ఆ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. కెప్టెన్ ఆలీ ముక్రం సురారి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
99	52ఆ2/అ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. కెప్టెన్ ఆలీ ముక్రం సురారి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 53	సర్వే నెం. 47	సర్వే నెం. 51	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
100	53/ఆ1	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. సయ్యద్ ఇస్మాయిల్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
101	53/ఆ1	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. ఫౌజియా 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
102	53/ఆ3	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. షాబుద్దీన్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
103	53ఆ/4ఆ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. ఆసీఫ్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
104	53/ఆ2	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. షౌకత్ అహ్మద్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
105	53ఆ/6	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. సురసాని రఘువర్ధన్ రెడ్డి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
106	53ఆ/5	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. కొత్త నర్సింహారెడ్డి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
107	53ఆ/7	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. పసునూరి సునిత 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
108	53/ఆ/ఆ1	సీలింగ్/ ఎనిమి	మెట్ట	2.088	1. సయ్యద్ ఉస్మాన్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
109	53/ఆ1/1అ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. హసీన బేగం 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
110	53/ఆ1/2	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. సయ్యద్ ఆబిద్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
111	53/ఆ1/3ఆ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. సయ్యద్ ఖలీద్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
112	53/ఆ1/4ఆ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. సయ్యద్ సాదిక్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
113	53/ఆ1/5ఆ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. సయ్యద్ సబిర్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
114	53/ఆ1/6	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. సయ్యద్ ఆబ్రీద్ 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
115	53ఆ/8	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. సురసాని వివేక్ వర్ధన్ రెడ్డి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
116	53/ఆ1/1అ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. కుతూరు ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కె.లక్ష్మారెడ్డి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
117	53/ఆ1/3ఆ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. కుతూరు ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న K.లక్ష్మారెడ్డి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
118	53/ఆ1/4ఇ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. కుతూరు ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న K.లక్ష్మారెడ్డి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
119	53/ఆ1/5ఆ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. కుతూరు ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న K.లక్ష్మారెడ్డి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
120	53/ఆ1/7	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. కుతూరు ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న K.లక్ష్మారెడ్డి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
121	53/ఆ/ఆ2	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. కుతూరు ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న K.లక్ష్మారెడ్డి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
122	53/ఆ2	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. A.జైపాల్ రెడ్డి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
123	53ఆ/4ఆ	సీలింగ్/ ఎనిమి	మెట్ట		1. కెప్టెన్ ఆలీ ముక్రం సురారి 2.ఎనిమి యొక్క కస్టోడియన్	సర్వే నెం. 54	సర్వే నెం. 52	సర్వే నెం. 55	హిమాయత్ సాగర్ చెరువు	-	-	-	-
			మొత్తం	ఎక. 8-3360 గుంటలు									

భూసేకరణ, పునరావాస పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం నెం. 21/2017) ద్వారా సవరించబడిన విధంగా భూసేకరణ, పునరావాస, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 (కేంద్ర చట్టం నెం.30/2013)లోని సెక్షన్- 11(1)లోని నిబంధనల క్రింద సంబంధితులందరికీ ఈ ప్రకటన చేయడమైనది.

సదరు భూమి యొక్క ప్లానును జిల్లా కలెక్టరు అండ్ మెజిస్ట్రేట్, రంగారెడ్డి జిల్లా కార్యాలయం నందు ఏదేని పనిదినమున కార్యాలయ వేళల్లో తనిఖీ చేసుకోవచ్చును. సదరు చట్టంలోని సెక్షన్-12లో తెలిపిన మరియు ఏర్పాటు చేయబడిన విధంగా వారిపనిని తగువిధంగా నిర్వహించుటకు సదరు భూమిలోకి ప్రవేశించి, సర్వే చేసి, ఏదేని భూమి లెవెల్ తీసుకొనుటకు, త్రవ్వుటకు లేదా సబ్‌సాయిల్‌లో బోరు వేయుటకు మరియు అవసరమైన అన్ని ఇతర పనులు చేయుటకు అధీకృత అధికారి అనగా రెవెన్యూ డివిజనల్ అధికారి, రాజేంద్రనగర్ డివిజన్, రంగారెడ్డి జిల్లా వారికి మరియు ఆయన సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం/ కలెక్టరు మరియు సముచిత ప్రభుత్వం అధికారమిచ్చినది.

కలెక్టరు యొక్క పూర్వామోదం లేకుండా సదరు ప్రకటన ప్రచురణ తేదీ నుండి సదరు చట్టంలోని సెక్షన్ 11(4) క్రింద ఎవరేని వ్యక్తి సదరు భూమిపై ఎట్టి ఎన్‌కంబ్రెన్సులు సృష్టించరాదు లేదా ఏదేని వ్యవహారం అనగా అమ్మకం/ కొనుగోలు వగైరా చేయరాదు లేదా చేయించరాదు.

నష్టపరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా పరిష్కారం కొరకు ప్రయోజనంగల/ ప్రభావితులైన వ్యక్తులందరి నుండి క్లెయిమ్‌లు మరియు సదరు సేకరణ పట్ల అభ్యంతరాలు ఏవేని ఉన్నచో, సదరు భూమియందు ప్రయోజనంగల వ్యక్తిచే సదరు చట్టంలోని సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60(అరవై) రోజుల్లోగా జిల్లా కలెక్టరు/ అధీకృత అధికారి సమక్షంలో దాఖలు చేయవచ్చును.

భూసేకరణకు స్వచ్ఛందంగా సమ్మతి ఇవ్వాలనుకునే యజమానులు లేదా ఆస్తి గల వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురణ తర్వాత ఫారం E1లో వారి దరఖాస్తు దాఖలు చేయవలెను.

సం/- తహశీల్దారు, శంషాబాద్ (మం) | సం/- RDO/ LAO, రాజేంద్రనగర్ డివిజన్ | సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రంగారెడ్డి జిల్లా | సం/- జిల్లా కలెక్టరు రంగారెడ్డి జిల్లా

DIPR R.O.No.777/LA/PP-ADVT/AGENCY/2026-27

(c) eenadu

బాక్సు ఒక్కటే.. బాధలనేకం

బహదూర్‌పురలోని రమ్నాస్‌పుర రోడ్డు ఇది. 30 అడుగుల్లో.. 6 ఫీట్లు మాత్రమే ఉండడంతో వాహనదారులు రాకపోకలకు నానాయాతన పడుతున్నారు. అయితే డ్రైనేజీ నిర్మించేందుకు రోడ్డు తవ్వేసి.. బాక్సు డ్రైనేజీ నిర్మించారు. మిగతా దారి నిర్మాణానికి అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించాలంటే కిందికి దిగలేని పరిస్థితి. ఒక వేళ దిగితే బురద, విద్యుత్తు స్తంభాలతో అవస్థలు పడుతున్నారు. **- ఈనాడు, హైదరాబాద్**

పరుగు.. ఆరోగ్యం మెరుగు

ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్-2026లో భాగంగా శనివారం మాదాపూర్ హైటెక్స్‌లో '5కె రన్ అండ్ ఇన్‌క్లూజివ్ రన్' పేరిట పరుగు నిర్వహించారు. అడ్వెంచర్స్ బియాండ్ బ్యారియర్స్ ఫౌండేషన్(ఏబీబీఎఫ్), ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన పరుగును సైబరాబాద్ పోలీసు కమిషనర్ ఎం.రమేశ్, సీఎంసీ కమిషనర్ సృజన ప్రారంభించారు. ఎన్ఎండీసీ పర్సనల్ డైరెక్టర్ కృష్ణకుమార్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ జోనల్ హెడ్ ప్రశాంత్ షిండే, 6 వేల మందితో పాటు దాదాపు 300 మంది దివ్యాంగ రన్నర్లు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, మాదాపూర్**

మీకింత.. మాకెంత?

వినాయక ఉత్సవాల టెండర్లలో ఇంజినీర్ల చేతివాటం

ఈనాడు, హైదరాబాద్: వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్ల పేరుతో మున్సిపల్ ఇంజినీర్లు ప్రజాధనం దోపిడీకి ప్రణాళిక సిద్ధం చేశారు. అసాధారణ అంచనా వ్యయాలతో టెండర్లు రూపొందిస్తున్నారు. రాజేంద్రనగర్ జోనల్ ఇంజినీరు ఓ చిన్న చెరువు పత్తికుంట వద్ద నిమజ్జన ఏర్పాట్లకు రూ.10లక్షలతో అంచనాలు రూపొందించారు. అలాంటి పలు నిర్వహణ పనులను బినామీలకు ఇచ్చేందుకు సిద్ధమవుతుండగా.. ఇతర జోన్లు, సర్కిళ్లలోని ఇంజినీర్లు.. 'మీకింత.. మాకింత' అనే సూత్రం ప్రకారం గుత్తేదారులతో వాటాల విషయమై ఒప్పందం చేసుకున్నారు. ఈ క్రమంలో పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్నీ దోపిడీ చేస్తున్నారు. మూడు కార్పొరేషన్ల ఇంజినీర్లు తాజాగా విడుదల చేసిన టెండరు నోటిఫికేషన్లలోని పని వివరాలు, వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే.. దేవుడి పేరుతో దోపిడీకి తెరలేపారు.

"చిత్రంలో కనిపిస్తున్నది రాజేంద్రనగర్ జోన్ జంగమ్మెట్ సర్కిల్‌లో రాజన్న బావి. కొన్నేళ్ల కిందటే బావి చుట్టూ గోడ కట్టి, పైన జాలీ వేశారు. అందులో ప్రస్తుతం కొంత ఊట నీరు ఉంది. మెట్లపై పడిన ప్లాస్టిక్ కవర్లు, దుమ్మును ఊడ్చేసి.. ఓ ట్యాంకర్ నీటిని నింపితే.. బావి నిమజ్జనానికి సిద్ధమవుతుంది. కానీ రాజేంద్రనగర్ జోనల్ ఇంజినీరు బావిని శుభ్రం చేసేందుకు రూ.3.65లక్షలు, అందులో నిమజ్జనాల నిర్వహణకు రూ.3.5లక్షలతో రెండు పనులకు టెండరు పిలిచారు. ఊడ్చేందుకు రూ.50వేలు, నిర్వహణకు రూ.50వేలు వెచ్చిస్తే సరిపోతుందనుకునే చోట.. రూ.7లక్షలకు టెండరు పిలవడం ఇంజినీర్ల తీరుకు అద్దం పడుతోంది."

ఉచితంగా పనిచేస్తున్నా..

ఎల్బీనగర్ జోన్‌లో నాగోల్, హయత్‌నగర్, సరూర్‌నగర్, ఎల్బీనగర్ సర్కిళ్లు ఉన్నాయి. జోన్ మొత్తానికి క్రేన్ల కోసం రూ.41 లక్షలతో, ఇతర వాహనాలు, పరికరాలంటూ రూ.43 లక్షలతో టెండరు నోటిఫికేషన్ ఇచ్చారు. మళ్లీ ఆ జోన్‌లోని నాలుగు సర్కిళ్లకు వేర్వేరుగా క్రేన్లు, వాహనాలకు టెండర్లు పిలిచారు. ఆయా సర్కిళ్లలో ఒకటైన సరూర్‌నగర్ చెరువుకు మరోసారి ప్రత్యేకంగా రెండు టెండరు నోటిఫికేషన్లు ఇచ్చారు. ఆ చెరువు వద్ద క్రేన్ల ఏర్పాటుకు రూ.95లక్షలు, చెరువులో పడ్డ విగ్రహాలను తొలగించేందుకు రూ.43.67 లక్షలు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించారు. ఇతరత్రా పనులతో కలిపి ఒక్క సరూర్‌నగర్ చెరువు వద్దనే ఎంఎంసీ రూ.2కోట్లు వెచ్చిస్తామంటోంది. విగ్రహాల తొలగింపునకు కొన్ని ఏజెన్సీలు ఉచితంగా పని చేస్తాయి. ఇనుప కడ్డీలను వారే తీసుకుని, ఉచితంగా విగ్రహాలను తొలగిస్తుంటారు. హుస్సేన్‌సాగర్ వద్ద కూడా ఏటా అదే జరుగుతోంది. కానీ.. ఆ ఏజెన్సీలు చేసే పనులకు ఇంజినీర్లు నకిలీ బిల్లులు పెట్టి.. నిధులు దోచేస్తుంటారు.

"**పారిశుద్ధ్య కార్మికుల పేరుతో..** రాజేంద్రనగర్ జోన్ పరిధిలో నిమజ్జన కేంద్రాల వద్ద పారిశుద్ధ్య పనులకు తొమ్మిది యూనిట్ల ప్రైవేటు కార్మికులు, సూపర్‌వైజర్ నియామకానికి జోనల్ ఇంజినీరు రూ.13 లక్షలతో టెండరు పిలిచారు. మళ్లీ జోన్‌లోని ప్రతి సర్కిల్‌కు వేర్వేరుగా కార్మికులు కావాలంటూ మరో రూ.14 లక్షల పనులకు టెండర్లు పిలిచారు. ఒక్క జోన్‌లోని కార్మికుల కోసం రూ.27 లక్షల విలువైన టెండర్లు పిలిచారు. వాస్తవం ఏంటంటే.. నిమజ్జన కేంద్రాల వద్ద పారిశుద్ధ్య కార్మికులకు మూడు షిఫ్టుల్లో డ్యూటీలు వేస్తారు. నవరాత్రులు పూర్తయ్యే వరకు వాళ్లే రోజంతా కష్టపడి పని చేస్తారు. ప్రైవేటు కూలీలతో కొంత సేపు రోడ్లను శుభ్రం చేయించి, ఆ ఫొటోలతో ప్రజాధనాన్ని దోచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారనే విమర్శలొస్తున్నాయి."

చంద్రమండలాన్ని తలపిస్తున్న బోరబండ రోడ్లు

రవాణా సదుపాయం లేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

ఈనాడు, హైదరాబాద్: నగరంలోని కీలక సబర్బన్(ఎంఎంటీఎస్) రైల్వే స్టేషన్లయిన బోరబండ, సనత్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రజారవాణా సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రెండు స్టేషన్లను అనుసంధానించే రోడ్లు పూర్తిగా ధ్వంసమై చంద్రమండలాన్ని తలపిస్తున్నాయి. ఆర్టీసీ బస్సులు సైతం అటుగా వెళ్లలేకపోతున్నాయి. దీన్ని అదనుగా తీసుకున్న ఆటోవాలాలు ఇష్టానుసారంగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. **తక్షణ చర్యలు అవసరం..** ప్రయాణికుల ప్రయోజనాల దృష్ట్యా జీహెచ్ఎంసీ, రైల్వే ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

గుంతలమయంగా మారిన బోరబండ రైల్వేస్టేషన్ రహదారి

ఇబ్బందులు ఇవీ...

బోరబండ పరిసర ప్రాంతాల్లో ఉండే ప్రైవేట్ ఉద్యోగులు హైటెక్‌సిటీ, గచ్చిబౌలి వెళ్లడానికి ఎంఎంటీఎస్ రైళ్లపై ఆధారపడతారు. అయితే ఆర్టీసీ బస్సులు లేక ఆటోల కోసం వారికి ఎక్కువ సమయం వృథా అవుతోంది. సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతంలోని ఫ్యాక్టరీలు, చిన్న పరిశ్రమల్లో పనిచేసే రోజువారీ కూలీలకు బస్సు కనెక్టివిటీ లేకపోవడంతో ఆటో ఛార్జీలు భరించలేక కిలోమీటర్ల మేర నడిచి వెళ్తున్నారు.

అస్తవ్యస్తంగా మారి...

- బోరబండ, సనత్‌నగర్ రైల్వేస్టేషన్లకు వెళ్లే ప్రధాన రహదారులు పూర్తిగా గుంతలమయంగా మారాయి.
- రోడ్లపై నిలిచిన మురుగు.. సమస్యను మరింత జటిలం చేస్తోంది.
- జీహెచ్ఎంసీ, రైల్వే అధికారుల మధ్య సమన్వయ లోపంతో రహదారుల మరమ్మతులు మూలనపడ్డాయి.
- రోడ్లు దారుణంగా ఉండటంతో బస్సుల బాడీలు దెబ్బతినడం, ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని ఆర్టీసీ బస్సులు స్టేషన్ ప్రాంగణం వరకు వెళ్లే పరిస్థితి లేదని గ్రేటర్ ఆర్టీసీ అధికారులు తెలిపారు.
- పరిసర ప్రాంతాల్లో వీధి దీపాలు సరిగా లేవు.

విశ్వాసం పోయింది.. భయం మిగిలింది

భాగ్యనగర వీధుల్లో కుక్కల హల్‌చల్

ఈనాడు, హైదరాబాద్-న్యూస్‌టుడే, నల్లకుంట: ఎండాకాలమే కాదు...వానాకాలంలో కూడా కుక్క కాట్ల బాధితుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోంది. కుక్కకాట్లతో చికిత్సకు వచ్చే వారితో నల్లకుంటలోని ఫీవర్ ఆసుపత్రి కిటకిటలాడుతోంది. ఇందులో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఉంటున్నారు. కొన్ని రోజులుగా ఆసుపత్రికి నిత్యం 80-90 మంది బాధితులు వస్తున్నారు. ఇందులో 95 శాతం వరకు మహానగర పరిధిలోని వారే. నగరంలో కుక్కల సంతతి ఎంతలా పెరుగుతుందో చెప్పడానికి ఆసుపత్రికి వస్తున్న కుక్కకాటు బాధితులే నిదర్శనం. ఫీవర్ ఆసుపత్రితో పాటు నారాయణగూడ ఐపీఎం సెంటర్‌కు రోజూ 250 మంది వరకు టీకాల కోసం విచ్చేస్తున్నారు.

ఫీవర్ ఆసుపత్రికి బాధితులు ఇలా...

తేదీ	ఓపీ	కుక్కకాటు బాధితులు
15.8.26	442	92
16.8.26	307	72
17.8.26	724	112
18.8.26	630	78
19.8.26	591	97
20.8.26	581	63
21.8.26	478	90
22.8.26	530	87

ప్రధాన కారణాలు ఇవే..

- వానాకాలం కుక్కల సంపర్క సమయం. దీంతో మగ శునకాలు ఆధిపత్యం కోసం పోట్లాడతాయి. వాటి హార్మోన్లలో వచ్చే మార్పులు కారణంగా అవి మరింత దూకుడుగా ఆవేశంగా ప్రవర్తిస్తాయి. అరుస్తూ పక్క నుంచి వెళ్లే వారిపైనా దాడి చేస్తున్నాయి.
- వర్షం వల్ల వీధుల్లో ఆహారం దొరకడం కష్టమై ఆకలితో తిరుగుతూ త్వరగా కోపానికి గురై కనిపించిన వారిపై దాడి చేస్తాయి.
- వర్షంతోపాటు వచ్చే ఉరుములు, మెరుపుల శబ్దాలకు కుక్కలు తీవ్రమైన భయాందోళనకు గురవుతాయి. ఆ భయంలో ఎవరైనా దగ్గరకు వచ్చినా తమపై దాడికి వస్తున్నారనే భయంతో కరిచే అవకాశం ఉంది.

జాగ్రత్తలు ముఖ్యం

వానాకాలంలో కుక్కలు త్వరగా ఆగ్రహానికి గురవుతాయి. వాటిపై రాళ్లు విసరడం, తోక లాగడం, కేకలు వేయడం చేయకూడదు. కుక్కలు మన వైపు వస్తుంటే అకస్మాత్తుగా భయపడి పరిగెత్తడం వల్ల అవి వెంటపడి కరిచే అవకాశం ఎక్కువ. వానకు తడవకుండా ఆగి ఉన్న కార్లు, షెడ్ల కింద ఉన్న కుక్కలు, వాటి పిల్లల వద్దకు వెళ్లకూడదు. రోడ్లపై చీకటిలో నడిచినప్పుడు శునకాలు ఉంటే వాటిని తొక్కకుండా జాగ్రత్తగా వెళ్లాలి. కుక్కలు ఎక్కువ ఉంటే చేతిలో గొడుగు, కర్ర లాంటివి పెట్టుకోవాలి. ఎక్కువ కుక్కలు ఉంటే మున్సిపాలిటీ అధికారులకు సమాచారం అందించాలి. ఆహారం పెట్టడం వల్ల మచ్చికై కరవకుండా ఉంటాయి. కుక్క కరిస్తే గాయాన్ని కనీసం 10-15 నిమిషాలపాటు నీటి ధార కింద పెట్టి, సబ్బుతో కడగాలి. గాయం చిన్నదైనా నిర్లక్ష్యం చేయకుండా 24 గంటల్లోనే ఆసుపత్రికి వెళ్లి రేబిస్ టీకా తీసుకోవాలి.

మెట్రో @ 5 లక్షల ప్రయాణికులు

రక్షాబంధన్ రోజు రైళ్ల కిటకిట

ఈనాడు, హైదరాబాద్: మెట్రో రైలులో రోజువారీ ప్రయాణికుల సంఖ్య చాలారోజుల తర్వాత శుక్రవారం 5 లక్షల మార్కును దాటింది. రక్షాబంధన్ పండగతో మెట్రో ప్రయాణికులతో కిటకిటలాడింది.

మారథాన్ నేపథ్యంలో ఉదయం 4 గంటల నుంచే మెట్రో.. ఆదివారం నిర్వహించే మారథాన్ కోసం మెట్రోరైలు ప్రత్యేక సర్వీసులను నడుపుతోంది. ప్రారంభ స్టేషన్ల నుంచి ఖైరతాబాద్, హైటెక్‌సిటీ మెట్రో స్టేషన్ల వరకు ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ● నాగోల్ నుంచి ఉదయం 4 గంటలకు మొదటి మెట్రో, 4.10, 4.50, 5 గంటలకు తర్వాతి మెట్రో రైళ్లు బయలుదేరుతాయి. ● రాయదుర్గం నుంచి 4.05 గంటలకు మొదటి మెట్రో, 4.15 గంటలకు రెండో మెట్రోరైలు బయల్దేరుతుంది. ● మియాపూర్ నుంచి ఉదయం 4.10, 4.20, 4.55, 5.05 గంటలకు మెట్రోరైళ్లు బయల్దేరుతాయి. ● ఎల్బీనగర్ నుంచి ఉదయం 4.10, 4.20, 4.45, 4.55 గంటలకు బయల్దేరుతాయి. ● ఆయా స్టేషన్ల నుంచి బయల్దేరే మొదటి రెండు మెట్రో రైళ్లు ఖైరతాబాద్ స్టేషన్ వరకే కాగా ఆ తర్వాత వచ్చే రెండు మెట్రోలు హైటెక్‌సిటీ వరకు వెళ్తాయి. ● డిజిటల్ క్యూఆర్, స్మార్ట్‌కార్డు మాత్రమే అనుమతి ఇస్తారు.

నీట్ పీజీకి 31 పరీక్ష కేంద్రాలు

ఈనాడు, హైదరాబాద్: నీట్ పీజీ పరీక్ష కోసం హైదరాబాద్ జిల్లా పరిధిలో 4, రంగారెడ్డిలో 10, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 17 కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు. ఆదివారం పరీక్ష రాసేందుకు వచ్చే అభ్యర్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష కొనసాగనుంది. ఈ నేపథ్యంలో ఉదయం 7 గంటల నుంచే కీలక కూడళ్లలో వాహన రద్దీ ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఆ మేరకు హైదరాబాద్‌లోని పరీక్ష కేంద్రాల వద్ద ట్రాఫిక్‌ను ప్రత్యేకంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. అత్యవసర ప్రయాణం కోసం ట్రాఫిక్ హెల్ప్‌లైన్ (90102 03626)కు సంప్రదించాలన్నారు.

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని కమిషనర్ తరుణ్ జోషి ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు 200 మీటర్ల పరిధిలో ప్రజలు గుమిగూడటాన్ని.. సమావేశాలు, ఇతర కార్యకలాపాలు చేపట్టడాన్ని నిషేధించినట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, సైనికులు, హోంగార్డులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందన్నారు.

దోమల నియంత్రణకు ఉన్నత స్థాయి సమావేశం

మాట్లాడుతున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ.కర్ణన్

ఈనాడు, హైదరాబాద్: నగరంలో దోమల సమస్య నియంత్రణపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ.కర్ణన్ శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో వేర్వేరు సంస్థలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. బల్దియా ఆరోగ్య విభాగం అదనపు కమిషనర్ సంతోష్, జోనల్ కమిషనర్లు, ఉస్మానియా విశ్వవిద్యాలయం జంతు శాస్త్ర విభాగాధిపతి ఆచార్య రెడ్యా నాయక్ పాల్గొన్నారు.

దుర్గంధాన్ని తుడిచేసి.. సుగంధాన్ని పూసేసి

- భూగర్భంలో ఎస్టీపీల నిర్మాణానికి జలమండలి కసరత్తు
- సియోల్ తరహా సాంకేతికత వినియోగం

ఈనాడు, హైదరాబాద్: మహానగరంలో భూగర్భంలో మురుగునీటి శుద్ధి కేంద్రాల(ఎస్టీపీల) ఏర్పాటు దిశగా జలమండలి కార్యాచరణ సిద్ధం చేస్తోంది. వందశాతం మురుగు శుద్ధి లక్ష్యంగా, మురుగు మూసీలోకి చేరకుండా పరీవాహక ప్రాంతంలో భారీ ఎస్టీపీని భూగర్భంలో నిర్మించడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. దక్షిణ కొరియాలోని సియోల్‌లోని యాంగిన్ భూగర్భ ఎస్టీపీ తరహాలో మూసీ ఒడ్డున దీన్ని ఏర్పాటు చేయనున్నారు. జలమండలి నుంచి ప్రత్యేక బృందం సియోల్ ఎస్టీపీని సందర్శించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. గ్రేటర్ పరిధిలో రోజూ 1,950 ఎంఎల్‌డీల మురుగునీరు ఏర్పడుతుండగా జలమండలి గణాంకాల ప్రకారం 45 ఎస్టీపీల ద్వారా 1,878 ఎంఎల్‌డీల మురుగునీరు శుద్ధి అవుతోంది. తాజాగా అమృత్ 2.0లో 972 ఎంఎల్‌డీల సామర్థ్యంతో మరో 39 ఎస్టీపీలకు టెండర్ల ప్రక్రియ ముగిసింది. మూసీ పరీవాహక ప్రాంతంలో 17 ఎస్టీపీలు ఉండగా 1,579 ఎంఎల్‌డీల మురుగునీరు శుద్ధి అవుతోంది. 2030 నాటికి మురుగునీటిని పూర్తిస్థాయిలో శుద్ధి చేసేలా ఎస్టీపీలను నిర్మిస్తున్నారు.

ప్రత్యేకతలెన్నో..

● విలువైన భూమి వృథా కాదు. ● సీవేజ్ ట్రీట్‌మెంట్ ట్యాంకులు, పంపులు, ప్రాసెసింగ్ యూనిట్లు నేల మట్టానికి దిగువన నిర్మిస్తారు. ● మల్టీ-స్టేజ్ డిఓడరైజేషన్ సిస్టమ్, అధునాతన కార్బన్ ఫిల్టర్లు, బయో-స్క్రబ్బర్లు, మెంబ్రేన్ బయో రియాక్టర్ సాంకేతికతను ఉపయోగించడంతో పరిసర ప్రాంతాలకు దుర్వాసన, శబ్దం రావు. పైభాగంలో పార్కులు, ఇతర అవసరాలకు ఉపయోగిస్తారు.

నాణ్యతకు కాలం చెల్లింది

పలు రెస్టారెంట్లకు షోకాజ్ నోటీసులు

ఈనాడు, హైదరాబాద్: నగరంలోని ప్రముఖ రెస్టారెంట్లలో అపరిశుభ్రత తాండవిస్తోంది. గడువు తీరిన ఆహార పదార్థాలు ఫ్రిజ్‌ల్లో మూలుగుతున్నాయి. వంటకాల తయారీలో కుళ్లిన, నాణ్యత లేని కూరగాయలు వినియోగిస్తున్నట్లు తేలింది. స్టోర్ రూమ్, వంట గదుల్లో కీటకాలు, బొద్దింకలు స్వైర విహారం చేస్తున్నాయి. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని ఏడు రెస్టారెంట్లలో శనివారం తెలంగాణ ఫుడ్ అండ్ డ్రగ్ సేఫ్టీ అథారిటీ (టీజీ సేఫ్) ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన ఆరు ప్రత్యేక బృందాలు మెరుపు దాడులు నిర్వహించాయి. బంజారాహిల్స్‌లోని చట్నీస్, స్పైసీ6, ఓట్రీస్, ది స్పైసీ వెన్యూ, టోలిచౌకిలోని 4 సీజన్స్ మల్టీ కుషన్ రెస్టారెంట్, షాగౌస్ హోటల్, పిస్తా హౌస్ ఉన్నాయి. పిస్తా హౌస్ స్టోర్‌ను పరిశీలించిన అధికారులు లేబులింగ్ నిబంధనల ఉల్లంఘనను గుర్తించారు. అక్కడికక్కడే రూ17,500 విలువైన 15 కేజీల జీడిపప్పు, 24 కేజీల డ్రై న్యూడుల్స్, 5 కేజీల పొటాటో చిప్సను సీజ్ చేశారు. నాణ్యత పరిశీలన కోసం నెయ్యి, పనీర్ నమూనాలను, ఇతర రెస్టారెంట్లలో కల్తీ జరిగినట్లు అనుమానంతో మొత్తం 11 నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపారు. వంట గదుల్లో పరిశుభ్రత, నిర్వహణను మెరుగుపరుచుకోవాలని సూచిస్తూ 4 రెస్టారెంట్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు, తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడిన మరో మూడింటికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

పచ్చదనం సంరక్షణలో హెచ్ఎండీఏకు అవార్డు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల పొడవునా మొక్కలు నాటి సంరక్షణకు విశేష కృషి చేసిన సంస్థలకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ గ్రీన్ హైవే ఎక్సలెన్స్ అవార్డులు-2026 ప్రకటించింది. హెచ్ఎండీఏను కూడా అవార్డు వరించింది. మీడియన్ ప్లాంటేషన్‌లో హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు, వరంగల్ పీఐయూ పరిధిలోని హైదరాబాద్-యాదగిరి (ఎన్‌హెచ్-163) రహదారిలో హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ చేపట్టిన పచ్చదనానికి గాను ప్రథమ బహుమతి వరించింది.

VARDHAMAN COLLEGE OF ENGINEERING
(AUTONOMOUS)
(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUH & Accredited by NAAC A++ & NBA)
Shamshabad - 501 218, Hyderabad
www.vardhaman.org E-mail: info@vardhaman.org

MBA - I year Spot Admission 2026-27
Date of Spot admission : 02-09-2026
MBA Vacancies - 18

Interested & eligible candidates, who have not taken admission anywhere so far, can attend the spot admission with DD of Rs.1300/- (TGICET qualified), Rs.2100/-(TGICET not qualified) and tuition fee of Rs.50,400/- per year and all original certificates before 12.00 Noon on 02-09-2026. Further details including category wise vacancies and instructions of Convener, TGICET-2026 are available at college website **www.vardhaman.org**. Seats will be allotted as per merit according to the Convener, TGICET-2026.

Date: 30.08.2026 - Principal



చూడరనుకున్నారా.. రారనుకున్నారా..

- డ్రోన్ నిఘాతో ఆకతాయిల ఆటకట్టు
- మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పోలీసుల వినూత్న విధానం

"అది సరూర్‌నగర్ చెరువు కట్ట.. చుట్టూ నిర్మానుష్య ప్రాంతం. ప్యాట్రోలింగ్ వాహనాలు వెళ్లడానికి వీలుండదు. ఇదే అవకాశంగా పోకిరీలు మద్యం, మత్తు పదార్థాలు సేవించి తిష్ఠ వేసి.. మహిళలను వేధిస్తున్నారు. సమస్య పరిష్కారంపై దృష్టిసారించిన పోలీసులు సాంకేతిక అస్త్రాన్ని ప్రయోగించారు. డ్రోన్ కెమెరాను పంపించగా.. రోడ్డు పక్కనే ఆటోలో కూర్చొని మద్యం తాగుతూ ఆకతాయిలు కనిపించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు బైక్‌పై క్షణాల్లో వెళ్లి నిందితుల్ని పట్టుకున్నారు."

ఈనాడు- హైదరాబాద్: ఉదయం, రాత్రి అనే తేడా లేదు. పోలీసులు రాలేని ప్రాంతమని తెలిస్తే చాలు గద్దల్లా వాలిపోతారు. మద్యం తాగుతూ హంగామా చేస్తుంటారు. మహిళలపై వేధింపులు. ఎవరైనా ప్రశ్నిస్తే దాడులతో సమాధానం. రాజధానిలోని అనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి. వారి గురించి సమాచారం తెలుసుకుని పోలీసులు వెళ్లేలోపే కేటుగాళ్లు పరారైపోతుంటారు. సమస్యాత్మక ప్రాంతాల్లో మల్కాజిగిరి పోలీసులు డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతూ వారిని ఆట కట్టిస్తున్నారు. ముందుగా డ్రోన్‌ను పంపించి గుర్తిస్తున్నారు. అనంతరం పోలీసులు పట్టుకుంటున్నారు. రెండు నెలల్లో 110 ఈ-పెట్టీ కేసులు నమోదు చేశారు.

సరూర్‌నగర్‌లో ఆటోలో మద్యం తాగుతున్న వారిని డ్రోన్ సాయంతో కనిపెట్టి...

హాట్‌స్పాట్లపై నిఘా...

నగరంలో 18-25 ఏళ్ల కుర్రాళ్లు గుంపులుగా తిరుగుతూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారు. వారి ఆగడాలు పెరుగుతున్నట్లు గుర్తించిన మల్కాజిగిరి కమిషనర్ సుమతి డ్రోన్ ప్యాట్రోలింగ్‌కు శ్రీకారం చుట్టారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను హాట్‌స్పాట్లుగా ఎంపిక చేసి డ్రోన్లతో నిఘా పెడుతున్నారు. ప్రస్తుతం సరూర్‌నగర్, ఉప్పల్ ఠాణాల పరిధిలో ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు.

క్లస్టర్లుగా ఎంపిక చేసి...

నేరాల నియంత్రణకు ఠాణాల వారీగా క్లస్టర్లుగా విభజిస్తున్నారు. వీటి ఆధారంగా డ్రోన్ ప్యాట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఏ సమయంలో ఎక్కువగా ఆకతాయిల అలజడి ఉంటుంది. నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయో.. గణాంకాల ఆధారంగా ఒక అంచనా వస్తారు. లాంగిట్యూట్, లాటిట్యూట్ ఆధారంగా ఆయా ప్రాంతాలకు డ్రోన్ పంపించి వీడియోలు చిత్రీకరిస్తున్నారు.



(c) eenadu

ఖైరతాబాద్

• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

'చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కల్యాణ్ నాయకత్వం దోహదం'

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే : తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రముఖ సినీ నిర్మాత సి.కల్యాణ్‌ను ఫిల్మ్‌నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ శనివారం ఘనంగా సత్కరించింది. సొసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి కాజ సూర్యనారాయణ ఆయనకు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కాజ సూర్యనారాయణ మాట్లాడుతూ నిర్మాతల సంక్షేమం, సమస్యల పరిష్కారం, తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కల్యాణ్ నాయకత్వం దోహదపడుతోందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సి.కల్యాణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నిర్మాతలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

కల్యాణ్‌ను సత్కరిస్తున్న కాజ సూర్యనారాయణ

ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించండి

కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న జేఏసీ నేతలు

గన్‌ఫౌండ్రి: ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ విషయమై సెప్టెంబరు 1న కలెక్టరేట్ ప్రాంగణంలో మధ్యాహ్న భోజన సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ నిరసన సమాచారం అందించేందుకు జేఏసీ జిల్లా ఛైర్మన్ ఎస్.విక్రమ్‌కుమార్, కన్వీనర్ కృష్ణాయాదవ్ తదితరుల బృందం శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలకు వినతిపత్రం సమర్పించింది. సెప్టెంబరు 1న నిర్వహించనున్న నిరసనలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నేతలు విజ్ఞప్తి చేశారు. టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆశన్న, డా.సురేందర్, భరత్‌కుమార్, కృష్ణమాచారి, వెంకటరమణారెడ్డి, రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ.1 గంట మధ్య

ఖైరతాబాద్	80085 73345
యూసుఫ్‌గూడ	80085 73352
బంజారాహిల్స్	80085 73348
పంజాగుట్ట	8008573350
రహ్మత్‌నగర్	80085 73351
షేక్‌పేట	80085 73413

బంజారాహిల్స్, న్యూస్‌టుడే:

? బంజారాహిల్స్ రోడ్డు నం.10లోని జహీర్‌నగర్ చౌరస్తా నుంచి నందినగర్‌కు వెళ్లే దారిలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోతోంది. సమస్యను పరిష్కరించండి. – జాఫర్

✓ సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం. – అమిత్, పారిశుద్ధ్య సూపర్‌వైజర్

అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

హిమాయత్‌నగర్: కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో '2026-27' విద్యా సంవత్సరానికి గాను 'తెలుగు' సబ్జెక్ట్‌లో అతిథి అధ్యాపకులుగా పనిచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.విజయకుమార్ తెలిపారు. ఈ నెల 31 లోపు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో 31వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఎంపిక ప్రక్రియకు హాజరు కావాలన్నారు.

గుర్తుతెలియని యువకుడి శవం లభ్యం

నారాయణగూడ: గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని నారాయణగూడ పోలీసులు స్వాధీనం చేసుకుని ఉస్మానియా ఆసుపత్రిలో భద్రపరిచారు. కేసు వివరాల్లోకి వెళ్తే.. నారాయణగూడలోని మెట్రోస్టేషన్ పిల్లర్ నంబరు 1169 వద్ద సుమారు పాతికేళ్ల వయసున్న గుర్తు తెలియని యువకుడు అపస్మారక స్థితిలో ఉన్నాడని మెట్రో స్టేషన్ కంట్రోలర్‌గా పనిచేస్తున్న మహేశ్వరి నారాయణగూడ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు 108కు సమాచారాన్ని అందించగా, ఘటనా స్థలికి చేరుకున్న వైద్య సిబ్బంది అతడికి పరీక్ష చేసి మృతిచెందినట్లు నిర్ధారించారు. స్థానికంగా యువకుడి గురించి విచారించిన పోలీసులకు సమాచారం లభించకపోవటంతో మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

యువకుడి అదృశ్యం

బంజారాహిల్స్: బంజారాహిల్స్ అంబేడ్కర్‌నగర్‌లో నివసించే అవినాశ్ పాశ్వాన్ అనే యువకుడు అదృశ్యమయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. బంజారాహిల్స్‌లోని ఓ హోటల్లో కిచెన్ హెల్పర్‌గా పనిచేస్తున్న అవినాశ్ శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో భోజనం చేసిన అనంతరం బయటికి వెళ్లాడు. రాత్రి 9 గంటల సమయంలో కుటుంబ సభ్యులు అతడికి ఫోన్ చేయగా.. తాను కేబీఆర్ పార్కు వద్ద గార్డెనింగ్ పని చేస్తున్నట్లు తెలిపాడు. అనంతరం 10 గంటల సమయంలో ఫోన్ చేస్తే అవినాశ్ ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. కుటుంబ సభ్యులు.. బంధువులు, స్నేహితులు, తెలిసిన వారి వద్ద విచారించినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నకిలీ పత్రాలతో ఆస్తిని విక్రయించారని ఫిర్యాదు

ఫిల్మ్‌నగర్: నకిలీ పత్రాలతో ఆస్తిని విక్రయించారని వచ్చిన ఫిర్యాదుతో ఫిల్మ్‌నగర్ ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం... ఫిల్మ్‌నగర్ బండారు బాల్‌రెడ్డినగర్‌కు చెందిన రాజ్‌కుమార్ తన తల్లి పేరిట ఉన్న ఆస్తిని.. సోదరి శోభ, ఆమె భర్త జనార్దన్ కలిసి ఫోర్జరీ సంతకాలు, నకిలీ పత్రాలతో మరో వ్యక్తికి విక్రయించారని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆసుపత్రి ట్రస్టీగా నటిస్తూ రూ.50 లక్షల కాజేత

నారాయణగూడ: ట్రస్టీగా నటిస్తూ వాట్సాప్ ద్వారా ఓ ఆసుపత్రి ఫైనాన్స్ మేనేజర్ నుంచి రూ.50 లక్షలు ఇతర ఖాతాలకు బదిలీ చేయించిన ఘటన ఇది. కేసు వివరాల్లోకి వెళితే.. బోరబండ నివాసి కె.శేషాద్రి బర్కత్‌పురలోని సీసీ ష్రాఫ్ మెమోరియల్ ఆసుపత్రిలో జనరల్ మేనేజర్ (ఫైనాన్స్)గా పనిచేస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తి ఆసుపత్రి ట్రస్టీ ఎన్.సుకుమార్ డీపీతో వాట్సప్ సందేశాన్ని పంపించాడు. అందులో వెంటనే జయా ఫ్లెక్స్ (గ్రాఫిక్స్) ఓపీసీ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతాకు రూ.50 లక్షలు పంపించాలని సూచించాడు. తమ ట్రస్టీ ఆదేశాలు అని నమ్మిన బాధితుడు ఆసుపత్రి ఖాతా నుంచి అవతలి వ్యక్తి చెప్పిన ఇండస్ ఇండ్ బ్యాంక్ ఖాతాకు రూ.50 లక్షలు బదిలీ చేశారు. అనంతరం మోసగాడు మరో రూ.కోటి బదిలీ చేయాలని కోరడంతో బాధితుడు అప్రమత్తమయ్యారు. వెంటనే అసలు ట్రస్టీని సంప్రదించగా ఆ వాట్సప్ నంబరు తనది కాదని, తాను ఎలాంటి డబ్బు బదిలీ ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేశారు. మోసం జరిగిందని గ్రహించిన బాధితుడు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రచురణ సంస్థ ఐటీ వ్యవస్థపై సైబర్ దాడి

నారాయణగూడ, న్యూస్‌టుడే: తమ ప్రచురణ సంస్థ ఐటీ వ్యవస్థపై ఈ నెల 27న గుర్తు తెలియని సైబర్ మోసగాళ్లు ర్యాన్సమ్‌వేర్ ద్వారా సైబర్ దాడి చేయడంతో సంస్థ కీలక వ్యాపార వ్యవస్థలు, సర్వర్లు, డాటాబేస్‌లకు తీవ్ర అంతరాయం కలిగినట్లు హిమాయత్‌నగర్‌లోని ఓరియంట్ బ్లాక్‌స్వాన్ ఉపాధ్యక్షుడు (అడ్మినిస్ట్రేషన్) కె.అనంత్ శేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు నగర ఆయన ఫిర్యాదు చేయగా సైబర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎక్కడ చూసినా దోమ.. అయ్యో రామా!

• పెరుగుతున్న జ్వర పీడితులు
• బంజారాహిల్స్‌వాసుల బెంబేలు

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్ ప్రాంతంలో దోమలు ప్రజల రక్తాన్ని పీల్చేస్తున్నాయి. పగలూ, రాత్రి అనే తేడా లేకుండా కుడుతుండటంతో అందరూ బెంబేలెత్తుతున్నారు. అధికారులు ఫాగింగ్ కూడా చేయించటం లేదని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బంజారాహిల్స్ ప్రాంతంలో బస్తీలు, కాలనీలనే తేడా లేకుండా దోమల బెడద తీవ్రమైంది. సాధారణంగా వర్షాకాలంలో దోమల బెడద కొంత అధికంగానే ఉంటుంది. ఈ ఏడాది బంజారాహిల్స్ రోడ్డు నం.1లోని బంజారా లేక్ (గుండ్లచెరువు)లో గుర్రపుడెక్క భారీగా పెరిగింది. వర్షాకాలం ప్రారంభమైనా అధికార యంత్రాంగం ఇంతవరకు గుర్రపు డెక్కను తొలగించ లేదు. బంజారా లేక్ 'తూము' వద్ద గుర్రపుడెక్క విపరీతంగా పెరగడం, వ్యర్థాలు పేరుకుపోవడంతో చెరువులోని నీరు దిగువకు వెళ్లడం లేదు. ఫలితంగా దోమల వృద్ధి ఎక్కువైంది. సాధారణంగా ఆ చెరువు పరిసర ప్రాంతాల్లోని అంబేడ్కర్‌నగర్, శ్రీరాంనగర్, ఉదయనగర్, ప్రేమ్‌నగర్‌తో పాటు కొన్ని కాలనీలు దోమల బెడదను ఎదుర్కొంటాయి. ఈ ఏడాది గుండ్లచెరువుకు దూరంలో ఉన్న బంజారాహిల్స్‌లోని గాంధీపుర, నందినగర్, ఎన్‌బీటీ నగర్ తదితర ప్రాంతాల్లోనూ సమస్య తీవ్రం కావటంతో చాలా కుటుంబాలు జ్వరాల బారిన పడ్డాయి. కొందరైతే డెంగీ వల్ల ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరి చికిత్స తీసుకోవాల్సి వచ్చిందని స్థానికులు తెలిపారు.

గోశాలలో ఆవుల మృతి.. గుండ్లచెరువును ఆనుకుని ఉన్న హనుమాన్ దేవాలయం వద్ద గోశాలలో నాలుగు గోవులు దోమలు ఎక్కువగా కుట్టడం వల్లే మృతిచెందాయంటే ఇక్కడి సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. గోశాలలో ఆవులు, ఆలయానికి వచ్చే భక్తులు కూడా దోమల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. నందినగర్‌లో నివసించే ఓ వైద్యురాలు మాట్లాడుతూ చారలు కలిగిన పెద్ద దోమల బెడద తమ ప్రాంతంలో అధికంగా ఉందన్నారు. సమస్యను పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్ని పార్టీల నేతలు, స్థానికులతో కలిసి జీహెచ్‌ఎంసీ అధికారులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు సమర్పించామని ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎంటమాలజీ విభాగం సిబ్బందిని అడిగితే యాంటీ లార్వా ఆపరేషన్ (ఏఎల్‌వో) విభాగం ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా లేక్‌లో ఎంఎల్‌వో (మస్కిటో లార్విసైడ్ ఆయిల్) ఆయిల్‌ను పిచికారీ చేస్తున్నట్లు చెబుతున్నారు. చెరువులో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిపోవడంతో వీరు పిచికారీ చేసినా ఫలితం దక్కకుండా పోయింది. ఈ సమస్యపై జీహెచ్‌ఎంసీ అధికారులను 'న్యూస్‌టుడే' సంప్రదించగా చెరువులోని గుర్రపుడెక్కను తొలగించేందుకు తాము టెండర్లను పిలిచామని, ప్రభుత్వం చెల్లించే నిధులకు ఆ పనులు చేయడం ఇష్టం లేక ఎవరూ ముందుకు రాలేదని తెలిపారు. మళ్లీ టెండర్లను పిలిచి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

బంజారాహిల్స్ రోడ్డు నం.1లోని బంజారా లేక్‌లో నీరు కనిపించని స్థాయిలో పెరిగిన గుర్రపుడెక్క

ప్రతి ఇంట్లోనూ బాధితులు

చెరువు పరిసర బస్తీల్లో దాదాపు ప్రతి కుటుంబంలో ఒకరు దోమల వల్ల జ్వరం బారినపడ్డారు. చికిత్సల కోసం ప్రైవేటు ఆస్పత్రుల్లో భారీ ఖర్చు చేయాల్సి వస్తోంది. అధికారులు త్వరగా స్పందించి సమస్య పరిష్కరించాలి.
– ముర్తుజా, ఉదయనగర్

వారం రోజులు జ్వరంతో బాధపడ్డా

గుండ్లచెరువులోని గుర్రపుడెక్కను పూర్తిస్థాయిలో తొలగిస్తేనే సమస్య పరిష్కారమవుతుంది. లేక్ నుంచి నీరు వెళ్లకపోవటం కూడా దోమలు పెరగటానికి కారణం. ఈ ఏడాది నేను వారం రోజులు జ్వరంతో బాధపడ్డాను.
– భగవాన్‌దాస్, ప్రేమ్‌నగర్

అక్షిత శర్మ అరంగేట్రం

రవీంద్రభారతి, న్యూస్‌టుడే : యువనర్తకి అక్షిత శర్మ భరత నాట్య సంప్రదాయంలో తొలి ప్రదర్శన ఇచ్చి అందరి దృష్టిని ఆకట్టుకుంది. వర్ణ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ నాట్య, సంగీత విద్వాంసురాలు డా.స్మితా మాధవ్ శిష్యురాలు అక్షిత శర్మ రవీంద్రభారతిలో అరంగేట్రం చేసింది. సుప్రసిద్ధ హిందుస్థానీ శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు హరిణిరావు ముఖ్యఅతిథిగా హాజరై నర్తకిని అభినందించారు.

అలరించిన కళాకారులు

కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులతో అతిథులు

రవీంద్రభారతి: వందకు పైగా మంది చిన్నారి, యువ కళాకారులు గురువు అడపా భరణి కుమార్ పర్యవేక్షణలో ప్రదర్శించిన నృత్యాంశాలు కనువిందు చేశాయి. శనివారం రవీంద్రభారతిలో నృత్యాంజలి కూచిపూడి నాట్యాలయం 20వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. సుప్రసిద్ధ నాట్యాచార్యుడు ప్రొ.భాగవతుల సేతురామ్, తెలుగు విశ్వవిద్యాలయం అకాడమీ డీన్, నాట్యగురువు ప్రొ.వనజ ఉదయ్ కళాకారులను అభినందించారు.

వరుణి లక్ష్మి 'నృత్యాంజలి'

రవీంద్రభారతి, న్యూస్‌టుడే: యువనర్తకి వరుణి లక్ష్మి భరత నాట్య సంప్రదాయంలో సమర్పించిన 'నృత్యాంజలి' కనువిందుగా సాగింది. శనివారం రవీంద్రభారతిలో అరంగేట్రం చేసిన నర్తకి వరుణి లక్ష్మి తొలి ప్రదర్శనతోనే ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. పుష్పాంజలి, వినాయక స్తుతితో ప్రదర్శనకు శుభారంభాన్ని పలికిన నర్తకి తన నాట్య ప్రతిభను ఆవిష్కరించింది. నర్తకి తల్లిదండ్రులు డా.వై.భారతి, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

ఇందిరమ్మ ఇండ్ల డ్రాలో రసాభాస

లబ్ధిదారుకు చీటీని అందజేస్తున్న వి.పి. గౌతమ్

బంజారాహిల్స్ న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులందరికీ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తొలివిడతలో ఇల్లు దక్కనంత మాత్రాన నిరాశ చెందొద్దని రాష్ట్ర హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి గౌతమ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ మండలి ఆధ్వర్యంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో లబ్దిదారులను ఎంపిక చేసేందుకు శనివారం బంజారాహిల్స్‌లోని కుమురం భీం ఆదివాసీ భవన్‌లో డ్రా నిర్వహించారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి సంబంధించి 480 నివాసాలకు దరఖాస్తు చేసుకున్న వారిలో 4,949 మంది అర్హులుగా తేలగా వారికి డ్రా నిర్వహించారు. కార్యక్రమంలో వి.పి గౌతమ్, హైదరాబాద్ జిల్లా హౌసింగ్ పీడీ అశోక్ చక్రవర్తి, సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం, హౌసింగ్ బోర్డ్ కార్యదర్శి విమల, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వాణి, సిబ్బంది పాల్గొన్నారు. 480తో పాటు వెయిటింగ్ లిస్టుకు 120 కలిపి మొత్తం 600 మందికి డ్రా తీశారు. ఈ కార్యక్రమంలో తీవ్ర రసాభాస చోటు చేసుకుంది. ఖైరతాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన డ్రాలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కృష్ణానగర్, యూసఫ్‌గూడ, బోరబండ ప్రాంతాలతో పాటు అంబర్‌పేట, గోషామహల్, సనత్‌నగర్, నాంపల్లి ప్రాంతాలకు వాళ్లు పాల్గొన్నారని, వారికి కూడా ఇళ్లు వచ్చాయని ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందినవాళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లాటరీ కార్యక్రమాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయటంతో తీవ్ర రసాభాస జరిగింది. దరఖాస్తుదారులు వినకపోవడంతో బంజారాహిల్స్ పోలీసులు రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. రెండు, మూడు రోజుల్లో పరిశీలన చేపడతామని, స్థానికేతరులకు ఇక్కడ ఇళ్ల కేటాయింపులు ఉండవని అధికారులు స్పష్టం చేశారు. డ్రా కార్యక్రమం రాత్రి 7:30 గంటల వరకు కొనసాగింది. డ్రా కార్యక్రమం ప్రారంభమైన కొంతసేపటికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆ కార్యక్రమం వద్దకు చేరుకుని ప్రోటోకాల్ పాటించరా అంటూ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

వాహన పూజ వేళ కారు ఢీకొని ఒకరి మృతి

కుటుంబంలో తీవ్ర విషాదం

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: మేనల్లుడి ఇంట్లోకి కొత్త కారు వస్తుండటంతో ఆ సంతోషాన్ని కళ్లారా చూసేందుకు కుటుంబంతో కలిసి వచ్చారాయన. అదే కారు ఢీకొని కానరాని లోకాలకు ఆయన వెళ్లిపోవటం కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం చెరుకువాడకు చెందిన తుమ్మలపల్లి రామచంద్రరావు(70) భార్య గంగాభవానీతో కలిసి హైదరాబాద్ నగరం మియాపూర్‌లో ఉంటున్న మేనల్లుడు సాయికుమార్ ఇంటికి వచ్చారు. సాయికుమార్ కొత్త కారు కొనుగోలు చేయటంతో గురువారం సాయంత్రం వాహన పూజ కోసం కుటుంబ సభ్యులతో కలిసి జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లి ఆలయానికి వచ్చారు. పూజ తర్వాత పూజారి సూచన మేరకు కారును కొద్దిగా ముందుకు కదిలించేందుకు సాయికుమార్ ప్రయత్నించారు. కారు ఒక్కసారిగా అదుపుతప్పి ముందున్న రామచంద్రరావును ఢీకొట్టడంతో అతడు కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రామకృష్ణారావు రాత్రి మృతిచెందారు. ఈ మేరకు శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.

అధ్యయనోత్సవాలు ప్రారంభం

ఆలయంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, నాయకులు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: శ్రీనగర్ కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి అధ్యయనోత్సవాలు ప్రారంభం అయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించనున్న వేడుకల్లో భాగంగా శనివారం సాయంత్రం స్వామివారికి పల్లకీ సేవ, ఆళ్వారాదుల సేవ, తొళక్కము, సేవాకాలం, తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాస్ శర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ● వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సెప్టెంబరు 1 నుంచి 4 వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. సెప్టెంబరు 5 నుంచి శ్రీ శత చండీ సహిత మహా రుద్ర యాగం చేయనున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడపత్రిక ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ గురుస్వామి, మురళీధర శర్మ, శేషు శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణలో ఈవో శ్రీనివాస్ శర్మ, ఆలయ అర్చకులు, సిబ్బంది

ఘనంగా బండ నరసింహస్వామి ఆలయ వార్షికోత్సవం

ఖైరతాబాద్: ఖైరతాబాద్‌లోని బండ నరసింహస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగే వేడుకల్లో శనివారం ఉదయం నుంచి రాత్రి దాకా ప్రత్యేక పూజలు, స్థానిక వీధుల్లో పల్లకి ఊరేగింపు తదితరాలు జరిగాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఖైరతాబాద్ మాజీ కార్పొరేటర్ పి.విజయారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీహరిస్వామి, నిర్వాహక ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా మున్నూరు కాపుల ఏకమే లక్ష్యం

మాట్లాడుతున్న వెంకట్ పెద్ది. చిత్రంలో జనార్దన్, కొత్త లక్ష్మణ్ పటేల్, మధు, విఠల్, రవీందర్

సోమాజిగూడ: ప్రపంచ వ్యాప్తంగా ఉంటున్న మున్నూరు కాపులను ఒకే వేదికపైకి తేవడమే గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ (జీఎంఏ) లక్ష్యమని సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ వెంకట్ పెద్ది పేర్కొన్నారు. తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్స్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం ఎర్రమంజిల్‌లోని హోటల్ మెర్క్యూరిలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అతిథిగా హాజరైన వెంకట్ పెద్ది మాట్లాడుతూ అమెరికాలో నిర్వహించిన తమ సంస్థ తొలి కన్వెన్షన్‌కు 2,500 మందికి పైగా హాజరయ్యారని తెలిపారు. విదేశాల్లో నివసిస్తున్న మున్నూరుకాపులకు సమస్యలు తలెత్తితే వారికి సంస్థ తక్షణసాయం అందిస్తోందన్నారు. భవిష్యత్తులో లీగల్, బిజినెస్ ఫోరంలను విస్తరించాల్సిన అవసరం ఉందని, ఇందులో భాగంగా వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. విద్యార్థులు, యువతకు ఉద్యోగ సమాచారం, డాక్టర్ల ద్వారా వైద్యం, లీగల్ నెట్‌వర్క్ ద్వారా న్యాయ సహాయం వంటి పలు ఉచిత సేవలను అందిస్తున్నట్లు వెల్లడించారు. సీనియర్ పాత్రికేయుడు సుంకరి రామ్మూర్తి, తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్, సీనియర్ జర్నలిస్టులు విఠల్, ఆకుల రవీందర్, మ్యాడం మధు, గ్లోబల్ మున్నూరుకాపు సంఘం కాలిఫోర్నియా చాప్టర్ అధ్యక్షుడు, చంద్ర ఆవుల, పెరుక రమేశ్, తుడి జనార్దన్ పాల్గొన్నారు.

అమ్మలాంటి తెలుగును మరవొద్దు

విజేతకు బహుమతులు అందజేస్తున్న నరసింహారెడ్డి, బాలాచారి, చలసాని తదితరులు

రవీంద్రభారతి: అమ్మలాంటి మాతృభాషను నేటితరం మరవొద్దని రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు, కవి డా.ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. శనివారం రవీంద్రభారతిలో మాతృభాషా సమితి (తెలుగు భాషా చైతన్య సమితి) ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పిల్లలకు చిన్నతనం నుంచే మాతృభాషపై మక్కువను పెంచేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి, సమితి ఉపాధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒక భాష నశిస్తే జాతి అస్తిత్వమే కోల్పోతుందన్నారు. పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన తెలుగు పాటలు, పద్యాలు, శతకాలు, వ్యాసాలు, కథల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సమితి అధ్యక్షురాలు డా.చింతపల్లి వసుంధరరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుజరాన విజయ్‌కుమార్, కోశాధికారి డా.పుణుగోటి సరస్వతి, సంయుక్త కార్యదర్శి డా.సగిలి సుధారాణి, కార్యవర్గ సభ్యులు మాధవి, శైలజ, షేక్ బడేసాహెబ్ పాల్గొన్నారు.

'తల్లి లేని బాలికలకు అండగా నిలుస్తాం'

వెబ్‌సైట్ ఆవిష్కరణలో డా.చంద్రకళ, డా.శ్రీనివాస్

ఖైరతాబాద్: తల్లి లేని బాలికలకు అండగా ఉండేందుకు 'మదర్‌లెస్ గర్ల్స్ ఇండియా' సంస్థను స్థాపించినట్లు డా.జె.చంద్రకళ, డా.శ్రీనివాస్ దంపతులు తెలిపారు. శనివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో సంస్థ వెబ్‌సైట్ motherlessgirlsindia.com ను ఆవిష్కరించారు. సమస్యలు ఎదుర్కొంటున్న తల్లి లేని ఆడ పిల్లలు ధైర్యంగా ముందుకు సాగేలా తమ సంస్థ సహాయపడుతుందని తెలిపారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

ఖైరతాబాద్: నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో తాగునీరు, సీవరేజ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారాస నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి శనివారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో సంస్థ ఆపరేషన్స్, మెయింటనెన్స్ సీజీఎం ప్రభును కలిసి వినతి పత్రం అందజేశారు. శ్రీనివాసనగర్‌లోని సామాజిక భవనం నుంచి బీజేఆర్‌నగర్ వరకు, ఆంధ్రాగల్లీ, న్యూసీబీ క్వార్టర్స్ ప్రాంతాల్లో సీవరేజ్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, మురుగు రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని వివరించారు.

జూబ్లీహిల్స్ క్లబ్‌లో 'కుర్చీ' యుద్ధం

జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ వద్ద ఇరువర్గాల వాగ్వాదం

ఫిల్మ్‌నగర్: జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ (జూబ్లీహిల్స్ క్లబ్)లో శనివారం 'కుర్చీ' పోరు భగ్గుమంది. క్లబ్ నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు వచ్చిన పాత మేనేజింగ్ కమిటీకి చెందిన పలువురు, ప్రస్తుతం బాధ్యతల్లో ఉన్న కొత్త మేనేజింగ్ కమిటీకి చెందిన వారు గొడవకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. 'పగ్గాలు మావే'... 'మీకే హక్కే లేదు' అంటూ ఇరువర్గాలు వాదనకు దిగాయి. మాటలు పెరిగి తోపులాటకు దారితీసింది. అక్కడున్నవారు ఇరువర్గాలను అడ్డుకోవటంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఫోర్జరీ పత్రాలతో కొత్త పాలక మండలిని ఏర్పాటు చేశారని, అది చెల్లదంటూ రిజిస్ట్రార్ ఆదేశాలు ఇచ్చారని క్లబ్ పాత మేనేజింగ్ కమిటీకి చెందిన పలువురు క్లబ్ వద్దకు శనివారం చేరుకున్నారు. ఈ ఆదేశాల మేరకు పాత క్లబ్ మేనేజింగ్ కమిటీనే ఇకపై కొనసాగుతుందన్నారు. బాధ్యతలు చేపట్టేందుకు ముందుకు వెళ్లగానే ప్రస్తుత మేనేజింగ్ కమిటీ సభ్యులు పలువురు అభ్యంతరం తెలిపారు. అప్పటివరకు మాటలకే పరిమితమైన వివాదం ఒక్కసారిగా వేడెక్కింది. 'రిజిస్ట్రార్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొత్త మేనేజింగ్ కమిటీ చెల్లుబాటు కాదు. పాత మేనేజింగ్ కమిటే కొనసాగాలి' అని ఇక్కడికి వచ్చిన పాత మేనేజింగ్ కమిటీకి చెందిన వారు వాదించారు. ఫోర్జరీ పత్రాల వ్యవహారంపై ఇప్పటికే ఠాణాలో కేసు నమోదైందని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ నిర్ణయం ప్రజాస్వామ్య విజయమని పాత మేనేజింగ్ కమిటీ నాయకులు తెలిపారు. దీనికి మరోవర్గం దీటుగా బదులిచ్చింది. గత మేనేజింగ్ కమిటీలోని కొందరిపై ఆర్థిక అవకతవకల ఆరోపణలు ఉన్నాయని, సర్వసభ్య సమావేశంలో అలాంటి వారి ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయాలని తీర్మానించినట్లు వారు పేర్కొన్నారు. ఆ తీర్మానాన్ని పాలకమండలి ఆమోదించిందని, సభ్యత్వమే లేనప్పుడు క్లబ్ బాధ్యతలు ఎలా చేపడతారని ప్రశ్నించారు. చివరికి ఇరువర్గాలు వెళ్లిపోయాయి.

'మారథాన్ రన్' నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు నేడు

నారాయణగూడ: 'హైదరాబాద్ రన్నర్స్ మారథాన్ రన్'ను ఈ నెల 30న తెల్లవారుజామున 4:30 గంటల నుంచి ఉదయం 9:30 గంటల వరకు నిర్వహించేందుకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డెవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరుగు పీపుల్స్ ప్లాజా (నెక్లెస్ రోడ్) నుంచి ప్రారంభమై రోటరీ, ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్‌బండ్, చిల్డ్రన్స్ పార్క్, సెయిలింగ్ క్లబ్, సోనాబీ మసీదు, బుద్ధ భవన్, సంజీవయ్య పార్క్, పీపుల్స్ ప్లాజా, రోటరీ, వి.వి. విగ్రహం, ఖైరతాబాద్, లోక్‌భవన్ రోడ్, సోమాజిగూడ, పంజాగుట్ట ఫ్లైఓవర్, ఎంజే కళాశాల, ఎస్ఎన్‌టి జంక్షన్, సాగర్ సొసైటీ, కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, రోడ్ నంబర్ 45, కేబుల్ బ్రిడ్జి మీదుగా గచ్చిబౌలిలోని జీఎంసీ బాల యోగి స్టేడియం వరకు కొనసాగుతుందని తెలిపారు. అలాగే పీజీ నీట్ కూడా ఉందని గుర్తుచేశారు. ఆదివారం తెల్లవారుజామున 4:30 గంటల నుంచి ఉదయం 9.30 గంటల మధ్య ట్రాఫిక్ నిలిచిపోకుండా ఉండేందుకు పౌరులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో ప్రయాణ సాయం కోసం ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 90102 03626కు కాల్ చేయాలని సూచించారు.

వైద్యసేవల ఆధారంగానే పరికరాల కొనుగోళ్లు : కలెక్టర్

నారాయణగూడ: రోగులకు అవసరమైన వైద్య సేవల ఆధారంగానే ఆసుపత్రుల్లో పరికరాల కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక వైద్యాధికారులకు ఆదేశించారు. శనివారం కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశం నిర్వహించారు. అంతకు ముందు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్‌బాబు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌లతో కలిసి ఆసుపత్రి పనితీరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, అభివృద్ధి అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ నెల 12 నుంచి అక్టోబరు 12 వరకు నిర్వహిస్తున్న 'ఐఈసీ' ప్రచార కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.

అర్హులందరికీ ఓటుహక్కు కల్పించాలి

యూసుఫ్‌గూడ: అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సూచించారు. సర్-2 ప్రక్రియలో భాగంగా యూసుఫ్‌గూడలోని పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు, బీఎల్ఏలు, పార్టీ ముఖ్య కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు.

దేవుళ్ల పాత చిత్రపటాల సేకరణ

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న, ధ్వంసమై పూజకు పనికిరాకుండా ఉన్న దేవుళ్ల చిత్రపటాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం జీహెచ్‌ఎంసీ ప్రారంభించింది. యూసుఫ్‌గూడ సర్కిల్ పరిధి లక్ష్మీనరసింహ నగర్‌లోని మహంకాళి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానికుల నుంచి పలు చిత్రపటాలను జీహెచ్‌ఎంసీ సిబ్బంది సేకరించారు.

హెచ్ఐసీసీలో హై లైఫ్ బ్రైడ్స్ వస్త్రాభరణాల ప్రదర్శన ప్రారంభం

ప్రారంభోత్సవంలో సినీనటి ప్రిషా సింగ్, రీతూ చౌదరి తదితరులు

మాదాపూర్, న్యూస్‌టుడే: మాదాపూర్ హెచ్ఐసీసీలో 'హై లైఫ్ బ్రైడ్స్' పేరిట ఏర్పాటుచేసిన వస్త్రాభరణాల ప్రదర్శన శనివారం ప్రారంభమైంది. సినీ నటి ప్రిషా సింగ్, రీతూ చౌదరి తదితరులు హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగే ప్రదర్శనలో వివాహ వేడుకల కోసం డిజైన్ చేసిన దుస్తులు, ఆభరణాలు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

జర్నలిస్టులు ఏఐ మాయలో పడొద్దు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: జర్నలిస్టులు కృత్రిమ మేధస్సు (ఏఐ) మాయలో పడొద్దని సీనియర్ జర్నలిస్టు, సాంకేతిక నిపుణుడు ఉడుముల సుధాకర్‌రెడ్డి సూచించారు. ఏఐ విస్తరిస్తున్న కొద్దీ తప్పుడు, వక్రీకరించిన సమాచార వ్యాప్తి పెరుగుతోందని, ఈ సవాలును ఎదుర్కొనేందుకు జర్నలిస్టులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఫ్యాక్ట్ చెకింగ్ సాధనాలతో నిరంతరం అప్‌డేట్ కావాలన్నారు. శనివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో గూగుల్, డాటా లీడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐ ప్రొవెనెన్స్ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏఐని వృత్తిపరమైన సహాయకారిగా ఉపయోగించాలే తప్ప మానవ విచక్షణకు ప్రత్యామ్నాయంగా భావించొద్దన్నారు. సమావేశంలో క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.విజయ్‌కుమార్‌రెడ్డి, రమేశ్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఎ.రాజేశ్, అత్తలూరి అరుణ, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

SUJATHA DEGREE AND PG COLLEGE FOR WOMEN
5-9-161, Chapel Rd, Abids, Hyderabad- 500001, Telangana ,INDIA
(Approved by AICTE, Affiliated to Osmania University)
Ph: 9440043630, 9440043640
35 YRS OF EXCELLENCE

SPOT ADMISSIONS ARE OPEN

Seats are available in MBA First year. Candidates may attend for spot Admissions from 31-08-2026 to 03-09-2026 at the college campus at 8:30AM to 4:00PM. Admissions will be made as per guideline of the Convener. TGICET 2026.For Detials visit college website: www.sujathacollegeabids.com.

-SUJATHA ARTS AND SCIENCE ACADEMIES

ఆహా పరోటా.. రుచుల్లో అద్భుతః..!

సరికొత్తగా నగరవాసుల నోరూరిస్తోంది..

“ ఈనాడు, హైదరాబాద్: మడతలుగా వేసిన చపాతీని పెనంపై కాల్చి, ఆ మడతలు పొగులుగా విడిపోయేలా చేతులతో సుతారంగా నలిపితే వచ్చేదే.. పరోటా. పల్లీ చట్నీతోనో, ఆలు కర్రీతోనే ఉదయం తిన్నామంటే మధ్యాహ్నం అన్నమే వద్దనిపిస్తుంది. అలాంటి పరోటా కాలంతోపాటు కొత్త రుచులను ఆవహించుకుంది. 'ఎప్పుడు తినే పరోటానేనా..' అని నిరుత్సాహపడే వారికి సైతం పరోటానే కావాలనే విధంగా నగరంలోని పలు ఫుడ్‌స్టాల్స్‌లో నోరూరిస్తోంది. ”

• శ్రీలంక కొత్తు రోటి రుచులను, బన్‌లోని ఫ్లేవర్‌ను, నూడిల్స్ రూపాన్ని, రోల్స్‌లోని మజాని సొంతం చేసుకొని సరికొత్త రుచులు పంచుతోంది. శ్రీలంకలో చేసే వెరైటీలు, ఉత్తరాదిలో గోధుమ పిండితో చేసేవి ఎన్ని ఉన్నా.. అన్ని రుచులను కలుపుకొని దక్షిణ భారత స్ట్రీట్ ఫుడ్‌గా వెలిగిపోతోంది. అందుకే హైదరాబాద్‌లోని పరోటా ప్రేమికుల దృష్ట్యా వివిధ స్ట్రీట్ ఫుడ్‌స్టాళ్లు, రెస్టారెంట్లు వెరైటీలను అందిస్తున్నాయి.

సిలోన్ పరోటా..

శ్రీలంక రుచి అని పేరులోనే సిలోన్ పెట్టుకుంది. తమిళనాడులో బాగా ప్రాచుర్యం పొందింది. మైదాతోనే తయారు చేసినా.. ఇందులో కీమా, గుడ్డు, కూరగాయలు ఉంటాయి. చపాతీలా చేసిన పరోటాలో కీమా, గుడ్డుతో కలిపి వండిన మిశ్రమాన్ని పెట్టి చతురస్రాకారంలో మలుస్తారు. ఆ తర్వాత పెనంపై వేస్తారు. ఈ వేడికి లోపల ఉన్న కూర పరోటాకు పట్టి మంచి రుచిని ఇస్తుంది.

చికెన్ కొత్తు పేరిట..

పెనంపై దోరగా కాల్చిన పరోటాను పొరలుపొరగా విడగొడతారు. వాటిని మళ్లీ పెనంపై వేసి చాకు ల్లాంటి బరువైన గరిటెలతో చిన్న ముక్కలుగా విడిపోయేలా చేస్తారు. ఉల్లి, పచ్చిమిరప, టమాటాలతోపాటు మసాలాలు వేసి కలుపుతారు. దీనికి చికెన్ సూప్ కలిపి, అందులో గుడ్డు కొట్టి పోస్తారు. చికెన్ ముక్కలు, పరోటా ముక్కలు, ఆమ్లెట్.. సూప్‌లో ఉడికి మొత్తం మిశ్రమానికి చికెన్ ఫ్లేవర్ వచ్చేస్తుంది. వేడిగా ఉండే ఈ కొత్తు పరోటాను చట్నీ లేకున్నా తినొచ్చు. పరోటా ముక్క ప్రతిదీ చికెన్‌లాగే అనిపిస్తుంది. వెజ్‌ప్రియుల కోసం పన్నీరు, కూరగాయలతోనూ చేయవచ్చు.

పొట్లం పరోటా..

కొత్తు పరోటాలాగే చేసిన మిశ్రమాన్ని అరటి ఆకుల్లో పెట్టి.. దానిపై ఒక ఆమ్లెట్ వేసి పొట్లంలా చుట్టి ఆకు నలుపు రంగు మారే వరకు పెనంపై వేడి చేస్తారు. తద్వారా పరోటా మిశ్రమానికి సహజమైన రుచి వస్తుంది. స్మోక్ ఫ్లేవర్ ఇష్టమైన వారు అరటి ఆకు కాస్త మాడిపోయేలా చేసుకొని మరీ వడ్డించమంటారు. ఆకు పొట్లం విప్పగానే పొగలు సెగలతో చికెన్ వాసన వస్తుంది.

• చికెన్, మటన్, ఎగ్ పరోటాలకు ఎక్కువ అభిమానులు ఉన్నట్లు కేపీహెచ్‌బీ కాలనీలో ఓ స్టాల్ నిర్వాహకుడు తెలిపారు. సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు గిరాకీ ఉంటుందని.. అందుకే ముందే పరోటా, చికెన్ సూప్ సిద్ధం చేసుకొని స్టాల్‌కు వస్తామంటున్నారు. నిత్యం ఎంత సంపాదిస్తున్నారంటే మాత్రం.. ఇద్దరు వంటమాస్టర్లు, ముగ్గురు సిబ్బందికి వేతనాలు, షాపు అద్దె చెల్లించేంత అని నవ్వుతూ సమాధానమిచ్చారు.

'రెండో టెస్ట్‌మ్యాచ్‌లో భారత్ గెలవకపోవడం బాధాకరం'

గోల్కొండ: శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ గెలవకపోవడం బాధాకరమని మాజీ క్రికెటర్ కపిల్‌దేవ్ అన్నారు. శనివారం హైదరాబాద్ గోల్ఫ్‌క్లబ్‌లో డీపీ వరల్డ్ ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా(పీజీటీఐ) ఆధ్వర్యంలో సెప్టెంబరు 1నుంచి ప్రారంభం కానున్న తెలంగాణా గోల్కొండ మాస్టర్స్ 2026 ట్రోఫీ ఆవిష్కరణలో పాల్గొన్న కపిల్‌దేవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. టెస్ట్ ఛాంపియన్‌షిప్ పట్టికలో అగ్రస్థానంలో నిలవాలంటే ప్రతి మ్యాచ్‌లో గెలవాలన్నారు. రెండో టెస్ట్‌లో భారత జట్టు బాగా ఆడిందని, ఇంకొంచెం ప్రయత్నించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. మ్యాచ్ డ్రా చేసేవారికంటే గెలిచేవాళ్లు మనకు కావాలని అన్నారు. యువ క్రికెటర్లు జట్టులోకి రావడం మంచి పరిణామమని పేర్కొన్నారు.

మొబైల్‌పై మోహం.. ప్రాణాలతో చెలగాటం

వాహనదారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి ఈ చిత్రాలు. మొదటి ఫొటోలో.. సోఫాలో కూర్చుని సెల్‌ఫోన్ చూస్తున్నట్లు బైక్‌పై కాళ్ల మధ్యలో ఒకటి, చేతిలో మరొక సెల్‌ఫోన్ పట్టుకుని హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తూ సచివాలయం సమీపంలోని మింట్ రహదారిలో కనిపించాడు. తర్వాతి చిత్రాల్లో ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వ్యక్తులు పిల్లలను తమ కాళ్లపై కూర్చోబెట్టుకుని ప్రమాదకరంగా ప్రయాణిస్తూ ఖైరతాబాద్ కూడలిలో కనిపించారు. ప్రమాదమని తెలిసినా ఏమీ కాదులే అనే నిర్లక్ష్యంతో ఇలా ప్రయాణిస్తే రెప్పపాటులో జరిగే ఘటన జీవితాంతం కోలుకోలేని విషాదం మిగుల్చుతుందని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలి.

–ఈనాడు, హైదరాబాద్

ఘనంగా ధ్యాన్‌చంద్ జయంతి

ధ్యాన్‌చంద్ విగ్రహం వద్ద మంత్రి శ్రీహరి, శివసేనారెడ్డి, సోనీబాలదేవి

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గచ్చిబౌలి హాకీ స్టేడియంలో హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలదేవి తదితరులు పాల్గొని ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ధ్యాన్‌చంద్ స్మారక 'ఖేలో తెలంగాణ హాకీ లీగ్' ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తోందని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, క్రీడా వసతులను మెరుగుపర్చేందుకు అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. క్రీడాకారులు గాయత్రి గోపీచంద్, ట్రిసా జాలీ, నందిని అగసర, హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్, కార్యదర్శి భీమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మాతృ సంస్థకు జీహెచ్ఎంసీ ఆర్థిక సలహాదారు

ఈనాడు కథనాలకు స్పందన

ఈనాడు, హైదరాబాద్: జీహెచ్ఎంసీ ఆర్థిక విభాగంలో పనిచేస్తున్న ఆర్థిక సలహాదారు శరత్‌చంద్రపై కమిషనర్ ఆర్వీ కర్ణన్ వేటు వేశారు. ఒక పనికి రెండు సార్లు బిల్లులు చెల్లించి.. ప్రజాధనాన్ని గుత్తేదారులకు పంచి పెట్టిన ఉదంతంపై జులై 7న 'లెక్క తప్పారు.. కన్నమేశారు' శీర్షికతో ఈనాడులో కథనం ప్రచురితమైంది. దానిపై కమిషనర్ స్పందించి విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. విచారణలో పలువురు కాంట్రాక్టర్లకు రెండు సార్లు బిల్లుల చెల్లింపు జరిగిన మాట వాస్తవమని తేలింది. అక్రమాలను గుర్తించడంలో విఫలమైనందుకు ఆర్థిక సలహాదారును మాతృ సంస్థకు పంపిస్తూ కమిషనర్ కర్ణన్ శనివారం ఉత్తర్వు జారీ చేశారు.

సీసీఎల్ఏకు ప్రతిపాదనలు పంపుతాం

షాబాద్, న్యూస్‌టుడే: 'షాబాద పట్టదే' శీర్షికన శనివారం ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ స్పందించినట్లు షాబాద్ తహసీల్దార్ అన్వర్ తెలిపారు. షాబాద్ రెవెన్యూలో ఒకే సర్వే నంబరుతో రెండు గ్రామాల్లో ఏర్పడుతున్న సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై జిల్లా కలెక్టర్ షాబాద్ తహసీల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే నరెడ్లగూడను కొత్త రెవెన్యూ గ్రామం ఏర్పాటు చేయాలని నివేదిక పంపినట్లు తహసీల్దార్ తెలిపారు. వివరాలు తెలుసుకున్న కలెక్టర్.. కొత్త రెవెన్యూ గ్రామ ఏర్పాటు కోసం సీసీఎల్ఏకు ప్రతిపాదన పంపుతామని చెప్పినట్లు ఆయన తెలిపారు.

'ఇందిరమ్మ ఇండ్ల'డ్రా పై అభ్యంతరాలు

ఖైరతాబాద్‌లో నిర్వహించిన డ్రాకు హాజరై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న దరఖాస్తుదారులు

ఈనాడు, హైదరాబాద్: ఖైరతాబాద్, కూకట్‌పల్లి, అంబర్‌పేట నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి శనివారం డ్రా ప్రక్రియ నిర్వహించారు. కొన్నిచోట్ల ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నవారి నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. మరికొన్నిచోట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేయగా.. పోలీసులు, అధికారులు సర్దిచెప్పారు.

• జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందినవారి దరఖాస్తులు ఖైరతాబాద్‌లోకి తీసుకున్నారని కొంత మంది ఆరోపించారు. అందుకే డ్రాలో స్థానికుల పేర్లు రావడంలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి వారిని సముదాయించారు. • జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాలు పక్కపక్కనే ఉంటాయి. జూబ్లీహిల్స్ పేరున్న ప్రాంతం ఖైరతాబాద్ నియోజకవర్గంలోకి వస్తుంది. బంజారాహిల్స్ రోడ్డు నంబరు2(ఇందిరానగర్), వెంకటగిరి, సాగర్ సొసైటీ ప్రాంతాలు ఖైరతాబాద్‌కు ఆనుకొని ఉన్నా.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోకి వస్తాయి. ఈ విషయం తెలియక కొన్ని మీసేవా కేంద్రాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ దరఖాస్తులు అప్‌లోడ్ చేసి ఉండొచ్చని తెలిసింది. అలాంటి వాటి ధ్రువపత్రాలను పరిశీలించి ఏ నియోజకవర్గం పరిధిలోకి వస్తాయో నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. • జూబ్లీహిల్స్‌కు చెందిన వారు పొరపాటున ఖైరతాబాద్ పరిధిలో లబ్ధిదారుడిగా తేలినా.. మలిదశ విచారణలో వారిని జూబ్లీహిల్స్‌లోకి మార్చి, అక్కడి డ్రాలో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిసింది. • కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎస్సీల చీటీలున్న పెట్టెలోకి ఓబీసీ స్లిప్‌లు వచ్చాయి. తొలుత 3 గుర్తించి.. అక్కడికి వచ్చిన వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం పరిశీలించగా 35 ఓబీసీ స్లిప్‌లు ఎస్సీల చీటీల్లో కలిసినట్లు తేలింది. సాంకేతిక తప్పిదంతోనే ఇలా జరిగి ఉంటుందని అధికారులు చెప్పి, డ్రా కొనసాగించారు. • అంబర్‌పేట పరిధిలో రిజర్వేషన్ల ప్రకారం ఎస్సీల చీటీలు డ్రా తీసి.. మిగిలినవి జనరల్ చీటీల్లో కలిపారు. దీనిపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రిజర్వేషన్ల ప్రకారమే చేస్తున్నామని చెప్పడంతో అంతా శాంతించాక డ్రా కొనసాగించారు.

క్షేత్రస్థాయిలో నిర్ధారించాకే ఇల్లు కేటాయిస్తాం

● హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వీపీ గౌతమ్

ఈనాడు, హైదరాబాద్: 'ఎక్కడో ఉంటూ మా ప్రాంతంలో ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నారు', 'స్థానికులను విస్మరించారు', 'దరఖాస్తులు తీసుకొని ఇప్పుడు మా నియోజకవర్గం కాదంటున్నారు'.. అంటూ 'ఇందిరమ్మ ఇండ్ల' అర్హుల నుంచి ఆరోపణలు, అభ్యర్థనలు వస్తున్న నేపథ్యంలో హౌసింగ్ బోర్డు స్పందించింది. డ్రా ప్రక్రియలో ఎంపికైనా.. వారి వివరాలను క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించాకే ఇల్లు కేటాయిస్తామని స్పష్టం చేసింది. శనివారం ఖైరతాబాద్, కూకట్‌పల్లి, అంబర్‌పేట, బహదూర్‌పుర నియోజకవర్గాలకు సంబంధించి డ్రా తీసే క్రమంలో ఆయా వేదికల వద్ద పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వాటిని పరిగణనలోకి తీసుకున్న హౌసింగ్ బోర్డు ఒక ప్రకటన విడుదల చేసింది. 'ఇందిరమ్మ టవర్స్‌లోని ఇళ్లకు డ్రా విధానంలో ఎంపికైన వారి వివరాలు ఆన్‌లైన్‌లో అందరికీ అందుబాటులోకి తెస్తాం. దరఖాస్తుల స్వీకరణ వేళ అభ్యర్థుల నుంచి ధ్రువపత్రాలు తీసుకోలేదు. దరఖాస్తుదారులిచ్చిన సమాచారాన్ని నిర్ధారించుకునేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలిస్తారు. ఇప్పుడు ఎంపికైన వారి విషయంలో ఎవరికైనా అభ్యంతరాలున్నా.. వాటిని తెలియజేసే అవకాశాన్ని కల్పిస్తాం. అర్హులకే ఇళ్లు కేటాయించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం' అని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వీపీ గౌతమ్ పేర్కొన్నారు. ◆ శనివారం 4 నియోజకవర్గాల పరిధిలో 1,920 ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

నేటి డ్రా వివరాలివీ.. శేరిలింగంపల్లి: రాయదుర్గం-గచ్చిబౌలిలోని నిర్మిత కేంద్ర ప్రాంగణం ◆ మలక్‌పేట: చంపాపేటలోని సాదియా ఫంక్షన్‌హాల్ ◆ మేడ్చల్: పోచారంలోని స్వగృహ సామాజిక భవనం ◆ ఇబ్రహీంపట్నం: బండ్లగూడ పరిధిలోని రాజీవ్ స్వగృహ సామాజిక భవనం.

జూబ్లీహిల్స్ సొసైటీ ఎన్నికలు నేడు

కేబీఆర్ పార్కు వద్ద ప్రచారం చేస్తున్న శీనయ్య. చిత్రంలో ఎస్.పద్మారెడ్డి తదితరులు

ఫిల్మ్‌నగర్: జూబ్లీహిల్స్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలు ఈ నెల 30న జరగనున్నాయి. సొసైటీలో మొత్తం 4,039 ఓట్లున్నాయి. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జూబ్లీహిల్స్ రోడ్ నం.71లోని భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూల్‌లో పోలింగ్ నిర్వహించనున్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు. సినీ ప్రముఖులు, తెలుగు రాష్ట్రాల మంత్రులు, పారిశ్రామికవేత్తలు సొసైటీలో సభ్యులు కావడంతో తమ ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం ఉంది. మొత్తం 15స్థానాలకు ఎన్నిక జరగనుండగా..ఎస్సీ, ఎస్టీలకు ఒక్కోటి, మహిళలకు రెండు, జనరల్‌కు 12 స్థానాలు కేటాయించారు. మధ్యాహ్నం 3.30 నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారు. సుప్రీంకోర్టు తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఫలితాన్ని ప్రకటించడానికి వీల్లేదు.

సొసైటీకి కొత్త దిశ చూపుతాం: శీనయ్య

సొసైటీకి కొత్త దిశ చూపుతామని.. ఈ ఎన్నికల్లో పోటీచేస్తున్న బొల్లినేని శీనయ్య అన్నారు. కేబీఆర్ పార్కు వద్ద శనివారం ప్రచారం నిర్వహించి తమ ప్యానల్‌ను గెలిపించాలని కోరారు. ఆయనకు సీఎం రేవంత్‌రెడ్డి మామ పద్మారెడ్డి మద్దతు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD

S.O.P. NO. 76 OF 2026

Between:

Muralidhara Rao ....*Petitioner*

AND

B Sugunamma and others

...*Respondents*

TAKE NOTICE that the above Suit for Succession is pending before *the* ***Hon'ble I Senior Civil Judge, City Civil Court, Hyderabad***, and is posted for the appearance of Respondent No. 6 (i.e., All CONCERNED) on **15.10.2026 at 10:30 AM**. You are directed to appear in person or through an Advocate on the said date, failing which the matter may be decided in your absence.

(BY ORDER OF COURT)
M. ROHIT REDDY, ADVOCATE

శ్రావణంలో అన్వేషణ.. సంతోషంగా కల్యాణం

● కాపు, తెలగ, నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం
● నేడు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

సోమాజిగూడ, న్యూస్‌టుడే : తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' ఆధ్వర్యంలో 'శ్రావణ మాసంలో సంతోషంగా కల్యాణం' జరిగేలా కాపు, తెలగ, నాయుడు కుల అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. ఆగస్టు 30వ తేదీ (ఆదివారం) సోమాజిగూడలోని 'ఈనాడు' కార్యాలయంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సమయంలో.. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, వారి కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. వాట్సప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశముంది. ఇందుకు వివాహం కోసం ఎదురుచూస్తున్న వారి బయోడేటా, ఫొటోలు ఇక్కడ సూచించిన నంబర్లకు వాట్సప్‌లో పంపించాలి. మరిన్ని వివరాలకు 91543 40820, 91549 92572 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు.

గమనిక : ఈ శ్రావణ మాసంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో.. ● ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం) ● అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్టులు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం లభిస్తుంది)

రాజకీయ ఖైదీల విడుదలకు ప్రజాసంఘాల డిమాండ్

మాట్లాడుతున్న ప్రొ.హరగోపాల్. చిత్రంలో జయశ్రీ, వెంకటేశ్వర్‌రావు, అన్వర్‌ఖాన్, సంధ్య, రమ తదితరులు

నల్లకుంట, న్యూస్‌టుడే: అక్రమ కేసులతో జైళ్లలో మగ్గుతున్న రాజకీయ, ముఖ్యంగా ఆదివాసీ ఖైదీలను వెంటనే విడుదల చేయాలని ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మావోయిస్టులతో సంబంధాలున్నాయని, సానుభూతిపరులని, ప్రజా సంఘాల నేతలు, ఉద్యమకారులను అన్యాయంగా అరెస్టు చేసి కొన్నేళ్లుగా జైళ్లలో పెట్టడం సరికాదన్నారు. 'రాజకీయ ఖైదీల విడుదల ఐక్య వేదిక' ఆధ్వర్యంలో శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద రాజకీయ ఖైదీల కుటుంబాలతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రొ.హరగోపాల్, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం మాట్లాడుతూ... రాజకీయ ఖైదీలను విడుదల చేసే వరకు ఉద్యమాలు తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. గడ్డం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత సాదినేని వెంకటేశ్వర్‌రావు, పీవోడబ్ల్యు జాతీయ నేత సంధ్య, అరుణోదయ విమలక్క, రమ, ఎస్ఎల్.పద్మ, ప్రొ.నాగేశ్వర్‌రావు, జయశ్రీ, దీపక్‌కుమార్, లతీఫ్‌ఖాన్, ప్రొ.అన్వర్‌ఖాన్, ప్రభాకర్, అరుణ, అనురాధ పాల్గొన్నారు.

సిరల సంబంధిత కాళ్ల పుండ్లపై అవగాహన అవసరం

ప్రసంగిస్తున్న డాక్టర్ నరేంద్రమేడా

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: దేశంలో లక్షల మంది కాళ్లలోని సిరలకు సంబంధించిన సమస్యల కారణంగా వచ్చే దీర్ఘకాలిక పుండ్లతో కిమ్స్ గ్రూప్ ఆఫ్ ఆసుపత్రుల క్లినికల్ డైరెక్టర్, వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ నరేంద్రమేడా తెలిపారు. ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన తక్కువగా ఉందని ఆయన తెలియజేశారు. సిరల సంబంధిత కాళ్ల పుండ్లపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఉర్గో ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన 'వాక్‌ఫ్రీ' కార్యక్రమాన్ని సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.నరేంద్రమేడా మాట్లాడుతూ.. సిరల్లో రక్త ప్రసరణ సరిగా లేకపోవడం వల్ల కాళ్లపై ఏర్పడే పుండ్లు దీర్ఘకాలం మానకుండా ఇబ్బందిపెట్టే అవకాశం ఉందన్నారు. సుమారు 40 శాతం మంది రోగుల్లో రెండు నుంచి నాలుగేళ్ల వరకు పుండ్లు కొనసాగుతున్నట్లు అంచనాలు ఉన్నాయని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు రోగులు చికిత్సను క్రమం తప్పకుండా కొనసాగించాలని సూచించారు. కాళ్లపై ప్రత్యేకమైన కుదింపు బ్యాండేజీలు ఉపయోగించడం ద్వారా సిరల్లో రక్త ప్రసరణను మెరుగుపరచడంతో పాటు పుండ్లు మానేలా సహాయపడవచ్చని తెలియజేశారు.

మధ్యవర్తిత్వ కేంద్రంలో 40 గంటల శిక్షణ

మన్సూరాబాద్, న్యూస్‌టుడే: వివాదాల పరిష్కారానికి కోర్టుల కన్న.. మధ్యవర్తిత్వమే మేలని సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం పేర్కొంటున్నాయని అమిక మధ్యవర్తిత్వ కేంద్రం రిజిస్ట్రార్ డా.పి.మాధవరావు అన్నారు. మధ్యవర్తిత్వ చట్టంలోని నియమావళికి లోబడి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెల 21 నుంచి 25 వరకు 40 గంటల పాటు శిక్షణ వనస్థలిపురం సమీపంలోని అమిక కేంద్రంలో ఉంటుందన్నారు. న్యాయవాదులతో పాటు డిగ్రీ ఉన్నవారెవరైనా అర్హులన్నారు. సమాచారం కోసం ఉ.11 నుంచి సా.5 గంటల మధ్య 77804 04033 నంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు.

5298 గంజాయి చాక్లెట్ల పట్టివేత

• భర్త అరెస్టు.. భార్య పరారీ

నిందితుడితోపాటు చాక్లెట్లు చూపుతున్న ఏసీపీ చక్రపాణి, డీఐ మహేశ్, ఇన్‌స్పెక్టర్ నర్సింహారెడ్డి

శామీర్‌పేట, న్యూస్‌టుడే: గంజాయి చాక్లెట్లను బిహార్ నుంచి తీసుకొచ్చి విక్రయిస్తున్న ఓ భర్త పోలీసులకు పట్టుబడగా భార్య తప్పించుకుంది. శామీర్‌పేట ఠాణా పరిధిలో ఈ ఘటన జరిగింది. శనివారం జవహర్‌నగర్ ఏసీపీ చక్రపాణి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్‌కు చెందిన బైద్యనాథ్ కుమార్, పూజా కుమారి దంపతులు ఇద్దరు పిల్లలతో కలిసి తూంకుంటలోని చంద్రారెడ్డి కాలనీలో ఉంటూ పాన్‌షాప్ నడుపుతున్నారు. సరిపడా ఆదాయం లేదని బిహార్ నుంచి తక్కువ ధరకు గంజాయి చాక్లెట్లు కొని ఇక్కడికి తీసుకొచ్చి అధిక ధరకు విక్రయిస్తున్నారు. పక్కా సమాచారంతో బైద్యనాథ్‌కుమార్ ఉండే ఇంటిపై పోలీసులు ఈ నెల 28న దాడిచేసి తనిఖీలు చేపట్టారు. 12 కవర్లలో ప్యాక్ చేసిన 5,298 చాక్లెట్లు (24.59 కిలోలు), ఫోన్, రూ.1,760 నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఇంటి నుంచే విక్రయాలు..: జూన్‌లో పూజాకుమారి బిహార్‌కు వెళ్లి గంజాయి చాక్లెట్లను తూంకుంటకు తీసుకొచ్చింది. పాన్‌షాప్‌లో విక్రయిస్తే పోలీసులు గుర్తిస్తారని ఇంటినుంచే అమ్మకాలు సాగిస్తున్నారు. 40 చాక్లెట్ల ప్యాకెట్‌ను రూ.200లకు కొని ఒక్కో చాక్లెట్‌ను రూ.30-50కు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. బైద్యనాథ్‌ను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించగా పూజాకుమారి తప్పించుకుంది. లావాదేవీలు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా నిర్వహించిన నేపథ్యంలో ఎవరెవరు కొనుగోలు చేశారు. ఎప్పటినుంచి వ్యాపారం జరుగుతుందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ నిర్బంధంపై సమగ్ర విచారణ జరపాలి: హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: బాలిక అదృశ్యం కేసులో కేపీహెచ్‌బీ ఠాణాలో ఫిజియోథెరపిస్టును అక్రమంగా నిర్బంధించారన్న పిటిషనర్ ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని హైకోర్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ను ఆదేశించింది. పిటిషనర్ నిర్బంధానికి సంబంధించి ఆగస్టు 3వ తేదీ రాత్రి నుంచి 4వ తేదీ వరకు ఠాణాలోని సీసీపుటేజీలు భద్రపరిచి కోర్టుకు సమర్పించాలంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పిటిషనర్‌పై తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సూచిస్తూ విచారణ వాయిదా వేసింది. ఓ ఇంట్లో పనిచేస్తున్న బాలిక అదృశ్యం వ్యవహారంపై కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల కేసు నమోదైంది. తన మాజీ యజమాని ఇంట్లో బాలిక అదృశ్యమవగా పోలీసులు తనను ఆగస్టు 3న రాత్రి అదుపులోకి తీసుకోవడంతో పాటు చట్ట విరుద్ధంగా నిర్బంధించారని ఫిజియోథెరపిస్ట్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బాలికతో ఆర్థిక లావాదేవీకి సంబంధించి 90 సెకన్ల ఫోన్ సంభాషణ మినహా ఎలాంటి సంబంధం లేకపోయినా కనీసం వారెంటు, నోటీసు ఇవ్వకుండా 24గంటల పాటు అక్రమంగా నిర్బంధించడంతో పాటు పోలీసులు తీవ్రంగా కొట్టి, బలవంతంగా కొన్ని మాత్రలు మింగేలా చేశారన్నారు. ఈ విషయం బయట చెబితే డ్రగ్స్, పోక్సో కేసులో ఇరికిస్తామని బెదిరించినట్లు వాపోయారు. తనకు గాయాలయ్యాయంటూ గాంధీ ఆసుపత్రి రిపోర్టులు, ఫొటోలు కోర్టుకు సమర్పించారు. తన మాజీ యజమాని లంచం ఇవ్వడం వల్లే పోలీసులు వేధించారని, వారిపై శాఖాపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. జీవనోపాధి కోల్పోవడానికి కారణమైనందుకు రూ.15 లక్షల పరిహారం ఇప్పించాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్‌పై జస్టిస్ టి.మాధవీ దేవి శనివారం వాదనలు విని పై ఆదేశాలిచ్చారు.



(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tata Punch Accomplished Plus AMT- Petrol. Clr: Cyantafic 3000 Km 1st Owner Jun-26, 4Yrs Waranty Price: 11,30,000/- Ph: 8125370631

2024 ignis 34000km, 2016 ertiga zxi 40000kms only Blue Colour Showroom Maintenance Good Condition. Ph: 9866828799.

VEHICLES WANTED

Wanted Cars on 1yr Agreement. self use. Fortuner, Crysta, Ertiga, Dzire, Swift, Balino, xuv700, I20 Etc. ✆ 7975322180

భారత్ ఇన్‌స్టిట్యూషన్స్ (BIET) మంగళ్‌పల్లి, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా క్యాంపస్‌కు బస్సులు అద్దెకు కావలెను. ఆసక్తి గల బస్సు యజమానులు/ ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు/ ఏజెన్సీలు సంప్ర. ఈమెయిల్:- transporttender@biet.ac.in. Contact: 9705307722, 9705301133.

BUSINESS SERVICES

BUSINESS OFFER

We Give New Business, Running, Investment, Working Partner & Freelancer Opportunity 6371797847 www.sbs.ind.in

Wanted Gujarat based FMCG Chocolate Pvt. Ltd. Co. Need Districts wise Super Stockist, Area wise Distributors & Sales Officers. Ph: 7993608649

Investors wanted. Software company invites investors. High profit in short time. adequate security. ✆ 9030234242

Start Your Own AI Business or Invest in Our AI Business. Anthropic AI PvtLtd. 9000937601. www.bulkwhatsapp.com

పార్ట్‌టైమ్ బిజినెస్. స్వల్ప పెట్టుబడితో రోజుకు 3 గంటలు పనిచేసి 3000/- వరకు ఆదాయం పొందండి. ఫ్రీ ట్రైనింగ్. Ph.: 9885467258, 7981302610.

ఫ్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనారి బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీటీమ్ సంపాదన. ✆ 7013203996.

1500 మందికి వంట చేయగలిగిన కిచెన్, ఆఫీస్ రూమ్, స్టోర్ రూమ్, స్టాఫ్ రూమ్స్ ఉన్న కిచెన్‌కు ఫుడ్ ఫీల్డ్‌లో అనుభవమున్న ఫైనాన్షియల్ యాక్టివ్ పార్ట్‌నర్ కావలెను @ కొండాపూర్, Hyd. ✆ 7995121981

మంచి రన్నింగ్ లో ఉన్న గర్ల్స్ హాస్టల్ కు మరియు ఓల్డేజ్ హోమ్ కు పెట్టుబడి పెట్టగల బిజినెస్ పార్ట్‌నర్స్ కావలెను. ఉప్పల్. Ph: 7093385867

ఇన్వెస్టర్స్ కావలెను
ప్రముఖ MNC సంస్థలో ఇన్వెస్ట్‌మెంట్ పెట్టుటకు ఇన్వెస్టర్స్ కావలెను. మంచి ఆదాయం/ రిటర్న్స్ పొందండి. ఆసక్తిగలవారు సంప్రదించండి: 9951552222

WANTED

Wanted: Transformer Labor Contractor (6-Month Project) with experienced team for 10 KVA Aluminium Amorphous Transformer Winding, Ribbon Cutting, Assembly @ Baroda (Gujarat) Contact: 9014789756

FOR SALE

1250 sft Fully Furnished Running Clinic + 3Doctor Cabins Equipment Sale/ Lease KPHB 9th Phase Hyd ✆ 7075095399

School used Furniture, Students Benches, Books, Racks, Cabinets, Glass Partitions, TT Table, Almirahs Storage Cabinets and Many More are for Sale Genuine Buyers. ✆ 9989399427.

హాస్టల్ మెటీరియల్ హాస్టల్ నడుపుటకు అవసరమైన అన్ని సామాన్లు ఒకే చోట బెడ్స్, వంట సామాగ్రి ఇతర అవసరమైన సామాన్లు కలవు. ✆ 9951229452.

WEBSITES

Website @3000/- Include Domain+ Hosting+ 5 Pages. Call: 8897931177, Web Designing Training Available. www.webslavery.com

Website @499/- Digital Marketing, Ecommerce, Mobile Apps @Low cost V&V Technologies (Training & Development). Ph: 8142281001

BUILDING CONSTRUCTION

We Do Construction Works With Materials All Over Hyderabad TATA/ JINDAL TMT Ultratech Cement, River Sand, Karimnagar Bricks Teak Doors Vitrified Tiles/ Marble Flooring Luppam Finish Walls. Branded Fittings. Municipal Permissions to Handover. Rate @1950/- Sft Call 9515666198

Poojitha Constructions & Dvlping 33yrs Exp.We Construct Buildings, Flats Good Quality material & Vasthu. Ph: 9989422229.

అనుభవజ్ఞులతో ఇల్లు కట్టి ఇవ్వబడును. అతితక్కువ రేట్స్ (SFT 1800) క్వాలిటీ మెటీరియల్, GHMC పర్మిషన్ తో మీరు కోరిన విధంగా తక్కువ సమయంలో మీఇంటి నిర్మాణం. 9441588846.

నీ సొంత ఇంటి నిర్మాణం చేపట్టాలనుకుంటున్నారా! అయితే కేవలం Rs.1800/-లకే నాణ్యమైన కట్టుబడితో మీకు నచ్చిన స్టీలు & సిమెంట్‌తో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ బిల్డింగులు వాస్తుతో మీకు నచ్చిన విధంగా సకాలంలో కట్టిఇవ్వబడును. స్టైల్త్‌ఇంజనీర్స్, గుంటూరు. ✆ 9393626376, 9133848804

WATER PROOFING

రాజ్‌కమల్ వాటర్‌ప్రూ ఫింగ్: సైడ్‌వాల్స్, బాత్రూమ్స్, టెర్రస్, క్రాక్ ఫిల్లింగ్, ట్యాంక్ లీకేజీ ప్రెషర్ గ్రౌటింగ్‌తో, బ్రాండెడ్ కెమికల్స్ 10సం|| గ్యారెంటీతో మేషన్, ప్లంబింగ్ & టైల్స్ వర్క్. 45సం|| Exp. ✆ 8121107040.

BEAUTY & PERSONAL CARE

WANTED

Wanted Beauticians, Helpers. Pallavam Beauty Parlour Ladies, Punjagutta at Model House, Hyd- 82. ✆ 9966922113, 040-23392840.

EDUCATION

SCHOOLS & COLLEGES

S.R Spl school & Rehab centre: Remedial education, Autism, Early intervention, speech & physiotherapy. with Hostel. ✆ 9959624593, 9642624593

FOOD

HOTELS

హోటల్, ముంబయి: అలెర్టెండర్ వంట మాస్టర్స్ (చైనీస్, ఆంధ్రా వంటలు & టిఫిన్స్) జీతం:45,000/- డ్యూటీ 10గం. హెల్పర్‌కి 15,000/- హోటల్ నడిపే అనుభవం ఉంటే అద్దెకు ఇవ్వబడును. ✆ 86390 80339

కొత్తగా ప్రారంభించిన& రన్నింగ్‌లో ఉన్న రెస్టారెంట్లకు పూర్తిస్టాఫ్ ఇవ్వబడును. అనుభవంగల చెఫ్స్& సర్వీస్‌స్టాఫ్. Smart Solutions, Hyd ✆ 6303298949

FINANCIAL SERVICES

Housing Loans/ Mortgage/ with-without Income Proof, Permission/ Grama Kantam/ Personal/ Abroad Edu. 8019641978/ 9391385834.

Home Mortgage Business. All Loans Properties on Private Finance All Types Tata Insurance Available. 7842303999.

లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 8961920779

లక్షతో plot సొంతం/ నిరంతర ఆదాయం/ లోన్స్, ఆస్తి తనఖా, మార్టిగేజ్, సేల్ డీడ్, ఫైనాన్స్ ఇన్వెస్టర్ కొరకు ✆ 9603877028

పరిశ్రమలు/ అన్ని కంపెనీలు/ బిల్డర్స్ & ఏ వ్యాపారాలకైనా సరే ల్యాండ్స్ & బిల్డింగ్స్ తనఖాపై 50 కోట్ల వరకు ఫైనాన్స్. మరియు వివాదాస్పద భూములపైన & NPA/ OTS ఫైనాన్స్. ✆ 7780674711.

CHITS

Commitment Available, Long & Short Term, ₹5 Lakhs to ₹5 Crores Chits, Vacant Chits for Immediate Lifting. ✆ 6303219725

మీ ఆర్థిక అవసరాలకు సరైన ఎంపిక. కపిల్, శ్రీరామ్, మార్గదర్శి 3లక్షలు నుండి 1Cr, వేకెంట్, కొత్త చిట్స్ ఇప్పించబడును. LIC. రంగారావు 9848071419

ఒక లక్ష నుండి 5 లక్షల వరకు డైలీ & మంత్లీ చిట్టీలు అందుబాటులో కలవు. పృథ్వి ఎంటర్‌ప్రైజెస్, విద్యానగర్. ✆ 63012 99633.

INSURANCE

LIC of India Offers Life Long Pension+ Insurances= To Pay 5, 10, 15 Years. Health Insurances, Private Finances (1%), Part or Full Time Jobs Available. Lion Samrat: 9246351657, 9246521657

HOME NEEDS

PEST CONTROL

Om PestControl: Termites Cockroaches Cupboards Doors New houses 5yrs Guaranty Treatment: 9550446581, 9666566081

INDUSTRY

Prime Industrial Plot, Bollaram 2.25 Acres for Sale. Good for Industry, Warehousing & Multipurpose. Genuine Customers may please Contact: 8074727503, 9246289027.

2 Acrs of Industrial Land for Lease 9000Sft Shed at Lalgadi Malakpet Nr. Shamirpet Adj to Rajeev Rahadari ✆8008793745

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, NalliBoyana Hema Naga Sai S/o. Nalliboyana Vishnu Mohan Raju R/o 6-94/49/1/3, Huda Colony, Chandanagar, Hyd- 50. Changed My Name as Nalli Boyina Hemnag Sai as per Aadhar. For all record purposes.

PEOPLE CARE

శ్రీ వేంకటేశ్వర హోమ్‌కేర్ సర్వీసెస్ (SVHS) ఇంటిసేవలు పేషెంట్‌కేర్/ బేబీకేర్/వంట పోలీస్ వెరిఫికేషన్ (PCC) IGPS ట్రాకింగ్ సౌకర్యం. 9063301005.

OLD AGE HOME

సుజాత హోంకేర్ వృద్ధులను, పేషంట్స్ ను, పిల్లలను చూసుకోవడానికి & వంటలో అనుభవం ఉన్న పనివారిని పంపగలము. @నాగోల్. 7396140533, 7993192486.

వృద్ధులు, NRI'S, లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన వారికి 24/7 మెడికల్, ఉప్పల్ & చీర్యాల్. ✆ 7981467036, 9391039990, 6281125552

ఆదరణ ఓల్డేజ్ హోమ్ మా యొక్క హోమ్ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కి 24 గంటలు సర్వీస్ దయానందనగర్, మల్కాజ్‌గిరి. ✆ 9347210490, 7093752628

సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం, వృద్ధులకు మంచాన ఉన్నవారికి 24 గ.లు నర్సులు, ఆయాలతో హోం & హోంనర్సింగ్, అటెండర్ సర్వీస్ కలదు ఉప్పల్. (శర్మ): 7901456214

వినాయక ఓల్డేజ్ హోం వృద్ధులకు మంచాన పడ్డవారికి 24 గంటలు వైద్య సౌకర్యం & అన్ని వసతులతో. @వనస్థలిపురం. ✆ 9121019341, 9848688824

REAL ESTATE

Narsapur 100Ac Shadnagr 4Ac Mahindra hills 3000 SY Kisara 1500 SY Maredpalli G+2 180 SY Sale/ Devlp. ✆ 9248445592

ఆంధ్ర గోవాల శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బాపట్ల/ చీరాలలో బీచ్‌కు దగ్గరలో DTCP RERA అప్రూవ్ రిసార్ట్ ప్లాట్స్ హోటల్స్ కట్టుకునే స్థలాలు, పొలాలు కొనదలచినవారు 9849522257.

హైదరాబాద్‌లోని ఆదిభట్ల, తుర్కయంజాల్, మంగళ్‌పల్లి, కోహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, కొంగరకలాన్, అబ్దుల్లాపూర్‌మెట్ లోని ప్లాట్లు కొనబడును. 9000802266.

జనహర్ష డ్రీమ్ సిటీ -II & 4thలో యాంజల్ మంగళపల్లి ఆదిభట్ల మహేశ్వరం, దండుమల్కాపురంలలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును. ✆ 95422 61387

SALE OF TDR
Builders and Building Constructing Owners, Gain Extra Construction Floor or Floors Permission, Just by Purchasing the TDR Bonds.
✆ 9059535789

SANKARPALLY Meenakshi county
OPEN PLOT SIZES 222, 167, 200 Sq.yds
INDIPENDENT DUPLEX HOUSES (4000 Sft)
FOR SALE
PAPARAO
8179201333

SALE OF TDRs
Builders get extra construction floors permission & Set back relaxations by purchasing TDR Bonds.
✆ 9052403610

SALE OF TDR
Builders and Building Constructing Owners, Gain Extra Contruction Floor or Floors Permission, Just by Purchasing the TDR Bonds.
9346479483
9502748447

FLAT FOR SALE

AMEERPET

4BHK Brand New Luxury Flats 3125SFT Ameerpet Daram karan 80feet Road Facing, All Bank Loans avl. Ph: 9652858687.

Begumpet, Near Hyderabad Public School New Independent Building with Four Floor Each Floor has one Flat 3BHK 2100 Sft, East Facing, Ready to Move, Semi Furnished. Ph: 9177434007, 7702344007, 9849270787

BANJARAHILLS

2BHK flat @ Srinagar colony, 1kms from Jubileehills metro stn. 1260 sft 95% carpet area, 65 yards-Uds. 25yr old semi-furnished. ✆ 7411588999.

DILSUKHNAGAR

Kothapet, Balaji Nagar Colony 2BHK 1100Sft. Deluxe Flats. New Under Construction. North & East Face ✆ 9849691323.

Malakpet Saleem Nagar Colony 3 BHK Flat for Sale 1645 sft Main Road Clear Property, Genuine Buyers Only. ✆ 9502886928, 9059226269

Kothapet Maruthi Nagar E/F, 2BHK 925 Sft UDS 40 Yds, Wardrobes, Car Park, 4th Floor. Ph: 9494000884, 9247476761.

FLATS FOR SALE
VANASTHALIPURAM
SACHIVALAYA NAGAR
• STILT + 3 FLOORS
• WITH LIFT, BORE WELL
• AND FOUR PARKINGS.
TOTAL BUILDING/ INDIVIDUAL FLATS FOR SALE
NO BROKERS ONLY BUYERS
9849949213, 9849254012

ECIL

8x3-c

Neredmet X Road Saptagiri Colony 3BHK 1600 Sft. UDS 75 Sqs Deluxe Model Second Sale Price 80 Lakhs. Cont: 9491036880.

3BHK Flat 101 E/F Full Furnished 1st Flr 1455 Sft, Lift, Carpark, Manjira & Generator in Hivision Serne Gated Comm. UDS 62 S/Y near Bhavani Ngr ECIL. ✆ 9705674199.

Rampally Venkateswara Hills G+5 Floors Apartment 3 BHK N/F, Flats for Sale Each Flat 2350 Sq.ft, 4800 per Sqft. Ph: 9849577757, 9866757546.

ECIL- Cherlapally 2BHK Flat 2nd Floor, East Facing, Lift, Car Parking. Ready to occupy. Ph: 9703020260, 9440306562.

ECIL Kamala Nagar 1BHK Flat 1st Floor @ Just 22.5 Lakhs For Sale ✆ 9000005736.

ERRAGADDA

Mothi Nagar, 2 BHK, 1000 Sft. New Flats for Sale. East Face, Ready to occupy. ₹ 60 Lakhs. Contact: 9951569356

GACHIBOWLI

Manikonda New 3BHK1500 Sft for Sale E/F Each Floor 1Flat. Nr.Andhra Bank Chow. Ready to Occupy. ✆9959379797/9666249099.

మణికొండ పుప్పాలగూడలో N/F నాలుగు సంవత్సరాల క్రితం కట్టిన 2 BHK మొదటి అంతస్థులో గల అపార్ట్మెంట్ అమ్మబడును ✆ 9959860744.

GHATKESAR

HMDA, RERA Approved Residential Apartment 2 BHK Flat for sale. NFC Nagar at Ghatkesar Town, Near ORR AIMS Hospital, Nr Warangal Highway. Cont: 91607 98000.

HAYATHNAGAR

2/3 BHK Starting Price @ 45L @ Kuntloor, Nr. Bandlaguda, Nagole Hyd. Dlx Flats HMDA, RERA Approved in Green Fort. ✆ 9440632043.

HITECH CITY

4+BHK Duplex Flat 5200 Sft for Sale. W/F Furnished with UDS 240 Sq.Yds. & 6 Car Park. Jubilee Hills, Hyd. ✆ 9966015016.

2BHK 2nd Floor, 1100 Sft @ Banjara Hills Rd No.12, Opp: TX Hospital. Regtd, Fully Furnished, Covered Car Parking. 8977867708.

KOMPALLY

Kompally 2 & 3 BHK Flats 920- 2048 Ready to Move in Semi Gated Community @ INT School 5200/- Sft ✆ 9000999415/ 9666438680.

2 BHK, 1285 sft East facing Flat for Sale. Near DMart Kompally, pet-basheerabad. Contact: 8297190380

Kompally Main Road, 3BHK West Facing, Ground Floor, Furnished Flat for Sale with 2Car Parkings, Rs.1.20 Crores.✆ 6362059322

FLAT FOR SALE

1000 SFT, NORTH FACING 2BHK flat SALE AT GUNDLAPOCHAMPALLY. FALSE CEILING WARDROBES, KITCHEN CABINETS LIGHTS FANS NEWLY PAINTED RENOVATED.
Ph:7207106066

KUKATPALLY

Pragathinagar 2BHK 1140 Sft East Facing 18 Years Old 3rd Floor, 45 Lakhs. Contact: 8309051159.

L.B.NAGAR

Space Town Residency Flats for sale. Ready to Move. Rocktown Cly, L.B.Nagar. Adj.Reliance Petrol Pump. ✆ 9848035975

2&3 BHK Luxury 176 Flats G+5 Upper Floors Ready to Occupy 1250 to 1850 sft @ LB Nagar Near Metro H/W 24/7 security Solar Fencing. ✆ 9160600664/ 9573822655

Ready to Move 2615Sft 4BHK Flats, HMDA, RERA Approved in Vanasthali Estates, R.K. Nagar, Tattiannaram, Nr. Nagole. 9440632043

Rock Town Cly Indraprasta Encl. Beside GD Goenka. Sch. New 3BHK Dlx Flat 2240 Sft E/F 2Car Park Ready to Move. 9948111245.

Nagole New 2BHK E/F 1120 Sft 56L Flats for Sale Neg, 1.2Km from Nagole 'X' Rd, 2.5 Km from Metro Stn. ✆ 9246107448/8885182892

500 sft, 2bhk Flat, E/f, 3rd floor, lift, 24hr water, Mohan nagar, Kothapet, Plot 150 syds at Hayathnagar. ✆ 9849447172

MEHDIPATNAM

Shantinagar, Masabtank: 3 BHK+ Pooja Room, 1550 S.Ft., 1st Flr, Road 40ft. N/F, Next Lane to NH @ T Junction, Semi Comm: ✆ 98480 33162

MIYAPUR

Decent 2BHK Flat in 2nd Floor at ZP High School, Miyapur Urgent Sale. UDS 57 Yards at Rs.47 Lacs Only. Prof. Narsing Rao, GHREP. Ph: 9866191007.

SECUNDERABAD

Old Bowenpally, Gated Community: Excellent 2 BHK, 1150 sft, WestFacing, Semi Furnished, 8 Years Old. Price: 72 Lakhs. Ready to Move. ✆ 8374662688

DD Colony, Sec-Bad: East, 4 Floors-2BHK & 3BHK (10,000 S.Ft) 7Flats in 255 Sq Yards. ✆ 93946 50553/ 93486 05544

2 BHK Flat, Semi Gated Community, Neredmet, Sec'bad, 1255 Sft, 8yr old, 75 lakh, Negotiable. P: 8185047674.

SAGAR ROAD

Turkayamajal 2BHK flats Sale, Under Construction, HMDA Permission, ICICI-Bank Lane, Nr. to Sagar H/W, All Corner flats, 2side- Rd. Ph: 7093085604.

TARNAKA

Near Tarnaka Metro Station, Each floor 1 flat only, 3BHK Premium 2400 sft, E/F. Ready to move. Cont: 9000446586.

UPPAL

Habsiguda New 1570 & 1604 Sft 3BHK East/F 100% Vasthu Prime Location Premium Apartment No GST Ready to Occy. 2 Parking SBI Apprd. ✆ 9000098222

Thammala Apts. Suryanagar Colony, 2BHK, 914 S.Ft, Delux New Flats, E/F& W/F, All Amenities, Car Parking. Walkable Distance to Uppal Metro.✆ 9490706479

Rs. 47 Laks 3BHK Deluxe Flat, W/F, 1477Sft, 3rd Floor, Gated Community Township, All Amenities, Full Furnished Flat for Sale Infosys, Pocharam. Ph: 9347392422/9603444496.

Medipally 2BHK Flat 1106 Sft, E/F 5thFlr, Lift, Car Park. Full Furnished. 2017 Const. UDS 41Yds Just 100 Mtrs to H/W. 9949996762

Flat For Sale 2BHK, 1093 Sft, W/F UDS 35 Sq.Yds With Carparking 10 yrs Old SVM Grand Back Side at Medipally. 9700000813.

Ramanthapur 3BHK Furnished Flat east face, Car Parking 1510sft Saraswati Block, beside Vishal Mart. ✆9989932614

GENERAL

East facing, 1260 sq.ft 2.5 BHK Sai Sukha vista Gated, in Habsiguda. Immediate sale. ✆ 9908647202.

My Home Nishada Neopolis Kokapet 4617 Sft T3-18th Flr West Facing 4 Car Parking Available For Sale. Ph: 9440063789, 8669995555.

2 BHK Main Road Facing @ Srinilayam Apts., Nr. Saradhi Studio Opp. Metro Pillar No. C1464, Yella Reddyguda, Hyd. Ct: 9010071734, 9246628046.

SRINIVASAM
FLAT FOR SALE
MANCHIREVULA-NARSINGI
3BHK, 1.45CR, 2250SFT
1600 Sft Flat's 1.15Cr
at Khithalapur
hmda
Ready to Occupation
Lokesh: 98851 04025
S bagavan : 9346614289

HOUSE FOR SALE

ADIBATLA

Villas For Sale : 200 & 266 Sq.Yds. SFT : 2802 & 3450 @ M3 Defency County, Nadergul, TCS Ph: 9848075718, 7675988209

BALAPUR

Nadergul near Sphoorthy Engineer College 100 Sqyd's G+1 East Facing Price: 80 Lacks No Brokers ✆ 9985566512.

BANJARAHILLS

Independent House for urgent sale. 225 S.Yds, Banjara Hills near Century Hospital with G+2 Permission, Genuine Buyers. ✆ 7842256504, 9848985303.

CHEVELLA

Chevella Sainagar, Nr Axis Bank. 150 sq.yds. New G+1 Indp. House, Well Furnished, Ready to Occupy. Bank Loan Ph: 9866973903/ 9849650958.

CHIKKADPALLY

DD Colony Independent House 310 Sq.Yards, 4 BHK Duplex House and One 2BHK Rental portion. 24 Hrs. Water. ✆ 87909 88918.

BUNGALOW FOR SALE. Basheer Bagh Brand New 5BHK Super Deluxe Independent Bungalow for SALE. 240 Sq.Yard., 4100 SFt. G+2 Also Ideal for Professionals like- Doctors, Lawyers, Consultants etc for Chambers with Residences. Contact Vikas: 9963678977.

Independent House For Sale: Near Ramnagar main Center, G+1+ Pent house, on 188 Sq. Yards, South-East Corner with two-side 20-ft roads, clear title, Good residential location. Also suitable for Builders and Developers, self-use/ rental income. Bank loan available. Ph: 8688773421, 8074406207

Nallakunta Houses 200, 210, 300 Sqy. Vidyanagar. 133, 266 Sqyd. & Flats 1, 2, 3bhk also Sri Sai Properties ✆ 9848014857

DILSUKHNAGAR

Dilsukhnagar, Prime Area INDP. Old House Back Side Konark Theatre for Sale 169 Yds. G+2, Near Metro&Bus Depot. ✆ 9849876634

House for Sale, 153 Sq.Yards West Facing G+2 Commercial Tax Colony, Kothapet. Ph. 7396002597 and 150 Sq.Yards G+1 S/w Saroornagar. Ph. 9885246222.

DSNR P&T Cly 4BHK Triplex house, 2600 sft, Furnished. With Servant room, 2 Car parks. @ 1.85Cr. ✆ 9246368475, 9885456650

సరూర్‌నగర్ మున్సిపల్ ఆఫీస్ దగ్గరలో S/F, 216 గ|| G+1, Indp హౌస్ అమ్మబడును. ✆ 9704853899

ECIL

Shivanandapuri Nagaram Rampally 'X'Rd G+1 & Duplex 2B/R W/F 150 S/Y 2800 Sft 1.20Cr. & S/F 175 S/Y 3000 Sft 1.40Cr. 9394837211/ 9676621311

Cherlapally, Green Oaks Gated Community Indp. Houses 2BHK, 3BHK, 4BHK New Houses. 65L. To 1.35Cr ✆ 9885715039/ 9492922123.

Own a stylish 3BHK dplx villa @ Silver-Oak-Villas, Cherlapally. Gtd-Cmnty, security, backup & amenities. Must see to appreciate. ✆ 9502300311

INDP. House E/F, 150 S/Y HMDA, Layout Dammaiguda Municipality, ORR Exit No.8, Kundanpally Nr. CMR High School ✆ 9642647647.

GACHIBOWLI

Resale tellapur villa 274 yds w/f 5 cr, sai Rajeshwari ameenpur plot 400 yds N/F, 75k sq Yd. No Agents. ✆ 9290228259

HAYATHNAGAR

ఈనాడు, సూర్యాపేట- న్యూస్‌టుడే, నూతనకల్: రాష్ట్రంలో ఎసైన్డ్, ప్రభుత్వ, దేవాదాయ భూములు మినహా పంచాయితీ లేని ప్రతి అంగుళం భూమిని రానున్న ఏడాదిన్నర కాలంలో రీసర్వే చేసి, అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో.. తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్, మద్దిరాల మండలాల్లోని 15 గ్రామాలకు చెందిన 1,632 మంది రైతులకు 2021.20 ఎకరాల సీలింగ్ భూములకు సంబంధించిన పట్టా పాసుపుస్తకాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ.. 'దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు న్యాయం చేయడానికే భూభారతి చట్టం తీసుకొచ్చాం. ఈ చట్టం అమల్లో భాగంగా చేపట్టిన భూముల రీ సర్వే ఫలాలను నేడు తుంగతుర్తి నియోజకవర్గం అందుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా తాతలు, తండ్రుల నాటి నుంచి ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కట్టుబడి ఉన్నాం. గతేడాది నూతనకల్‌కు వచ్చినప్పుడు రైతులందరూ నాతో మాట్లాడుతూ తరతరాలుగా భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదిలోపే వారందరికీ పట్టాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించడంతో ప్రస్తుతం సమస్యను పరిష్కరించారు. దీని గురించి రైతులు ఆనందంగా చెబుతుంటే నాకు ఆనందబాష్పాలు వచ్చాయి. మంత్రిగా నాకు ఇంతకంటే గొప్ప సంతృప్తి మరొకటి ఉండదు. గతంలో రైతన్నలకు సంకెళ్లు వేసి జైలుకు పంపించిన వారు.. ఇప్పుడు వారిపై మొసలికన్నీరు కారుస్తున్నారు. భారాస నేతలు తలకిందులుగా తపస్సు చేసినా, పొర్లుదండాలు పెట్టినా మళ్లీ రాష్ట్రంలో వచ్చేది ఇందిరమ్మ ప్రభుత్వమే.

దొంగ పాసుపుస్తకాలను రద్దు చేస్తాం

రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా ప్రతి జిల్లాకు 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేస్తున్నాం. కొన్ని గ్రామాల్లోని ఎసైన్డ్, ప్రభుత్వ, దేవాదాయ భూములను కబ్జా చేస్తున్నారంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ నా దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వ హయాంలో కొందరు భారాస నేతలు రైతుబంధు పథకం ప్రయోజనాలను పొందేందుకు దొంగ పాసుపుస్తకాలను సృష్టించి రూ.వేల కోట్ల ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టారు. భూముల రీసర్వేలో ఇలాంటి అక్రమ పాసుపుస్తకాలను గుర్తించి రద్దు చేస్తాం' అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సీసీఎల్ఏ కార్యదర్శి లోకేశ్‌కుమార్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ తదితరులు పాల్గొన్నారు.

జీర్ణకోశ సంరక్షణలో ఏఐజీ మరో ముందడుగు

- గట్ మైక్రోబయోమ్ థెరప్యూటిక్స్, పిల్ ల్యాబ్‌ల ఏర్పాటు
- ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి

క్యాప్సుల్స్ విడుదల చేస్తున్న డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి, డాక్టర్ శ్రీజిత్, డాక్టర్ రూపాబెనర్జీ, ఆక్టర్ హ్యారీ సోకోల్(ఫ్రాన్స్), డాక్టర్ జి.వి.రావు, డాక్టర్ మైఖేల్ కామ్(ఆస్ట్రేలియా), డాక్టర్ నళినీ

ఈనాడు, హైదరాబాద్: మానవ జీర్ణ వ్యవస్థలోని సూక్ష్మజీవుల(గట్ మైక్రోబయోమ్) ప్రాధాన్యాన్ని గుర్తించి, వాటి ఆధారంగా సంక్లిష్టమైన జీర్ణకోశ వ్యాధులకు నూతన పరిష్కారాలు కనుగొనే దిశగా హైదరాబాద్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ(ఏఐజీ) ఆసుపత్రి కీలక ముందడుగు వేసింది. ఇరిటబుల్ బౌల్ డిసీజ్(ఐబీడీ)లకు సంబంధించి అల్సరేటివ్ కొలైటిస్, క్రోన్స్ డిసీజ్, తీవ్రమైన గ్యాస్ట్రిక్ ఇతర దీర్ఘకాలిక జీర్ణకోశ సమస్యల నివారణపై పరిశోధనల కోసం ప్రత్యేకంగా గట్ మైక్రోబయోమ్ థెరప్యూటిక్స్ పిల్ ల్యాబ్‌ను ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఏఐజీ ఐబీడీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రూపాబెనర్జీ, అంతర్జాతీయ గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు ప్రొఫెసర్ హ్యారీ సోకోల్(ఫ్రాన్స్), ప్రొఫెసర్ మైఖేల్ కామ్(ఆస్ట్రేలియా) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ "శరీరంలో ఉపయోగకరమైన బ్యాక్టీరియాలు కేవలం జీర్ణక్రియకే కాకుండా శరీర జీవక్రియ, వ్యాధి నిరోధక శక్తి, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు... ముఖ్యంగా అల్ట్రా ప్రాసెస్డ్ వినియోగం పెరిగిన తర్వాత మంచి బ్యాక్టీరియాకు ముప్పు వాటిల్లుతోంది. దీంతో ఐడీబీ, ఐబీఎస్, తీవ్రమైన గ్యాస్, అజీర్తి సమస్యలు పెరుగుతున్నాయి. వాటి చికిత్సకు సంప్రదాయ వైద్య విధానాల కంటే గట్ మైక్రోబయోమ్ చికిత్స ఎంతో మేలు చేస్తుందని పరిశోధనలో తేలింది. దాతల నుంచి సేకరించిన ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను డీహైడ్రేట్ చేసి, పౌడర్ రూపంలోకి మార్చి క్యాప్సుల్స్(పిల్స్) ద్వారా రోగులకు అందించే అత్యాధునిక ఇంటెస్టైనల్ మైక్రోబయోటాన్స్ ప్లాంటేషన్ చికిత్సను అందుబాటులోకి తెచ్చాం" అన్నారు. ప్రొఫెసర్ హ్యారీ సోకోల్ మాట్లాడుతూ 'శరీరంలోని మంచి బ్యాక్టీరియా సంఖ్యను పెంచడం ద్వారా గట్ ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం నయం చేయవచ్చు' అని అన్నారు. డాక్టర్ రూపాబెనర్జీ, డాక్టర్ మైఖేల్ కామ్ సైతం మాట్లాడారు.

పీఎం ఇంటర్న్‌షిప్‌నకు దరఖాస్తుల ఆహ్వానం

ఈనాడు, హైదరాబాద్: యువత తమ సంబంధిత రంగంలో ఇంటర్న్‌షిప్ ద్వారా అనుభవం పొందేందుకు కేంద్రప్రభుత్వం 'ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం' అమలు చేస్తుంది. దీని ద్వారా దేశవ్యాప్తంగా టాప్-500 కంపెనీల్లో ప్రత్యక్షంగా పనిచేసే అవకాశం, అనుభవం లభించనుంది. రాష్ట్రంలో ఇప్పటికే రెండు విడతల్లో ఈ పథకం అమలు చేయగా.. మూడో విడతలో మొత్తం 17,121 అవకాశాల కోసం అర్హులైన యువత దరఖాస్తు చేసుకోవాలని పరిశ్రమలశాఖ డైరెక్టర్ జె.నిఖిల్ చక్రవర్తి కోరారు. ఇప్పటికే పీఎంఐఎస్ పోర్టల్‌లో అనేక కంపెనీలు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు పొందుపరుస్తున్నాయి. పీఐఎంఎస్ మార్గదర్శకాల ప్రకారం ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.9వేల స్టైపెండ్‌తో పాటు ఏకమొత్తం కింద ఒకసారి రూ.6 వేల ఆర్థిక సహాయంతో 6-9 నెలల పాటు ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం లభిస్తుంది. 18-25 ఏళ్ల యువత, విద్యార్థులు ఎలాంటి దరఖాస్తు రుసుము లేకుండా https://pminternship.mca.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. పది, ఇంటర్, డిప్లొమా, యూజీ, పీజీ పూర్తిచేసిన, చదువుతున్న విద్యార్థులు అర్హులు. దూరవిద్య చదువుకుంటున్న వారు అర్హులు. మరిన్ని వివరాలకు 1800116090 టోల్‌ఫ్రీ నంబరు లేదా రాష్ట్ర పరిశ్రమలశాఖ డైరెక్టరేట్ లేదా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్లను సంప్రదించాలని పరిశ్రమలశాఖ డైరెక్టర్ వెల్లడించారు.

ఆవిష్కరణలే పోలీసింగ్‌కు దిక్సూచి

- అన్ని విభాగాల పోలీస్ అధికారుల సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్
- యువ ఐపీఎస్‌ల వినూత్న ఆలోచనలకు ప్రశంసలు

ఈనాడు, హైదరాబాద్: నేరాల స్వరూపం వేగంగా మారుతున్న నేపథ్యంలో కృత్రిమ మేధ(ఏఐ) సహా ఆధునిక సాంకేతికతలతో కూడిన ఆవిష్కరణలే పోలీసింగ్‌కు దిక్సూచిలా నిలుస్తాయని డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు. తెలంగాణ పోలీసులు దేశంలో ముందంజలో ఉండాలంటే క్రిమినల్ నెట్‌వర్క్ ట్రాకింగ్ సిస్టమ్ (సీసీటీఎన్ఎస్), అపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఐసీజేఎస్)లను నిరంతరం అప్‌డేట్ చేస్తూ.. సమర్థంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఐసీసీసీలో అన్ని విభాగాల పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన కీలకోపన్యాసం చేశారు. పోలీస్‌శాఖలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక ఆధారిత అప్లికేషన్లను మరింత విస్తృతంగా వినియోగించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. డిజిటల్ పోలీసింగ్ వ్యవస్థకు ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారాన్ని జోడించాలని సూచించారు. కోర్టు కేసుల నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశించారు. దర్యాప్తు, కోర్టు విధానాలు, న్యాయపరమైన అంశాలపై పోలీసులకు నిరంతరం శిక్షణ అవసరమని అభిప్రాయపడ్డారు. రాష్ట్రస్థాయిలో నేర నియంత్రణకు సంబంధించిన ప్రమాణాల అమలులో ప్రతిభ కనబరిచిన పోలీస్ విభాగాలను అభినందించారు. క్లస్టర్-1లో హైదరాబాద్, క్లస్టర్-2లో రామగుండం, క్లస్టర్-3లో నల్గొండ, క్లస్టర్-4లో సూర్యాపేట ప్రథమ స్థానాల్లో నిలవడంతో ఆయా విభాగాల అధికారులను సత్కరించారు. ఏఐ ఆధారిత అప్లికేషన్లను రూపొందించి పోలీస్ శాఖ అంతర్గత సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్న యువ ఐపీఎస్‌ల సేవలను కొనియాడారు. అనంతరం 2013 బ్యాచ్, ఆపై బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ అధికారులతో డీజీపీ సమావేశమయ్యారు. నాయకత్వ లక్షణాలు, కొత్త చట్టాల అమలు, ఈ-సాక్ష్య, ఈ-ఫోరెన్సిక్, ఐసీజేఎస్ అనుసంధానం, జాతీయస్థాయి పోర్టళ్లలో తెలంగాణ పనితీరును ఈ సందర్భంగా సమీక్షించారు. సమావేశంలో డీజీపీలు మహేశ్‌భగవత్, సౌమ్యమిశ్రా, అభిలాష బిస్త్, శిఖాగోయెల్, చారుసిన్హా, హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఈగల్ డైరెక్టర్ సందీప్‌శాండిల్య తదితరులు పాల్గొన్నారు.

వైకాపాలో సజ్జలే నంబర్ వన్.. జగన్‌ది రెండో స్థానమే

- నాడు రాజ్యాంగేతర శక్తిగా ప్రభుత్వాన్ని.. నేడు వైకాపానూ కబ్జా చేసింది ఆయనే
- 2022 పార్టీ ప్లీనరీలో నాపై దాడి చేశారు.. అయినా జగన్ పట్టించుకోలేదు
- మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి లేఖాస్త్రం

ఈనాడు, అమరావతి: వైకాపా రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌కు వెన్నుపోటు పొడుస్తున్నారని వైకాపా మాజీ నేత, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు ఆయన కుటుంబ సభ్యులు దూరమైంది ఈ ప్రబుద్ధుడు వల్లేనని ఆరోపించారు. ఇప్పుడు వైకాపాలో 'సజ్జలే నెంబర్ వన్ అని, జగన్ నెంబర్ 2' అని వ్యాఖ్యానించారు. విజయసాయిరెడ్డి శనివారం సజ్జలపై లేఖాస్త్రం సంధించారు. నమ్మకద్రోహి అంటూ వైకాపా కోటరీ తనపై సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నందుకే ఈ బహిరంగ లేఖ రాస్తున్నట్లు ప్రకటించారు.

నేనా నమ్మక ద్రోహిని?

'నేను నమ్మకద్రోహినే అయితే ఆనాడే సజ్జల మాదిరిగా కాంగ్రెస్‌తో సంధి చేసుకుని సీబీఐ, ఈడీ ఛార్జిషీట్‌లో నా పేరు లేకుండా చేసుకునేవాడిని. జగన్‌కు నమ్మకస్థుడిని అనే ఒకే ఒక్క కారణంగా జగన్‌తో పాటు ప్రతి ఛార్జిషీట్‌లోనూ నన్ను ఎ-2గా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేర్చింది. జగన్ 16 నెలలు జైల్లో ఉంటే నన్ను 15 నెలలు జైల్లో పెట్టారు. నమ్మక ద్రోహం నా రక్తంలో ఉంటే, అప్పుడే అప్రూవర్‌గా మారేవాడిని' అని పేర్కొన్నారు.

జగన్‌కు.. నేతలకు మధ్య గోడ కట్టలేదా?

'2019 ఎన్నికల విజయం తర్వాత సజ్జల ప్రమేయం ఎలా శ్రుతి మించింది? పార్టీకి నా సేవలు ఏంటి, సజ్జల ద్రోహం ఏంటి? అప్పుడు పరిపాలన జగనే చేశారా? సకల శాఖల మంత్రిగా, ఒక రాజ్యాంగేతర శక్తిగా సజ్జల తన ముఠాతో పాలన సాగించారా? జగన్‌ను ఎవరూ కలవకుండా, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు సైతం అపాయింట్‌మెంట్ లేకుండా గోడ కట్టింది సజ్జల కాదా?' అని సాయిరెడ్డి ప్రశ్నలు సంధించారు.

ఆత్మగౌరవాన్ని చంపుకొని సజ్జల కింద పనిచేయాలా?

'నేను, పెద్దిరెడ్డి, బొత్స, వైవీ సుబ్బారెడ్డి, అందరం పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలుగా పని చేయాలని.. సజ్జల మాత్రం పార్టీ రాష్ట్ర సమన్వయకర్తగా మమ్మల్ని పర్యవేక్షిస్తారని జగన్ ఆదేశాలిచ్చారు. అవి మిగతా నాయకులకు ఆమోదయోగ్యమేనేమో నాకు తెలియదు. నాకు మాత్రం కాదు. అందుకే నా ఆత్మగౌరవాన్ని చంపుకొని పని చేయలేక 4 ఏళ్ల రాజ్యసభ పదవీ కాలాన్ని వదులుకొని, వైకాపా గుర్తుపై ఎన్నికైనందుకు నైతికతను పాటిస్తూ రాజీనామా చేశా' విజయసాయి పేర్కొన్నారు.

74 అవమానాలు..

'2022లో మంగళగిరిలో జరిగిన పార్టీ ప్లీనరీలో నాటి సకల శాఖ మంత్రి నాపైన భౌతిక దాడి చేస్తే జగన్‌కు తెలిసి కూడా ప్రేక్షక పాత్ర వహించారు. అప్పటికే అతడి (సజ్జలనుద్దేశించి) చేతిలో బందీ అయిపోయిన జగన్, నన్ను పూర్తిగా పక్కన పెట్టేందుకు నిర్ణయించుకున్నారు. 2022లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, సమన్వయకర్తల సమావేశంలో 'సాయన్న వయసు అయిపోయింది, ముసలోడు అయిపోయాడు' అంటూ మాట్లాడారు. ఇలాంటి అవమానాలు మొత్తం 74 ఉన్నాయి' అని పేర్కొన్నారు. '2029లో ఆ పార్టీ గెలుస్తుందా? ఓడుతుందా అన్నది ప్రజలు నిర్ణయిస్తారు. కానీ, నిరంతరం కొత్త నంబర్ వన్ ఆజ్ఞలకు తలవంచి నేను సర్దుకుపోలేను. అందుకే పార్టీకి రాజీనామా చేశా. ఇప్పుడు వేరే పార్టీ పెడుతున్నా' అని విజయసాయి ప్రకటించారు.

కంటి క్యాన్సర్‌కు సురక్షితంగా 'కీమో థెరపీ'

ఎల్వీపీఈఐ, బిట్స్ పిలానీ హైదరాబాద్ అధ్యయనం


కంటి క్యాన్సర్

ఈనాడు, హైదరాబాద్: పిల్లల్లో వచ్చే అరుదైన కంటి క్యాన్సర్ రెటినో బ్లాస్టోమా చికిత్సకు సంబంధించి సురక్షితమైన, వినూత్నమైన ఔషధ ప్రయోగంపై జరిపిన అధ్యయనం విజయవంతమైంది. ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, బిట్స్ పిలానీ హైదరాబాద్ పరిశోధకులు సంయుక్తంగా ఈ అధ్యయనం నిర్వహించారు. మైక్రో నీడిల్ స్క్లెరల్ ప్యాచ్ ద్వారా క్యాన్సర్ నిరోధక మందును కంటికి నేరుగా అందించవచ్చని ఈ పరిశోధన నిరూపించింది. ఈ పరిశోధనాత్మక కథనం ప్రముఖ ఆప్తాల్మాలజీ సైన్స్ జర్నల్‌లో తాజాగా ప్రచురితమైంది. రెటినో బ్లాస్టోమా అనేది సాధారణంగా ఐదేళ్లలోపు పిల్లల్లో వచ్చే తీవ్రమైన కంటి క్యాన్సర్. ప్రస్తుతం దీనికి నరాల ద్వారా కీమోథెరపీ అందిస్తున్నారు. దీంతో శరీరమంతా ప్రతికూల ప్రభావం పడుతోంది. ఇంజక్షన్లను నేరుగా కంటిలోకి ఇస్తుండటంతో రక్తం గడ్డకట్టడం, కంటి కణజాలం దెబ్బతినడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. తాజాగా పరిశోధకులు సోడియం హైల్యూరోనేట్ అనే సహజ సిద్ధమైన బయోపాలిమర్‌తో కూడిన 90 సూక్ష్మ సూదులు(మైక్రో నీడిల్స్) ఉన్న ఒక చిన్న ప్యాచ్‌ను తయారు చేసి అందులో కీమోథెరపీ మందును అమర్చారు. ఈ విధానంలో మందు ప్రభావం కంటిలోనే ఎక్కువగా ఉండి, రక్తంలో చాలా తక్కువగా కలవడంతో శరీరంలో ఇతర భాగాలకు ఎలాంటి హాని ఉండదని గుర్తించినట్లు ఈ పరిశోధన ప్రధాన రచయిత, ఎల్వీపీఈఐ వైద్య నిపుణులు డాక్టర్ విశాల్ రాహుల్ తెలిపారు.

ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాలు నిలిపివేయడం సరికాదు

- ఉమ్మడి హౌసింగ్ బోర్డు ఆస్తులు టీఎస్‌హెచ్‌బీ ఆధీనంలోనే ఉన్నాయి
- పిటిషనర్లకు జీపీఎఫ్ బకాయిలను మీరే చెల్లించండి
- తెలంగాణ హౌసింగ్ బోర్డుకు ఏపీ హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: రాష్ట్ర విభజన నేపథ్యంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల హౌసింగ్ బోర్డుల మధ్య ఆస్తులు, అప్పుల పంపిణీ వివాదం పరిష్కారం కాలేదనే కారణంతో ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాలు నిలిపివేయడం సరికాదని ఏపీ హైకోర్టు తేల్చిచెప్పింది. ఉమ్మడి హౌసింగ్ బోర్డుకు చెందిన 96% ఆస్తులు తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ (టీఎస్‌హెచ్‌బీ) ఆధీనంలో ఉన్నందున.. రాష్ట్ర విభజనకు పూర్వపు జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) బ్యాలెన్స్ బకాయిలను పిటిషనర్లకు చెల్లించాల్సిన బాధ్యత కూడా టీఎస్‌హెచ్‌బీపైనే ఉందని స్పష్టం చేసింది. బకాయిలను వడ్డీతో సహా 8 వారాల్లో చెల్లించాలని టీఎస్‌హెచ్‌బీని ఆదేశించింది. 8 వారాల్లో చెల్లించకపోతే.. పదవీ విరమణ తేదీ నుంచి ఇప్పటివరకు ఏడాదికి 12 శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. తమ ఆదేశాల మేరకు చేసే చెల్లింపులను రెండు రాష్ట్రాల హౌసింగ్ బోర్డుల మధ్య జరిగే ఆస్తులు, అప్పుల విభజన సమయంలో సర్దుబాటు చేసుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల కీలక తీర్పు ఇచ్చారు. ఉమ్మడి ఏపీ హౌసింగ్ బోర్డులో సేవలందించి, రాష్ట్ర విభజన అనంతరం ఏపీ హౌసింగ్ బోర్డుకు కేటాయించిన పలువురు ఉద్యోగులు 2018-20 మధ్య కాలంలో పదవీ విరమణ చేశారు. వారికి రావాల్సిన జీపీఎఫ్ సొమ్ము పూర్తిగా అందకపోవడంతో 2021, 2022 సంవత్సరాల్లో హైకోర్టును ఆశ్రయించారు.

పూర్తి వివరాలు www.eenadu.net లో..

ఫౌండేషన్ కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఈనాడు, హైదరాబాద్: మైనార్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్-1, 2, 3, 4 ఉద్యోగాల కోసం అర్హులైన మైనార్టీ అభ్యర్థులు ఫౌండేషన్ కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలని స్టడీసర్కిల్ డైరెక్టర్ తెలిపారు. సెప్టెంబరు 1-14 వరకు దరఖాస్తు చేసుకోవాలని..ఈ బ్యాచ్‌లో 100 మందిని ఎంపిక చేసి తరగతులను 15 నుంచి ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ శిక్షణకు ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, పార్శీలు, బౌద్ధులు అర్హులు. అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు ఫొటో తీసుకురావాలని సూచించారు. వివరాలకు 040-23236112 లేదా 9059050062 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

స్పేస్‌టెక్ కంపెనీల సీఈవోలతో మంత్రి శ్రీధర్‌బాబు

అంతరిక్ష పరిశ్రమకు 'స్పేస్‌సిటీ'

హైదరాబాద్‌లో అభివృద్ధి చేస్తాం: మంత్రి శ్రీధర్‌బాబు

ఈనాడు, హైదరాబాద్: అంతరిక్ష సాంకేతిక పరిశ్రమ అభివృద్ధికి మౌలిక సదుపాయాలతో కూడిన 'స్పేస్ సిటీ'ని అభివృద్ధి చేస్తామని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలు నెలకొల్పిన తెలంగాణ... ప్రపంచంలోని అత్యుత్తమ ఐదు స్పేస్‌టెక్ హబ్‌లో హైదరాబాద్‌ను ఒకటిగా తీర్చిదిద్దుతామన్నారు. శనివారమిక్కడ ప్రముఖ 14 స్పేస్‌టెక్ కంపెనీలైన స్కైరూట్, ధ్రువస్పేస్, కాన్‌స్టెల్లీ, టేక్‌మీటూస్పేస్ తదితర కంపెనీల సీఈవోలు సమావేశంలో పాల్గొని ప్రజెంటేషన్స్ ఇచ్చాయి. అనంతరం మంత్రి మాట్లాడుతూ... 'ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం ప్రయాణంలో హైదరాబాద్ స్పేస్‌టెక్ అభివృద్ధిని వేగం చేయడంతో పాటు ఆసియా ప్రముఖ డీప్‌టెక్ హబ్‌లో ఒకటిగా నిలబెట్టేందుకు చర్యలు తీసుకుంటాం. స్టార్టప్‌లు... రాకెట్లు, ఉపగ్రహాలు, స్పేస్ వ్యర్థాల తొలగింపు, ఆర్బిటల్ మౌలిక సదుపాయాలు తదుపరి తరం అడ్వాన్స్డ్ ఇంజినీరింగ్, ఆవిష్కరణలు జరిగేలా కొత్త సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నాయి. దేశంలోని ఆధునిక స్పేస్‌టెక్ కంపెనీల్లో 30శాతానికి పైగా హైదరాబాద్ నుంచే వస్తున్నాయి' అని తెలిపారు. ఈ సమావేశంలో స్కైరూట్ సీఈవో పవన్‌కుమార్ చందన, ధ్రువస్పేస్ సహ వ్యవస్థాపకులు చైతన్య దొరసూరపురెడ్డి, కాన్‌స్టెల్లీ సహ వ్యవస్థాపకులు అవినాశ్ చెన్రెడ్డి, టేక్‌మీటూ స్పేస్ ఈవీపీ ఆనంద్ రాజగోపాలన్ తదితర కంపెనీల వ్యవస్థాపకులు పాల్గొన్నారు.

పక్షం రోజుల్లోగా మరోసారి సమావేశం

విద్యుత్ ఉద్యోగుల ఐకాసకు సీఎండీల హామీ

ఈనాడు, హైదరాబాద్: విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల ప్రధాన డిమాండ్లపై సవివరంగా చర్చించేందుకు పక్షం రోజుల్లోగా మళ్లీ సమావేశమవుతామని విద్యుత్ సంస్థల సీఎండీలు హామీ ఇచ్చినట్లు ఉద్యోగ సంఘాల ఐక్యకార్యాచరణ సమితి(ఐకాస) తెలిపింది. శనివారం ఐకాస నేతలు విద్యుత్‌సౌధలో జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంల సీఎండీలు కృష్ణ భాస్కర్, హరీశ్, జితేశ్‌పాటిల్‌తో సమావేశమై 14 డిమాండ్లపై చర్చించారు. ఉద్యోగుల సమస్యలను, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను వారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మేనేజ్‌మెంట్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందని జేఏసీ ఛైర్మన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్ రావు తెలిపారు.

కుంగుబాటుకు గురై మెడికో ఆత్మహత్య

నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ముందు రోజు విషాదం

యశ్వీత

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఎంబీబీఎస్ పూర్తి చేసి నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న యువతి కుంగుబాటుకు గురై ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన హైదరాబాద్ చిక్కడపల్లి ఠాణా పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం... ఏపీలోని కర్నూలు నగరం రెడ్డినగర్‌కు చెందిన వ్యాపారవేత్త బండి రామ్మోహన్‌రెడ్డి కుమార్తె యశ్వీత(26) ఎంబీబీఎస్ పూర్తిచేసింది. ఆరునెలలుగా ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని ప్రైవేటు వసతిగృహంలో ఉంటూ నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతోంది. శనివారం ఉదయం 8.30 గంటలకు తండ్రితో మాట్లాడింది. 9.30 గంటల తర్వాత తండ్రి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో రామ్మోహన్‌రెడ్డి హాస్టల్ నిర్వాహకులకు సమాచారమిచ్చారు. వారు వెళ్లి చూడగా యశ్వీత అచేతన స్థితిలో కనిపించింది. పోలీసులు కేసు నమోదుచేశారు. విషపదార్థం తీసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారించారు. ఆదివారం పరీక్ష రాయాల్సిన కుమార్తె విగతజీవిగా మారడంతో తండ్రి విలపించారు. తమ కుమార్తె ఇంటర్ చదువుతున్న సమయం నుంచి కుంగుబాటుకు గురైందని.. శుక్రవారం కూడా ఆందోళనతో ఉండడంతో తాను బయల్దేరి వచ్చానని ఈలోగా ఘోరం జరిగిందన్నారు.

లలితకళలతో విద్యార్థి జీవితాన్ని అనుసంధానించాలి

- మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కార ప్రదానంలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

టి.వి.శ్రీనివాస్‌కు పురస్కారం ప్రదానం చేస్తున్న ఇంద్రసేనారెడ్డి. చిత్రంలో రమణాచారి, మండలి బుద్ధప్రసాద్, వెలుదండ నిత్యానందరావు, కోట్ల హనుమంతరావు

నారాయణగూడ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడితే ప్రజలంతా ఒక్కటిగా ఉంటారనే ఆలోచన ఉండేదని. తర్వాత ఆయా రాష్ట్రాల్లో కొన్ని భాషలను బలవంతంగా అణచివేశారని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. శనివారం హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం-మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం సందర్భంగా 'మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారాన్ని' పుణె-ఆంధ్ర అసోసియేషన్ గౌరవ సలహాదారు టి.వి.శ్రీనివాస్‌కు ప్రదానం చేశారు. తెలుగువర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షతన జరిగిన సభలో ఇంద్రసేనారెడ్డి ప్రసంగించారు. 'ఇక్కడి నుంచి వెళ్లి ఇతర రాష్ట్రాల్లో స్థిరపడినవారు మన భాష, సంస్కృతిని కాపాడుకోవాలనే ఆలోచనతో తెలుగు పాఠశాలలు పెట్టుకున్నారు. ప్రస్తుతం అక్కడి పాఠశాలల్లో తప్పనిసరిగా స్థానిక భాష నేర్చుకోవాలన్న ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో తెలుగు ప్రాముఖ్యం కొంత తగ్గింది. లలితకళలకు విద్యార్థి జీవితాన్ని అనుసంధానిస్తూ.. లోకజ్ఞానాన్ని అందించేలా సాంకేతిక విద్య పాఠ్య ప్రణాళిక రూపొందించుకోవాలి' అని సూచించారు. కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

వసుంధర

vasundhara@eenadu.in

అలా 'పుంజు'కుంది వ్యాపారం!

'మగవాళ్లతో పోటీ అవసరమా..?' 'నువ్వు చేయలేవు.. నష్టాలు వస్తాయి'... 'అసలు నీకేం తెలుసని?'... వ్యాపారం చేస్తాననగానే ప్రతి ఒక్కరూ చెప్పిన మాటలే ఇవి. అయినా... అడుగుపెట్టారు యడ్లపల్లి రత్నకుమారి. రాణిస్తుండటమే కాదు... మరికొందరికి ఉపాధినీ చూపిస్తున్నారు. ఇంతకీ తన వ్యాపారమేంటో... ఆమె మాటల్లోనే..!

నేను పదో తరగతి మాత్రమే చదివా. మాది పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం పరిధి రుస్తుంబాద. పెళ్లైన కొత్తలో మావారు రాజేశ్ రకరకాల నాటు కోళ్లు పెంచేవారు. వాటికే ఎక్కువ సమయం కేటాయించేవారు. మొదట్లో కోపం వచ్చినా... క్రమంగా నేనూ ఆయనతో కోళ్ల షెడ్లకు వెళ్లడం ప్రారంభించా. నాకూ వీటి పెంపకంపై ఆసక్తి పెరిగింది. మొదట్లో 'కోళ్లు పెంచడం ఏముంది? మేత వేసి.. నీళ్లు పెడితే చాల'నుకునేదాన్ని. అందులోకి దిగిన తర్వాతే తెలిసింది కష్టమెంతో! కోళ్ల జాతులు, వాటి పెంపక విధానాలు, తెలుగు జాతుల ప్రత్యేకతలు, వాటిని పెంచే శాస్త్రాలు... ఇలా ఎన్నో ఉంటాయని తెలిసి నేర్చుకోవడం ప్రారంభించా. ఇంతలో వ్యాపారంలో నష్టాలు రావడంతో పెంపకం ఆపేద్దామన్నారు మావారు. అందరూ అదే మంచి నిర్ణయమన్నా నాకు మాత్రం నచ్చలేదు. అందుకే నేనే వ్యాపారాన్ని నిర్వహిస్తా, లాభాల్లోకి తీసుకొస్తానని చెప్పా. అందరూ నవ్వారు. 'మగవాళ్లే చేయలేక నష్టపోతున్నారు. నీలాగే ఎంతోమంది ప్రయత్నించి తర్వాత వ్యాపారాన్ని మూసేసి వేరే పనులు చేసుకుంటున్నారు. నీ వల్ల ఏమవుతుంది' అని ఇంట్లో వాళ్లూ వద్దన్నారు. నేను మాత్రం ఒక్క అవకాశమిస్తే నిరూపించుకుంటా అన్నా. మావారు నన్ను ప్రోత్సహించారు.

ఇతర రాష్ట్రాల నుంచీ...

ముందు వ్యాపారంలో రాణిస్తున్న కొందరిని సంప్రదించా. సాధారణంగా ఎవరూ కోళ్ల పెంపక రహస్యాలను చెప్పరు. నాకు దీనిపై ఉన్న అంకితభావాన్ని చూసి, వాళ్లు మార్గనిర్దేశం చేశారు. తక్కువ ధరకే సీడ్ కోళ్లు ఇచ్చారు. తర్వాత మా పొరపాట్లు, ఏం చేస్తే లాభాలొస్తాయనే విషయాలపై దృష్టిసారించా. మన ఉత్పత్తి ఎంత నాణ్యమైనదైనా వినియోగదారులకు తెలియకపోతే వ్యర్థమనే విషయాన్ని గ్రహించా. తెలిసేలా ఏం చేయాలా అని ఆలోచించినప్పుడు ఓ ఫ్రెండ్ సోషల్ మీడియా గురించి చెప్పారు. షెడ్లు శుభ్రం చేయడం, కోళ్లకు ప్రొటీన్ ఆహారం పెట్టడం, స్నానం చేయించడం, వాటికి ఆరోగ్య పరీక్షలు చేయించడం... వంటివన్నీ వీడియోలు తీసి 'రత్న ఫామ్స్' పేరుతో ఇన్‌స్టాలో పోస్ట్ చేసేదాన్ని. వాటిని చూసి తెలుగు రాష్ట్రాలే కాదు... ఇతర రాష్ట్రాల నుంచీ వచ్చి కోళ్లు తీసుకెళ్లడం మొదలుపెట్టారు. అలా వ్యాపారం క్రమంగా పెరిగి, విస్తరించింది.

ఒక్కో పుంజును జాతి, రకం, వయసు, రంగు ఆధారంగా విక్రయిస్తుంటా. వీటిని కోడి పందేల కోసం ఎక్కువగా తీసుకెళ్తుంటారు. రూ.లక్ష పలికేవీ ఉంటాయి. ఫలదీకరణ గుడ్లను ఒక్కొక్కటి రూ.300 నుంచి అమ్ముతున్నాం. కోళ్లను పెంచాలనుకునేవారు వీటిని తీసుకెళ్తుంటారు. తెలుగు కోళ్ల జాతుల్లో పచ్చకాకి, సేతువా, నెమలి, కాకిడేగ, గట్టికాకులు, కోడికాకి, అబ్రాసు, పింగళ వంటివెన్నో జాతులు మా వద్ద ఉన్నాయి. మొత్తంగా ఏడాదికి రూ.20లక్షల వరకూ సంపాదిస్తున్నా. పలువురికి ఉపాధినీ కల్పిస్తున్నా. ఇది ఒక్క రాత్రి, నెలలో సాధ్యమవ్వలేదు. మా అయిదేళ్ల కష్టం. ఈ రంగంలో మహిళలు అరుదు. నేను అందరికీ స్ఫూర్తిగా నిలిచి... మహిళలూ కోళ్ల పెంపకంలో ఆర్థికాభివృద్ధి సాధించేలా చేయడమే నా లక్ష్యం. దేశీ కోళ్ల పెంపకం చాలా పెద్ద శాస్త్రం. ఎన్నో సంవత్సరాలు అధ్యయనం చేశా. నేను నేర్చుకున్న విషయాలను నలుగురికీ నేర్పిస్తున్నా. అందుకు సంతోషంగా ఉంది.

– దుర్గారావు కుతాడ, తాడేపల్లిగూడెం

బేబీమూన్‌కి వెళుతున్నారా?

కొత్త జంట పెళ్లయ్యాక హనీమూన్‌కి వెళ్లడం అందరికీ తెలిసిందే. పెళ్లి పనుల్లో సాయం చేసిన స్నేహితులతో కలిసి సరదాగా గడిపేందుకు పెళ్లయ్యాక బడ్డీమూన్‌కీ వెళుతున్నారిప్పుడు. అలాంటి మరో ట్రిప్ బేబీమూన్. హీరోయిన్ సమంత కారణంగా ఇప్పుడిది మళ్లీ ట్రెండ్ అవుతోంది.

ఇద్దరు వ్యక్తులు... పెళ్లితో ఒకటవుతారు. అప్పటికే కాస్త పరిచయం ఉన్నప్పటికీ పెళ్లి తరవాత ఏర్పడే బంధంలోనే ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకుంటారు. తమదైన ప్రపంచాన్ని నిర్మించుకుంటారు.

ఈలోగా ప్రెగ్నెన్సీ. ఓపక్క తల్లిదండ్రులు కాబోతున్నామన్న ఆనందం, మరోపక్క... కొత్త బాధ్యతలు... జీవితం ఒక్కసారిగా మారిపోతుంది. నిద్ర లేని రాత్రులు గడపాల్సి ఉంటుంది. వీటికి మానసికంగా సిద్ధపడాలంటే ముందు ఇద్దరిమధ్యా చక్కని అవగాహన ఉండాలి. బంధం మరింత దృఢపడాలి. ముఖ్యంగా ప్రెగ్నెన్సీతో అమ్మాయిల్లో శారీరక, మానసిక మార్పులెన్నో... హార్మోన్ల అసమతౌల్యతలతో ఒత్తిడి, భయాందోళనలకు లోనవుతారు. అది అర్థంగాక అబ్బాయిలూ గందరగోళానికి లోనవుతారు. అపోహలు, అపార్థాలు... ఇవన్నీ లేకుండా ఉండేందుకు... ఈతరం ఎంచుకుంటున్నదే బేబీమూన్. వీళ్లనే బేబీమూనర్లు అనీ అంటున్నారు. ఎక్కువగా 14-28 వారాల మధ్యలో ప్లాన్ చేసుకుంటున్నారు. ఇందుకోసం చాలామంది రిసార్టులకీ స్పాలకీ పచ్చని పరిసరాల్లోకీ వెళుతున్నారు. మనదగ్గర బేబీమూన్‌కోసం ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌లోని అరకులోయ, తెలంగాణలో అనంతగిరిహిల్స్, కేరళంలోని కుమరకోమ్ బ్యాక్‌వాటర్స్, తమిళనాడులోని ఊటీ, కర్ణాటకలోని కూర్గ్, దక్షిణ గోవా బీచ్‌లూ... వంటివాటిని ఎంపికచేసుకుంటున్నారు.

ప్రణాళిక ఎలా?

- ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. సరేనంటేనే వెళ్లాలి. వైద్యుల నంబరు దగ్గర పెట్టుకోవడం మర్చిపోవద్దు. వెళ్లే ప్రదేశంలోనూ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ఉన్నాయా అన్నదీ చెక్ చేసుకోవాలి. కొండప్రాంతాలకు వెళితే దగ్గర్లోని స్థానిక హాస్పిటల్స్, ఎన్ఐసీయూ ఉందో లేదో చూసుకోవాలి.
- వికారం ఎక్కువగా ఉండేవాళ్లు వెళ్లకపోవడమే మంచిది. మీ శరీరం చెప్పేదే వినండి. దానిగురించి మీకే బాగా తెలుసు. అంతా బాగుంటేనే వెళ్లండి. ఒకళ్లని చూసి మీరు ప్లాన్ చేసుకోవద్దు. ఎవరికి వారే ప్రత్యేకం. అందరి ఆరోగ్యం ఒకేలా ఉండదు.
- సాధ్యమైనంతవరకూ మరీ దూరప్రాంతాలొద్దు. కాదూ వెళ్లాలీ అనుకుంటే... హడావుడి, గందరగోళం నెలకొన్న కిక్కిరిసిన నగరాల్లో కాకుండా ప్రశాంత ప్రదేశాలనే ఎంచుకోవాలి. వెళ్లేటప్పుడు అక్కడి నీరు, ఆహారం విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి.
- ఈ సమయంలో ఫ్యాషన్‌కన్నా సౌకర్యమే ముఖ్యం. వదులుగా సౌలభ్యంగా ఉండే దుస్తుల్నే పెట్టుకోండి. దిండు, విటమిన్ ట్యాబ్లెట్లు మర్చిపోవద్దు. ఆహారంలో కొత్త పదార్థాలను ప్రయత్నించకపోవడమే మేలు. మీ శరీరానికి సరిపడేవీ, ప్రొటీన్ స్నాక్స్.. చాలావరకూ ఇంటినుంచి తీసుకెళ్లడమే ఉత్తమం!
- మార్చుకోగలిగే లేదా రద్దు చేసుకునే సౌలభ్యం ఉన్న టిక్కెట్లు బుక్ చేసుకోండి. విమానంలో, రైల్లో ప్రయాణిస్తుంటే మధ్యలో లేచి నడవాలి. నీళ్లు తాగాలి.
- దూరం వెళ్లలేనివాళ్లు వారాంతాల్లో దగ్గర్లో వెల్‌నెస్ రిట్రీట్‌లకీ వెళ్లొచ్చు. ప్రసవం తేలికగా అయ్యే మసాజ్‌లు చేయించుకోవడం, ప్రకృతిలో చిన్నగా నడవడం, ధ్యానం చేయడం... వంటి వాటివల్ల ప్రెగ్నెన్సీ సమయంలో హార్మోన్ల మార్పులతో వచ్చే ఒత్తిడి, ఆందోళనలు తగ్గుతాయి.

తగు జాగ్రత్తలు తీసుకుంటూ మిమ్మల్ని మీరు తెలుసుకుంటూ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ విహరించినప్పుడే... మీ బేబీమూన్ ఓ అందమైన జ్ఞాపకంగా మిగిలిపోతుంది.

లాభాలేంటి?

కొన్ని రోజులపాటు ప్రశాంత వాతావరణంలో గడపడంవల్ల కాబోయే తల్లిదండ్రుల్లో ఒత్తిడి తగ్గుతుంది. ఒకరి గురించి ఒకరు పట్టించుకునేందుకూ రాబోయే బిడ్డ గురించి ఆలోచనలు పంచుకునేందుకూ భావోద్వేగపరంగా దగ్గరయ్యేందుకూ దోహదపడుతుంది. కొందరైతే తామిద్దరే కాకుండా కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులతోనూ ఆనందంగా గడిపేందుకు.. దీన్ని ప్లాన్ చేసుకుంటున్నారు. దాంతో వాళ్ల మధ్య బంధాలు మరింత బలపడటమే కాదు, బిడ్డ పుట్టాక కుటుంబీకులు దంపతులకు అండగా నిలబడేందుకూ ఈ ట్రిప్‌లు దోహదపడుతున్నాయి. బిడ్డ బాధ్యతల్ని పంచుకోవడం, పోస్ట్‌పార్టమ్ సపోర్ట్, ఆర్థిక విషయాలు... వంటివన్నీ చర్చించుకునేందుకు ఈ రకమైన విరామం మంచిదే.

అయితే దీనికోసం వేరే ప్రాంతాలకే వెళ్లనక్కర్లేదు. దంపతులిద్దరూ తమకోసం సమయం కేటాయించుకుని మానసికంగా దగ్గరవ్వడమే బేబీమూన్‌కి సరైన అర్థం!

– అర్చనాకృష్ణ సైకాలజిస్ట్

ఇదేం తలనొప్పి?

'అబ్బబ్బ అసలే తలనొప్పిగా ఉంటే...' పిల్లలు అల్లరి చేస్తున్నా, శ్రీవారు మాటిమాటికీ పనులతో విసిగించినా చెప్పే మాటే! పైగా తరచూ అంటుంటాం కూడా. అలాగని ఊరికే అనం. నిజంగానే పదే పదే పలకరిస్తూ ఉంటుంది. కేవలం మాత్రలు వేసుకుని ఊరుకుంటున్నారేమో! వీటినీ చెక్ చేసుకోవాలి.

'పనుల్లో పడితే నీళ్లే గుర్తుండవు' చాలామంది ఆడవాళ్లు చెప్పే మాటే! కానీ ఈ నిర్లక్ష్యం ప్రభావం పడేది మెదడు మీదేనట. అది కొనసాగి కొంతసేపయ్యాక తలనొప్పిగా కనిపిస్తుంది. ఏడు గంటల కనీస నిద్ర చాలు... అనుకుంటున్నారేమో! ఒకరోజు పదింటికి, మరోరోజు అర్ధరాత్రి దాటాక... ఇలా రోజుకో రకంగా పడుకున్నారనుకోండి. వేళలు పాటించకపోయినా ఇది పలకరించేస్తుందట. కాబట్టి, మెదడుని గజిబిజి చేయకండి. లేదంటే ఇలా ఇబ్బంది పెడుతుందట.

ఎలా కూర్చుంటున్నారు? సిస్టమ్, మొబైల్‌లోకి చూస్తున్నప్పుడు తెలియకుండానే తలను ముందుకు వంచి ఉంచుతాం. ఆ ప్రభావం పుర్రె ఎముకల మీద పడుతుందట. ఇక స్క్రీన్ చూస్తే కళ్లు ఆర్పనే ఆర్పం. ఈ ప్రభావమూ జతై తలనొప్పికి దారితీస్తుంది. ఉపవాసాలు, పనిలో పడి మర్చిపోవడం... మనల్ని తిండికి దూరం చేసే కారణాలెన్నని? ఇలా గంటలకొద్దీ తినకుండా ఉంటే గ్లూకోజ్ స్థాయులు తగ్గుతాయి. అదీ ఇలా బయటపడుతుందట. ఇవి చాలవన్నట్లు ఒత్తిడి తోడు. అది దరిచేరితే తెలియకుండానే దవడలు బిగించి ఉంచుతామట, భుజాలూ పైకి లేస్తాయట. ఆ కండరాలన్నీ పట్టినట్లయ్యీ తలనొప్పికి దారితీస్తాయట. కాబట్టి, ట్యాబ్లెట్లు మింగుతూ వెళ్లకండి. కారణాన్ని గమనించుకోండి. దానికి తగ్గట్టుగా జీవనశైలిలో మార్పులు చేసుకోండి. అలాగని తీవ్రంగా వస్తుంటే వదిలేసేరు. అప్పుడు మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాల్సిందే.

సున్నిత చర్మంతో సమస్య!

నా చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. కాస్మెటిక్స్, సబ్బులు వాడితే చర్మంపై దద్దుర్లు, దురద వస్తున్నాయి. ఇది ఏదైనా సమస్యా? నేనెలాంటి ఉత్పత్తులు ఉపయోగిస్తే మేలు? – ఓ సోదరి

డియర్ వసుంధర

- సూరపనేని పద్మావతి, డెర్మటాలజిస్ట్

ఈ పరిస్థితికి రెండు రకాల కారణాలు ఉండొచ్చు. వాటిల్లో ఒకటి... స్వతహాగానే మీ చర్మం ఎక్కువ సున్నితంగా ఉండి క్రీములు, రసాయనాలు వంటివి పడకపోయి ఉండొచ్చు. లేదా రెండో దాని ప్రకారం మీరు ఇప్పటికే హార్ష్ కెమికల్స్... అంటే బ్లీచ్‌లు, అదనపు ఎక్స్‌ఫోలియేషన్స్ (ఏహెచ్ఏ, బీహెచ్ఏ, రెటినాల్స్) ఎక్కువ వాడటం వల్ల స్కిన్ బ్యారియర్ దెబ్బతిని ఇలా జరిగి ఉండొచ్చు. ముందు మీకు దేనివల్ల ఇబ్బంది ఎదురవుతోందో గమనించుకుని దాన్ని ఆపడం ముఖ్యం. కఠిన రసాయనాలున్న ఫేస్‌వాష్‌లు, స్క్రబ్‌లు, ఎక్స్‌ఫోలియంట్స్ వాడకూడదు. గాఢత తక్కువ ఉండే క్లెన్సర్లతోనే ముఖం కడుక్కోవాలి. ఇక, బ్యారియర్ రిపేర్ క్రీమ్స్, వీటిలో ముఖ్యంగా సెరామైడ్స్, స్క్వాలేన్, హైలురోనిక్ యాసిడ్ ఉండే వాటిని క్రమం తప్పకుండా రోజుకు మూడు, నాలుగుసార్లు సమస్యకు పరిష్కారం దొరికేవరకూ వాడాలి. అలానే సూథింగ్ ఏజెంట్స్.. సికాల్ఫేట్ గానీ, కామమైల్ వంటివి వాడుతుంటే మీ చర్మం శాంతపడి సున్నితత్వం కొంతవరకూ తగ్గుతుంది. మీరు క్రమం తప్పకుండా సన్‌స్క్రీన్ అదీ రసాయనాలు లేని, ఫిజికల్ బ్లాకర్స్ ఏజెంట్స్ ఉన్నవి వాడితే మంచిది. అట్లాగే రాత్రిపూట ఈ రెటినాల్స్, ఏహెచ్ఏ, బీహెచ్ఏలకు దూరంగా ఉండాలి. ఏ క్రీమ్ వాడినా ముందు ప్యాచ్ టెస్ట్ చేసుకుని మీకు నప్పుతుందో లేదో చూసుకుని క్రమంగా పెంచుకోవాలి. అలానే దేనివల్ల మీకు అలర్జీ, సెన్సిటివిటీ వస్తోందో పరీక్ష చేయించుకుని దాని ప్రకారంగా ఆ పదార్థాలు ఉన్న క్రీమ్స్ వాడటం మానేస్తే ఫలితం ఉంటుంది.

మీకు తెలుసా?

రోష్నీ శర్మ... 2014లో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ ఒంటరిగా మోటార్‌బైక్‌పై ప్రయాణించిన మొదటి మహిళ. పదకొండు రాష్ట్రాల గుండా సాగిన ఆమె ప్రయాణం... మహిళలు ధైర్యంగా, స్వేచ్ఛగా ప్రయాణించగలరన్న విషయాన్ని లోకానికి చాటింది.

పాత దుపట్టాలతో రిబ్బను పువ్వులు!

ఎంతో ఇష్టంగా కొన్న కుర్తీలు-ప్యాంట్లు పాతవైపోతాయి కానీ, వాటికి జతగా వచ్చిన దుపట్టాలు మాత్రం వన్నె తగ్గవు. దాంతో ఆ చున్నీలను పారేయ బుద్ధికాదు... అలాంటప్పుడు ఇలా చేసి చూడండి.

- అందమైన ఎంబ్రాయిడరీ, డిజైనర్ బోర్డర్లు, మిర్రర్ వర్క్, ప్రింటెడ్ చున్నీలను తీసి పక్కనపెట్టండి. ముఖ్యంగా వాటిల్లో హెవీ వర్క్ దుపట్టాలతో స్టైలిష్ జాకెట్లు, షర్ట్ స్టైల్ బ్లౌజులు లేదా ఇండో-వెస్టర్న్ క్రాప్ టాప్స్ కుట్టించుకోవచ్చు.
- వీటిని దుస్తుల కోసమే కాదు... ఇంటి అవసరాలకూ వాడొచ్చు. వాటి డిజైన్‌ను బట్టి అందమైన కుషన్ కవర్లు, డైనింగ్ టేబుల్ రన్నర్లు, విండో కర్టెన్లు, మిక్సీ గ్రైండర్ కవర్లూ వంటివి కుట్టుకోవచ్చు.
- పూల డిజైన్లు ఉన్న బోర్డర్లతో ప్రత్యేకమైన ఫొటో ఫ్రేమ్‌లను కూడా తయారు చేసుకోవచ్చు.
- నెట్ లేదా షిఫాన్ రకపు చున్నీలతో ట్రెండీ హెడ్‌బ్యాండ్‌లు, రిబ్బన్ ఫ్లవర్స్... వంటివి సులభంగా తయారు చేసుకోవచ్చు.

దీనివల్ల అదనపు ఖర్చు తగ్గడమే కాకుండా పర్యావరణానికి మేలు చేసినట్లు అవుతుంది అలాగే మన సృజనాత్మకతకు పదును పెట్టినట్లు ఉంటుంది.

బంగారం - వెండి

29న ముగింపు

	బంగారం (24క్యా)(10గ్రా)	ఆర్నమెంట్ (22క్యా)(10గ్రా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,61,410	1,45,500	2,44,050
విజయవాడ	1,56,635	1,45,050	2,44,000
ప్రొద్దుటూరు	1,51,200	1,39,100	2,38,000
రాజమహేంద్రవరం	1,58,240	1,45,050	2,60,000
విశాఖపట్నం	1,58,000	1,45,000	2,45,000
తమిళనాడు	-----	1,45,050	2,60,000

తీరానికి రక్షణ కవచంలా..!

తుపాను తీరాన్ని తాకినప్పుడు ఆ బీభత్సం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎలా ఉంటుందో తెలిసిందే. అయితే ఒడిశా తీరప్రాంతంలో గ్రామాలు మాత్రం ఆ బీభత్సాన్ని ఎదుర్కొనేందుకు శాయశక్తులా కృషిచేస్తున్నాయి. మహిళలు లాఠీలు పట్టుకుని అడవిని కాపలా కాస్తూ తీరానికి రక్షణ కవచంగా మారారు అక్కడి మహిళలు.

ఒడిశాలోని దేవి నది ముఖ ద్వారానికి దగ్గరగా ఉండే సనా ఝూడలింగ్, గుండల్బా వంటి గ్రామాల్లో ఉదయాన్నే అద్భుత దృశ్యం కనిపిస్తుంది. వందలమంది మహిళలు గుంపులుగా నడుస్తూ తీరప్రాంతం వెంబడి ఒక చేత్తో విత్తనాలు, మరో చేత్తో మొక్కలు పట్టుకుని నడుస్తారు. మోకాళ్లలోతు బురదను కూడా లెక్కచేయకుండా మొక్కల్ని నాటుతారు. కారణం 1999లో వచ్చిన సూపర్ సైక్లోన్ వాళ్ల జీవితాల్లో ఈ మార్పు తీసుకొచ్చింది. వేలమంది ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో మడ అడవులు ఉన్న గ్రామాలు సురక్షితంగా ఉండటం, అడవులు లేని గ్రామాలు వరదలో కొట్టుకుపోవడం గమనించారు అక్కడి మహిళలు. ఆరోజే వాళ్లంతా ఒక నిర్ణయానికి వచ్చారట...తమ ఇళ్లనూ, పిల్లల్నీ కాపాడుకోవాలన్నా... భవిష్యత్తు తరాలకు ఎలాంటి ఆపదలు రాకూడదన్నా... ముందు అడవుల్ని కాపాడుకోవాలని. దాంతో తీరప్రాంతం మొత్తం మొక్కలు నాటడం మొదలుపెట్టారు. అలా ఇప్పటి వరకు తీరం వెంబడి 45వేలకు పైగా మొక్కల్ని నాటి అడవిగా మార్చి హరిత విప్లవాన్ని తీసుకొచ్చారు. అంతటితో సరిపెట్టుకోలేదీ మహిళలు. వాటి బాగోగులు చూసుకుంటూనే పెరిగిన మొక్కల్నీ, అడవినీ స్మగ్లర్ల నుంచి కాపాడుకుంటున్నారు. దీనికోసం 'గ్రీన్ మిషన్' అనే కార్యక్రమాన్ని కూడా ఏర్పాటుచేసుకున్నారు. దాదాపు 75 మంది మహిళలు కొన్ని గ్రూపులుగా విడిపోయి కర్రలు పట్టుకుని తీరం చుట్టూ పెట్రోలింగ్ చేస్తారు. వంట చెరకు కోసం చెట్లను నరికే వాళ్లు, స్మగ్లర్ల నుంచి ప్రాణాలకు తెగించి మరీ రాత్రింబవళ్లు అడవిని కాపాడుతున్నారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే... ఇలా పహారా కాసే మహిళల్లో చాలామందికి ఇక్కడ సొంత భూముల్లేవు. వాళ్లు మొక్కలు నాటుతూ కాపాడుతున్న ఆ భూమి ప్రభుత్వానిదే. అయినా 'ఈ భూమి మాది కాకపోవచ్చు. కానీ ప్రకృతి మాది. గ్రామం మాది. తుపానుల సమయంలో అధికారులు హెచ్చరికలు జారీ చేయగానే ఎక్కడవక్కడే వదిలేసి మమ్మల్ని మేము కాపాడుకోవడానికి గుడో, బడో వెతుక్కోవాలి. ఒక్కోసారి నడుము లోతు నీటిలో పదేసి రోజులు ఉండాల్సి వస్తుంది. పంటలు మొత్తం నాశనమవుతాయి. మాతో పాటు దాదాపు ఎనభై గ్రామాల ప్రజలు వరదలో స్తంభించిపోతారు. ఆహారం దొరకదు. ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూడాల్సిందే. ఇలా అయితే భవిష్యత్తు తరాలు ఇంకా కష్టపడాలి. తీరం పచ్చగా ఉంటే మా ఇళ్లు, పిల్లల జీవితాలు పచ్చగా ఉంటాయి. అందుకే ప్రకృతి వైపరీత్యాల నుంచి తీరాన్ని కాపాడుకోవాలనే ఈ కార్యక్రమానికి పూనుకున్నాం. రాబోయే తుపానుల నుంచి మా గ్రామాలు నీటమునగకుండా ఇవి అడ్డుకుంటాయి. పర్యావరణ వేత్త అయిన సౌమ్య రంజన్ బిస్వాల్ 'విమెన్ ఫర్ మాంగ్రూవ్స్' ఉద్యమాన్ని మొదలుపెట్టి తమవంతు సహకారం అందించారు. అయితే మడ అడవులను కాపాడుతున్నందుకు ఒడిశా పర్యావరణ సంరక్షణ అభియాన్ నెలకు వెయ్యి రూపాయులు గౌరవ వేతనం ఇస్తుంది' అని చెబుతున్నారీ మహిళలు.

ఆటతోనే నేర్చుకుంటారు!

కిడ్స్ కార్నర్

పిల్లల్ని ఫోను, టీవీలకు దూరంగా ఉంచి చదువు చెప్పాలంటే కష్టమే కదా! అందులోనూ ప్లే స్కూల్ లేదా, ఇప్పుడే అక్షరాలు నేర్చుకునే పిల్లలకైతే మరీనూ. అదే ఈ ఫన్ అండ్ లర్నింగ్ టూల్స్‌తో ఆడిస్తూ చదువు చెబితే భలేగా గుర్తుంచుకుంటారు. డిజిటల్ స్క్రీన్‌కు దూరంగానూ ఉంటారు.

చక్కగా గుర్తుపట్టేస్తారు!



వేర్వేరు ఆకారాలను, గుర్తులను ఒకదానితో ఒకటి పోల్చడం వల్ల పిల్లల్లో లాజికల్ థింకింగ్ పెరుగుతుంది. అందుకే లెక్కలు చెప్పే ముందు సింబల్స్‌ని గుర్తించడం నేర్పిస్తారు. కొందరికి ఇవి గుర్తుపెట్టుకోవడం కష్టమే. అలాంటి వాళ్లకు ఈ 'మ్యాచింగ్ షేప్ బోర్డు' ఇస్తే సరి. ఈ బోర్డులో ఉండే ఆకారాలను చూస్తూ సింబల్స్‌ని కరెక్ట్ ప్లేస్‌లో పెట్టాలి. ఇలా చేయడం ద్వారా పిల్లలకు వాటిపై అవగాహనా వస్తుంది.

సులువుగా రాసేస్తారు...

స్కూల్‌కి వెళ్లే తొలిరోజుల్లో నేరుగా అక్షరాలు కాకుండా నిలువు, అడ్డ గీతలు, కర్వ్స్ రాయడం నేర్పిస్తారు. అప్పుడే చేతివేళ్లకు గ్రిప్ వచ్చి పెన్సిల్‌ని బాగా పట్టుకోగలుగుతారు. స్కూల్‌లో అయితే టీచర్, తోటి పిల్లలు ఉంటారు కాబట్టి కాసేపైనా రాస్తారు. అదే ఇంట్లో చేయించాలంటే పెద్ద టాస్కే చేయాలి అమ్మలు. కానీ ఈ 'రెయిన్‌బో రైస్'తో రాయించి చూడండి చక్కగా రాసేస్తారు. ఈ బియ్యంపై వేళ్లతో గీతలు, అక్షరాలు గీయడం, రాయడం వల్ల సరదాగా అనిపించి ఎంతసేపు అయినా రాస్తారు. పైగా వాళ్లకు ఇది చదువులా కాకుండా ఆటలా అనిపిస్తుంది. రసాయనరహిత రంగులతో తయారుచేయడం వల్ల చిన్నారికి ఎలాంటి హానీ ఉండదు. అంతేకాదు, వీటితో ఆడుకోవడం వల్ల కంటికీ, చేతికీ సమన్వయం కుదిరి ఏకాగ్రత పెరుగుతుంది.

ఏబీసీడీలు చెబుతుంది...

టీవీ లేదా ఫోన్లో బొమ్మలు, పాటలు వస్తే పిల్లలు కదలకుండా కూర్చుని మరీ చూస్తారు కదా! దీనివల్ల ఒకరకంగా తెలియకుండానే వాళ్లు డిజిటల్ స్క్రీన్‌కి అలవాటు పడిపోతుంటారు కూడా. మీ చిన్నారికి స్క్రీన్ ఫ్రీ వినోదాన్ని అందించాలంటే.. ఎడ్యుకేషనల్ ల్యాప్‌టాప్ ఉండాల్సిందే. పిల్లలు దీని కీబోర్డుపై అక్షరాలు లేదా పదాలు, అంకెలను నొక్కితే మ్యూజిక్‌తో కలిపి చక్కగా వినిపిస్తుంది. ఇవేకాకుండా 20రకాల లర్నింగ్ యాక్టివిటీలను ఇందులో ఇన్‌బిల్ట్ చేయడం వల్ల ఆటలు కూడా ఆడుకోవచ్చు. డిజిటల్ స్క్రీన్‌కు దూరంగానూ ఉంటారు.

(c) eenadu

బిహార్‌లో ఫెయిల్ ఉండదిక!

నైపుణ్య శిక్షణకు అర్హులు'తో భర్తీ

పట్నా: బిహార్‌లో ఇక 10, 12వ తరగతి విద్యార్థులెవరూ ఫెయిల్ కారు. కనీస మార్కులు రాకున్నా ఫెయిల్ అని ఎక్కడా కనిపించదు. కారణం... బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల మార్క్‌షీట్లలో 'ఫెయిల్' అనే పదాన్ని బిహార్ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచే ఎత్తేస్తోంది. ఎవరైనా విద్యార్థి ఉత్తీర్ణులు అవటానికి అవసరమైన కనీస మార్కులు సాధించలేకపోతే...

మెమోలో 'ఫెయిల్' బదులుగా... 'నైపుణ్య శిక్షణకు అర్హులు' అనే పదంతో భర్తీ చేయాలని బిహార్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విద్యార్థులను బిహార్ బోర్డ్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ అండ్ ఎగ్జామినేషన్ (బీబీఓఎస్ఈ) అందించే వృత్తి విద్యాశిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తారు. "పరీక్షల్లో కనీస మార్కులు రానంత మాత్రాన విద్యార్థుల్లో నైపుణ్యం లేనట్లు కాదు. అందుకే ఈ ఏర్పాటు. ఈ మార్పును అమల్లోకి తేవడానికి విద్యాశాఖ నిబంధనలు సవరిస్తుంది" అని బిహార్ విద్యాశాఖ మంత్రి మిథిలేశ్ తివారీ వివరించారు.

తాష్కెంట్‌లో మోదీకి ఆత్మీయ స్వాగతం

తాష్కెంట్: భారత్-ఉజ్బెకిస్థాన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతమవడంతో పాటు దినదినాభివృద్ధి చెందుతున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. నాలుగు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా శనివారం ఆయన దిల్లీ నుంచి బయలుదేరి ఉజ్బెకిస్థాన్ రాజధాని తాష్కెంట్ చేరుకున్నారు. విమానాశ్రయంలో దేశ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ మోదీకి స్వాగతం పలికారు. పెట్టుబడులు, వాణిజ్యం తదితర అంశాల్లో సహకారంపై శని, ఆదివారాల్లో ద్వైపాక్షిక చర్చలు జరుగుతాయి. ఉజ్బెకిస్థాన్‌లోని అధికారిక కార్యక్రమాల అనంతరం మోదీ కిర్గిజిస్థాన్ చేరుకుంటారు. బిష్కెక్ నగరంలో నిర్వహించనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. భారత ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో తాష్కెంట్ నగరం త్రివర్ణ శోభితంగా మారింది. అక్కడి ఓ భవనంపై ప్రదర్శించిన భారత జాతీయ పతాకం ఆకట్టుకుంటోంది.

మోదీతో షవ్కత్ మిర్జియోయెవ్

నీరు రంగు మారుతోంది

- నేపాల్‌కు చైనా వరద హెచ్చరిక

ఇంటర్నెట్ డెస్క్: హిమానీనదం బద్దలై నేపాల్‌లో భారీ వరదలు రాగా.. ఆ విపత్తువల్ల పేరుకుపోయిన పెద్ద రాళ్లు, బురద, మంచు, ఇతర శిథిలాలతో టిబెట్ వైపున ఏర్పడిన సరస్సు పొంగుతోంది. దానిపై చైనా మరోసారి హెచ్చరిక చేసింది. ఏ క్షణాన అయినా అది ఉప్పొంగి, కిందికి దూసుకురావొచ్చని పేర్కొంది. నీటి రంగులో మార్పును అందుకు కారణంగా చెప్పింది. నేపాల్ విదేశాంగశాఖతో ఈ సమాచారాన్ని పంచుకుంది. "విపత్తు తర్వాత ఏర్పడిన సరస్సు రంగు మారుతోంది. ముదురురంగులోకి వస్తోంది. అంటే అది బద్దలయ్యేందుకు అవకాశం ఉంది" అని చైనా అధికారులు వెల్లడించారు. నది, ఇతర వనరుల్లో నీటి రంగు మారడం అనేది వరదలు వచ్చే ముందు ప్రధానంగా కనిపించే సూచన. పర్వత ప్రాంతాలు, నీటి వనరులకు ఎగువ భాగంలో భారీ వర్షాలు కురిసినప్పుడు.. అక్కడి నుంచి కిందికి ప్రవహించే నీటిలో మట్టి, రాళ్లు, ఇసుక, ఆకులు, ఇతర వ్యర్థాలు కొట్టుకొస్తుంటాయి. దాంతో నీటి రంగులో మార్పు వస్తుంటుంది.

సందట్లో సడేమియా!

కాఠ్‌మాండూ: నేపాల్‌లో ఒకవైపు ఆకస్మిక వరదలతో వందల మంది మరణించి, వేల మంది ఆచూకీ గల్లంతయి ఉంటే కొందరు మాత్రం చేతివాటం చూపుతున్నారు. బుధవారం నాటి విపత్తుతో త్రిశూలి నదిలోకి ఓ బ్యాంకు లాకర్ కొట్టుకొచ్చింది. సమీపంలోని వారు దానిని పగులగొట్టి లక్షల నేపాలీ రూపాయలను ఎత్తుకెళ్లారు. అయితే పోలీసులు వెంటనే స్పందించి 29 మందిని అదుపులోకి తీసుకుని 92 లక్షలను రికవరీ చేశారు. ఆ లాకర్ ధాడింగ్ జిల్లాలోని బెల్కుఖోలాకు చెందినది.

కేంద్ర మంత్రుల మధ్య రిజర్వేషన్ల రగడ

జితన్‌రాం మాంఝీ రాజీనామాకు చిరాగ్ పాస్వాన్ డిమాండ్

దిల్లీ: దేశంలోని రిజర్వేషన్ల విధానాన్ని సమీక్షించాలంటూ హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం-సెక్యులర్) చేస్తోన్న డిమాండ్ కేంద్ర మంత్రుల మధ్య వివాదానికి ఆజ్యం పోసింది. ప్రస్తుత రిజర్వేషన్లలో భాగంగానే ఎస్సీ, ఎస్టీలో ఉపకోటా/క్రీమీలేయర్ విధానాన్ని అమలుచేయాలని కేంద్ర మంత్రి జితన్‌రాం మాంఝీ నేతృత్వంలోని హెచ్ఏఎం(సెక్యులర్) కోరుతోంది. ఈ ఉపకోటా డిమాండ్‌ను మరో కేంద్ర మంత్రి, లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాస్వాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఓబీసీల్లో మాదిరిగా దళితుల్లోనూ క్రీమీలేయర్ విధానాన్ని ప్రవేశపెట్టాలంటున్న జితన్‌రాం.. కేంద్ర మంత్రి పదవిని, ఆయన కుమారుడు సంతోష్ కుమార్ బిహార్ రాష్ట్ర మంత్రి పదవిని వీడాలని పాస్వాన్ డిమాండ్ చేస్తుండడంతో వివాదం తీవ్ర రూపం దాల్చే సూచనలు కనిపిస్తున్నాయి. జితన్‌రాం మాంఝీ.. ఎస్సీలలోని బాగా వెనుకబడిన ముషాహర్ దళిత వర్గీయుడు. రిజర్వేషన్ల ప్రయోజనాలు అట్టడుగు వర్గాలకు అందడం లేదని, ఆర్థికంగా, పలుకుబడిపరంగా ముందున్న పాస్వాన్‌లు, రవిదాస్‌లు వాటిని దక్కించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. కులాల ఆధారిత రిజర్వేషన్లను రద్దుచేసి ఆర్థిక ప్రాతిపదికన వాటిని అమలు చేయాలని ఇతర వర్గాలు ఉద్యమిస్తున్న పరిస్థితుల్లో ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాలైన హెచ్ఏఎం(సెక్యులర్), లోక్‌జనశక్తి పార్టీ(రాంవిలాస్) మధ్య ఉపకోటా వివాదం ముదరడం గమనార్హం.

అది ఆత్మకథా..కల్పిత గాథా?

సోనియాగాంధీ పుస్తకం వివాదంపై భాజపా విసుర్లు

ఇంటర్నెట్‌డెస్క్: మోదీ ప్రభుత్వ ఒత్తిడి వల్లే సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకాన్ని భారత్‌లో పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా ప్రచురించడం లేదంటూ కాంగ్రెస్ పార్టీ చేసిన విమర్శలను భాజపా తిప్పికొట్టింది. పుసక్తంలోని అంశాలపై ప్రశ్నలు లేవనెత్తింది. 'ఆ పుస్తకం ఆత్మకథనా లేక కల్పితగాథనా అనేది రచయిత్రి, ప్రచురణకర్త తేల్చుకోవాల్సిన విషయం. ప్రచురించడానికి ముందు పబ్లిషర్ దానిని తప్పక పరిశీలిస్తారు. ఆత్మకథ పేరిట మీరు రాజకీయం చేయాలని చూస్తే.. కచ్చితంగా ప్రశ్నలు వస్తాయి. ఈ పుస్తకం విడుదల విషయంలో కాంగ్రెస్ నేతలు అల్లుతోన్న స్టోరీలు విడ్డూరంగా ఉన్నాయి' అని భాజపా ఎదురుదాడికి దిగింది.

దీర్ఘకాలిక సంపద సృష్టి సూత్రం

'దీర్ఘకాలిక సంపదను కూడబెట్టడంలో ఓ ఆశ్చర్యకరమైన, సాధారణ సూత్రం ఏంటంటే?.. సంపాదించిన మొత్తంలో కొంత భాగాన్ని పొదుపు చేయడం, పెట్టుబడులకు మళ్లించడం.. దీర్ఘకాలం పాటు ఈ పద్ధతిని క్రమం తప్పకుండా పాటించడం.. ఈ సుదీర్ఘ ప్రక్రియను గౌరవిస్తూ దానికి కట్టుబడి ఉండటం'

– లిల్లీ, ఇన్‌ఫ్లుయెన్సర్

మమతపై కోల్‌కతా పోలీసుల ఎఫ్ఐఆర్

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీపై కోల్‌కతా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తృణమూల్ ఛాత్ర పరిషత్ వ్యవస్థాపక దినోత్సవ నిర్వహణకు సంబంధించి కలకత్తా హైకోర్టు విధించిన షరతులను ఉల్లంఘించినందుకు ఆమెపై ఈ చర్య తీసుకున్నట్లు సీనియర్ అధికారి ఒకరు శనివారం తెలియజేశారు. "కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశాం. విచారణలో భాగంగా ఉలంఘనకు కారకులైన అందరి పాత్రపై దర్యాప్తు జరుపుతాం. భారతీయ న్యాయ సంహితలోని వివిధ సెక్షన్ల కింద ఆగస్టు 28న కేసు నమోదు చేశాం" అని అధికారి వివరించారు.

భారతీయ ప్రామాణిక సమయం నోటిఫై

- యూటీసీకి 5.30 గంటలు కలిపితే అదే ఐఎస్‌టీ
- 180 రోజుల తర్వాత నుంచి అమల్లోకి

ఈనాడు, దిల్లీ: భారతీయ ప్రామాణిక సమయాన్ని (ఇండియన్ స్టాండర్డ్ టైం) కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ నోటిఫై చేసింది. లీగల్ మెట్రాలజీ చట్టం-2009లోని సెక్షన్ 52కింద ఉన్న అధికారాలను ఉపయోగించి ఇందుకు సంబంధించిన నిబంధనలను విడుదల చేసింది. కోఆర్డినేటెడ్ యూనివర్సల్ టైం (యూటీసీ)కి 5.30 గంటలను జతచేస్తే వచ్చే సమయాన్ని భారతీయ ప్రామాణిక సమయంగా ప్రకటించింది. అదే అధికారిక సమయం అని, దాన్నే భారత్‌లో వాణిజ్య, న్యాయపరమైన కార్యకలాపాలకోసం ఉపయోగించాలని స్పష్టంచేసింది. సమయాన్ని గంటలు: నిమిషాలు: సెకెండ్ల రూపంలో ప్రదర్శించాలి. లీగల్ మెట్రాలజీ (ఇండియన్ స్టాండర్డ్‌టైం) రూల్స్-2026 పేరుతో జారీచేసిన ఈ నిబంధనలు 180 రోజుల తర్వాతి నుంచి అమల్లోకి వస్తాయి. దీన్ని అన్ని న్యాయ, ప్రభుత్వ, పరిపాలన కార్యకలాపాల్లో ఉపయోగించాలి. వాణిజ్యం, రవాణా, ఆర్థిక లావాదేవీలు, న్యాయపరమైన ఒప్పందాలకు ఈ సమయాన్నే ప్రాతిపదికగా తీసుకోవాలి. రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో భారతీయ ప్రామాణిక సమయాన్ని ప్రదర్శించడం తప్పనిసరి. టెలికం, బ్యాంకింగ్, ఇంధనం, డేటా సెంటర్లలాంటి ముఖ్యమైన రంగాలు తమ వ్యవస్థలను ఐఎస్‌టీతో అనుసంధానించుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం ఇస్రో 'నావిక్'ను, ప్రాంతీయ ప్రామాణిక ప్రయోగశాలల్ని ప్రాతిపదికగా తీసుకోవచ్చు.

ఉల్లంఘిస్తే జరిమానా.. శిక్ష

ఇతర సమయాలను ప్రామాణికంగా తీసుకోవడం ఇక నిషిద్ధం. జాతీయ, ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి రక్షణ, విద్యుత్తు వ్యవస్థలు, టెలికమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఫైనాన్స్, రవాణా, పరిశ్రమలు, డేటా సెంటర్లు- నావిక్ లేదంటే ఇతర అధీకృత వనరులను ఉపయోగించాలి. అన్ని సంస్థలు, వ్యవస్థలు తమ గడియార వ్యవస్థల్ని వీటితో సమీకృతం చేసుకోవాలి. ఆదేశాలను ఉల్లంఘిస్తే లీగల్ మెట్రాలజీ డైరెక్టర్ విచారణ జరిపి జరిమానాలు, శిక్షలు విధిస్తారు.

ఆస్పత్రులు, బ్యాంకులు, నైట్ క్లబ్బులు.. చైనాలో ఎక్కడైనా వివాహం చేసుకోవచ్చు

బీజింగ్: చైనాలో వివాహాలు తగ్గుముఖం పడుతున్నాయి. 2026 సంవత్సర ప్రథమార్ధంలో దేశంలో నమోదైన వివాహాల సంఖ్య అంతకు ముందుతో పోలిస్తే 7.5 శాతం తగ్గిందని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో వివాహాల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం నానా తంటాలు పడుతోంది. ఇందులో భాగంగా వివాహ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిగా సరళీకరించింది. తాజా నిబంధనల ప్రకారం కేవలం పౌర వ్యవహారాల కార్యాలయాలే కాక బ్యాంకులు, ఆస్పత్రులు, విమానాశ్రయాలు, ఆలయాలు, మెట్రో స్టేషన్లు, నైట్ క్లబ్బుల్లో కూడా యువ జంటలు వివాహం చేసుకొని ధ్రువపత్రాలు పొందేందుకు వీలు కలిగింది.

ఖర్గే సభావేదికను 'శుద్ధీకరించిన' వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

రాహుల్‌గాంధీ డిమాండ్

ఈనాడు, దిల్లీ: ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఈనెల 8న కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న ఒక సభావేదికను "శుద్ధీకరించిన" ఘటనకు సంబంధించి పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ భాజపా-ఆరెస్సెస్‌లను తీవ్రంగా విమర్శించారు. ఖర్గే

బహిరంగసభ వేదికను శుద్ధి చేసి అంటరానితనాన్ని ప్రోత్సహించిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసేలా ప్రధాని మోదీ ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. "అక్కడ వేదికను శుద్ధి చేసిన వారంతా ఆరెస్సెస్ వారే. అందువల్ల బాధ్యులందరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ప్రధాని ఉత్తర్వులు ఇవ్వాలి. దేశంలో రెండు భావజాలాల మధ్య పోరాటం సాగుతోంది. ఈ పోరాటంలో అంబేడ్కర్, మహాత్మాగాంధీ, నెహ్రూలు రూపొందించిన రాజ్యాంగం ఒకవైపు, భాజపా-ఆరెస్సెస్‌లు మరోవైపు ఉన్నాయి" అని రాహుల్ పేర్కొన్నారు. కేవలం తన రాజకీయ ప్రయోజనాల కోసం సమాజాన్ని విభజించేలా రాహుల్ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని భాజపా పేర్కొంది. ఖర్గే కార్యక్రమం పూర్తి చేసుకున్న తర్వాత వేదిక అపరిశుభ్రంగా ఉన్న కారణంగానే అక్కడ పూజ నిర్వహించామని భాజపా అధికార ప్రతినిధులు సుధాన్షు త్రివేది, గురు ప్రకాశ్ పశ్వాన్‌లు చెప్పారు.

పూర్తి వివరాలు www.eenadu.net లో..

భారత్‌లో ముస్లింలు ఉండొద్దనుకునేవారు హిందువే కాదు: భాగవత్

న్యూయార్క్: భారత్‌లో ముస్లింలు ఉండకూడదని ఎవరైనా అనుకుంటే వారు అసలు... హిందువే కాదని రాష్ట్రీయ స్వయక్ సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) అధిపతి మోహన్ భాగవత్ అన్నారు. ముస్లింలు లేకుండా 'హిందూ రాజ్య'మనే భావనే లేదని చెప్పారు. న్యూయార్క్‌లో మాడిసన్ స్క్వేర్ గార్డెన్ వద్ద శనివారం నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. 'అమెరికన్ హిందూ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్ (ఏహెడ్) ఆధ్వర్యంలో 'విశ్వ ఐక్యతా వేడుక' పేరుతో దీనిని నిర్వహించారు. మత సామరస్యం గురించి భాగవత్ ఈ సందర్భంగా మాట్లాడారు. "మనమంతా ఒక్కటే. మన మధ్య విభేదాలు ఒక భ్రమ. అన్ని మతాల మార్గాలు ఒకే లక్ష్యానికి తీసుకెళ్తాయని గుర్తించాలి. మనుషుల మధ్య ఎలాంటి తేడా లేదు. విదేశీయుల ఆక్రమణల్లో చాలా కోల్పోయినా మన సంస్కృతి-సంప్రదాయాలు పదిలంగానే ఉన్నాయి. ప్రపంచాన్ని ఒక కుటుంబంగా చూసే గుణాన్ని మరవలేదు. ఏ మతాన్ని అనుసరించినా చివరకు అందరి గమ్యం ఒక్కటే. సత్యం వైపు నడిపించడమే మతం లక్ష్యం. ఆరెస్సెస్ స్వయం సేవకులు అన్నిచోట్లా సేవలందిస్తారు. సేవ చేసేటప్పుడు హిందువులా, ముస్లిములా అని చూడరు" అని భాగవత్ చెప్పారు. అంతకుముందు న్యూయార్క్‌లోని టైమ్స్ స్క్వేర్‌లో మోహన్ భగవత్ చిత్రాన్ని ప్రదర్శించారు.

నేపాల్‌లోని నువాకోట్ జిల్లా దేవీఘాట్‌లో వరద బీభత్సానికి సాక్ష్యంగా నిలిచిన ఓ భవనం

ధాడింగ్ జిల్లాలో ఇళ్ల మధ్య పేరుకుపోయిన బురదను తొలగిస్తున్న స్థానికులు

బార్ కౌన్సిళ్లు ఆత్మవిమర్శ చేసుకోవాలి

- రాజ్యాంగ విలువలకు మార్గదర్శకులు లాయర్లు
- ఎన్ఎల్‌యూ స్నాతకోత్సవంలో జస్టిస్ నాగరత్న

దిల్లీ: పేరుకుపోతున్న కేసులు, పెరిగిపోతున్న వ్యయం వంటివాటిలో న్యాయవ్యవస్థ కూరుకుపోతున్న తరుణంలో తమ పాత్రపై న్యాయవాదులు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి.నాగరత్న అభిప్రాయపడ్డారు. ఆలోచనాధోరణిని మార్చుకుని, న్యాయం అందజేత వ్యవస్థపై న్యాయవాదులు ఒకే గొంతు వినిపించాలని పిలుపునిచ్చారు. దిల్లీలో శనివారం 'జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం' (ఎన్ఎల్‌యూ) 13వ స్నాతకోత్సవంలో ఆమె ప్రసంగించారు. బార్ కౌన్సిల్ తన సభ్యుల గౌరవాన్ని పొందకపోవడం న్యాయవాద వృత్తికి మంచి మంచిది కాదన్నారు. "వృత్తిపరమైన విలువలు, నైతికత, సమర్థతలను కాపాడటంలో తమ ప్రాధాన్యం, పాత్ర ఏమిటనేది బార్ కౌన్సిళ్లు ఆత్మపరీక్ష చేసుకోవాలి. రాజ్యాంగ విలువలకు మార్గదర్శకులు న్యాయవాదులు. ప్రజాస్వామ్యాలకు వారు భద్రత కవచాలు. బార్‌లో ఎలాంటి వైఫల్యాలు, పొరపాట్లు జరిగినా అది మన రాజకీయ, ప్రజా జీవితాలపై ఎంతో ప్రభావం చూపిస్తుంది. క్లయింట్ల కోసం పనిచేయడాన్ని ప్రజా సేవగా భావించాలి. బార్ స్వతంత్రత అనేది న్యాయవాదుల వ్యక్తిగత లబ్ధికి ఇచ్చిన హక్కు కాదు. కక్షిదారులకు ఉపయోగపడటం, ప్రజాస్వామ్య పరిరక్షణ, న్యాయస్థానాల ఘనతను కాపాడటం వంటివాటిలో తమ పాత్ర ఎంత అనేది బార్ ఆలోచించాలి" అని ఆమె చెప్పారు.

ఏఐతో తీర్పులు అసాధ్యం

న్యాయమూర్తులు ఇచ్చే తీర్పుల్ని కృత్రిమ మేధ (ఏఐ)తో ఇవ్వడం అసాధ్యమని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. కొన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడానికి చట్టంపై అవగాహన మాత్రమే సరిపోదని చెప్పారు. ప్రజల్ని అర్థం చేసుకోవడం వంటివి దీనికి అవసరమవుతాయన్నారు. ఏఐని ఉపయోగించి వెలువరిస్తున్న తప్పుడు తీర్పుల వలలో పడవద్దని న్యాయవాదులకు సూచించారు.

సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సహకరించి.. వరదల్లో కొట్టుకుపోయి!

ఇంటర్నెట్ డెస్క్: నేపాల్-టిబెట్ సరిహద్దులో బుధవారం సంభవించిన మెరుపు వరదల నుంచి పలువురిని రక్షించిన ఓ పోలీసు.. చివరికి ఆ వరదల్లోనే కొట్టుకుపోయిన విషాద ఘటన ఇది.. వరద బీభత్సం సమయంలో టిబెట్‌లోని గైరాంగ్ పోర్టువద్ద సహాయక చర్యల్లో చైనా బోర్డర్ పోలీసు హువాంగ్ పెంగ్ పాల్గొన్నారు. అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు పలువురికి సహకరించాడు. ఆ తర్వాత అదే జల ప్రళయంలో కొట్టుకుపోయారు. గైరాంగ్ పోర్టు వద్ద వరద దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వీడియో ఆధారంగా అతడిని గైరాంగ్ పోర్టులో విధులు నిర్వహిస్తున్న చైనా ఇమిగ్రేషన్ పోలీసు అధికారి హువాంగ్‌గా గుర్తించారు.

టీషర్ట్ ఊపి.. గాల్లో ఉండగా హెలికాప్టర్‌లోకి ఎక్కి!

- బాలుడి వీడియో వైరల్

ఇంటర్నెట్ డెస్క్: నేపాల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆకస్మిక వరదలకు గురైన ఇంట్లో ఒక బాలుడు సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. అదే సమయంలో హెలికాప్టర్ శబ్దం విన్న అతడు వెంటనే భవనంపైకి చేరాడు. ఒంటిపై ఉన్న టీషర్ట్ తీసి గాల్లోకి అటూఇటూ ఊపి.. హెలికాప్టర్ సిబ్బంది దృష్టిలో పడ్డాడు. దీంతో వెంటనే అది ఆ భవనం సమీపంలోకి వచ్చింది. అయితే.. దిగడానికి తగిన ప్రదేశం లేకపోవడంతో.. గాల్లోనే చక్కర్లు కొడుతూ బాలుడికి అతి దగ్గరగా వచ్చింది. సిబ్బంది సూచనలతో ల్యాండింగ్ స్కిడ్ పట్టుకుని బాలుడు హెలికాప్టర్‌లోకి ఎక్కేశాడు. సమీపంలో ఉన్నవారు దీనిని వీడియో తీసినట్లు తెలుస్తోంది. అది సోషల్ మీడియాలో వైరలవుతోంది.

చెట్టెక్కి ప్రాణాలు కాపాడుకున్న 8 ఏళ్ల బాలుడు

ఇంటర్నెట్ డెస్క్: ఎనిమిదేళ్ల బాలుడు చెట్టెక్కి వరదల నుంచి తప్పించుకుని సురక్షితంగా బయటపడ్డాడు. రెండు రోజుల తర్వాత తన తల్లిని తిరిగి కలుసుకోగలిగాడు. నేపాల్‌కు చెందిన జోయల్ ఘలే, అతడి సోదరుడు బుధవారం పాఠశాలకు వెళ్లారు. ధాడింగ్ జిల్లాల్లో వరదల ధాటికి పలు స్కూళ్లు కొట్టుకుపోయాయి. స్థానికంగా ఉన్న ఓ చెట్టును పట్టుకుని జోయల్ ఘలే ప్రాణాలు కాపాడుకున్నాడు. ఒళ్లంతా గాయాలతో రోజంతా చెట్టుపైనే ఉండి సహాయం కోసం ఎదురు చూశాడు. అతడిని రక్షించిన సహాయక బృందాలు వైద్యం కోసం ఆసుపత్రిలో చేర్చాయి. తన ఇద్దరు కుమారుల కోసం అనేక శిబిరాల్లో వెతికినా ఎక్కడా వారి ఆచూకీ దొరక్కపోవడంతో ఆశలు వదులుకున్నానని బాలుడి తల్లి మాయా తమాంగ్ పేర్కొన్నారు. తన కుమారుడు బతికే ఉన్నట్లు అధికారుల నుంచి సమాచారం అందడంతో నమ్మలేకపోయానన్నారు. అనంతరం మరో కుమారుడినీ స్థానిక అధికారులు రక్షించినట్లు తమకు సమాచారం అందిందని సంతోషం వ్యక్తం చేశారు.

గల్వాన్‌లో భారత్‌పైకి సైన్యాన్ని నడిపిన మాజీ జనరల్‌కు చైనా ఉద్వాసన

బీజింగ్: చైనా అధినేత షి జిన్‌పింగ్ తమ దేశ సైనిక రాజకీయ వ్యవస్థలో ప్రక్షాళన చేపట్టి 101 మంది సీనియర్ అధికారులను కీలక రాజకీయ పదవుల నుంచి తొలగించారు. ఇలా తొలగించిన వారిలో 2017లో జరిగిన డోక్లామ్ ఘటనకు, 2020లో గల్వాన్‌లో భారత బలగాలతో చైనా సైనికుల ఘర్షణకు ఆదేశాలు జారీ చేసిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ పశ్చిమ ప్రాంత కమాండ్ మాజీ చీఫ్ ఝావో జాంగ్‌కి కూడా ఉన్నారు. భూటాన్ సమీపంలోని డోక్లామ్ వద్ద 2017లో భారత, చైనా బలగాల మధ్య 73 రోజుల పాటు ఘర్షణ జరిగింది. అలాగే గల్వాన్ లోయ ప్రాంతంలో ఇరుదేశాల మధ్య ఘర్షణ జరిగింది. ఇందులో 20 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ రెండు దాడులకూ జనరల్ ఝావో జాంగ్‌కి ఆదేశాలిచ్చారు. భారత్‌కు గుణపాఠం నేర్పేందుకే గల్వాన్‌లో ఆపరేషన్ చేపట్టామని ఆయన చెప్పుకొన్నారు. చైనా ప్రజా రాజకీయ సంప్రదింపుల కాన్ఫరెన్స్ సభ్యత్వం నుంచి, మరో రెండు పదవుల నుంచి ఆయనకు ఉద్వాసన పలుకుతూ షి జిన్‌పింగ్ ఆదేశాలు జారీచేశారు.

కీవ్ సమీపంలో రష్యా దాడి.. 37 మంది మృతి

కీవ్: ఉక్రెయిన్ రాజధాని కీవ్ సమీపంలో రష్యా జరిపిన దాడుల్లో 37 మంది ప్రాణాలు కోల్పోయారు. బుచా జిల్లాలో జరిగిన ఈ దాడుల్లో దాదాపు 50 నివాస భవనాలు సహా పలు ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. గత మూడు రోజులుగా ఉక్రెయిన్‌పై రష్యా నిరంతరాయంగా దాడులు చేస్తునే ఉంది. వీటితో కీవ్ ఆర్థిక వ్యవస్థ స్తంభించిపోయింది.

దేవీఘాట్‌లో వరదతో ధ్వంసమైన దుకాణాన్ని పరిశీలిస్తున్న స్థానికుడు

వరద బాధితుల సహాయార్థం దిల్లీ నుంచి నేపాల్ రాజధాని కాఠ్‌మాండూకు చేరుకున్న ఔషధాలు, వైద్య సామగ్రి



వరదల కారణంగా నేపాల్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి జమ్మూలోని ఓ పాఠశాలలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

(c) eenadu

ప్రమాదంలో చెరువులు

- వాటి పరిరక్షణకు ప్రత్యేక చట్టం అవసరం
- ప్రభుత్వానికి వ్యవసాయ కమిషన్ సిఫార్సులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో చిన్ననీటి పారుదల రంగాన్ని పునర్ వ్యవస్థీకరించాలని, చెరువుల పరిరక్షణకు ప్రత్యేకంగా చిన్న నీటిపారుదల చట్టం తేవాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. రాష్ట్రంలో నీటి భద్రత, వ్యవసాయ స్థిరీకరణ, గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ జరగాలని సూచించింది. ప్రజల భాగస్వామ్యం, సాంకేతిక ఆధారిత విధానాన్ని అనుసరించాలని, పూర్తి నిల్వ సామర్థ్యం సరిహద్దులను గుర్తించి ఆక్రమణలను తొలగించాలని కోరింది. చిన్ననీటిపారుదల రంగంపై రూపొందించిన నివేదికలో కమిషన్ ఈ మేరకు సిఫార్సులు చేసింది. చిన్ననీటిపారుదల రంగంపై కమిషన్ విస్తృతస్థాయి అధ్యయనం చేసి, రైతులు, సంఘాలు, నిపుణులతో సమావేశాలు నిర్వహించి నివేదికను రూపొందించింది. 'రైతుల్లో 90-95% మంది బోరుబావులు లేదా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. పూడిక పేరుకుపోవడం, ఆక్రమణలు, నిర్లక్ష్యం కారణంగా చెరువులు ప్రమాదంలో ఉన్నాయి. 2020లో చిన్న నీటిపారుదలను పెద్ద నీటిపారుదల విభాగంతో విలీనం చేయడంతో దృష్టి, బాధ్యత, సాంకేతిక పర్యవేక్షణ తగ్గింది' అని పేర్కొంటూ వాటిని సరిదిద్దేందుకు పలు సిఫార్సులు చేసింది.

- రాష్ట్రంలో నీటి భద్రత, వ్యవసాయ స్థిరత్వానికి చెరువుల పునరుద్ధరణ అత్యంత అవసరం. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే సాంకేతిక యూనిట్లతో ప్రత్యేక చిన్న నీటిపారుదల వ్యవస్థను తిరిగి ఏర్పాటు చేయాలి. చిన్న, పెద్ద నీటిపారుదల వనరులను కలిపే కమాండ్ ఏరియా ఆధారిత నిర్వహణ వ్యవస్థలు ఏర్పాటుచేయాలి.
- పంచాయతీరాజ్ చట్టాలలో మార్పులు చేసి స్థానిక సంస్థలు, నీటివినియోగ సంఘాలకు చెరువుల నిర్వహణ, నీటి పన్ను వసూలు అధికారాలు ఇవ్వాలి. వాటికి స్పష్టమైన అధికారాలు, నిధులు, నిర్ణయాధికారం ఇవ్వాలి.
- భౌగోళిక సమాచార వ్యవస్థ, రిమోట్ సెన్సింగ్, మొబైల్ యాప్‌లతో రియల్ టైమ్ మానిటరింగ్, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ ఏర్పాటు చేయాలి. పంప్‌సెట్ల సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా సుమారు రూ.3,000 కోట్లు విద్యుత్ వ్యయం తగ్గించవచ్చు.

పంటల మార్పిడిని ప్రోత్సహించండి: సీఎం

సీఎంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న వ్యవసాయ కమిషన్ సభ్యులు

పంటల మార్పిడి, కూరగాయలు, పండ్ల సాగు పెంపు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల(ఎఫ్‌పీవో) ఏర్పాటు వంటి అంశాలను రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు రైతులకు చేరేందుకు కృషి చేయాలన్నారు. శనివారం కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు గంగాధర్, రాములునాయక్, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, కేవీఎన్‌రెడ్డి, భవానీరెడ్డి సీఎంతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు చిన్న నీటిపారుదలపై రూపొందించిన నివేదికను సీఎంకు అందజేశారు. - ఈనాడు, హైదరాబాద్

పాలిటెక్నిక్‌ల ఆధునికీకరణపై కమిటీ భేటీ

ఈనాడు, హైదరాబాద్: పాలిటెక్నిక్ విద్య ఆధునికీకరణపై ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ తొలి సమావేశం శనివారం సచివాలయంలో నిర్వహించారు. కమిటీ ఛైర్మన్ కేశవరావు, సభ్య కార్యదర్శి శ్రీదేవసేన, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, ఎమ్మెల్సీ కోదండరాం, విద్యావేత్త ఆచార్య శాంతా సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ ఐకాస నేతల అభ్యంతరాలను కమిటీ సభ్యులు విన్నారు. ఐకాస నేతలు తమ అభ్యంతరాలు, సందేహాలపై కమిటీ ఎదుట పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పుడున్నట్లే పాలిటెక్నిక్ విద్యను సాంకేతిక విద్యాశాఖలోనే ఉంచాలని, ఎస్‌బీటెట్‌ను యథాతథంగా నడపాలని ఐకాస నేతలు డిమాండ్ చేశారు.

మహారాష్ట్రతో నిర్మాణాత్మకంగా చర్చిస్తాం: ఉత్తమ్

ఈనాడు, హైదరాబాద్: తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల వద్ద నిర్మించేందుకు అంగీకారం తెలిపేలా మహారాష్ట్రతో నిర్మాణాత్మకంగా చర్చలు చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వచ్చేనెల 1న దిల్లీలో జరగనున్న మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల భేటీ నేపథ్యంలో శనివారం సచివాలయంలో నీటిపారుదల అధికారులు, ఇంజినీర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. 'రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించకుండా గత ప్రభుత్వం 148 మీటర్ల వద్ద బ్యారేజీ నిర్మాణానికి అంగీకరించడంతో రాష్ట్రం కీలక అవకాశాన్ని కోల్పోయింది. ఆ స్థాయిలో మహారాష్ట్రలో ముంపు 1,150 ఎకరాలు. 152 మీటర్ల వద్ద ముంపు 2,500 ఎకరాలు. రెండు స్థాయిల్లోనూ ముంపు ఉంటుంది. అలాంటప్పుడు 152 మీటర్ల వద్ద నిర్మాణానికి గత ప్రభుత్వం గట్టిగా చర్చించాల్సి ఉండేది. సీడబ్ల్యూసీ నేతృత్వంలో జరిగే సమావేశంలో ఇదే విషయంపై మహారాష్ట్ర సమ్మతి కోరతాం' అని పేర్కొన్నారు.

6న ఉద్యోగుల సంకల్ప సభ

ఈనాడు, హైదరాబాద్: పీఆర్సీ అమలు చేయాలని, డీఏల బకాయిలు మంజూరు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో సెప్టెంబరులో ఉద్యమ కార్యక్రమాలను చేపట్టాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నిర్ణయించింది. భాగస్వామ్య సంఘాలతో శనివారం సమావేశం నిర్వహించారు. నిర్ణయాలను జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ రాజశేఖర్ వెల్లడించారు. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబరు1న సీపీఎస్ విద్రోహ దినంగా పాటిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, 6న హైదరాబాద్‌లో ఉద్యోగుల సంకల్ప సభ నిర్వహిస్తామని తెలిపారు.

చలో హైదరాబాద్‌కు జిల్లాల్లో సన్నాహక సమావేశాలు: ఐకాస

ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ సెప్టెంబరు 10న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉద్యోగుల ఐకాస నేతలు ఉమ్మడి జిల్లాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబరు 2న హైదరాబాద్‌లో చలో పోస్టర్ ఆవిష్కరణ, హైదరాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ నగర శాఖ సంయుక్త సన్నాహక సమావేశం జరుపుతారు. 3న నల్గొండ, 5న ఖమ్మం, 7న మెదక్, 8న ఆదిలాబాద్ జిల్లాల్లో సమావేశాలు నిర్వహిస్తామని ఐకాస నేతలు తెలిపారు.

ఈనాడు పెళ్ళిపందిరి

అనువైన సంబంధాల ఎంపికలో మీ ఆత్మీయ బంధువు

GH

వధువు కావలెను

SM4 Kapu Naidu Boy 34/ 5'10" Dental Surgeon, Own Clinic, Multicity Healthtech Startup. Seeks Bride Pref Dr/CA. ✆ 7987613250 (A)

కాపు: 29/5'10"/ MBBS, MD జనరల్ మెడిసిన్, DM న్యూరాలజీ గల వరుడికి తగిన వధువు కావలెను. కులపట్టింపులేదు. Only OC, BC వాళ్లు మాత్రమే. ✆ 8688003942 (A)

మాల 28/5'9", Muncipal Commissioner Group-I Officer only Son వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9493285326 (A)

SC మాదిగ/ 5'.7"/ 29 సం॥/ B.Tech./ Govt. Job/ లోకల్ బ్యాంక్ ఆఫీసర్ స్కేల్ 1 యూనియన్ బ్యాంక్/ వరుడుకు Govt. జాబ్ వధువు కావలెను. Cell: 98496 13447. (G)

SC మాదిగ, కట్నప్రసక్తిలేదు 29/5'9", M.Tech (IIT), IOCL, C.Govt, 18 Lakhs P/A వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. ✆ 7095019114 (A)

వెలమ, 34 సం॥ MCA, బిజినెస్, ఆస్తి Hyd లో ఇల్లు, 1st మ్యారేజ్ వరుడికి & 42 సం॥ బిజినెస్, ఆస్తి, Hyd లో ఇల్లు, 2nd మ్యారేజ్ వరుడికి 1st/2nd వధువు కావలెను. ✆ 9010579775 (A)

★ ★

పద్మశాలి, సదాశివపేటకు చెందిన 34 సం॥ల వయస్సు గల ప్రభుత్వ ఉద్యోగస్తుడైన వరుడికి వధువు కావలెను. పూర్తి వివరాలకు. ✆ 9346590185 (A)

గౌడ్- అబ్బాయి 32/5'10"/ B.Tech, సాఫ్ట్‌వేర్, 11 ఎకరాలు, 11 Lakhs P/A, అమ్మాయి B.Tech or Any డిగ్రీ వధువు కావలెను. ✆ 9391198332 (A)

ఆర్యవైశ్య, అందమైన అబ్బాయి, వెరీ ఫేర్/ 29Y/ 5'6"/ CA/ డిగ్రీ, శాలరీ: 1.60 వేలు PM/ రెంట్లు: 1 లక్ష PM, మంచి కుటుంబానికి చెందిన కులప్ర॥ లేని వధువు కావలెను. ✆ 8499896829 (A)

కులం పట్టింపు లేదు 5'7 65 60 వేల పింఛన్ 1.5 Cr ఆస్తి గలవారికి 55 సం॥రాల స్త్రీ భార్యగా కావలెను. 81798 00887 (H)

★ ★ ★

SC మాల, ఏజ్: 35, 5'10", M.Tech, అసిస్టెంట్ మేనేజర్ ఇన్ Govt. Bank, మొదటి పెళ్లి జరిగి 3వ రోజునే విడిపోయి డైవర్స్ అయిన వరునికి క్రిస్టియన్ మాల వధువు కావలెను. Ph: 7780572993 (A)

'పెళ్ళిపందిరి' ప్రకటనలు పాఠకులకు అనుకూలంగా వర్గీకరించి ప్రచురింపబడతాయి. ఈ విషయంలో ఎట్టి కంప్లయింట్లకు ఆస్కారం లేదు.

వరుడు కావలెను

బ్రాహ్మణ ★ 33 Yrs/5'2"/ ఇంటర్ ★ 29 Yrs/5'4"/ డిగ్రీ ★ 25 Yrs/ 5'2"/ MBA/ వధువులకు వరులు కావలెను. రిటైర్‌మెంట్ Pvt/ Govt. జాబ్ & పురోహితం అయినా OK. ✆ 9959725419 (A)

గమనిక

పెళ్ళిపందిరి ప్రకటనలకు ప్రతిస్పందించేముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి హోదా, వయస్సు, ఆదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మరియు మీరు చేసుకునే ఆర్థిక లావాదేవీలతో (వధువు/వరుడు పూర్తి వివరాలు లేదా రిజిస్ట్రేషన్ కోసం డబ్బు డిపాజిట్ చేయడం/ట్రాన్స్‌ఫర్ చేయడం వగైరా) ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధంలేదు. "భవిష్యత్‌లో కలగబోయే సంతానానికి ఎలాంటి జన్యుపరమైన వైకల్యాలు లేకుండా నివారించుకునేందుకు జీవిత భాగస్వామిని ఎంచుకునేముందు ఆరోగ్య పరీక్ష చేయించవలసినదిగా కూడా సూచించడమైనది". పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బ్రాహ్మణ, 34 Yr, ఫెయిర్/ MA, Telugu (1st & 2nd మ్యారేజ్ OK), తండ్రి లేని వధువుకు వరుడు కావలెను. Pvt. జాబ్, 45K PM. ఇల్లు (కట్నం ఆశించని Any జాబ్, పురోహితం OK) ✆ 6309407091 (A)

కమ్మ/ కులపట్టింపులేదు/ 47/5'4"/ విడో, పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఎంప్లాయి/ సొంత ఇల్లు 20 ఎకరాల పొలం గల వధువుకు/ ఇల్లరికం వరుడు కావలెను. ✆ 9059729844 (A)

కమ్మ/ కులపట్టింపులేదు/ ఏజ్: 57 Yrs/ 2nd Match/ 5'4"/ ఫెయిర్/ Govt. జాబ్/ 98K (PM)/ ఒంటరి/ ప్రాపర్టీ గల వధువుకు ఇల్లరికం వరుడు కావలెను. ✆ 9581120134 (A)

రజక/ B.Tech/ C.Govt. ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్/ టాక్స్ Dept/ 80,000/- PM/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 8341650195 (A)

క్రిస్టియన్ మాల/ B.Tech/ Govt. బ్యాంక్ మేనేజర్/ బ్యాంక్ ఆఫ్ బరోడా/ 80,000/- PM/ 5'4" ఎత్తు/ 27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 6304751169 (A)

★ ★ ★

Reddy Bride 23/5'4"/ BS, SWE, USA Citizen, Seeks Groom MBBS only. Contact: Prabhakar Reddy. Ph: 9391198332 (A)

వివాహ వేదిక

గంగపుత్రుల (అగ్నికుల క్షత్రియ, బెస్త, గూండ్ల, వాడబలిజ, జాలరి, వడ్డీలు, నెయ్యాల, పల్లెకార్లు, వన్నెరెడ్డి) పెళ్లి సంబంధాలకై సంప్రదించండి. వాట్సాప్ నెంబర్: ✆ 9000541008 (A)

కేవలం యాదవ/కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మజాయాదవ్, www.gokulmarriage.com, Hyd: 9440831748, GNT/VIZ: 9440759945, BGL: 8332926034. (A)

మాల, మాదిగ స్పెషల్ IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 (A)

★ ★

పద్మశాలి పరిణయ పరిచయ వేదికను వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు వారి ఆధ్వర్యములో తేది: 20.09.2026 ఆదివారం రోజున 1PM నుండి 5PM వరకు నిర్వహిస్తున్నాము. పద్మశాలి భవన్, నారాయణగూడ, హైదరాబాద్. ✆ 040-24765557/8/9, 9966765557 (A)

"శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో TM. Estd 1995. గౌడ, ఈడిగ, శెట్టిబలిజ 1st/2nd దేశ/విదేశీ సంబంధాలకై సంప్ర॥ లింగాల కాంప్లెక్స్ DSNR, Hyd. Late. S.శారదాగౌడ్ వ్యవస్థాపకురాలు. S.రాములుగౌడ్- 8790690309 (A)

★ ★ ★

సెకండ్, లేట్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. కృష్ణ మాట్రిమోని, Since 2010, Hyd. ఫోన్: 9441134138, 9347249974 (A)

అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

మర్యాద తెల్వదా.. ప్రొటోకాల్ పాటించరా?

- హౌసింగ్ బోర్డు అధికారులపై ఎమ్మెల్యే దానం ఆగ్రహం
- 'ఇందిరమ్మ ఇళ్ల' డ్రాలో రసాభాస

ఈనాడు, హైదరాబాద్: 'స్థానిక ఎమ్మెల్యే లేకుండా డ్రా ఎలా ప్రారంభిస్తారు. ఎమ్మెల్యే అంటే మర్యాద లేదా' అని ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ హౌసింగ్ బోర్డు అధికారులపై శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల డ్రాను కుమురం భీం భవనంలో హౌసింగ్ బోర్డు అధికారులు ప్రారంభించారు. డ్రా కొనసాగుతుండగా వచ్చిన దానం 'ఎమ్మెల్యే లేకుండా డ్రా తీయడం నా హక్కులకు భంగం. మీ అందరిపై ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తా. మీ ఇష్టం వచ్చినట్లు చేస్తే ఎమ్మెల్యే ఉండి ఎందుకు' అని అక్కడి నుంచి వెళ్లిపోబోయారు. అధికారులు ఆపేందుకు ప్రయత్నించగా..'సిగ్గుండాలి మీకు. మర్యాద తెల్వదా. ఎమ్మెల్యే అన్నా, ప్రొటోకాల్ అన్నా భయం లేకుండాపోయింది. ఇక్కడికి వచ్చినవారిలో ఇల్లు రాని వారు ఎవరున్నా అందరూ నా వద్దకు రండి. గల్లా పట్టి ఇల్లు ఇప్పిస్తా'' అని అధికారులపై మండిపడుతూ వెళ్లిపోయారు. అనంతరం అధికారులు డ్రా ప్రక్రియను నిర్వహించారు. కూకట్‌పల్లి, అంబర్‌పేట నియోజకవర్గాల్లో చేపట్టిన డ్రా ప్రక్రియలోనూ రసాభాస చోటుచేసుకుంది. కూకట్‌పల్లిలో ఒక సామాజికవర్గ చీటీలు మరో దాంట్లో కలిశాయని.. అంబర్‌పేటలో రిజర్వేషన్ ప్రకారం తీయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారులు అర్హులకు సర్దిచెప్పి డ్రా కొనసాగించారు.

చెవులకు విందు... మనసుకు మందు!

ఇప్పుడున్న ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ఒత్తిడి, ఆందోళనతో సతమతమవుతున్నారు. వారికి పక్షుల రావాలు, నదీ ప్రవాహాల శబ్దాల ద్వారా ఒత్తిడి తగ్గించుకుని.. ఉల్లాసంగా ఉండటానికి ఉపయోగపడతాయి. ఇలాంటి అహ్లాదకర శబ్దాలకు మనసును కుదుటపరిచే శక్తి ఉంది. కొన్ని ఆరోగ్య సమస్యలనూ తగ్గిస్తాయి. దీన్నే సౌండ్ హీలింగ్ అంటున్నారు. ఇప్పుడా ఆనందాన్ని ఇంట్లోనూ పొందొచ్చు.

ఏ స్థాయి ఒత్తిడి ? ఎలాంటి శబ్దం

సాధారణ ఒత్తిడి: పనిలో ఏకాగ్రత కుదరకపోవడం, చుట్టూ ఉండే చిన్నచిన్న శబ్దాలకు చికాకు కలగడం.

పరిష్కారం: (వైట్ నాయిస్) స్థిరంగా సాగే ఫ్యాన్ చప్పుడు, ఏసీ శబ్దం వంటివి పరిసరాల్లోని అనవసర రొదను కమ్మేస్తాయి. ఒకే అంశంపై దృష్టి కేంద్రీకరించేలా చేసి, పని సామర్థ్యాన్ని పెంచుతాయి.

మధ్యస్థ ఒత్తిడి: రోజంతా పనిచేసి అలసిపోవడం, చిరాకు, రాత్రుళ్లు త్వరగా నిద్ర పట్టకపోవడం.

పరిష్కారం: (పింక్ నాయిస్) ప్రకృతి శబ్దాలు, వాన చప్పుడు, ఆకుల కదలికలు, పక్షుల కూతలు, సముద్ర అలల ఘోష వంటివి గుండె వేగాన్ని తగ్గిస్తాయి. మెదడును హాయిగా గాఢనిద్రకు సిద్ధం చేస్తాయి.

తీవ్రమైన ఒత్తిడి: భవిష్యత్తుపై విపరీతమైన ఆందోళన, అదుపులేని ఆలోచనలు.

పరిష్కారం: (బ్రౌన్ నాయిస్) గంభీరంగా సాగే జలపాతం హోరు, ఉరుముల శబ్దం వంటివి మదిలోని ఆందోళనను తగ్గిస్తాయి. హెడ్‌ఫోన్స్‌తో బైనరల్ బీట్స్ వింటే మెదడును ధ్యానస్థితికి తీసుకెళ్తాయి.

...ఏం జరుగుతుంది?

మనం వినే శబ్దాలు మెదడుపై ప్రభావం చూపుతాయి. ట్రాఫిక్ హోరు, యంత్రాల చప్పుళ్లు ఒత్తిడిని పెంచితే.. ప్రకృతిసిద్ధమైన నాదాలు, సంప్రదాయ వాద్యాల ధ్వనులతో మెదడులో డోపమైన్, సెరోటోనిన్ వంటి హ్యాపీ హార్మోన్లు విడుదలవుతాయి. గుండె వేగాన్ని తగ్గించి, రక్తపోటును అదుపుచేసి ప్రశాంతత కలిగిస్తాయి.

ప్రాచీన వాయిద్యాలు.. అద్భుత అస్త్రాలు

ప్రకృతి శబ్దాలతో పాటు మన సంప్రదాయ వాద్యాలకు శరీరంలోని చక్రాలను ఉత్తేజపరిచే, మానసిక స్థితిని మార్చే అద్భుత శక్తి ఉంది.

కైలాస నాదం: శివతత్వానికి, అంతర్గత శాంతికి ప్రతీక. ఇందులో గంభీరమైన, లయబద్ధమైన ధ్వనులు మెదడులోని అనవసర ఆలోచనల్ని ఆపేస్తాయి. తీవ్ర ఒత్తిడితో సతమతమయ్యే వారిని ప్రశాంతపరుస్తాయి.

చౌగడ: ప్రాచీన ఆలయాలలో, ఉత్సవాలలో వాడే ఈ చర్మ వాయిద్యం శరీరంలో సానుకూల ప్రకంపనలు పుట్టిస్తుంది. కుంగుబాటుతో వచ్చే బద్ధకం, మానసిక అలజడిని దూరం చేసి నూతనోత్సాహాన్ని నింపుతుంది. కర్ణాటకలోని గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయంలో ఈ తరహా వాద్యం వాయిస్తారు.

టిబెటన్ సింగింగ్ బౌల్స్: మిశ్రమ లోహాలతో చేసే గిన్నెలను ప్రత్యేకమైన కర్రతో రుద్దినప్పుడు 'ఓం'కార నాదం వస్తుంది. ఈ తరంగాలు తీవ్ర ఆందోళన, మైగ్రేన్ నుంచి ఉపశమనం ఇస్తాయి.

ఇంట్లో ఇలా..

- ప్లేస్టోర్‌లో 'రైన్ రైన్, అట్మాస్పియర్, వైట్ నాయిస్' వంటి ఉచిత యాప్స్ ఉన్నాయి.
- యూట్యూబ్‌లో 'టిబెటన్ సింగింగ్ బౌల్ మెడిటేషన్, కైలాస వాయిద్యం రిలాక్సింగ్ మ్యూజిక్, బ్రౌన్ నాయిస్ ఫర్ యాంగ్జైటీ' అని వెతికితే అద్భుతమైన ఆడియోలు వస్తాయి.
- వీలైతే ఇంట్లో చిన్న టిబెటన్ సింగింగ్ బౌల్ లేదా ఇండోర్ వాటర్ ఫౌంటెన్ ఉంచుకుంటే రోజంతా ప్రశాంతమైన వాతావరణం ఉంటుంది.
- రోజంతా ఆఫీసు పనులు, ఒత్తిళ్లతో అలసిపోయినప్పుడు కనీసం 15-20 నిమిషాలు ఇలాంటి శబ్దాలు, సంగీతం వినడం అలవాటు చేసుకోండి.

జాగ్రత్తలు

- శబ్దాల పరిమితి ఎప్పుడూ 60 డెసిబెల్స్ దాటకూడదు.
- బైనరల్ బీట్స్ వినేందుకు నాణ్యమైన హెడ్‌ఫోన్స్ వాడాలి. మిగిలిన శబ్దాలను నేరుగా స్పీకర్ల ద్వారా వినొచ్చు.
- రోజుకు 20-30 నిమిషాలే వినాలి. గంటల తరబడి వింటే చెవులు, మెదడుపై భారం పడుతుంది.
- హోరెత్తించే శబ్దాలు వినే సమయంలో డ్రైవింగ్, యంత్రాలు నడపడం వంటివి చేయకూడదు.
- తీవ్రమైన మానసిక సమస్యలున్నవారు నిపుణుల సమక్షంలోనే ఈ థెరపీ తీసుకోవాలి.

- ఈనాడు అనంతపురం

భారాస ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై చర్యలకు కాంగ్రెస్ పట్టు

- శాసనసభ నైతిక విలువల కమిటీ భేటీ
- మరోసారి సమావేశమై చర్చించాలని నిర్ణయం

ఈనాడు, హైదరాబాద్: శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భారాస ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. శనివారం శాసనసభ కమిటీ హాలులో నైతిక విలువల(ఎథిక్స్) కమిటీ సమావేశం ఛైర్మన్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు మినహా అన్ని రాజకీయపార్టీల తరఫున కమిటీ సభ్యులు హాజరయ్యారు. కౌశిక్‌రెడ్డి సభలో చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను చూసి కమిటీ వాస్తవాలను నమోదుచేసింది. పూర్తిస్థాయి విచారణకు త్వరలో మరోసారి సమావేశమై చర్చించాలని నిర్ణయించింది. ఈరోజు సమావేశంలో కాంగ్రెస్ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ... సభానాయకుడు రేవంత్‌రెడ్డిని కించపరిచేలా కౌశిక్‌రెడ్డి మాట్లాడటం దారుణమని, ఆయనపై వేటు వేయాలని డిమాండు చేశారు. గతంలో భారాస పాలనలో అకారణంగా కాంగ్రెస్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్‌లను సభ నుంచి బహిష్కరించారని గుర్తుచేశారు.

కమిటీ ముందుకు సీఎంను పిలవాలని కోరాం: భారాస

కౌశిక్‌రెడ్డి అంశంపైనే కాకుండా సభలో జరిగిన ఇతర పరిణామాలపైనా కమిటీ విచారణ చేయాలని భారాస సభ్యుడు ప్రశాంత్‌రెడ్డి కోరారు. కౌశిక్‌రెడ్డి వీడియో చూశామని, ఆయన మాట్లాడే సమయంలో ఆయన హావభావాలు కాంగ్రెస్‌కు అభ్యంతరకరంగా ఉన్నాయి కానీ మనసులో దురుద్దేశాలేమీ లేవని వివరించారు. వీడియో చూసిన తర్వాత తప్పుగా అనిపించకపోతే కౌశిక్‌రెడ్డి వాదనకి అవకాశం ఇవ్వాలని భాజపా కోరింది. కమిటీ సమావేశం అనంతరం భారాస సభ్యుడు వేముల ప్రశాంత్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ... సభలో కౌశిక్‌రెడ్డి అనుచితంగా ప్రవర్తించలేదని చెప్పామన్నారు. కమిటీ ముందుకు సీఎం రేవంత్‌రెడ్డి, దానం నాగేందర్, మందుల సామేల్‌ను కూడా పిలవాలని స్పీకర్‌కు భారాస తరఫున ఫిర్యాదు చేశామన్నారు. వారు సభలో మాట్లాడిన వీడియోలను ఆధారాలతో సహా కమిటీ ఛైర్మన్‌కు ఇచ్చామన్నారు. హైదరాబాద్‌లో తిరగనీయం అని సభలో దానం నాగేందర్ అన్నారని తెలిపారు. తమ ఫిర్యాదును పరిశీలిస్తామని కమిటీ చెప్పిందన్నారు. విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ కొండా సురేఖ తమ పార్టీని సంప్రదించలేదని చెప్పారు. అయితే రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చన్నారు.

దివ్యాంగుల శంఖారావంలో మాట్లాడుతున్న హరీశ్‌రావు

దివ్యాంగులపై దయచూపని కాంగ్రెస్ ప్రభుత్వం

- ఒక్కొక్కరికీ రూ.66 వేల పింఛన్ బాకీ

ఎల్.బి.నగర్, న్యూస్‌టుడే: దివ్యాంగులపై దయచూపని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం వనస్థలిపురంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగుల శంఖారావం జరిగింది. ఇందులో హరీశ్‌రావు మాట్లాడుతూ... దివ్యాంగులైన ప్రతి ఒక్కరు వెయ్యేసి మందికి సోషల్ మీడియాలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను చేరవేయాలని పిలుపునిచ్చారు. "దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. దివ్యాంగుల హక్కుల చట్టం-2016 అమలు చేయండి. వారికి ఉద్యోగాల్లో 4 శాతం, పదోన్నతుల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. ప్రత్యేక నియామక ప్రక్రియ చేపట్టి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయండి. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వండి. ఇచ్చిన హామీ మేరకు వారి పింఛన్‌ను రూ.6 వేలకు పెంచాలి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్కొక్కరికీ ఇప్పటివరకు 33 నెలలకు సంబంధించి రూ.66 వేల పింఛను బకాయి ఉందని అన్నారు. "కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం నీరుగార్చింది. తులం బంగారం ఇస్తామని చెప్పి ఆడపిల్లలు, మహిళలను మోసం చేసింది. హైడ్రా కమిషనర్‌ను తొలగించాలని హైకోర్టు సూచించినా పట్టించుకోవడం లేదు" అని హరీశ్‌రావు విమర్శించారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ...కేసీఆర్‌కు దివ్యాంగుల కష్టాలు తెలిసే అడగకుండానే రూ.4,116 పింఛను ఇచ్చారన్నారు. వచ్చే నెల 4న దివ్యాంగులతో కలిసి ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా భారాస అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కల్లుగీత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పల్లె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్యాబినెట్, ప్రభుత్వంలో మార్పు రావాలి

- పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే కాంగ్రెస్‌కే నష్టం
- సెక్షన్ 22-ఏ ను రద్దు చేయాలి: మండలి ఛైర్మన్ గుత్తా

హైదరాబాద్, న్యూస్‌టుడే: "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లయింది. క్యాబినెట్‌లో, ప్రభుత్వంలో మార్పు రావాలి. ప్రస్తుతమున్న మంత్రివర్గాన్ని పునర్ వ్యవస్థీకరించాలి. అప్పుడే కొత్తదనం వస్తుంది'' అని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన శనివారం మండలిలోని తన ఛాంబర్‌లో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. వివాదాస్పదమైన సెక్షన్ 22-ఏను రద్దు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. "కాంగ్రెస్‌లో లీకేజీలను అదుపు(కంట్రోల్) చేయాలి. పార్టీ కోసం కష్టపడిన క్యాడర్‌లో పేరుకుపోయిన అసంతృప్తిని బ్యాలెన్స్ చేయాలి. అవన్నీ కంట్రోల్ చేస్తే మళ్లీ అధికారంలోకి రావచ్చు. లేకపోతే రాబోయే రోజుల్లో చాలా కష్టమవుతుంది. పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే కాంగ్రెస్‌కే నష్టం. సీనియర్ నాయకుడు చిన్నారెడ్డి పార్టీ లైన్ దాటి మాట్లాడటం కరెక్ట్ కాదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడు... ఆయనను పని చేయనీయాలి.. . స్వేచ్ఛనివ్వాలి. ఏకంగా ముఖ్యమంత్రికే అడ్డంకులు సృష్టించే పరిస్థితులు తేవడం సరైంది కాదు. ప్రస్తుతం సామాన్యుల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత లేదు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలను కాంగ్రెస్ కొనసాగిస్తూనే కొత్తవి కూడా అమలు చేస్తోంది. పెంచుతామని హామీ ఇచ్చిన పింఛన్లను తక్షణమే అమలు చేయాలి'' అని పేర్కొన్నారు.

మారిషస్‌లో తెలుగుకు తెలంగాణ అండ

- అక్కడి బృందానికి ఉప ముఖ్యమంత్రి భట్టి హామీ

మారిషస్ మంత్రి లుచ్మనా రాజ్‌తో మాట్లాడుతున్న భట్టి

ఈనాడు, హైదరాబాద్-హైదరాబాద్, న్యూస్‌టుడే: మారిషస్‌లో తెలుగు భాష, సంస్కృతి, పురాణ ఇతిహాసాలను ప్రోత్సహించేందుకు ఆ దేశానికి అన్ని విధాలా సహకరిస్తామని ఆ దేశ బృందాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. శనివారం ప్రజాభవన్‌లో మారిషస్ పబ్లిక్ సర్వీస్, పరిపాలనా సర్వీసుల మంత్రి లుచ్మనా రాజ్ పెంటియా బృందం డిప్యూటీ సీఎంతో భేటీ అయింది. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ-మారిషస్ మధ్య సుదీర్ఘ కాలంగా సన్నిహిత సంబంధాలున్నాయని చెప్పారు. తెలుగు సమాజం అక్కడి గొప్ప బహుళ సాంస్కృతిక సమాజంలో ఒక ముఖ్యమైన భాగంగా ఉందన్నారు. మారిషస్ ప్రభుత్వం చేపడుతున్న రామ భజనం కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని చెప్పారు.

మారిషస్‌కు అన్నిరంగాల్లో సహకరిస్తాం: శ్రీధర్‌బాబు

మారిషస్ మంత్రి లుచ్మనా రాజ్ సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో పరిపాలన, టూరిజం, ఐటీ/ఐటీఈఎస్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, నైపుణ్యాభివృద్ధి, విద్యా తదితర రంగాల్లో 'తెలంగాణ- మారిషస్' మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు గల అవకాశాలు, కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా డిసెంబరు 7, 8 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2026'లో పాల్గొనాలని మారిషస్ మంత్రిని ఆహ్వానించి, జ్ఞాపికను అందజేశారు.

తిరుమల శ్రీవారి దర్శనానికి సేవా మార్గం

- 83 రోజుల్లో 723 మంది దరఖాస్తు

ఈనాడు డిజిటల్, తిరుపతి: దశాబ్దాలుగా తిరుమలలో విజయవంతంగా సాగుతున్న 'శ్రీవారి సేవ' ఇప్పుడు కొత్త పుంతలు తొక్కుతోంది. భక్తులకు వసతి, భోజన సంబంధిత సేవలకే పరిమితం కాకుండా.. వృత్తి నిపుణుల (ప్రొఫెషనల్స్)నూ తితిదే స్వామివారి సేవలో భాగస్వాములు చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో తిరుమల పర్యటనకు వచ్చినప్పుడు.. శ్రీవారిసేవలో సామాన్య భక్తులతో పాటు వృత్తి నిపుణులనూ భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు. దీనిని తితిదే వెంటనే ఆచరణలో పెట్టింది. పైలట్ ప్రాజెక్టుగా 'శ్రీవారి వైద్యసేవ'కు జూన్ 5న అంకురార్పణ చేసింది.

- స్విమ్స్, బర్డ్, పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి, సెంట్రల్ హాస్పిటల్, అశ్విని హాస్పిటల్, ఆయుర్వేద ఆసుపత్రులతోపాటు గోశాలను వారు ఎంచుకోవచ్చు. స్పెషలిస్ట్ వైద్యులైతే కనీసం 3 రోజులు, ఎంబీబీఎస్ వైద్యులైతే ఏడు రోజులకు స్లాట్ బుక్ చేసుకోవాలి.
- 3 రోజులు సేవలందించిన స్పెషలిస్ట్ వైద్యులకు శ్రీవారి బ్రేక్ దర్శనం కల్పిస్తారు. 7 రోజులు సేవలందించే ఎంబీబీఎస్ వైద్యులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత దర్శనం అవకాశం ఇస్తారు.
- ఈ 83 రోజుల్లోనే 723 మంది వైద్యులు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోగా, 586 దరఖాస్తులను తితిదే ఆమోదించింది.

(మరిన్ని వివరాలు www.eenadu.net లో)

ఏనుగుకు వైద్యం చేస్తున్న వెటర్నరీ డాక్టర్లు

చల్లని ఊరట... జాగ్రత్తలే బాసట!

జిమ్‌లో చెమటోడ్చిన తర్వాత శరీరమంతా నొప్పి.. పరుగు, సైక్లింగ్ అనంతరం కండరాల్లో బిగుతు.. రోజువారీ పనులతో మానసిక ఒత్తిడి.. వీటన్నిటికీ ఓ 'చల్లని' పరిష్కారం ఉంది. అదే ఐస్ బాత్ లేదా కోల్డ్ ప్లంజ్. పెద్ద తొట్టెలు, ప్రత్యేక టబ్‌లలో చల్లటి నీటితో పాటు ఐస్ ముక్కలు వేసి కొద్దిసేపు అందులో కూర్చోవడం ఇప్పుడు ఫిట్‌నెస్, వెల్‌నెస్ కేంద్రాల్లో ట్రెండ్‌గా మారుతోంది. ఇది కొన్ని సమస్యలకు మంచి ఉపశమనమని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ఆరోగ్య సమస్యలున్న వారు వైద్యుల సలహా లేకుండా ఈ ప్రయోగం చేయొద్దని హెచ్చరిస్తున్నారు.



వ్యాయామం తర్వాత కండరాల నొప్పిని తగ్గించేందుకు కోల్డ్ వాటర్ ఇమ్మర్షన్‌ను క్రీడాకారులు ఉపయోగిస్తుంటారు. చల్లటి నీటి ప్రభావంతో రక్తనాళాలు తాత్కాలికంగా కుంచించుకుపోవడం, నొప్పి సంకేతాల ప్రసారం మందగించడం వల్ల కండరాల నొప్పి, బిగుతు తగ్గినట్లు అనిపించొచ్చు. ముఖ్యంగా తీవ్రమైన వ్యాయామం తర్వాత వచ్చే డిలేయ్డ్ ఆన్‌సెట్ మజిల్ సోర్‌నెస్ (డీవోఎమ్ఎస్)... అంటే ఆలస్యంగా మొదలయ్యే నొప్పులను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ అకాడమీ ఆఫ్ ఫ్యామిలీ ఫిజీషియన్స్ సమీక్ష కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించింది. అయితే ఇది అన్ని రకాల వ్యాయామాలకు, అందరికీ ఒకే విధంగా పనిచేస్తుందని చెప్పలేమని అధ్యయనాలు స్పష్టం చేశాయి.

- చల్లటి నీటిలోకి దిగినప్పుడు శరీరం ఒక్కసారిగా స్పందిస్తుంది. శ్వాస వేగంగా మారడం, అప్రమత్తత పెరగడం వంటి అనుభూతులు కలుగుతాయి. ఈ సమయంలో శ్వాసపై దృష్టి పెట్టడం వల్ల కొందరికి మానసికంగా ప్రశాంతత కలగొచ్చు. ఆరోగ్యకరమైన పెద్దలకు చల్లటి నీటి చికిత్స తర్వాత ఒత్తిడి తగ్గినట్లు ఆధారాలు లభించాయి. అయితే ఒత్తిడి లేదా డిప్రెషన్ చికిత్సకు ఇది పూర్తిస్థాయి మందు కాదని నిపుణులు చెబుతున్నారు.
- ఐస్ గడ్డలు వేసిన నీటిలో ఎక్కువసేపు కూర్చోవడమే మంచిదన్న భావన సరైంది కాదు. 10 నుంచి 15 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉన్న నీటిలో తక్కువ సేపు ఉండడం అలవాటు చేసుకోవాలని క్రీడా వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అనుభవం లేకుండా అత్యంత చల్లటి నీటిలో ఎక్కువసేపు ఉండటం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు.
- కండరాలు పెంచుకోవడం, బలం పెంపొందించుకోవడమే ప్రధాన లక్ష్యంగా క్రమం తప్పకుండా స్ట్రెంగ్త్ ట్రైనింగ్ చేసే వారికి ప్రతి వ్యాయామం ముగిసిన వెంటనే ఐస్ బాత్ చేయడం తప్పనిసరి కాదని పరిశోధనలు సూచిస్తున్నాయి. తరచూ వెంటనే చల్లటి నీటిలో మునగడంతో కండరాల సహజ అనుకూలత, పెరుగుదలపై ప్రభావం ఉండే అవకాశం ఉంటుంది.
- చల్లటి నీటిలోకి ఒక్కసారిగా దిగడం వల్ల గుండె స్పందన, రక్తపోటులో ఆకస్మిక మార్పులు రావచ్చు. అందువల్ల ఆయా సమస్యలున్న వాళ్లు తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకోవాలి. అధిక చలి కారణంగా స్పృహ కోల్పోవడం, హైపోథర్మియా వంటి ప్రమాదాలు తలెత్తుతాయి కాబట్టి చలికి సంబంధించిన సమస్యలున్నవారికీ జాగ్రత్త అవసరం.

ఇలా చేస్తే సురక్షితం

- తీవ్రమైన చలితో కాకుండా క్రమంగా చల్లటి నీటికి అలవాటు పడాలి.
- ఒంటరిగా ఐస్ బాత్ చేయకుండా సమీపంలో మరొకరు ఉండేలా చూసుకోవాలి.
- మద్యం తాగిన తర్వాత లేదా తీవ్రమైన అలసటలో ప్రయత్నించకూడదు.
- ఛాతీ నొప్పి, తలతిరగడం, అసాధారణ వణుకు కనిపిస్తే వెంటనే బయటకు రావాలి.
- దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలున్నవారు ముందుగా వైద్యుల సలహా తీసుకోవాలి.

నిపుణుల సూచనలతోనే...

వ్యాయామం తర్వాత కండరాల నొప్పికి చల్లని ఉపశమనం కావాలనుకునేవారికి ఐస్ బాత్ ఉపయోగపడొచ్చు. కానీ ఎంత ఎక్కువ చలి అయితే అంత ప్రయోజనం అనే భావన మాత్రం ప్రమాదకరం. సరైన పద్ధతి, పరిమిత సమయం, ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా నిపుణుల సూచనలతో చేస్తేనే ఈ కొత్త వెల్‌నెస్ ట్రెండ్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

–షేక్ అజ్గర్ సుల్తాన్, ఐస్‌మాన్ ఇండియా నిర్వాహకులు, హైదరాబాద్

- ఈనాడు డిజిటల్, హైదరాబాద్

తరగని రాయిలో.. కరిగే 'కాలం'

కాలం ఎవరి కోసమూ ఆగదు అంటారు. కానీ, అదే కాలాన్ని వేల సంవత్సరాలు మౌనంగా వీక్షిస్తున్న రాళ్లకు నిమిషాల ముల్లులు అమర్చి ఔరా అనిపిస్తున్నాడు మహారాష్ట్ర నాగ్‌పుర్‌కు చెందిన కళాకారుడు రోహిత్ ఎనుకర్. నదీ ప్రవాహాల్లో దశాబ్దాల తరబడి దొర్లి దొర్లి నునుపుదేలిన రాళ్లు, లేదా భూమి పొరల్లో లక్షల సంవత్సరాలు రంగులు మార్చుకున్న సహజ ఖనిజాలు(అగేట్ స్టోన్స్) ప్రకృతి చెక్కిన చారిత్రక సాక్ష్యాలు. ఇప్పుడు ఆ 'వృద్ధ' రాళ్లకు చిన్నయంత్రం అమర్చి గడియారాలుగా మలుస్తున్నారు. రాతి ఆకృతిని బట్టి వీటి ధర రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ఉంది. శనివారం ఇందిరాపార్కులోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హస్తకళా ప్రదర్శనలో ఈ 'స్టోన్ క్లాక్'లు విశేషంగా ఆకట్టుకున్నాయి. కోట్ల సంవత్సరాల ప్రక్రియను తనలో దాచుకున్న ఓ రాయి... మన టేబుల్‌పై కూర్చుని రోజువారీ నిమిషాలు, సెకన్లు చెప్పడమంటే ఎంతైనా వింతే కదూ!

- ఈనాడు, హైదరాబాద్

కాసరకాయలు.. మినీ కాకరకాయలు

చూడటానికి చిన్న కాకరకాయల మాదిరిగా కనిపిస్తున్న వీటి పేరు కాసరకాయలు. తెలుగు రాష్ట్రాల్లో రాయలసీమ జిల్లాల్లో తప్ప మిగతా చోట్ల పెద్దగా తెలియదు. ఎందుకంటే ఇది అడవులు, చేల గట్లెంబడి సహజంగా పెరిగే ఒకరకమైన అడవి కూరగాయ. కాకరకాయల మాదిరిగా మహా చేదుగా ఉంటాయి. అందువల్ల నూనెలో బాగా వేయించి, ఉప్పు, కారం చల్లి రాగిసంగటి, జొన్నరొట్టెలతో ఇష్టంగా తింటారు. రక్తంలో చక్కెరస్థాయులను నియంత్రించడంలో అద్భుతంగా పనిచేస్తాయని, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటాయని అనంతపురం ఆర్ట్స్ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ రఘురాములు చెప్పారు. అనంతపురంలోని పాతూరు మార్కెట్‌లో కేజీ దాదాపు రూ.300 పలికాయి. ఇవి మార్కెట్లో ఎల్లప్పుడూ దొరకవు, వర్షాకాలంలో మాత్రమే అక్కడక్కడా లభిస్తాయి.

– ఈనాడు, అనంతపురం

వ్యర్థానికి బెంచ్‌మార్క్ అర్థం

చాక్లెట్, బిస్కెట్ల కవర్లు.. ఖాళీ పెన్నులు, పెన్సిళ్ల డబ్బాలిస్తే.. అందమైన బెంచీలు చేసిస్తామంటోంది విశాఖలోని డ్రాప్ సంస్థ. పర్యావరణానికి హాని కలిగించే వ్యర్థాలతో ఉపయోగపడే వస్తువులు తయారు చేయాలని భావించిన ఈ సంస్థ నగరంలోని ఈస్టుపాయింట్ కేడీపీఎం ఉన్నత పాఠశాలలో ఓ డబ్బాను ఏర్పాటు చేసింది. చిరుతిళ్ల ప్లాస్టిక్ కవర్లు, వృథా పెన్నులు, పెన్సిళ్ల వ్యర్థాలను అందులో వేయాలని అక్కడి విద్యార్థులకు అవగాహన కల్పించింది. అలా అందులో పోగైన 200 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలను కియా సంస్థ తోడ్పాటుతో రీసైక్లింగ్ చేసి రెండు బెంచీలు తయారు చేయించి తాజాగా పాఠశాలకు ఇచ్చారు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం(పెదవాల్తేరు)

వందేళ్ల చింతమ్మకు హమాలీల ప్రేమాభరణం

వందల ఏళ్లు జీవించే చింత చెట్లతో ఆయా ప్రాంతాల వారికి ప్రత్యేక అనుబంధం ఉంటుంది. వాటి చిగురు, కాయలంటే అందరికీ ఇష్టమే. కానీ, రోడ్ల విస్తరణ, ఇళ్లకు స్థలాభావం దృష్ట్యా చాలా చోట్ల భారీ చింత చెట్లను నరికేస్తున్నారు. సూర్యాపేటలోని హమాలీలు మాత్రం భిన్నంగా ఆలోచించారు. పోస్టాఫీసు వెనుక ఉన్న వందేళ్ల నాటి చింతచెట్టు కింద రేకుల షెడ్డులో వారి యూనియన్ కార్యాలయం నిర్వహించేవారు. కొన్నేళ్ల క్రితం సంఘం ఆధ్వర్యంలో షెడ్డు స్థానంలో శాశ్వత భవనం నిర్మించాలని నిర్ణయించారు. అలాగని ఇన్నేళ్లపాటు తమకు నీడనిచ్చిన వృక్షాన్ని తొలగించేందుకు వారు ఇష్టపడలేదు. బదులుగా చెట్టు చుట్టూ గోడలు నిర్మించి, స్లాబు వేసి దాన్ని తమ భవనంలో భాగంగా మార్చుకున్నారు. 'చెట్టు చేసిన, చేస్తున్న మేలు ఎలా మరిచిపోతాం' అనే సందేశాన్ని సమాజానికి ఇచ్చారు.

– న్యూస్‌టుడే, సూర్యాపేట సాంస్కృతికం

భక్తిశ్రద్ధలతో తిట్ల వర్షం

చినుకు జాడ లేకపోతే దేవుడిపై తిట్ల వర్షం(నిందా స్తుతి) కురిపించడం ఎక్కడైనా విన్నామా? కర్ణాటకలోని విజయనగర జిల్లా హొసపేటెలో ఇలాంటి ఆచారం ఉంది. పట్టణ శివారులోని కాటమయ్య ఆలయానికి సాధారణ రోజుల్లో భక్తులెవరూ వెళ్లరు. సరైన సమయాల్లో వర్షాలు కురవకపోతేనే ఆ ఆలయ ద్వారాలు తెరుస్తారు. ఈ ఏడాది ఇంకా వాన చుక్క లేకపోవడంతో స్థానికులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవుడిపై తిట్ల వర్షం కురిపిస్తూ ప్రదక్షిణలు చేశారు. ఇలా చేస్తే కాటమయ్య వర్షాలు కురిపిస్తాడని పూర్వం నుంచి విశ్వసిస్తున్నారు. ప్రదక్షిణలు పూర్తయిన గంట తర్వాత పట్టణంలో ఓ మోస్తరు వర్షం పడటం విశేషం.

– న్యూస్‌టుడే, హొసపేటె

ఇలా నిజాయితీ మీకు అలవడుతుంది

మీకు ఇబ్బంది అనిపించే నిజాల్ని ఒప్పుకోవడం మొదట్లో బలహీనతగా అనిపించినా దానిని కొనసాగిస్తే క్రమేణా నిజాయితీగా ఉండటం మీకు అలవడుతుంది. ఈ లక్షణంతో మీరు అబద్ధాలు చెప్పలేరు. ఒకవేళ అలా ప్రయత్నిస్తే అందుకు మీ మనసు ఒప్పుకోదు.

– దవే, డిజిటల్ కంటెంట్ క్రియేటర్

8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక 'టెట్'

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఇన్ సర్వీస్ టీచర్లకు సెప్టెంబరు 8, 9 తేదీల్లో ప్రత్యేక టెట్ నిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ శనివారం పరీక్షల షెడ్యూల్‌ను ఖరారు చేసింది. పరీక్షకు మొత్తం 24,983 మంది దరఖాస్తు చేసుకున్నారు. సెప్టెంబరు 8న ఉదయం పేపర్-1, మధ్యాహ్నం పేపర్-2 (తెలుగు, ఆంగ్ల మాధ్యమం), 9న మధ్యాహ్నం పేపర్-2 (ఇతర మాధ్యమాల వారికి) పరీక్షను నిర్వహించనున్నారు.

ఎంఐఎంలో సంచలనం!

- చర్చనీయాంశంగా ఎమ్మెల్సీ రహమత్‌పై వేటు
- వివాదాల నేపథ్యంలోనే బహిష్కరణ
- ఉమ్రా యాత్రలో ఉన్నానంటూ బేగ్ వీడియో విడుదల

ఈనాడు, హైదరాబాద్; అబిడ్స్, రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: మజ్లిస్ ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరించిన సంఘటన సంచలనం సృష్టించింది. ఆయన పదవీ కాలం 2029 వరకు ఉండగా. . తక్షణమే రాజీనామా చేయాలని ఆ పార్టీ శుక్రవారం రాత్రి ఆదేశించడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. పార్టీ నుంచి బహిష్కరించడం, పదవికి రాజీనామా చేయాలని ఆదేశాలు జారీ చేయడం మజ్లిస్ చరిత్రలోనే తొలిసారి. ప్రస్తుతం రహమత్ బేగ్ అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. శాసనమండలి ఛైర్మన్‌కు రాజీనామా సమర్పించకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూరుతోంది. రాజేంద్రనగర్ ప్రాంతంలో ఒక సంఘటన జరిగిందంటూ ఐదు రోజుల క్రితం సామాజిక మాధ్యమాల్లో ఒక అశ్లీల వీడియో వైరల్ అయింది. అందులో ఎమ్మెల్సీ బేగ్ ఉన్నారు. అది తీవ్ర దుమారం రేపింది.

దురుసు ప్రవర్తన... వివాదాలు..: మజ్లిస్ మాజీ ఎమ్మెల్యే పాషా ఖాద్రీ వద్ద డ్రైవర్‌గా చేరిన బేగ్... అనంతర కాలంలో పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా ఎదిగారు. ఎదిగే క్రమంలో ఇతర పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులతో దురుసుగా ప్రవర్తించేవారని, వివాదాల్లో తలదూర్చేవారని ఆరోపణలున్నాయి. పాతబస్తీ సహా నగరంలో ఎక్కడ గొడవ జరిగినా.. క్షణాల్లో తన అనుచరగణంతో చేరుకుని హల్‌చల్ సృష్టించడం అలవాటని కార్యకర్తలే అంటున్నారు.

రహమత్ బేగ్

మజ్లిస్‌లో కొనసాగాలని భావిస్తున్నా: రహ్మత్ బేగ్

"కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 26న ఉమ్రాకు వచ్చా. నా పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా అశ్లీల వీడియోలను సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేశారు. ఈ విషయమై గోల్కొండ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశా. వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. మజ్లిస్ పార్టీ కార్యకర్తగా కొనసాగాలని భావిస్తున్నా. పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ న్యాయం చేస్తారని ఆశిస్తున్నా" అని రహ్మత్‌బేగ్ శనివారం సాయంత్రం ఓ వీడియోను విడుదల చేశారు.

జనగణనలో బీసీ కులాల నమోదు కాలమ్ చేర్చాలి

కాంగ్రెస్ బీసీ నేతల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

హైదరాబాద్, న్యూస్‌టుడే: కేంద్రం చేపట్టిన జాతీయ జనగణనలో బీసీ కులాల నమోదుకు ప్రత్యేక కాలమ్ చేర్చాలని కాంగ్రెస్ బీసీ నేతల సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. శనివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు అధ్యక్షతన గాంధీభవన్‌లో కాంగ్రెస్ బీసీ నాయకుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రొ.కంచె ఐలయ్య, పీసీసీ ఓబీసీ సెల్ ఛైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కన్వీనర్ కేతూరి వెంకటేశ్, పీసీసీ క్రమశిక్షణ కమిటీ కో ఛైర్మన్ శ్యామోహన్, పీసీసీ ఉపాధ్యక్షుడు బొంతు రామ్మోహన్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, మాజీ ఛైర్మన్లు... మెట్టు సాయికుమార్, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొ.కంచె ఐలయ్య మాట్లాడుతూ.. 'జనగణనలో బీసీ కులాల కాలమ్ ఎందుకు చేర్చలేదో కేంద్రం చెప్పాలి. ఎస్సీ, ఎస్టీలకు లెక్కలున్నట్టే బీసీల కులగణన సైతం చేపట్టాలని తీర్మానం చేశాం. దీనిని కేంద్రప్రభుత్వానికి, ఏఐసీసీ అగ్ర నేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు పంపిస్తాం' అని తెలిపారు.

జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభిస్తున్న కిషన్‌రెడ్డి. చిత్రంలో జి.రవీందర్‌రావు, అల్లు అరవింద్, డాక్టర్ ఆర్.బాలసుబ్రహ్మణ్యం, జి.సురేందర్ రావు, డాక్టర్ రాజశేఖర చక్రవర్తి

ప్రపంచస్థాయి వైద్య సేవల్లో అగ్రగామి హైదరాబాద్: కిషన్‌రెడ్డి

మాదాపూర్, న్యూస్‌టుడే: తక్కువ ఖర్చుతో ప్రపంచస్థాయి వైద్య సేవలు అందించడంలో హైదరాబాద్ అగ్రగామిగా నిలుస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. మాదాపూర్‌లోని యశోద హాస్పిటల్‌లో 400 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు పూర్తయిన సందర్భంగా శనివారం 'కిడ్నీ సింపోజియం-2026' పేరిట నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచానికి 'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్'గా ఉన్న హైదరాబాద్.. ప్రస్తుతం అడ్వాన్స్‌డ్ హెల్త్‌కేర్, మెడికల్ రీసెర్చ్, మెడికల్ టూరిజానికి ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని తెలిపారు. వైద్యసేవలను ప్రజలకు చేరువ చేసేందుకు దేశవ్యాప్తంగా 1.86 లక్షలకుపైగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ ఆర్.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. వికసిత్ భారత్ స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో అన్ని వర్గాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సినీ నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అవయవ దానంపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. యశోద హాస్పిటల్స్ ఛైర్మన్ జి.రవీందర్ రావు మాట్లాడుతూ.. అవయవ దానంపై మరింత అవగాహన కల్పించి.. అవసరానికి, లభ్యతకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. యశోద హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేందర్ రావు, నెఫ్రాలజీ విభాగం డైరెక్టర్ డా.రాజశేఖర చక్రవర్తి, మేనేజ్‌మెంట్ మెంటార్ వర్గీస్ జాకబ్ పాల్గొన్నారు.

మజ్లిస్ ఎమ్మెల్సీ ఆగడాలపై కాంగ్రెస్, భారాసల మౌనమెందుకు?: రామచందర్‌రావు

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే: పలు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న మజ్లిస్ ఎమ్మెల్సీ ఆగడాలపై కాంగ్రెస్, భారాసలు ఎందుకు నోరు విప్పడం లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ప్రశ్నించారు. సమగ్ర విచారణ జరిపించి ఎమ్మెల్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం మహబూబ్‌నగర్‌లో ఎంపీ డీకే అరుణ తదితరులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థిని ఓడించేందుకు ఇరు పార్టీలు కుమ్మక్కయ్యాయని ఆయన ధ్వజమెత్తారు. ముస్లిం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకు కోసమే కాంగ్రెస్ ఉపయోగించుకుంటోందని ధ్వజమెత్తారు.

డిప్యుటేషన్ పూర్తయిన వాళ్లు వెనక్కి రావాలి: ఆర్టీసీ

ఈనాడు, హైదరాబాద్: వివిధ కారణాలతో డిప్యుటేషన్‌కు వెళ్లిన ఆర్టీసీ ఉద్యోగులు.. నిర్దేశిత గడువు పూర్తయిన వెంటనే వెనక్కి వచ్చి పాత స్థానాల్లో చేరాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రీజనల్ మేనేజర్లు వారి పరిధిలోని డిపో మేనేజర్లు/యూనిట్ ఆఫీసర్లకు సూచనలిచ్చి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అయితే ఎండీ ఆదేశాలపై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఇతర అధికారులతో మాట్లాడానని, ఈ నెల 31న ఎండీని కలిసి చర్చిస్తానని టీఎంయూ ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఏఐ మన ప్రత్యర్థి కాదు.. సహాయకుడు

(మొదటి పేజీ తరువాయి)

బ్యాలెన్స్ వివరాలు చెప్పడం, ఆర్డర్ స్థితి తెలుసుకోవడం, అపాయింట్‌మెంట్ బుక్ చేయడం వంటి పనులను ఏఐ ఏజెంట్లు చేస్తున్నాయి. దీనివల్ల ఉద్యోగుల అవసరం పూర్తిగా తొలగిపోదు. మానవ నిర్ణయం, సంక్లిష్ట సమస్యల పరిష్కారం అవసరమైన వాటిపై దృష్టి పెట్టడానికి అవకాశం కలుగుతుంది. సేల్స్ సిబ్బందికి వాయిస్ సంభాషణల ద్వారా శిక్షణ ఇవ్వడం, కస్టమర్‌తో మాట్లాడే సమయంలో బ్రాంచి సిబ్బందికి అవసరమైన సమాచారం అందించడం, గృహ రుణ సర్వీసింగ్ వంటి విభాగాల్లో సిబ్బందికి ఏఐ ద్వారా మార్గనిర్దేశం జరుగుతోంది. దీన్ని ఉద్యోగాలను తొలగించడం కంటే ఉద్యోగాల తీరు మార్చే ప్రక్రియగా చూడాలి.

? భారతీయ భాషల వాయిస్ ఏఐలో మన దేశం ప్రపంచస్థాయి పోటీ ప్రయోజనాన్ని సాధించగలదా

అందుకు బలమైన అవకాశం ఉంది. అయితే నిరంతర పెట్టుబడులు, పరిశోధన అవసరం. అనేక ఏఐ సంస్థలు ఇప్పటివరకు ఆంగ్లం, ఇతర ఐరోపా భాషలపై దృష్టిపెట్టాయి. భారత్‌లోని భాషా వైవిధ్యం వల్ల సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించాల్సి వస్తుంది. ఇది భారత్‌కు ప్రత్యేక ప్రయోజనాన్ని అందించగలదు. ఆగ్నేయాసియా, పశ్చిమాసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ప్రాంతాల్లో కూడా మనలాగే పలు భాషలున్నాయి. అక్కడ మన మోడళ్లు పనికొస్తాయి.

? వచ్చే 2–3 ఏళ్లలో భారతీయ కంపెనీలు ఏఐ వినియోగంలో ఎలాంటి మార్పులు చేయగలవు

ప్రస్తుతం చాలా కంపెనీల్లో ఏఐ వినియోగం చాట్‌బాట్‌లు, ప్రయోగాత్మక ప్రాజెక్టులకే పరిమితమైంది. వచ్చే 2-3 ఏళ్లలో వాస్తవ వ్యాపార కార్యకలాపాల్లో విస్తృతంగా వినియోగిస్తారు. ముఖ్యంగా మూడు ప్రధాన మార్పులు కనిపిస్తాయి. 1. వాయిస్ ఏఐ కీలక ఇంటర్‌ఫేస్‌గా మారుతుంది. భారత్‌లో పలు భాషలు మాట్లాడే వారున్నారు. ఇంగ్లిషులో టైప్ చేయడంలో ఇబ్బంది పడేవారికి వాయిస్ మరింత సౌకర్యంగా ఉంటుంది. 2. ఏఐ.. విడిగా పనిచేసే బాట్‌లుగా మాత్రమే కాకుండా, సీఆర్ఎమ్(కస్టమర్ రిలేషన్ మేనేజ్‌మెంట్), కోర్ బ్యాంకింగ్, ఆసుపత్రుల సమాచార వ్యవస్థలు వంటి సంస్థల మౌలిక సదుపాయాలతో అనుసంధానమవుతుంది. 3. ఏఐ వినియోగంతోపాటు పాలన, గోప్యత, భద్రతకు ప్రాధాన్యం పెరుగుతుంది. ముఖ్యంగా బ్యాంకింగ్, బీమా, ఆరోగ్య రంగాల్లో ఆడిట్ చేయగల, నిబంధనలకు అనుగుణంగా పనిచేసే ఏఐ వ్యవస్థలకు గిరాకీ పెరుగుతుంది.

? వచ్చే ఐదేళ్లలో ఉద్యోగావకాశాలను నిలబెట్టుకోవడానికి ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఎలాంటి నైపుణ్యాలు నేర్చుకోవాలి.

ఇంజినీరింగ్ విద్యార్థులు కేవలం ఏఐని థియరీ వరకే కాకుండా ప్రాక్టికల్‌గా నేర్చుకోవాలి. రియల్ టైంలో భారీ డేటా మధ్య పనిచేయాలి. అప్పుడే ఏఐ ఏజెంట్ల డిజైనింగ్, టెస్టింగ్ అర్థమవుతుంది. అన్నిటికంటే ముఖ్యమైనది భద్రత, డేటా గోప్యత. ఏఐ వ్యవస్థలు భారీ స్థాయిలో వినియోగదారు డేటాను వాడతాయి. కాబట్టి.. నియంత్రణపరమైన తనిఖీలు పెరుగుతాయి. ఒక డొమైన్‌లో ప్రత్యేకతను సాధించడం అన్నిటికంటే ముఖ్యం. అంటే ఏఐ+ఆరోగ్య సంరక్షణ, ఏఐ+ఫైనాన్స్, ఏఐ+తయారీ.. ఇలా అన్నమాట. జనరిక్ ఏఐ నైపుణ్యాలతో పోలిస్తే ఇలా డొమైన్ ఆధారిత నైపుణ్యాలున్నవారికి ఎక్కువ ప్రాతినిధ్యం లభిస్తుంది. నాన్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఏఐ ఫ్లూయెన్సీపై దృష్టిపెట్టాలి. అంటే ఏఐ టూల్స్‌ను తమ రంగంలో సమర్థంగా వినియోగించే సామర్థ్యాన్ని అందిపుచ్చుకోవాలి.

? తెలుగు భాషను కచ్చితంగా అర్థం చేసుకునే ఏఐని అభివృద్ధి చేయడంలో ఎటువంటి సాంకేతిక సవాళ్లు ఎదురవుతున్నాయి.

తెలుగు వంటి భారతీయ భాషలు ఏఐ పరంగా 'లో రిసోర్స్' భాషలుగా ఉన్నాయి. అంటే మాట్లాడేవారు తక్కువగా ఉన్నారని కాదు, ఇంగ్లిష్‌తో పోలిస్తే శిక్షణకు అవసరమైన నాణ్యమైన, లేబుల్ చేసిన వాయిస్, టెక్స్ట్ డేటా తక్కువగా ఉందని అర్థం. ఇక తెలంగాణ, కోస్తా, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మాండలిక వైవిధ్యం ఎక్కువ. ఇంకోటి తెలుగు-ఇంగ్లిషు కలిపి మాట్లాడడం. ఒక ప్రాంతానికి చెందిన డేటాతో తయారైన ఏఐ మోడల్ ఇంకో ప్రాంతం వారిని అర్థం చేసుకోలేకపోవచ్చు. కాబట్టి ఆయా ప్రాంతాల భాషలకు సంబంధించిన డేటా, కోడ్-మిక్స్‌డ్ భాషా మోడళ్లు వంటివాటిపై నిరంతర పరీక్షలు అవసరమవుతాయి.

? గ్రామీణ భారత్‌లో బ్యాంకింగ్, ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ సేవలకు వాయిస్ ఏఐ ఎలా ఉపయోగపడుతుందంటారు.

గ్రామీణ భారతదేశంలో డిజిటల్ సేవల వినియోగానికి ఎదురయ్యే ప్రధాన అడ్డంకులు అక్షరాస్యత, ఇంగ్లిష్‌పై ఆధారపడడం. వాయిస్ ఏఐ ఈ రెండింటినీ అధిగమించగలదు. చాలామంది ప్రజలు టైప్ చేయడం కంటే మాట్లాడడం సౌకర్యవంతంగా భావిస్తారు. మాతృ భాషలో సేవలు అందుబాటులోకి వస్తే వాటి వినియోగం మరింత పెరుగుతుంది. స్మార్ట్‌ఫోన్ యాప్‌లకే పరిమితం కాకుండా సాధారణ ఐవీఆర్, ఫీచర్ ఫోన్లకు కూడా వాయిస్ ఏఐ అందుబాటులోకి వస్తే ప్రజలు తమ భాషలో బ్యాంక్ బ్యాలెన్స్ తెలుసుకోవడం, ప్రభుత్వ సేవల తాజా సమాచారం తెలుసుకోవడం వంటివి చేయగలరు. ఆర్థిక లావాదేవీలు, వైద్యం వంటి సున్నిత విషయాల్లో వినియోగదారు ఏఐతో మాట్లాడుతున్నాడనే అంశం స్పష్టంగా తెలియజేయాలి. అవసరమైనపుడు మానవ సిబ్బందికి అనుసంధానించే అవకాశం ఉండాలి.

EENADU Vol: 53, Issue: 21 Printed and Published by M Nageswara Rao on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Pvt. Ltd. Printed at Ushodaya Publications, Eenadu Press, Plot No. 95 & 96, Survey No. 150, Phase-II, CIE, Gandhinagar, Quthubullapur Village & Mandal, Hyderabad, Medchal District - 500 037, Telangana State. Published at Eenadu Corporate Office, Ramoji Film City, Anajpur Village, Abdullapurmet Mandal, Ranga Reddy Dist - 501 512, Telangana State. Editor: M Nageswara Rao. Phone: 040-22232223, RNI No. 27656/1975, Regd. No. HSE/1009/2024-26, Eenadu, Hyderabad. Licensed to Post without Pre-payment. Air Surcharge Extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00. Founder Ramoji Rao

(c) eenadu

ఈనాడు సినిమా

నాని, కీర్తి సురేశ్

ఏష నాగుల కట్ట మీద ఏసిన ఉయ్యాల...

'దసరా' విజయం తర్వాత కథానాయకుడు నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయిక నుంచి వస్తున్న రెండో సినిమా 'ది ప్యారడైజ్'. ఎస్ఎల్వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. కయాదు లోహర్ కథానాయిక. మోహన్‌బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబరు 24న పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం ఈ చిత్ర రెండో గీతాన్ని విడుదల చేశారు. జనాల్లో ఎంతో ఆదరణ పొందిన 'ఏష నాగుల కట్ట మీద ఏసిన ఉయ్యాల..' అనే జానపద బాణీకి కొత్తదనాన్ని జోడించి అనిరుధ్ స్వరపరిచిన ప్రత్యేక గీతమిది. దీనికి కాసర్ల శ్యామ్ సాహిత్యమందించగా.. జంగిరెడ్డి, ప్రభ బంగారిగళ్ల ఆలపించారు. ఆట సందీప్ నృత్యరీతులు అందించారు. ఈ పాటలో జడల్‌గా మాస్ లుక్స్‌లో నాని కనిపించిన తీరు.. కీర్తి సురేశ్‌తో ఆయన కెమిస్ట్రీ.. వాళ్లిద్దరూ కలిసి వేసిన హుషారైన స్టెప్పులు ఆకర్షణగా నిలిచాయి. పీరియాడిక్ మాస్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ సినిమా ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. ఈ చిత్రానికి కూర్పు: నవీన్ నూలి, ఛాయాగ్రహణం: సీహెచ్ సాయి.

నేడు ఈటీవీ విన్‌లో 'నందిని'

కాలేజీలో చదువుకునే రోజుల నుంచి నందిని అంటే శివకి చాలా ఇష్టం. తనని మొదటిసారి కలిసినప్పటి నుంచే అతని మనసులో మాటను చెప్పి ఆమెను పెళ్లి చేసుకోవాలని ఎదురుచూస్తుంటాడు. కానీ నందినికి మాత్రం పెళ్లంటేనే భయం. మరి వివాహ బంధం పట్ల భయం ఉన్న నందిని మనసు గెలుచుకోవడానికి శివ ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? ప్రేమ, పెళ్లి పట్ల ఆమెకున్న అభిప్రాయాన్ని అతను మార్చగలడా? శివ.. నందినిలోని భయాలను తొలగించి ఆమెను పెళ్లిచేసుకుంటాడో లేదో తెలియాలంటే 'నందిని' సినిమా చూడాల్సిందే. 'కథాసుధా' పేరిట ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ ప్రతి ఆదివారం వైవిధ్యమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంది. ఈ నేపథ్యంలో నేడు ఈ చిత్రంతో మీ ముందుకు రాబోతుంది. ఆకాంక్ష, పవన్ సింగులూరి జంటగా నటించారు. మీనా వాసు, శరణ్య, నళినీ దేవి, రమా, హెత్విక్, తుమరాడ శరత్‌చంద్ర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి రామారావు సిరిపురం దర్శకత్వం వహించారు. కె.రాఘవేంద్రరావు సమర్పణలో వెంకట్ తలారి నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ ప్రేమ, భయం, ఆశల కలయికతో కూడిన అందమైన ప్రేమకథతో సినీప్రియుల్ని ఆకట్టుకుంది.

క్రిస్మస్‌కు 'కింగ్ 100'


నాగార్జున

అగ్ర కథానాయకుడు నాగార్జున వందో చిత్రానికి 'కింగ్ 100' అనే పేరుని ఖరారు చేశారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబరు 25న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై అక్కినేని కుటుంబం నిర్మిస్తోంది. రా.కార్తీక్ దర్శకుడు. టబు కీలక పాత్ర పోషిస్తున్నారు. నాగార్జున పుట్టినరోజుని పురస్కరించుకుని శనివారం సినిమా పేరుతో కూడిన ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. 'మనుషుల్లో రెండు రకాలు. డబ్బున్నోళ్లు, డబ్బు లేనోళ్లు. డబ్బు లేనప్పుడు నన్ను లూజర్ అన్నారు. డబ్బు ఉన్నప్పుడు కింగ్ అని పిలిచారు...' అనే సంభాషణలతో ఈ ప్రచార చిత్రం సాగుతోంది. ఈ గుర్తింపు డబ్బు కంటే ఎంతో శక్తిమంతమైనదనీ, దాన్ని నిలబెట్టుకోవడం కోసం పరుగెడుతూనే ఉండాలన్నదే ఇందులో కథానాయకుడు నమ్మి అనుసరించే మార్గం. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ సినిమాలో హీరో నాగార్జున స్టైలిష్ అవతారంలో కనిపించనున్నట్టు ప్రచార చిత్రం చాటుతోంది. డబ్బు, మోసాలతో ముడిపడిన కథతో రూపొందిన సినిమా అని తెలుస్తోంది. ప్రచార చిత్రంతోపాటే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. నాగార్జునకు బాగా అచ్చొచ్చిన డిసెంబరు నెలలోనే ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ సినిమాకి దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

ఎవరికీ భయపడని పోలీసు అధికారులు

కథానాయకుడు పృథ్వీరాజ్ సుకుమారన్, బాలీవుడ్ హీరోయిన్ కరీనా కపూర్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న క్రైమ్ థ్రిల్లర్ చిత్రం 'దాయరా'. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రమిది. మేఘనా గుల్జార్ దర్శకత్వం వహిస్తున్నారు. వినీత్ జైన్, ధవల్ గడా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబరు 18న హిందీ, మలయాళ భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా నటీనటుల పాత్రలను పరిచయం చేస్తూ కొత్త పోస్టర్లను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది చిత్ర బృందం. "నిబ్బరమైన, అంతుచిక్కని, ఎవరికీ భయపడని డీసీపీ అజూనీ కోహ్లీ. ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించే వ్యక్తి డీసీపీ రమణ్‌కుమార్' అనే క్యాప్షన్‌ను జోడించింది. ఈ పోస్టర్లలో పృథ్వీరాజ్, కరీనా కపూర్ పోలీసు అధికారులుగా కనిపించిన తీరు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది.


పృథ్వీరాజ్ సుకుమారన్

అవి సెట్లని ప్రేక్షకులకు అర్థమైంది అప్పుడే!

"మనుషుల పనితీరులో కనిపించే సహజత్వం.. భావోద్వేగాల్ని ఏఐ సాంకేతికత తీసుకురాలేదు" అంటున్నారు ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ సాహి సురేశ్. ఏఐ వల్ల లైవ్ ఆర్ట్ వర్క్‌కి ఎలాంటి నష్టం జరగదని.. అది డిజైనింగ్ ఆలోచనలకు లేదా రిఫరెన్స్‌లకు సహాయకారిగా ఉంటూ సమయాన్ని ఆదా చేసేందుకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. 50 సినిమాలకు పైగా ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేసిన ఆయన ఇటీవల రవితేజ 'ఇరుముడి' చిత్రానికి పని చేసిన సంగతి తెలిసిందే. ఈ సినిమా మంచి ప్రేక్షకాదరణతో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ నేపథ్యంలోనే 'ఈనాడు సినిమా'తో ప్రత్యేకంగా ముచ్చటించారు సాహి సురేశ్.

"మేము 'ఇరుముడి' సినిమాపై మొదటి నుంచి చాలా నమ్మకంగా ఉన్నాం. కాకపోతే ఈస్థాయి భారీ విజయాన్ని అందుకుంటామని కలలో కూడా ఊహించలేదు. దాదాపు నా 50 సినిమాల ప్రయాణంలో ఈ రకమైన ఆదరణను చూడటం ఇదే తొలిసారి. ఈ సినిమా చూసిన వెంటనే ఫస్ట్ నాకు నిర్మాత స్వప్న దత్ ఫోన్ చేశారు. 'ఏంటి అసలు.. ఎలా తీశారు ఈ సినిమాని' అంటూ దాదాపు 20నిమిషాలు ప్రశంసలు కురిపించారు. సెట్ వర్క్ చాలా సహజంగా కథలో భాగమైపోయిందని మెచ్చుకున్నారు. ఈ చిత్ర విషయంలో నాకు లభించిన గొప్ప ప్రశంస అది".

సాహి సురేశ్

మా కథంతా అక్కడే కనిపించింది..

"దర్శకుడు శివ నిర్వాణ నాకీ కథ చెప్పాక.. దీన్ని రొటీన్ విలేజ్ లొకేషన్స్‌లో కాకుండా కాస్త కొత్తగా చేద్దామని చెప్పారు. దీంతో కొండ ప్రాంతాల నేపథ్యంలో ఉండేలా చేద్దామనుకున్నాం. సరిగ్గా అప్పుడే సీలేరు డ్యామ్‌కి సంబంధించిన వీడియో ఒకటి శివ కంటపడింది. అది బాగా నచ్చడంతో ఆ లొకేషన్ చూడటానికి మేమిద్దరం స్వయంగా అక్కడికి వెళ్లాం. ఆ చుట్టు పక్కలున్న మారుమూల గ్రామాల్లోకి వెళ్లి చూస్తే అద్భుతమైన లొకేషన్లు కనిపించాయి. మేమనుకున్న కథంతా అక్కడే కనిపించేసింది. దీంతో మూడు రోజుల్లోనే ఆ షూట్‌కి అవసరమైన లొకేషన్స్ అన్నింటినీ లాక్ చేసుకున్నాం".

సవాల్ విసిరిన సెట్ అదే..

"ఈ చిత్రం కోసం మేము సీలేరుతో పాటు ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో కొన్ని సెట్లు వేశాం. అలాగే హైదరాబాద్‌లో మరికొన్ని వేశాం. వాటిలో బాగా సవాల్‌గా అనిపించింది సీలేరు వాటర్ ఫాల్స్ ప్రవాహం మధ్యలో వేసిన బ్రిడ్జి సెట్. నిజానికి సీలేరు అనేదే చాలా సున్నితమైన ప్రాంతం. ఒడిశాకి సరిహద్దుల్లో ఉంటుంది. పూర్తిగా అటవీ ప్రాంతం కావడంతో చిత్రీకరణలకు అనుమతులు తెచ్చుకోవడం పెద్ద టాస్క్. ఇక వాటర్ ఫాల్స్ ఏరియాలో కరెంట్ కూడా ఉండదు. సెట్‌కి కావాల్సిన వస్తువులన్నింటినీ నదీ ఒడ్డుదాకా మోసుకుంటూ వెళ్లాల్సిందే. అలాగే ప్రవాహం మధ్య సెట్ వేయడం ఇంకా పెద్ద టాస్క్. నీటి ప్రవాహం వేగంగా ఉండటంతో మేము ముందుగా ఐరన్ స్ట్రక్చర్‌తో సెట్ వేసి.. అది చెక్కలా కనిపించేలా లుక్ ఇచ్చాం. దీన్ని పూర్తి చేయడానికి 10రోజులు పట్టింది. ఇక కొండవాలుపై ఉండేలా హీరో ఇంటి సెట్ నిర్మించడానికి నెల రోజులు, అయ్యప్ప స్వామి ఆలయ సెట్‌కి మరో నెల రోజులు పట్టింది. వీటితో పాటు మార్కెట్, థియేటర్, క్లైమాక్స్ జాతర సెట్లు నిర్మించాం. కానీ, సినిమా చూస్తున్నప్పుడు అవెక్కడా సెట్స్‌లా కనిపించవు. చాలా సహజంగా కథలో భాగమైపోయాయి. ఈ చిత్ర మేకింగ్ వీడియోలు బయటకి వచ్చాకే ఇందులోని సెట్స్ ఏవన్నది అందరికీ అర్థమైంది".

ఓర్పు ఉంటేనే ఇక్కడ నిలదొక్కుకోగలరు

బ్రిక్స్ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ సమావేశం చెన్నైలో జరిగింది. భారత నావికాదళం కోసం కొచ్చిన్ షిప్‌యార్డ్ నిర్మిస్తున్న ఎనిమిది యాంటీ - సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్‌క్రాఫ్ట్ సిరీస్‌లో మూడో నౌకగా 'మంగ్రోల్' వార్తల్లో నిలిచింది. సరిహద్దు భద్రతను బలోపేతం చేసే దిశగా భారత్, థాయ్‌లాండ్ దేశాల సంయుక్త సైనిక విన్యాసాలు సూరత్ ధానీలో ప్రారంభమయ్యాయి. భారత క్రికెట్ జట్టు తన సుదీర్ఘ టెస్టుచరిత్రలో శ్రీలంకతో ఆరువందలో మ్యాచ్ ఆడి సరికొత్త మైలురాయిని చేరుకుంది. ఇలాంటి తాజా జాతీయ, అంతర్జాతీయ సంఘటనలపై పోటీ పరీక్షల అభ్యర్థులు అవగాహన పెంచుకోవాలి. వాటితో పాటు ఇటీవల ప్రకటించిన అవార్డులు, క్రీడలు, పుస్తకాలు - రచయితలు, నియామకాలు, వార్తల్లోని వ్యక్తులు తదితరాలను తెలుసుకోవాలి.

మాదిరి ప్రశ్నలు

1. 'వరల్డ్ ఫొటోగ్రఫీ డే' ను ఏటా ఆగస్టు 19న నిర్వహిస్తారు. అయితే 2026 థీమ్ ఏమిటి?
   1) ఆఫీస్ 2) ఫొటో 3) హోమ్ 4) అవార్డ్
2. 'మంగ్రోల్' అనేది?
   1) నూతన సముద్ర జీవి.
   2) ఇండియా సూపర్ కంప్యూటర్.
   3) జలాంతర్గామి విధ్వంసక నౌక.
   4) ఇండియా నూతన క్షిపణి.

   నోట్: యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ అని పిలిచే ఈ నౌక నీటి అడుగున నిఘా, శోధనతో పాటు సహాయ కార్యక్రమాలను కూడా నిర్వహించగలదు. దీనిని కొచ్చిన్ షిప్ యార్డ్ నిర్మించింది. ఇది ఇలాంటి ఎనిమిది జలాంతర్గాములను నిర్మిస్తోంది. వాటిలో మూడోది మంగ్రోల్.
3. 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' ఎవరి ఆత్మకథ?
   1) రాహుల్ గాంధీ 2) సోనియా గాంధీ
   3) ప్రియాంక గాంధీ 4) నరేంద్ర మోదీ

   నోట్: 'మెమొరీస్ ఆన్ ఎ ప్లాటర్: మై ఫ్యూషన్ కుక్‌బుక్' పుస్తక రచయిత - రోహిణి రానా
4. బ్రిక్స్ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ (ఎస్‌టీఐ) సమావేశం ఎక్కడ జరిగింది?
   1) విశాఖపట్నం 2) దిల్లీ
   3) చెన్నై 4) కాకినాడ

   నోట్: ◆ బ్రిక్స్ దేశాల యువజన, క్రీడాశాఖ మంత్రుల సమావేశం విశాఖపట్నంలో జరిగింది.
   ◆ 12వ బ్రిక్స్ పర్యావరణ మంత్రుల సమావేశం దిల్లీలో జరిగింది.
   ◆ భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ శాఖ ఆధ్వర్యంలో బ్రిక్స్ ఐసీటీ ట్రాక్ 2026 కార్యక్రమం మహారాష్ట్రలోని పుణెలో జరిగింది.
   ◆ బ్రిక్స్ పర్యాటక మంత్రుల సమావేశం జైపుర్‌లో జరిగింది.
5. భారత సైన్యాధిపతి ధీరజ్ సేథ్‌కు ఏ దేశం ఇటీవల గౌరవ జనరల్ హోదాను ప్రదానం చేసింది?
   1) నేపాల్ 2) భూటాన్
   3) శ్రీలంక 4) మాల్దీవులు
6. 15వ మైత్రీ సైనిక విన్యాసాలు ఇటీవల ఏ రెండు దేశాల మధ్య ప్రారంభమయ్యాయి?
   1) ఇండియా - బంగ్లాదేశ్
   2) ఇండియా - థాయ్‌లాండ్
   3) ఇండియా - నేపాల్ 4) ఇండియా - శ్రీలంక

   నోట్: ఆగస్టు 18-31 (2026) వరకు థాయ్‌లాండ్‌లోని సూరత్ ధానీలో జరుగుతాయి.
7. (ఎ)–భారతదేశ రక్షణ మంత్రిత్వశాఖ, అమెరికాకు చెందిన అటామిక్స్ ఏరో నాటికల్ సిస్టమ్స్ సంస్థతో రెండు MQ-9B సీ గార్డియన్ డ్రోన్‌లను లీజుకు తీసుకోవడానికి ఒప్పందం చేసుకుంది.
   (బి)–హిందూ మహాసముద్ర ప్రాంతంలో చైనా నౌకాదళ కదలికలపై నిఘా ఉంచడం, సముద్ర భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఈ డ్రోన్లను ఉపయోగిస్తారు.
   1) ఎ, బి సరికావు.
   2) ఎ, బి సరైనవి; కానీ, ఎ, బి కు సరైన వివరణ కాదు.
   3) ఎ, బి సరైనవి; ఎ, బి కు సరైన వివరణ.
   4) ఎ సరైంది, బి సరికాదు.
8. ఇటీవల భారత్ తన 600వ టెస్టు మ్యాచ్‌ను శ్రీలంకతో ఆడింది. అయితే 100వ టెస్ట్ మ్యాచ్‌ను ఏ దేశంతో ఆడింది?
   1) దక్షిణాఫ్రికా 2) న్యూజిలాండ్
   3) ఇంగ్లండ్ 4) పాకిస్థాన్

   నోట్: 1932లో లార్డ్స్ వేదికగా (ఇంగ్లండ్) ఇండియా తన మొదటి టెస్టు మ్యాచ్ ఆడింది.
9. ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో జరిగిన ఈ-స్పోర్ట్స్ ప్రపంచకప్ చెస్ టైటిల్‌ను ఎవరు గెలిచారు?
   1) ఫాబియానో కరువానా
   2) హికారు నకమురా
   3) మాగ్నస్ కార్ల్‌సన్
   4) ప్రజ్ఞానంద రమేష్ బాబు

10. సోమేందు బాగ్చి ఏ దేశంలో భారత రాయబారిగా నియమితులయ్యారు?
    1) నార్వే 2) స్వీడన్ 3) ఫిన్లాండ్ 4) స్విట్జర్లాండ్
11. బంగ్లాదేశ్ 23వ అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?
    1) సలాహుద్దీన్ అహ్మద్
    2) ఖలీలుర్ రెహమాన్
    3) మీర్జా ఫక్రుల్ ఇస్లాం ఆలంఘిర్
    4) హసన్ మహమూద్

12. (ఎ)–లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతంలో జమ్మూ-కశ్మీర్ హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు 2026, ఆగస్టు 20న కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలిపింది.
    (బి)–జమ్మూ-కశ్మీర్ హైకోర్టు 1970, జనవరి 1న ఏర్పడింది.
    1) ఎ, బి సరైనవి. 2) ఎ, బి సరికావు.
    3) ఎ సరైంది, బి సరికాదు.
    4) ఎ సరికాదు, బి సరైంది.

    నోట్: జమ్మూ-కశ్మీర్ హైకోర్టు 1928, మార్చి 26న ఏర్పడింది.
13. 2025 అర్జున అవార్డు వచ్చిన క్రీడాకారులు, క్రీడలను జతపరచండి.
    1) నరేందర్ బెర్వాల్ ఎ) కబడ్డీ
    2) ట్రీసా జాలీ బి) హాకీ
    3) పూజా హత్వాల్ సి) బాక్సింగ్
    4) రాజ్‌కుమార్ పాల్ డి) బ్యాడ్మింటన్
    1) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
    2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
    3) 1-డి, 2-ఎ, 3-బి, 4-సి
    4) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
14. అర్జున లైఫ్‌టైమ్ అవార్డు పొందిన అరుమైనాయగం ఏ క్రీడకు చెందినవారు?
    1) హాకీ 2) క్రికెట్ 3) ఫుట్‌బాల్ 4) చెస్

    నోట్: 2025కు అర్జున అవార్డు పొందినవారు 17 మంది. అందులో 10 మంది పురుషులు, 7 మంది మహిళలు.

కరెంట్ అఫైర్స్

15. మూడో బిడ్డ పుట్టినప్పుడు ఏడాదిపాటు ప్రసూతి సెలవును ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ఇవ్వనున్నట్లు ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది?
    1) కేరళ 2) తమిళనాడు
    3) గోవా 4) మిజోరం
16. టెస్ట్ క్రికెట్ చరిత్రలో 102 సిక్సర్లు కొట్టిన తొలి భారతీయ ఆటగాడు ఎవరు?
    1) రోహిత్ శర్మ
    2) విరాట్ కోహ్లి
    3) రిషబ్ పంత్
    4) సచిన్ తెందూల్కర్



    నోట్: ◆ ప్రపంచ టెస్ట్ మ్యాచ్ చరిత్రలో 100 సిక్సర్లు కొట్టిన 4వ ఆటగాడు రిషబ్ పంత్.
    ◆ 1) బెన్‌స్టోక్స్(138), 2) బ్రెండన్ మెకల్లమ్(107), 3) ఆడమ్ గిల్‌క్రిస్ట్(100).
17. హకైండే హిచిలేమా ఏ దేశ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికయ్యారు?
    1) నార్వే 2) జింబాబ్వే 3) జాంబియా 4) నెదర్లాండ్స్
18. (ఎ)–పాకిస్థాన్ అత్యున్నత పురస్కారం 'నిషాన్-ఇ-ఇమ్తియాజ్'కు ఇద్దరు భారతీయ వైద్యులు ఫిజీషియన్ డాక్టర్ జాల్ రతన్జీ పటేల్ (ముంబయి), రేడియాలజిస్ట్ డాక్టర్ జాల్‌ధాభాయ్ - కూ (దాబూ) (ముంబయి) ఉన్నారు.
    (బి)–దేశ విభజనకు ముందు మహమ్మద్ అలీ జిన్నాకు వైద్య చికిత్స అందించారు.
    1) ఎ, బి సరికావు. 2) ఎ సరైంది, బి సరికాదు.
    3) ఎ, బి సరైనవి. 4) ఎ సరికాదు, బి సరైంది.
19. బ్రిక్స్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (బ్రిక్స్-సీసీఐ)గౌరవ సలహాదారుగా ఎవరు నియమితులయ్యారు?
    1) హిమాన్షు ఝా 2) యోగేష్ శర్మ
    3) డా.ఏలూరి శ్రీధర్ 4) రజిత్ నాథ్
20. 2026, అక్టోబరులో కామన్వెల్త్ క్యూ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్స్ ఎక్కడ నిర్వహించనున్నారు?
    1) దిల్లీ 2) అహ్మదాబాద్
    3) చెన్నై
    4) హైదరాబాద్

21. 'నేషనల్ స్పేస్ డే' ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) ఆగస్టు 24 2) ఆగస్టు 22
    3) ఆగస్టు 23 4) ఆగస్టు 26

    నోట్: ◆ 2026, ఆగస్టు 23 నేషనల్ స్పేస్ డే థీమ్: టువార్డ్స్ వికసిత్ భారత్-ఇన్నోవేటింగ్ కొలాబరేటింగ్ అండ్ ఆస్పైరింగ్ టు గ్లోబల్ స్పేస్ లీడర్‌షిప్.
22. ద్వైపాక్షిక రక్షణ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఇటీవల ఏ దేశం ఇండియాతో అవగాహన ఒప్పందం చేసుకుంది?
    1) రుమేనియా 2) బల్గేరియా 3) నార్వే 4) ఆర్మేనియా

    నోట్: భారత్, జపాన్‌లు ద్వైపాక్షిక నౌకాయానా భద్రతను బలోపేతం చేసే ఒప్పందంపై ఇటీవల సంతకాలు చేశాయి.
23. కింది వాటిలో ఎవరికి 2025కి ద్రోణాచార్య అవార్డు రాలేదు?
    1) పర్వీర్ సింగ్ (అథ్లెటిక్స్)
    2) ఛోటేలాల్ యాదవ్ (బాక్సింగ్)
    3) నేహానందకుమార్ చవాన్ (షూటింగ్)
    4) జీవన్ జోత్‌సింగ్ తేజ (ఆర్చరీ)

    నోట్: 2025కు రెగ్యులర్ కేటగిరిలో ముగ్గురు పర్వీర్ సింగ్, ఛోటేలాల్, నేహా నందకుమార్ చవాన్‌కు, లైఫ్‌టైమ్ కేటగిరిలో ధర్మేంద్ర సింగ్ యాదవ్ (బాక్సింగ్), వీరేందర్ కుమార్ (రెజ్లింగ్)కు ద్రోణాచార్య అవార్డులు వచ్చాయి.
    ◆ రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కార్ 2025ను ఆర్మీ పారా ఒలింపిక్ నోడ్, పుణెకు ప్రకటించారు.
24. బ్రిటన్ రాజకుటుంబం నిర్వహించిన ప్రతిష్ఠాత్మక రాయల్ గార్డెన్ పార్టీకి హాజరై అరుదైన గౌరవం అందుకున్న ప్రముఖ భారతీయ చెఫ్ ఎవరు?
    1) సంజీవ్ కపూర్ 2) వికాస్ ఖన్నా
    3) రణ్‌వీర్ బ్రార్ 4) నందకిశోర్ యాదవ్
25. దేశంలో తొలిసారి వర్చువల్ జూ ఎక్కడ ప్రారంభమైంది?
    1) ఇండోర్ 2) ముంబయి 3) చెన్నై 4) అహ్మదాబాద్

    నోట్: ◆ మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఉన్న కమలా నెహ్రూ జంతు ప్రదర్శనశాలలో వర్చువల్ విధానంలో జూ ప్రారంభమైంది.
    ◆ పబ్లిక్ - ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో అభివృద్ధి చేశారు. ఇది ప్రత్యక్ష జంతు ప్రదర్శనల స్థానంలో 14-డి సినిమా, వర్చువల్ జంగిల్ సఫారీ లాంటి లీనమయ్యే డిజిటల్ అనుభవాలను అందిస్తుంది.
26. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా తగ్గించడానికి, అత్యంత తక్కువ ఖర్చుతో కూడిన మన్నికైన కొత్త ఉత్ప్రేరకాన్ని అభివృద్ధి చేసిన పరిశోధకులు ఏ ఐఐటీకి చెందినవారు?
    1) ఐఐటీ ఖరగ్‌పుర్ 2) ఐఐటీ బాంబే
    3) ఐఐటీ రూర్కీ 4) ఐఐటీ మద్రాస్
27. ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డులో పార్ట్‌టైమ్ నాన్ అఫీషియల్ డైరెక్టర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సరస్వతి సేన్ 2) రంగరాజన్
    3) సోమనాథ్ 4) కృతి ఆనంద్

అర్జున అవార్డు గ్రహీతలు - 2025

క్రీడాకారుడు/క్రీడాకారిణి	క్రీడ
1) తేజస్విన్ శంకర్ (దిల్లీ)	అథ్లెటిక్స్ (హైజంప్, డెకాథ్లాన్)
2) వి.మహమ్మద్ అజ్మల్ (కేరళ)	అథ్లెటిక్స్ (స్ప్రింటర్)
3) ప్రియాంకా గోస్వామి (మహిళ) (ఉత్తర్‌ప్రదేశ్)	అథ్లెటిక్స్ (రేస్ వాక్)
4) ఏక్తాభ్యాన్ (మహిళ) (హరియాణా)	పారా అథ్లెటిక్స్ (క్లబ్ త్రో, డిస్కస్ త్రో)
5) అరవింద్ సింగ్ (ఉత్తర్‌ప్రదేశ్)	రోయింగ్
6) నరేందర్ బెర్వాల్ (హరియాణా)	బాక్సింగ్
7) పూజా హత్వాల్ (హరియాణా)	కబడ్డీ
8) సుర్జీత్‌సింగ్ నర్వాల్ (హరియాణా)	కబడ్డీ
9) దివ్య దేశ్‌ముఖ్ (మహారాష్ట్ర)	చెస్
10) విదిత్ సంతోష్ గుజరాతీ (మహారాష్ట్ర)	చెస్
11) లాల్ రెమ్సియామి (మిజోరం)	హాకీ
12) రాజ్‌కుమార్ పాల్ (ఉత్తర్‌ప్రదేశ్)	హాకీ
13) ట్రీసా జాలీ (కేరళ)	బ్యాడ్మింటన్
14) పుల్లెల గాయత్రి గోపీచంద్ (తెలంగాణ)	బ్యాడ్మింటన్
15) అఖిల్ షియోరాన్ (ఉత్తర్‌ప్రదేశ్)	షూటింగ్
16) రుద్రాంశ్ ఖండేల్వాల్ (రాజస్థాన్)	పారా షూటింగ్
17) ధనుష్ శ్రీకాంత్ (తెలంగాణ)	డెఫ్ షూటింగ్

రచయిత: బి. ధనమోహన్ రెడ్డి

సమాధానాలు
1-3, 2-3, 3-2, 4-3, 5-1, 6-2, 7-3, 8-3, 9-3, 10-4, 11-3, 12-3, 13-1, 14-3, 15-2, 16-3, 17-3, 18-3, 19-3, 20-2, 21-3, 22-4, 23-4, 24-4, 25-1, 26-2, 27-3.

(c) eenadu

చర్యాశీలత అత్యల్పం.. పరమాణువుల్లో ఏకబంధం!

ఆల్కేన్లు కేవలం కార్బన్ (C), హైడ్రోజన్ (H) పరమాణువులతో మాత్రమే ఏర్పడే అత్యంత సరళమైన సేంద్రియ సమ్మేళనాలు. ఆల్కేన్లలో కార్బన్ పరమాణువుల మధ్య కేవలం ఏకబంధాలు (Single Bonds) మాత్రమే ఉంటాయి. కాబట్టి వీటిని సంతృప్త హైడ్రోకార్బన్లు అంటారు. వీటిని ప్రధానంగా సరళ శృంఖల ఆల్కేన్లు, శాఖీయ శృంఖల ఆల్కేన్లుగా వర్గీకరిస్తారు. సాధారణ ఉష్ణోగ్రత, పీడనాల వద్ద ఆల్కేన్లు రసాయన జడత్వాన్ని కలిగి ఉంటాయి. ఆల్కేన్లలో ప్రతి కేంద్ర కార్బన్ పరమాణువు sp^3 సంకరీకరణాన్ని ప్రదర్శిస్తుంది. పోటీపరీక్షార్థులు ఆల్కేన్ల ధర్మాలు, వాటి అనువర్తనాలు, అంశిక స్వేదనాలపై అవగాహన పెంచుకోవాలి.

పోలీస్ పరీక్షల ప్రత్యేకం
కెమిస్ట్రీ

ఆల్కేన్లు - రసాయన ధర్మాలు, అనువర్తనాలు

రసాయన ధర్మాలు

◆ ఆల్కేన్లలో బలమైన C-C, C-H, సిగ్మా(σ) బంధాలు ఉండటంతో సాధారణ పరిస్థితుల్లో ఆమ్లాలు, క్షారాలు, ఆక్సీకరణులతో చర్య జరపవు.

◆ సాధారణ పరిస్థితుల్లో ఆల్కేన్ల చర్యాశీలత చాలా తక్కువ. కానీ కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇవి చర్యల్లో పాల్గొంటాయి.

దహనచర్య: ఆల్కేన్లు ఆక్సిజన్ సమక్షంలో పూర్తిగా మండి కార్బన్ డైఆక్సైడ్ (CO_2), నీరు (H_2O), అత్యధిక ప్రమాణంలో ఉష్ణశక్తిని విడుదల చేస్తాయి. కాబట్టి ఆల్కేన్లను ఇంధనాలుగా ఉపయోగిస్తారు.

$$CH_4 + 2O_4 \longrightarrow CO_2 + 2H_2O + \text{ఉష్ణం}$$

◆ ఆల్కేన్లు అసంపూర్ణ దహనం ద్వారా కార్బన్ మోనాక్సైడ్ (CO)ను విడుదల చేస్తాయి.

$$2CH_4 + 3O_2 \longrightarrow 2CO + 4H_2O$$

హాలోజనీకరణం: సూర్యకాంతి లేదా ఉష్ణోగ్రత సమక్షంలో ఆల్కేన్లలోని హైడ్రోజన్ పరమాణువులు హాలోజన్లతో (Cl/Br) ప్రతిక్షేపితమవుతాయి.

$$\underset{\text{(మీథేన్)}}{CH_4} + Cl_2 \xrightarrow{\text{సూర్యరశ్మి}} \underset{\text{(క్లోరోమీథేన్)}}{CH_3Cl} + HCl$$

మహోష్ణీయ విఘటనం/భంజనం: గాలి లేని స్థితిలో, అధిక ఉష్ణోగ్రత వద్ద అధిక అణుభారం కలిగిన ఆల్కేన్ అణువులు తక్కువ అణుభారం ఉన్న ఆల్కేన్లు, ఆల్కీన్లుగా విడిపోవడాన్ని మహోష్ణీయ/భంజనం అంటారు.

ఉదా: $C_{10}H_{22} \longrightarrow \underset{\text{(ఆల్కేన్)}}{C_5H_{12}} + \underset{\text{(ఆల్కీన్)}}{C_5H_{10}}$

ఉపయోగాలు, అనువర్తనాలు

❖ దైనందిన జీవితంలో, పారిశ్రామిక రంగంలో ఆల్కేన్లు అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి. భూమిపై లభించే ముడిచమురు, పెట్రోలియం నిల్వలు ఆల్కేన్లకు ప్రధాన వనరులు. ఆధునిక ప్రపంచంలో శక్తి అవసరాలను తీర్చడంలో, రసాయన ఉత్పత్తుల తయారీలో ఆల్కేన్లు అత్యంత ప్రాధాన్యత ఉన్న సమ్మేళనాలు.

గృహ, పారిశ్రామిక ఇంధనాలు: ఆల్కేన్లను గాలిలో మండించినప్పుడు అత్యధిక మొత్తంలో ఉష్ణశక్తిని విడుదల చేస్తాయి. అందుకే ఇవి ఉత్తమ ఇంధనాలుగా ఉపయోగపడతాయి.

మీథేన్ (CH_4): సహజవాయువు, బయోగ్యాస్‌లలో ప్రధాన వాయువు మీథేన్. ఇళ్లలో వంటకు, పరిశ్రమల్లో విద్యుత్ ఉత్పత్తికి ఇది కీలక ఇంధనం.

❖ ప్రొపేన్, బ్యూటేన్: మనం ఇంట్లో వంటగ్యాస్ సిలిండర్లలో ఉపయోగించే ద్రవీకృత పెట్రోలియం వాయువు - Liquefied Petroleum Gas (LPG) ప్రొపేన్, బ్యూటేన్ వాయువుల మిశ్రమం.

❖ ద్రవ ఆల్కేన్లు: 5 - 16 కార్బన్ పరమాణువులు ఉన్న ఆల్కేన్లు పెట్రోల్, డీజిల్, కిరోసిన్‌లో ప్రధాన భాగాలు. రవాణా రంగానికి ఇవే ప్రధాన ఆధారం.

ద్రావణాలు: అధ్రువణ స్వభావం కలిగి ఉండటం వల్ల కొన్ని ద్రవ ఆల్కేన్లు పరిశ్రమల్లో, ప్రయోగశాలల్లో మంచి ద్రావణాలుగా పనిచేస్తాయి.

❖ హెక్సేన్ (C_6H_{14}), హెప్టేన్ (C_7H_{16}): వీటిని ప్రయోగశాలలో అధ్రువ ద్రావణాలుగా ఉపయోగిస్తారు. సోయాబీన్, పొద్దు తిరుగుడు, వేరుశనగ గింజల నుంచి వంట నూనె సంగ్రహించే పరిశ్రమల్లో హెక్సేన్‌ను ప్రాథమిక ద్రావణంగా ఉపయోగిస్తారు.

❖ డ్రై క్లీనింగ్ ప్రక్రియలో జిడ్డు, నూనె మరకలను తొలగించడానికి ద్రవ ఆల్కేన్లు సహాయపడతాయి.

లూబ్రికెంట్లు, మైనం తయారీ: అధిక కార్బన్ పరమాణువులు (17 లేదా అంతకంటే ఎక్కువ) కలిగిన అధిక అణుభార ఆల్కేన్లు ఘన లేదా అర్ధ - ఘన రూపంలో ఉంటాయి.

పారాఫిన్ మైనం: ఇది ఒక మృదువైన, రంగు, వాసనలేని ఘన హైడ్రోకార్బన్. 20 - 40 కార్బన్ పరమాణువులను కలిగి ఉన్న సరళ శృంఖల ఆల్కేన్ల మిశ్రమంతో ఏర్పడుతుంది. దీనికి రసాయనిక జడత్వం, జలనిరోధక స్వభావం ఉండటంతో కొవ్వొత్తులు, వాటర్‌ప్రూఫ్ కాగితాలు, సౌందర్య ఉత్పత్తులు, షూ పాలిష్‌ల తయారీలో ఉపయోగిస్తారు.

❖ పెట్రోలియం జెల్లీ: ఇది శుద్ధి చేసిన హైడ్రోకార్బన్‌ల అర్ధ - ఘన మిశ్రమం. సౌందర్య సాధనాల్లో, చర్మ సంరక్షణ క్రీముల్లో మాయిశ్చరైజర్‌గా వాడతారు.

❖ యంత్ర భాగాల మధ్య ఘర్షణ తగ్గించడానికి వాడే కందెనలుగా వాడతారు. గ్రీజుల తయారీలో అధిక అణుభారం కలిగిన ఆల్కేన్లను ఉపయోగిస్తారు.

రసాయన పరిశ్రమ: ఆల్కేన్లను కొన్ని రసాయన సమ్మేళనాలు, వివిధ రకాల పాలిమర్ల తయారీలో ముడిపదార్థాలుగా ఉపయోగిస్తారు.

❖ హైడ్రోజన్ వాయువు ఉత్పత్తి: మీథేన్‌ను అధిక ఉష్ణోగ్రత వద్ద నీటి ఆవిరితో చర్య జరిపించి పారిశ్రామికంగా హైడ్రోజన్ వాయువును తయారుచేసి, అమ్మోనియా ఎరువుల తయారీలో వాడతారు.

❖ కార్బన్ బ్లాక్ తయారీ: మీథేన్‌ను పరిమిత గాలిలో మండించడం ద్వారా లభించే 'కార్బన్ బ్లాక్'ను టైర్ల తయారీ పరిశ్రమలో, ప్రింటింగ్ ఇంక్ తయారీలో వాడతారు.

❖ హాలో ఆల్కేన్ల తయారీ: ఆల్కేన్ల హాలోజనీకరణం ద్వారా మిథైల్ క్లోరైడ్, క్లోరోఫాం, కార్బన్ టెట్రాక్లోరైడ్ లాంటి పారిశ్రామిక ద్రావణాలను తయారుచేస్తారు.

పెట్రోల్, డీజిల్

❖ పెట్రోల్, డీజిల్ రెండూ ముడి చమురు అంశిక స్వేదనం ద్వారా లభించే హైడ్రోకార్బన్ మిశ్రమాలు.

❖ పెట్రోల్, డీజిల్ సంఘటనం, భౌతిక, రసాయన ధర్మాలు, దహన ప్రక్రియలో స్పష్టమైన వ్యత్యాసాలు ఉంటాయి.

❖ పెట్రోల్‌లో ప్రధానంగా ఐసో-ఆక్టేన్, టోలీన్, బెంజీన్ లాంటి శాఖాయుత, అరోమాటిక్ అణువులు ఎక్కువగా ఉంటాయి. ఉష్ణ వియోగం చెందినప్పుడు ఏర్పడే స్వేచ్ఛా ప్రాతిపదికల చర్యలను ఈ అణువులు చాలా స్థిరంగా ఉంచి, ఇంధనం అకాలంగా, స్వయంగా మండకుండా, పేలకుండా నిరోధిస్తాయి. స్పార్క్ ప్లగ్ నుంచి వెలువడే నిప్పు రవ్వ ద్వారా మాత్రమే ఇది క్రమపద్ధతిలో మండుతుంది.

❖ డీజిల్‌లో n - హెక్సాడెకేన్ (n-సెటేన్) లాంటి పొడవైన, సరళ శృంఖల ఆల్కేన్లు ఉంటాయి. సరళ శృంఖల అణువులు థర్మల్ ఒత్తిడికి గురైనప్పుడు వేగంగా, సులభంగా విచ్ఛిన్నమై స్వేచ్ఛా ప్రాతిపదికలను ఏర్పరుస్తాయి. ఫలితంగా, ఇంజిన్ సిలిండర్‌లో సంపీడనం చెందిన వేడి గాలిలోకి డీజిల్ ప్రవేశించగానే స్పార్క్ ప్లగ్ అవసరం లేకుండా (బాహ్య నిప్పు రవ్వ లేకుండానే), జ్వలన సమయం తగ్గి ఇంధనం క్షణాల్లో స్వయంగా మండుతుంది.

ముడిచమురు అంశిక స్వేదనం

✦ రెండు/అంతకంటే ఎక్కువ ద్రవాల మిశ్రమాన్ని వేరు చేసేందుకు ఉపయోగించే ఒక రసాయన పద్ధతే అంశిక స్వేదనం. మిశ్రమంలోని ద్రవాల బాష్పీభవన స్థానాల మధ్య వ్యత్యాసం చాలా తక్కువగా ఉన్నపుడు ఈ పద్ధతిని ఉపయోగించి ద్రవాలను వేరు చేస్తారు.

✦ మిశ్రమాన్ని వేడిచేసినప్పుడు, తక్కువ మరిగే స్థానం ఉన్న ద్రవం ముందుగా ఆవిరిగా మారుతుంది. ఈ ఆవిరి అంశిక స్తంభం ద్వారా ప్రయాణిస్తూ, చల్లారి, ద్రవంగా మారుతుంది.

✦ ఈ ఆవిరి అంశిక స్తంభం లోపల నిరంతరం వేడెక్కుతూ, చల్లారుతూ ఉండటం వల్ల తక్కువ బాష్పీభవన స్థానం ఉన్న పదార్థం పైకి చేరుకుని వేరవుతుంది. ఎక్కువ మరిగే స్థానం ఉన్న పదార్థం కిందనే నిలిచిపోతుంది.

✦ ముడి చమురు అనేది భూమి అంతర్భాగం నుంచి లభించే సంక్లిష్టమైన హైడ్రోకార్బన్ల చిక్కటి, నల్లటి ద్రవ మిశ్రమం. ఇందులో తక్కువ పరమాణు భారం ఉన్న హైడ్రోకార్బన్ల (అల్ప బాష్పీభవన స్థానాలు) నుంచి భారీ పరమాణు భారం (అధిక బాష్పీభవన స్థానాలు) ఉన్న లూబ్రికేటింగ్ నూనెలు, పారాఫిన్ మైనం, బిట్యుమిన్ వరకు అనేక సమ్మేళనాలు ఉంటాయి. ముడిచమురును నేరుగా ఉపయోగించడం సాధ్యం కాదు. అందుకే ముడి చమురులోని వివిధ హైడ్రోకార్బన్లను వాటి బాష్పీభవన స్థానాల ఆధారంగా వేరు చేసి పెట్రోలు, డీజిల్, కిరోసిన్, LPG, లూబ్రికెంట్లు, బిట్యుమిన్ లాంటి విలువైన ఉత్పత్తులను పొందుతారు.

✦ ముడి చమురును ఒక పెద్ద కొలిమిలో సుమారు 350°C - 400°C వరకు వేడి చేస్తారు. ఈ ఉష్ణోగ్రత దగ్గర తక్కువ, మధ్యస్థ మరిగే స్థానం ఉన్న హైడ్రోకార్బన్లు ఆవిరిగా మారతాయి. అధిక మరిగే స్థానం ఉన్న భాగాలు ద్రవ రూపంలోనే ఉంటాయి.



✦ వేడి చేసిన బాష్పాల మిశ్రమాన్ని అంశిక స్తంభం కింది భాగంలోకి పంపుతారు. దిగువ భాగం అత్యధిక ఉష్ణోగ్రత కలిగి ఉంటుంది.

✦ పై భాగానికి వెళ్లేకొద్దీ ఉష్ణోగ్రత క్రమంగా తగ్గుతుంది. అంశిక స్తంభంలో వేర్వేరు ఎత్తుల్లో ప్రత్యేకమైన ట్రేలు లేదా ప్లేట్లు ఉంటాయి.

✦ ఆవిరులు పైకి ప్రయాణించే సమయంలో వాటి బాష్పీభవన స్థానాలకు అనుగుణంగా వివిధ ఎత్తుల దగ్గర ద్రవీభవిస్తాయి. ప్రతి భాగాన్ని ఒక ప్రత్యేక ట్రే దగ్గర వేరు చేసి సేకరిస్తారు.

రచయిత
డా. పి. భానుప్రకాష్
అసిస్టెంట్ ప్రొఫెసర్

1118 Word of the Day

Mawkish

Telugu meaning: భావోద్వేగపూరితమైన, అతిగా జాలిపడే

English meaning: The word mawkish (మాకిష్) is an adjective that describes something excessively sentimental or emotional in a way that seems unnatural or insincere.

Synonyms: Sentimental, Overemotional.

Antonyms: Realistic, Unemotional.

Usage: **1.** The film's mawkish ending was criticized for relying too heavily on exaggerated emotions rather than genuine feelings.

2. His mawkish speech about friendship sounded insincere because his actions had always suggested otherwise.

పోటీపరీక్షలకు సన్నద్ధత ఒక్కటే సరిపోదు.. మీ ప్రిపరేషన్ లెవల్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలి.. మీ కోసమే **ఈనాడు ఈప్రతిభ** అందిస్తోంది డైలీ క్విజెస్, ఫ్రీ ఆన్‌లైన్ మాక్‌టెస్ట్స్.

EENADU Epratibha

✦ ఎస్ఎస్‌సీ, బ్యాంక్, రైల్వే, ఏపీపీఎస్సీ, టీజీపీఎస్సీ, పోలీస్, ఇతర అన్ని రకాల పరీక్షలకు ప్రిపేర్ అవుతోన్న అభ్యర్థులకు ఇవి చాలా ఉపయుక్తం. మరెందుకు ఆలస్యం.. వెంటనే ఈనాడు ఈప్రతిభ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ప్రాక్టీస్ ప్రారంభించండి.

✦ లేటెస్ట్ నోటిఫికేషన్ అప్డేట్స్, కరెంట్ అఫైర్స్: అన్ని పోటీపరీక్షలకు సంబంధించిన ఈ-బుక్స్, ఫ్రీ రికార్డెడ్ వీడియో పాఠాలు, ప్రాక్టీస్ టెస్ట్స్ అన్నీ ఒకే వేదికపై!

ఈనాడు ఈప్రతిభ యాప్ డౌన్‌లోడ్ కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

నోటిఫికేషన్స్

ఇంజినీర్ ఉద్యోగాలు

ఎన్‌టీపీసీ లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన 'ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్‌జీఈఎల్) పునరుత్పాదక ఇంధన విభాగంలో మూడేళ్ల కాంట్రాక్ట్ ప్రాతిపదికన (రెండేళ్లు పొడిగించే అవకాశంతో) ఇంజినీర్, ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. మొత్తం పోస్టుల సంఖ్య 148. అర్హులైన అభ్యర్థులు 2026 సెప్టెంబరు 7లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తు చేశారా..?

కింది ఉద్యోగాలకు నేడే (ఆగస్టు 30) చివరి తేదీ

☛ ఇస్రో - హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, బెంగళూరులో ఉద్యోగాలు. పీహెచ్‌డీ ఉత్తీర్ణులు అర్హులు.

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

జాతీయ చిన్న పరిశ్రమల దినోత్సవం

జనరల్ నాలెడ్జ్ — చరిత్రలో ఈనాడు — ఆగస్టు 30

భారతదేశ పారిశ్రామిక వ్యవస్థలో చిన్నతరహా పరిశ్రమల పాత్ర ఎనలేనిది. ఇవి స్థానిక ఉత్పత్తుల తయారీలో కీలకం. ప్రధానంగా హస్తకళలను ప్రోత్సహిస్తూ, చేతి వృత్తిదారులకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నాయి. అంతేకాక కొత్త ఆవిష్కరణలను పెంపొందించడంలో, ఉపాధి కల్పనలో, ఆర్థిక వృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ఇవి ముఖ్య భూమిక పోషిస్తున్నాయి. దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడంతోపాటు సంస్కృతిని కాపాడటంలో చిన్నతరహా పరిశ్రమలు పోషిస్తోన్న పాత్రను గుర్తుంచుకోవాలనే లక్ష్యంతో ఏటా ఆగస్టు 30న మన దేశంలో 'జాతీయ చిన్న పరిశ్రమల దినోత్సవం'గా **(National Small Industry Day)** నిర్వహిస్తారు. దేశంలోని వైవిధ్యభరిత పారిశ్రామిక రంగంలో ఆవిష్కరణ, సంప్రదాయం, పారిశ్రామిక స్ఫూర్తిని పెంపొందించడంలో వీటి చొరవను ప్రశంసించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం.

☛ ప్లాంట్ యంత్రాల కోసం రూ. 10 కోట్ల వరకు పెట్టుబడి పెట్టి, రూ. 50 కోట్లలోపు టర్నోవర్ ఉంటే వాటిని చిన్న పరిశ్రమలుగా కేంద్ర ప్రభుత్వం నిర్వచించింది. ఉదాహరణ: బొమ్మల తయారీ, కాగితం ఉత్పత్తి, ఆభరణాల తయారీ, బేకరీలు, ఆహార పదార్థాల తయారీ - ప్రాసెసింగ్, హస్తకళా ఉత్పత్తుల తయారీ, తోలు ఉత్పత్తుల తయారీ, చేతితో తయారు చేసే సౌందర్య సాధనాలు, ఖాదీ ఉత్పత్తులు మొదలైనవి.

☛ ఆర్థిక సర్వే 2025-26 ప్రకారం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు దేశ పారిశ్రామిక, ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పడుతున్నాయి. దేశంలోని మొత్తం తయారీ రంగంలో సుమారు 35.4%, ఎగుమతుల్లో దాదాపు 48.58% వాటాను ఈ రంగం కలిగి ఉందని ఆర్థిక సర్వే పేర్కొంది. 7.47 కోట్లకు పైగా సంస్థలు, 32.82 కోట్లకు పైగా ఉద్యోగులతో వ్యవసాయం తర్వాత అత్యధిక ఉపాధి కల్పిస్తోన్న రంగంగా ఎంఎస్ఎంఈలు నిలిచాయి.

చిన్న పరిశ్రమల వల్ల ఆయా రంగాల్లో సాధిస్తున్న అభివృద్ధి, దేశంలో వాటి అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతోపాటు ఆర్ఆర్‌బీ ఆఫీసర్ స్కేల్-1 మెయిన్స్, ఎస్‌బీఐ క్లర్క్ మెయిన్స్, బ్యాంక్ ఆఫ్ ఇండియా పీవో, ఆర్ఆర్‌బీ ఎన్‌టీపీసీ, ఎస్ఎస్‌సీ, యూజీసీ నెట్ ఈ అంశంపై అడిగిన 75కి పైగా ప్రశ్నలు - జవాబులతో రూపొందించిన ఈబుక్ కోసం 'ఈనాడు ఈప్రతిభ జనరల్ నాలెడ్జ్ & కరెంట్ అఫైర్స్ కోర్సు-II'కి సబ్‌స్క్రైబ్ చేసుకోండి. వివరాల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

ఇండియన్ జాగ్రఫీ

ప్రధాన జాతులు - వర్గీకరణ

పురాతన, చారిత్రక నాగరికత కాలంలోనూ భారతదేశంలో జాతుల ప్రస్తావన ఉంది. వారు నివసించే ప్రాంతాల ఆధారంగా భౌతిక, జీవ వ్యత్యాసాలను అనుసరించి పలు విభాగాల జాతులను గుర్తించారు. మన దేశంలోని ప్రజల భౌతిక లక్షణాలను బట్టి ఎంతోమంది శాస్త్రజ్ఞులు జాతులను వర్గీకరించారు. ప్రధానంగా ఆంత్రోపాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్. గుహ 'శారీరక నిర్మాణ పటుత్వం, చర్మవర్ణం' ఆధారంగా జాతులను ఆరు రకాలుగా వర్గీకరించారు. దీన్ని 1931 నాటి జనాభాగణనలో ఆమోదించి, అధికారికంగా లెక్కించడం ప్రారంభించారు.

ప్రొటో ఆస్ట్రలాయిడ్స్:

ఇది మనదేశంలో రెండో అత్యంత పురాతన జాతి. వీరు పూర్వ ద్రావిడ సంతతికి చెందినవారని, ఆస్ట్రేలియా నుంచి వలస వచ్చారని పేర్కొంటారు. సింధూలోయ నాగరికతను గుర్తించినట్లు చెబుతారు. వీరు మధ్య భారతదేశంలో నివసిస్తూ గోధుమ వర్ణంతో, వెడల్పయిన ముఖం, ఒత్తయిన జుట్టు కలిగి ఉంటారు. ప్రస్తుతం బరైన్స్, ముండా, సంతాల్‌లు, చెంచులు, కురుంబాస్, బిల్లులు, కొలాస్, హస్, ఎరువాస్ మొదలైనవి ఈ సంతతికి చెందిన గిరిజన జాతులు.

గోండ్స్: ప్రస్తుతం ఇందులో 8 మిలియన్ల జనాభా ఉన్నారు. ఇది దేశంలోనే అతిపెద్ద గిరిజన తెగ సమూహం. వీరు అధికంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, ఝార్ఖండ్, పశ్చిమ్‌బెంగాల్‌లో ఉన్నారు. వీరు నిజాయతీ గల శ్రమ జీవులు.



మంగోలాయిడ్స్, మెడిటేరియన్స్, పశ్చిమ బ్రాకీసెఫ్లాస్, షెడ్యూల్డ్ జాతులు, ఆదిమ గిరిజన సమూహాలు మొదలైన అంశాలతో సహా పూర్తి సమాచారం ఈ-బుక్ రూపంలో 'ఈనాడు ఈప్రతిభ జనరల్ స్టడీస్ ఈ-బుక్స్' కోర్సులో అందుబాటులో ఉంది. మరిన్ని వివరాలకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

Current Affairs

India and Japan on 26 August 2026 reaffirmed their commitment to deepen cooperation in startups, deep technology, innovation and MSMEs, with Commerce and Industry Minister Piyush Goyal highlighting India's emergence as the world's third-largest startup ecosystem. Addressing the India-Japan Startup Roundtable in Tokyo, Goyal said nearly 250,000 startups have been established in India over the past decade, supported by the country's large domestic market, STEM talent pool, digital public infrastructure and expanding innovation ecosystem.

The Indian Coast Guard (ICG) and Vietnam Coast Guard (VCG) held their seventh High-Level Meeting in Chennai, focusing on strengthening cooperation in maritime search and rescue, law enforcement, marine pollution response and capacity building. The meeting held under the framework of the 2015 MoU on Coast Guard Cooperation, was co-chaired by ICG Director General Paramesh Sivamani and VCG Vice Commandant Major General Luong Dinh Hung.

India and Seychelles held a bilateral meeting in New Delhi to expand cooperation in fisheries, aquaculture, and the blue economy. The talks were led by Dr. Abhilaksh Likhi, Secretary of the Department of Fisheries, and H.E. Mr. Wallace Cosgrow, Seychelles' Minister of Fisheries, Agriculture and Blue Economy.

For more Current Affairs: Scan QR code

Railway Exams

Mathematics

Grid

Directions (Q.s 1-21): *What comes in the place of question mark?*

1.

4	3	2
12	6	5
3	6	9
361	?	256

A) 225 B) 313 C) 144 D) 221

2.

13	12	11	14
14	16	10	?
15	13	10	18
22	13	4	31

A) 65 B) 20 C) 34 D) 44

3.

16	15	13	?
11	12	10	9
44	22	13	35
63	5	4	62

A) 46 B) 32 C) 14 D) 28

4.

22	33	42	28
32	13	14	19
12	11	16	3
66	57	72	?

A) 68 B) 58 C) 74 D) 50

5.

52	10	2	31
12	22	2	17
10	26	6	?
15	5	4	5

A) 12 B) 10 C) 6 D) 8

6.

A	C	F	I
B	D	G	M
C	E	K	B
6	12	?	24

A) 24 B) 42 C) 53 D) 64

7.

2	5	2	5
3	6	3	3
4	3	4	2
18	28	?	20

A) 63 B) 45 C) 34 D) 18

8.

4	3	2
5	6	3
9	8	7
99	?	45

A) 83 B) 90 C) 44 D) 68

9.

4	3	5
9	8	6
10	11	8
33	33	?

A) 27 B) 38 C) 44 D) 65

10.

C	D	E
B	P	A
B	C	F
12	?	30

A) 119 B) 143 C) 156 D) 192

11.

11	10	9
2	3	8
4	6	8
?	361	628

A) 289 B) 313 C) 414 D) 219

12.

3	4	6
5	8	9
10	6	4
188	188	?

A) 199 B) 202 C) 333 D) 442

13.

16	26	34
14	12	22
2	4	5
4	18	?

A) 84 B) 17 C) 23 D) 34

14.

30	44	55
20	19	18
16	14	12
34	49	?

A) 31 B) 44 C) 53 D) 61

15.

2	3	10
4	2	3
6	4	4
50	?	122

A) 46 B) 26 C) 16 D) 36

16.

16	26	32
10	20	30
3	6	4
29	?	66

A) 84 B) 74 C) 52 D) 64

17.

2	3	4
10	2	5
6	7	9
22	23	?

A) 71 B) 61 C) 51 D) 41

18.

13	14	16
2	15	8
9	10	9
?	399	333

A) 244 B) 355 C) 466 D) 577

19.

C	A	G
D	B	K
E	F	L
3	?	3

A) 12 B) 11 C) 10 D) 9

20.

12	3	14
10	11	12
9	10	11
11	?	13

A) 5 B) 4 C) 2 D) 3

21.

M	N	O	42
C	E	G	15
P	Q	S	?
A	D	F	11

A) 52 B) 66 C) 72 D) 48

Scan the QR code for Key

These model questions were prepared by subject experts

(c) eenadu

కేరళ సీఎంను అడ్డుకున్న కాంగ్రెస్ నేత

తిరువనంతపురం: అధికార పార్టీ నేతలను అడ్డగించడం, వాగ్వివాదానికి దిగడం ప్రతిపక్షాలు చేసే పని. కానీ కేరళలో కాంగ్రెస్ నాయకుడొకరు తమ పార్టీకే చెందిన ముఖ్యమంత్రి కాన్వాయ్‌ని అడ్డగించడం, సీఎంతో వాదులాటకు దిగడం, చివరికి పోలీసుల చేతిలో అరెస్టు కావడం చర్చనీయాంశమైంది. ఈ వివాదానికి సుప్రసిద్ధ సంఘసంస్కర్త శ్రీ నారాయణ గురు జయంత్యుత్సవం వేదిక అయింది. తిరువనంతపురం జిల్లా కాంగ్రెస్ నేత చెంతి అనిల్ నేతృత్వంలోని ఒక బృందం శ్రీ నారాయణ గురు జయంత్యుత్సవాన్ని చెంతి ప్రాంతంలో ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రిని ఆహ్వానించింది. అయితే ముఖ్యమంత్రి కాన్వాయ్ తమ ఊర్లో ఆగకుండా ఆ ప్రాంతం మీదుగా చెంపళంతి అనే చోటుకు వెళుతుండటంతో ముఖ్యమంత్రి కాన్వాయిని అనిల్ బృందం అడ్డగించింది. దీంతో ముఖ్యమంత్రి కారు దిగి వచ్చారు. ఇద్దరి మధ్యా తీవ్రవాగ్వాదం జరిగింది. తర్వాత సీఎం వెళ్లిపోయారు. అక్కడ జరిగే ఉత్సవానికి హాజరు కావాలన్నది ముఖ్యమంత్రి అధికారిక కార్యక్రమంలో లేదు కాబట్టే ఆగలేదన్నది అధికారుల వివరణ. ఈ సంఘటన నేపథ్యంలో పోలీసులు డీసీసీ నేత అనిల్‌పై కేసు నమోదు చేశారు. ఆయనను కస్టడీలోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచారు. అంతేగాకుండా అనిల్ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసి పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు కేరళ కాంగ్రెస్ ప్రకటించింది.

ఏఐ సాయంతో మెదడుకు శస్త్రచికిత్స

ఇంటర్నెట్‌డెస్క్: వైద్య రంగంలో ఏఐ తీసుకొస్తున్న మార్పులు ఇప్పటికే స్పష్టంగా కనిపిస్తున్నాయి. వ్యాధులను గుర్తించడం, రోగి బాగోగులు చూడటం, డ్రగ్స్ మోతాదుతో పాటు దాని పనితీరును పరిశీలించడం, స్కానింగ్ రిపోర్టులను విశ్లేషించడం.. ఇలా వైద్యరంగంలో వేగంగా విస్తరిస్తోంది. ఇలాంటి వాటి సాయంతో మెదడుకు జరిగిన అరుదైన శస్త్రచికిత్స విజయవంతమైంది. రోగి కోలుకొని, ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నారు. బ్రిటన్‌కు చెందిన 48 ఏళ్ల రిస్ హిబ్బర్ట్.. ఒకరోజు నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు హఠాత్తుగా స్పృహ కోల్పోయారు. తర్వాత అతడికి మూర్ఛ వచ్చింది. అంతకుముందు ఆయనకు ఎలాంటి అనారోగ్యమూ లేదు. వైద్యులు మెదడుకు స్కానింగ్ తీయగా.. పిట్యుటరీ గ్రంథి సమీపంలో 11 మి.మీ. పరిమాణంలో కణితి ఉందని గుర్తించారు. అది క్యాన్సర్ కాదని తేలినా- దానిని తొలగించకపోతే కంటిచూపు పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని అర్థమైంది. వైద్యులు ఏఐ సాంకేతికత సహాయంతో శస్త్రచికిత్స నిర్వహించారు. ఇది మేలోనే జరిగినా రోగి పూర్తిగా కోలుకునేవరకు దాని గురించి బయటపెట్టలేదు. ఎండోస్కోప్ అందించిన లైవ్ సర్జరీ వీడియోను ఏఐ విశ్లేషించడంతో రక్తనాళాలు, నరాలకు దెబ్బతినకుండా సంక్లిష్ట ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించేలా వైద్యులకు వీలుకలిగింది.

1950 నాటి భూకంపం తరహాలో నేపాల్ విలయం!

• అస్సాంలో అప్పుడేం జరిగింది..

ఈటీవీ భారత్: నేపాల్‌ను ముంచెత్తిన జల ప్రళయంతో భారీ స్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సరిగ్గా ఇలాంటి ప్రకృతి విపత్తే 1950లో అస్సాంలో సంభవించింది. ఆనాటి గ్రేటర్ అస్సాం, టిబెట్ సరిహద్దుల్లో సంభవించిన భూకంపం ధాటికి జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం గురించిన పూర్తి వివరాలు ఇప్పటికీ లభించకపోవడం గమనార్హం. అప్పట్లో ఆ భూకంపాన్ని కళ్లారా చూసిన ప్రత్యక్ష సాక్షులు చెప్పిన కథనాలే ఆధారంగా ఉన్నాయి.

భయంకరమైన రాత్రి..

అది 1950 ఆగస్టు 15వ తేదీ. స్వాతంత్ర్య దినోత్సవం రోజు. ఆ రోజు రాత్రి సుమారు 7 గంటల ప్రాంతంలో రిక్టర్ స్కేల్‌పై 8.6 తీవ్రతతో అస్సాం, టిబెట్ ప్రాంతాలను ఒక భారీ భూకంపం వణికించింది. భూమిపై పెద్ద పెద్ద పగుళ్లు, రంధ్రాలు ఏర్పడ్డాయి. కొండచరియలు విరిగిపడి బ్రహ్మపుత్ర, దాని ఉపనదుల్లో పడ్డాయి. అలా ఏర్పడిన సహజసిద్ధమైన మట్టి ఆనకట్టలు నీటి ప్రవాహాన్ని అడ్డుకున్నాయి. ఆ తర్వాత అవి బద్దలై ఆకస్మిక వరదలకు కారణమయ్యాయి. ఇలా ఆకస్మిక వరదలు ముంచెత్తడంతో నివాస ప్రాంతాలు, వ్యవసాయ భూములు మునిగిపోయాయి. నదుల ప్రవాహ మార్గాలు మారిపోయి.. ఆ ప్రాంత భౌగోళిక స్వరూపాన్ని పూర్తిగా మార్చేశాయి. ముఖ్యంగా అస్సాంలోని బ్రహ్మపుత్ర నదీ గర్భంలో భారీగా మట్టి, ఇసుక పేరుకుపోవడంతో, నదిలోని నీటి మట్టం అమాంతం పెరిగిపోయింది. ఇది క్రమంగా ఆ రాష్ట్రంలో దీర్ఘకాలిక వరద సమస్యకు దారితీసింది. దీంతో 1950 ఆగస్టు 15న సంభవించిన భూకంపం కంటే.. ఆ తర్వాత వచ్చిన ఆకస్మిక వరదలవల్ల కలిగిన నష్టమే చాలా ఎక్కువ.

నూతన సైనిక స్పేస్ అకాడమీ ఏర్పాటు చేస్తాం: ట్రంప్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్తగా సైనిక స్పేస్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. హూస్టన్‌లోని నాసా నియంత్రణ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి, అక్కడి నుంచి కక్ష్యలో తిరుగుతున్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్) లోని అనిల్ మీనన్‌తో సహా ఇతర వ్యోమగాములతో ముచ్చటించారు. హూస్టన్ లోని జాన్సన్ స్పేస్ సెంటర్ నుంచి కక్ష్యలోని వ్యోమగాములకు కాల్ చేసి, "ఇది గొప్ప గౌరవం. నేను వ్యోమగాములు జెస్సికా, అనిల్, జాక్‌లకు కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. వారు గొప్ప అమెరికన్లు, గొప్ప దేశభక్తులు, ధైర్యశాలురు" అని ట్రంప్ కొనియాడారు. అమెరికా స్పేస్ ఫోర్స్‌లో కల్నల్ అయిన మీనన్, అంతరిక్షంలో సేవ చేయడం గర్వంగా ఉందని ట్రంప్‌తో అన్నారు. ఈ వారంలో తాను పూర్తి చేసిన స్పేస్‌వాక్ గురించిన అనుభవాలను పంచుకుంటూ.."మేము చంద్రుడు, చంద్రునిపై మానవ స్థావరానికీ, అంగారక గ్రహం వైపు మన తదుపరి ప్రయాణానికి మార్గం సుగమం చేయబోతున్నాము" అని అనిల్ మీనన్ చెప్పారు. మలి తరం పౌర, సైనిక ఏరోస్పేస్ నిపుణులకు శిక్షణ ఇవ్వడానికి కఠినమైన ప్రవేశ ప్రమాణాలు, అందమైన క్యాంపస్‌తో కూడిన కొత్త స్పేస్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

ఆహార ఉత్పత్తులపై అధిక కొవ్వు, ఉప్పు, చక్కెర హెచ్చరికలు

సుప్రీంకోర్టుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ అఫిడవిట్

దిల్లీ: ఏదైనా ఆహార ఉత్పత్తిలో సంతృప్త (శాచ్యురేటెడ్) కొవ్వు, చక్కెర, ఉప్పు అధికంగా ఉన్నట్లయితే ఆ విషయాన్ని దాని ప్యాకెట్‌పై ఎర్ర రంగులో ప్రముఖంగా హెచ్చరిక రూపంలో ముద్రింపజేయాలని ప్రతిపాదిస్తున్నట్లు 'భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ' (ఎఫ్ఎస్ఎస్ఏఐ) తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో ప్రమాణపత్రం దాఖలుచేసింది. ఆందోళన కలిగించే పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహార ఉత్పత్తులపై వినియోగదారులకు సులభంగా తెలియజెప్పేందుకు ఈ ప్రతిపాదనను సిద్ధం చేసినట్లు దానిలో తెలిపింది. 'భారతీయుల ఆహార మార్గదర్శకాలు-2024' చెబుతున్న పరిమితుల కంటే ఈ మూడింటిలో ఏవి ఎక్కువగా ఉన్నా వినియోగదారులు గుర్తించేలా చేయనున్నట్లు వెల్లడించింది. ప్యాక్ చేసిన ఆహార ఉత్పత్తులపై హెచ్చరిక గుర్తులను తప్పనిసరి చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం ఈ నెల 13న విచారించి, ఎఫ్ఎస్ఎస్ఏఐ పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం కోరుకోవట్లేదా అని ప్రశ్నించింది. మార్గదర్శకాలపై రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అఫిడవిట్ దాఖలు చేసింది. నెయ్యి, వంటనూనె, ఉప్పు, చక్కెర, బెల్లం, తేనె వంటివాటిలో సహజంగా ఈ మూడింటిలో ఏదో ఒకటి ఎక్కువగా ఉంటుంది కాబట్టి వాటిని మినహాయించి మిగిలినవాటిపై హెచ్చరికలు ముద్రింపజేస్తామని దానిలో పేర్కొంది. పరిశ్రమలకు తగినంత సమయం ఇవ్వడానికి వీలుగా దశలవారీగా అమలు చేయనున్నట్లు తెలిపింది.

ఉగ్రవాదులు ఎక్కడున్నా శిక్షిస్తాం

- ఆపరేషన్ సిందూర్‌తో భారత్ వైఖరిలో స్పష్టమైన మార్పు
- మాజీ సైన్యాధిపతి జనరల్ నరవణె వెల్లడి

వడోదర: పాకిస్థాన్ పట్ల భారతదేశ విధానం గణనీయంగా మారిపోయినట్లు ఆపరేషన్ సిందూర్ స్పష్టం చేసిందని మాజీ సైన్యాధిపతి జనరల్ ఎం.ఎం.నరవణెశనివారం పేర్కొన్నారు. అంతకుముందు వరకు సరిహద్దు సమీపంలోని ఉగ్రవాద స్థావరాలపైనే దాడులు చేస్తూ వచ్చిన భారత్... ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ లోతట్టు ప్రాంతాల్లో ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్న వారిపై కూడా విరుచుకుపడిందని నరవణే వివరించారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వడోదర వచ్చిన ఆయన విలేఖరులతో మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్...ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్నవారు ఎక్కడున్నా శిక్షిస్తామని భారత్ నిరూపించిందన్నారు. గతంలో ఉరి, పుల్వామా, బాలాకోట్ ఉగ్రదాడులకు భారత సైనిక ప్రతిస్పందన ఎక్కువగా సరిహద్దుకు సమీపంలోని ఉగ్రవాద స్థావరాలపైనే కేంద్రీకృతమై ఉండేదని ఆయన చెప్పారు.

త్రివేణీ సంగమం.. సూక్ష్మజీవులకూ అపురూప సంగమమే

- స్వతంత్ర పరిశోధకుడు అజయ్‌కుమార్ సోంకర్ వెల్లడి

దిల్లీ: ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమం కేవలం ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశం మాత్రమే కాదని, ఈ సంగమం వద్ద గంగా నదిని అత్యంత అద్భుతమైన సూక్ష్మజీవుల ప్రయోగశాలగా మార్చే ప్రత్యేకమైన వైరల్-బ్యాక్టీరియల్ పరస్పర చర్య జరుగుతుందని ఒక కొత్త పుస్తకం పేర్కొంది. 'ది రివర్ దట్ రిమెంబర్స్: మైక్రోబియల్ ఇంటెలిజెన్స్ ఆఫ్ నేచర్' అనే పుస్తకంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రయాగ్‌రాజ్ నివాసి, స్వతంత్ర పరిశోధకుడైన అజయ్ కుమార్ సోంకర్ సూక్ష్మజీవశాస్త్రం (మైక్రోబయాలజీ), వైరాలజీ, సాంస్కృతిక స్మృతిని మేళవించి గంగా నది విశిష్టతను ఏకరవుపెట్టారు.

త్రివేణీ సంగమంలో భక్తులు ఆచరించే ప్రతి పవిత్ర స్నానం గంగా జలాల్లో గాఢమైన సూక్ష్మజీవుల మార్పిడిగా రూపాంతరం చెందుతుందని రచయిత అభిప్రాయపడ్డారు. కుంభమేళా వంటి కార్యక్రమాల సమయంలో భక్తుల నుంచి భారీగా బ్యాక్టీరియా ప్రవేశించడం వల్ల ఫేజ్ పరిణామం వేగవంతం అవుతుందని, పుణ్యస్నానాల తర్వాత ఫేజ్ సాంద్రత, వైవిధ్యం గరిష్ఠ స్థాయికి చేరుకుంటాయని ఆయన చెప్పారు. బ్యాక్టీరియాను హతమార్చే వైరస్‌లనే బ్యాక్టీరియోఫేజ్‌లు అంటారు. గత ఏడాది మహా కుంభమేళా జరిగిన 45 రోజులలో భారతదేశం నలుమూలల నుంచి, విదేశాల నుంచి 66 కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణీ సంగమానికి తరలివచ్చారు. ఈ తీర్థ యాత్రికులలో ప్రతి ఒక్కరూ ప్రత్యేకమైన మైక్రోబయోటా, బ్యాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్ ఇతర సూక్ష్మజీవులను తమతో పాటు తెస్తారని సోంకర్ రాశారు. భక్తులు గంగా స్నానం చేసినపుడు ఈ సూక్ష్మజీవులు నది నీటిలోకి విడుదలవుతాయి. అవి గంగా నదిలో అప్పటికే ఉన్న మైక్రోబయోమ్‌తో కలుస్తాయి' అని ఆయన వివరించారు. పుణ్య స్నానాల సమయంలో నదిలో ఒక అద్భుతమైన వైరల్-బ్యాక్టీరియల్ సమరం ఆవిష్కృతమవుతుందని తెలిపారు. కాలక్రమేణా, గంగా మైక్రోబయోమ్ విభిన్న మానవ మైక్రోబయోటా ద్వారా ఎదురయ్యే కొత్త సవాళ్లను ఎదుర్కోగల సజీవ, పరిణామ వ్యవస్థగా మారుతుందని సోంకర్ రాశారు. 'త్రివేణీ సంగమం కేవలం మతపరమైన సంగమంగానే కాకుండా, భారతదేశం నలుమూలల నుండి వచ్చే వైరల్ సంగమంగా పరిణమిస్తుంద'ని సోంకర్ వివరించారు.

పుష్కరిణిలో కాళికాదేవి విగ్రహం లభ్యం

చంద్రగిరి, న్యూస్‌టుడే: శిథిలావస్థకు చేరిన పుష్కరిణిని శుభ్రం చేస్తుండగా పురాతన విగ్రహం బయటపడిన ఘటన తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలో చోటుచేసుకుంది. స్థానిక కొత్తపేటలోని స్వర్ణముఖినది ఒడ్డున ఉన్న రాయలకాలం నాటి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోని పుష్కరిణి నిర్వహణ లేక చెట్లు, మట్టిదిబ్బలతో శిథిలావస్థకు చేరింది. ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో స్థానికులు వికసిత్ భారత్-గ్రామీణ ఉపాధి పథకం కింద ఇక్కడ శుద్ధి పనులు చేపట్టారు. శనివారం పుష్కరిణిలోని పూడికమట్టి తొలగిస్తుండగా ఉగ్రరూపంలో దశ ఆయుధాలు చేతపట్టుకుని ఉన్న కాళికాదేవి పంచలోహ విగ్రహం లభ్యమైంది. విగ్రహాన్ని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో భద్రపరిచారు.

ఎల్ఎల్‌బీ రెండో విడత కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు

ఈనాడు, హైదరాబాద్: లాసెట్ రెండో విడత కౌన్సెలింగ్ సీట్లను శనివారం కేటాయించారు. రెండో విడతలో ఎల్ఎల్‌బీ మూడేళ్లు, అయిదేళ్లకు కలిపి 4,235 సీట్లు అందుబాటులో ఉండగా.. 3,624 మందికి సీట్లు దక్కాయని ప్రవేశాల కన్వీనర్ పాండురంగారెడ్డి తెలిపారు. తొలి విడతలో 4,813 సీట్లు భర్తీ అయ్యాయని చెప్పారు.

నేటి నుంచి తిరుమలలో వరుణయాగం

తిరుమల, న్యూస్‌టుడే: దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ ఆదివారం నుంచి సెప్టెంబరు 3వ తేదీ వరకు వరుణయాగం, పర్జన్యశాంతి సహిత కారీరిష్టి యాగాలు నిర్వహించాలని తితిదే నిర్ణయించింది. 32 మంది వేద పండితుల ఆధ్వర్యంలో తిరుమలలోని ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

హంగూల్ జింకల కోసం సంతానోత్పత్తి క్యాలెండర్

- తొలిసారి రూపొందించిన సీసీఎంబీ-లాకోన్స్ శాస్త్రవేత్తలు

అరుదైన కశ్మీర్ రెడ్‌డీర్

ఈనాడు, హైదరాబాద్: అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న కశ్మీర్ రెడ్‌డీర్ (హంగూల్) సంతానోత్పత్తి క్యాలెండర్‌ను హైదరాబాద్‌లోని సీసీఎంబీ-లాకోన్స్ శాస్త్రవేత్తలు తొలిసారి రూపొందించారు. కీలకమైన ప్రత్యుత్పత్తి, జనన సమయాల్లో మానవ జోక్యం, ఆటంకాలు పెరగడంతో ఈ అరుదైన జింకల జాతి పునరుద్ధరణ దెబ్బతింటోందని పరిశోధకులు వెల్లడించారు. ప్రస్తుతం వీటి జనాభా 400కి పరిమితమైందన్నారు. ఈ నేపథ్యంలో వైల్డ్‌లైఫ్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో లాకోన్స్ శాస్త్రవేత్తలు హంగూల్ జింకల మనుగడపై అధ్యయనం చేశారు. శ్రీనగర్‌లోని డచిగామ్ జాతీయ పార్కులోని హంగూల్ జింకల సమూహంపై ఏడాది పొడవునా అధ్యయనం కొనసాగింది. సుమారు 1172 మల నమూనాలను సేకరించి, హార్మోన్ విశ్లేషణ పద్ధతిని ఉపయోగించి హంగూల్ జింకలను పర్యవేక్షించారు. పరిశోధకులు కనుగొన్నదేమంటే..

✦ ఏటా అక్టోబరు నుంచి డిసెంబరు మధ్యకాలంలో మగ హంగూల్ జింకలు ఏకకాలిక సంభోగ కాలాన్ని ప్రదర్శిస్తున్నాయి.

✦ ఆడ జింకల్లో మాత్రం సంభోగకాలం అనేక నెలల పాటు ఉంటుందని పరిశోధకులు గుర్తించారు.

✦ జనవరి నుంచి మార్చి వరకు గర్భధారణ గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది. ఏప్రిల్ నెల ప్రసవకాలంగా ఉంటుంది.

✦ ముఖ్యంగా ప్రసవ సమయంలో ఆడ జింకలు తీవ్రమైన శారీరక ఒత్తిడికి గురవుతున్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఆ సమయంలో పశువులకాపరుల కదలికలు, మానవ ఆటంకాలను తగ్గిస్తేనే, ఆ అరుదైన జింకల మనుగడ సాధ్యమవుతుందని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు.

మాట్లాడకపోతే కుటుంబాన్ని చంపేస్తా!

- నూజివీడు యువతికి ప్రేమికుడి బెదిరింపులు
- మహారాష్ట్ర వెళ్లి నిందితుణ్ని అరెస్టు చేసిన పోలీసులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: యువతి మాట్లాడటం లేదని ఆమె కుటుంబాన్నే అంతమొందించేందుకు ప్రయత్నించాడు ఓ ఉన్మాది. బాధితులు సరైన సమయంలో పోలీసులను ఆశ్రయించడంతో వారు యువకుడి ఆచూకీ కనిపెట్టి అరెస్టు చేశారు. నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ శనివారం తెలిపిన వివరాలకు మేరకు.. ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన ఒక యువతికి మహారాష్ట్రలోని సోలాపూర్‌లో స్థిరపడిన తెలంగాణ యువకుడు మేముల్ రోహన్ వైకుంఠం అనే వ్యక్తి ఆన్‌లైన్‌లో పరిచయమయ్యాడు. చనువుగా మాట్లాడుతూ వ్యక్తిగత వివరాలను, మిత్రులు, సన్నిహితుల ఫోన్ నంబర్లు సేకరించాడు. మార్ఫింగ్‌తో న్యూడ్ కాల్స్‌ను తయారు చేసి వాటితో కుటుంబ సభ్యులను బెదిరించి కొంత నగదు కాజేశాడు. యువతితో ఫోన్ రీఛార్జ్‌లూ చేయించుకునేవాడు. ఈ నేపథ్యంలో యువతి మాట్లాడటం మానేసింది. దీంతో పగ పెంచుకున్న రోహన్.. కుటుంబ సభ్యులందరినీ చంపేస్తానని ఆమెను బెదిరించేవాడు. జులై 17 నుంచి 21 నూజివీడు వచ్చి ఇంటి వద్ద రెక్కీ నిర్వహించాడు. యువతి తండ్రి పుట్టిన రోజైన ఈ నెల 26న అందరినీ చంపేస్తానని బెదిరిస్తూ మరో మెసేజ్ పెట్టాడు. బాధితులు ధైర్యం తెచ్చుకుని పోలీసులను సంప్రదించడంతో వారు సోలాపూర్ వెళ్లి నిందితుణ్ని అరెస్టు చేశారు. యువతి ల్యాప్‌టాప్‌ను యాక్సెస్ చేసుకుని చిత్రాలన్నింటినీ న్యూడ్ కాల్స్‌గా మార్చుతూ బెదిరింపులకు పాల్పడ్డాడని డీఎస్పీ తెలిపారు. నిందితుణ్ని రిమాండ్‌కు తరలించామని, దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

ఆరోగ్య రథాలను ప్రారంభిస్తున్న చంద్రబాబు

'సంజీవని' గేమ్‌ఛేంజర్

ఆదివాసీల ఆరోగ్యానికి.. అగ్ర ప్రాధాన్యం: చంద్రబాబు

ఈనాడు, ఈనాడు డిజిటల్ - పాడేరు, అరకులోయ: గిరిజనుల ఆరోగ్యం కాపాడంతో పాటు వారిని అన్నివిధాలా అభివృద్ధిలోకి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆరోగ్య పరంగా, ఆర్థికంగా వారి ఉన్నతికి ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అనారోగ్య సమస్యలకు సంజీవని కార్యక్రమం ద్వారా చెక్ పెడతామన్న నమ్మకం వచ్చిందని అన్నారు. సంజీవని రాష్ట్రానికి, దేశానికి ఒక గేమ్ ఛేంజర్ అవుతుందని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం గన్నెలలో 'సంజీవని' పథకం అమలులో భాగంగా ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం సంజీవని లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించడంతోపాటు ఆరోగ్య రథాలను జెండా ఊపి ప్రారంభించారు. డ్రోన్‌ల ద్వారా రక్త నమూనాల రవాణా విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ఇప్పుడే ఏజెన్సీలో ఓ మహిళకు కాళ్లు నొప్పులంటే పరీక్షలు చేసి, కిడ్నీ సమస్యలేమైనా ఉన్నాయా అని గుర్తించడానికి డ్రోన్లు పంపి రక్త నమూనాలు తీసుకొచ్చాం. మామూలు ప్రాంతాల కంటే గిరిజన ప్రాంతాల్లో ఉండే మీ ఆరోగ్యం మెరుగ్గా చేసే బాధ్యత నాది. స్వాతంత్ర్యం కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు పేరును భోగాపురం ఎయిర్‌పోర్టుకు పెట్టి మా చిత్తశుద్ధిని నిరూపించుకున్నాం. పీహెచ్‌సీలు, వైద్య కళాశాల దత్తత తీసుకోమంటే అరకు (పెదలబుడు పంచాయతీ) గ్రామాన్ని తీసుకున్నా. అదీ నా కమిట్‌మెంట్ అని పేర్కొన్నారు.

మహేశ్‌కుమార్‌గౌడ్‌కు రాఖీ కట్టిన సీతక్క

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు రాఖీ కట్టారు. శుక్రవారం పీసీసీ అధ్యక్షుడు అందుబాటులో లేకపోవడంతో ఆమె శనివారం హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు వెళ్లి కలిశారు. పలువురు మహిళా కాంగ్రెస్ నేతలు కూడా మహేశ్‌కుమార్‌గౌడ్‌కు రాఖీలు కట్టారు.

– న్యూస్‌టుడే, హైదరాబాద్

'ఎప్‌సెట్' బైపీసీ విద్యార్థులకు 12 నుంచి కౌన్సెలింగ్

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో అర్హత సాధించిన ఇంటర్ బైపీసీ విద్యార్థులకు సెప్టెంబరు 12 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. ఈ మేరకు ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన శనివారం రెండు విడతల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ కౌన్సెలింగ్ ద్వారా బీఫార్మసీ, ఫార్మ్‌డీ, బీటెక్ బయోటెక్నాలజీ, బీటెక్ బయో మెడికల్ ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరొచ్చు. తొలి విడత కౌన్సెలింగ్ సెప్టెంబరు 12 నుంచి 22వ తేదీ వరకు, చివరి విడత కౌన్సెలింగ్ సెప్టెంబరు 25 నుంచి అక్టోబరు 2 వరకు జరుగుతుంది. అక్టోబరు 2న స్పాట్ ప్రవేశాలకు మార్గదర్శకాలు జారీ చేస్తారు.

తొలి విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ ఇదీ...

- సెప్టెంబరు 12–16 వరకు: ధ్రువపత్రాల పరిశీలనకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్
- 15–17వ తేదీ వరకు: ధ్రువపత్రాల పరిశీలన
- 16–18వ తేదీ వరకు: వెబ్ ఆప్షన్లు నమోదు
- 21వ తేదీలోపు: సీట్ల కేటాయింపు
- 21 నుంచి 22వ తేదీ వరకు: ట్యూషన్ ఫీజు చెల్లింపు, వెబ్‌సైట్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్

'ఈబీసీలకు ఉపకార వేతనాల కేటాయింపుపై వివరణ ఇవ్వండి'

ఈనాడు, హైదరాబాద్: మహాత్మా జ్యోతిబా పులే విదేశీ విద్యా నిధి పథకం కింద విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాల సంఖ్యలో ఈబీసీలకు 100ను ఏవిధంగా కేటాయించారో చెప్పాలని బీసీ సంక్షేమ శాఖను బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్ కోరారు. ఈ నెల 27న బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి జారీ చేసిన ప్రకటనలో మొత్తం 350 ఉపకార వేతనాల్లో బీసీలకు 250 ఇవ్వగా.. ఈబీసీలకు 100 కేటాయించారు. ఏ ప్రమాణం ప్రకారం ఇలా కేటాయించారో చెప్పాలని, గతేడాది కేటాయింపుల వివరాలన్నీ కమిషన్ ముందు పెట్టాలని ఛైర్మన్ ఆదేశించారు.

మామునూరు ఎయిర్‌పోర్టుకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి చరణ్‌కౌశిక్ యాదవ్ లేఖ

హైదరాబాద్, న్యూస్‌టుడే: వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టుకు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టేందుకు చొరవ చూపాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ చరణ్‌కౌశిక్ యాదవ్ కోరారు. ఈ మేరకు ఆయన శనివారం కిషన్‌రెడ్డికి లేఖ రాశారు.

- పీసీసీ సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా కమిటీల ఏర్పాటు కోసం పరిశీలకులను నియమించారు. పీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్ శంకర్‌నాయక్ ఈ మేరకు శనివారం ప్రకటించారు.
- పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చే జీవో 97ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి శనివారం లేఖ రాశారు.

ఇద్దరు చిన్నారులు సహా భార్యాభర్తల బలవన్మరణం

వినోద్‌కుమార్, అన్విక, ఇతిక్ష, అహల్య

విశాఖపట్నం (పెందుర్తి), న్యూస్‌టుడే: ఆన్‌లైన్ యాప్‌లు, ఇతర మార్గాల్లో అప్పులు చేసి తిరిగి చెల్లించలేక ఒత్తిడికి లోనైన భార్యాభర్తలు బలవన్మరణానికి పాల్పడ్డారు. ముక్కుపచ్చలారని ఇద్దరు కుమార్తెలను సైతం తమతోపాటే తీసుకెళ్లిపోయారు. విశాఖపట్నం జిల్లా పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా కుమ్మరిపేటకు చెందిన మళ్ల వినోద్‌కుమార్ (35)తో పెందుర్తి మండలం చింతలగ్రహారం కాలనీకి చెందిన అహల్య(25)కు 2019లో వివాహమైంది. వినోద్‌కుమార్ ఆటో డ్రైవర్‌గా ఉపాధి పొందుతున్నారు. ఎనిమిది నెలల క్రితం స్వగ్రామం నుంచి అహల్య పుట్టింటి సమీపంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. వీరికి ఇతిక్ష(3), అన్విక (ఏడాదిన్నర) వయసున్న కుమార్తెలున్నారు. శుక్రవారం వినోద్‌కుమార్ తన అక్కాచెల్లెళ్లతో రాఖీ కట్టించుకోవడానికి భార్యాపిల్లలతో కలిసి పెందుర్తి వెళ్లారు. అప్పుల ప్రస్తావన వచ్చినప్పుడు వినోద్‌కుమార్ సోదరుడు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. అనంతరం ఇంటికి తిరిగి వచ్చేశారు. శుక్రవారం అర్ధరాత్రి వినోద్‌కుమార్, అతడి భార్య అహల్య పిల్లలతో కలిసి ఉన్న సెల్ఫీతో ఆర్.ఐ.పి. (రిప్) అని పెట్టి ఏడుస్తున్న ఎమోజీలను వాట్సప్ స్టేటస్‌గా పెట్టారు. వినోద్‌కుమార్ మేనకోడలు ఈ స్టేటస్‌ను చూసి కొత్తవలసలోని ఆయన సోదరుడికి సమాచారమిచ్చింది. ఆయన ఈ విషయాన్ని అహల్య తల్లిదండ్రులకు ఫోన్‌లో చేరవేశారు. వారు ఇంటికి వెళ్లి చూసేసరికి వినోద్‌కుమార్ ఉరికి వేలాడుతూ కనిపించాడు. అహల్య, కుమార్తెలు మంచంపై పడి ఉండడం గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. మృతదేహాలున్న గదిలో ప్లేటులో అన్నం ముద్దలు ఉన్న నేపథ్యంలో తొలుత చిన్నారులు, భార్యకు విషపూరిత పదార్థాన్ని తినిపించి, తర్వాత వినోద్‌కుమార్ ఉరి వేసుకుని మరణించి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

(c) eenadu